# తత్త్వబోధ




# కీ॥శే॥ డా॥ తాయి శ్రీరామకృష్ణ గారి

## జ్ఞాపకార్థం






జగద్గురు ఆదిశంకరాచార్య




పూజ్యగురుదేవ్ స్వామి చిన్మయానంద




పూజ్య స్వామి శ్రీ దయానంద సరస్వతి



పూజ్య స్వామి శ్రీ పరమార్థానంద



శ్రీ మూల్పూరి విష్ణు ప్రసాదు



శ్రీ కస్తూరి వీర రాఘవ రావు



శ్రీమతి మద్దూరి/కస్తూరి రాజశ్రీ

## విషయ సూచిక


1. స్మృత్యాంజలి

2. కృతజ్ఞతలు

3. శ్రీ గణపతి ప్రార్థన

4. శ్రీ పంచదశాక్షరీస్తవమ్

5. గురుస్తోత్రం

6. తత్త్వబోధ

7. తత్త్వబోధ వివరణ గ్రంథం
(మూల్పూరి విష్ణుప్రసాదు గారు)

8. పంచీకరణ

9. దుర్గా సూక్తమ్

10. శాంతి మంత్రము

## స్మృత్యాంజలి

శ్రీమతి జయలక్ష్మి, శ్రీ తాయి రామానుజులు నాయుడు గార్ల తొలిసంతానంగా 1938 జూన్ 18వ తారీకున జన్మించి ప్రముఖ వైద్యనిపుణులుగా ప్రసిద్ధులైన కీ శే డా॥ శ్రీరామకృష్ణగారి స్వగ్రామం మొగల్తూరు.

మనకోసమే మనం బతికితే మనకు దక్కేది సుఖం. ఇతరుల సుఖంకోసం ప్రయత్నిస్తే లభించేది సంతోషం. ఇతరుల సంతోషం కోసం శ్రమిస్తే మనసులో పెల్లుబికేది ఆనందం, అదే నిజమైన విజయం. డా॥ శ్రీరామకృష్ణ గారు ఈ సిద్ధాంతాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకున్న వ్యక్తి గా, సమాజ సేవ, తన తోటివారికి సేవ చేయటం ద్వారా మనిషి పరిణతి చెందాలన్న నిశ్చిత అభిప్రాయముతో తన జీవితాన్ని గడిపిన వ్యక్తి, నిజాయతీ గల వ్యక్తి, భగవంతుని అద్భుత సృష్టి, అని చెప్పవచ్చు.

నిజాయతీ అన్నది కనుమరుగైన కళల పట్టికలో చేరిపోతున్న ఈరోజులలో, నిజాయతీతో, నిబద్ధతతో, తన వృత్తి ధర్మాలను, తన గృహస్త ధర్మాలను నిర్విరామంగా, నిష్కల్మషంగా, కర్మయోగిలా, నెరవేర్చిన మహామనీషి డా॥ శ్రీరామకృష్ణగారు.

శ్రీరామకృష్ణగారు తన వృత్తిని ప్రాణస్నేహితునిగా, తన అనుభవాన్ని తెలివైన సలహాదారుగా, ఒక కుటుంబ పెద్దన్నయ్యగా, సమయపాలన పాటిస్తూ, ఖచ్చితత్వం కలిగి వ్యవహరిస్తూ అందరికీ ప్రీతి పాత్రులు, మార్గదర్శకులు అయ్యారు అనటంలో అతిశయోక్తి లేదు.

ఎవరి జీవితం ప్రేమ, సేవ, దానం మరియు త్యాగం అనే పూసలతో గుచ్చబడిందో, వారికి ఏ జపమాల అవసరము లేదు – అన్నారు కబీరుదాసుగారు. అది డా॥ శ్రీరామకృష్ణగారి విషయంలో అక్షర సత్యం. ఆయన ఎక్కువగా ఆధ్యాత్మిక పుస్తకాలను చదవక పోయినా, ఆధ్యాత్మిక ప్రవచనాలను వినకపోయినా, ఆధ్యాత్మిక విషయాలను చర్చించక పోయినా, వారి ప్రతి పనిలోనూ ఆధ్యాత్మికత ఉట్టిపడేది. " Be Good and Do Good " అన్నది వారి దగ్గర నుండి మనం నేర్చుకోవలసిన సిద్ధాంతం.

కాలం ఎవరి కోసమూ ఆగదు. వెనుదిరిగి చూసే స్వభావం దానకి లేదు. కంటికి కనపడని దైవంలాగ, అది ఒక అంతర్వాహిని. అందరం ఈ కాలగర్భంలో కలసి పోవలసిన వారమే. వినాదైన్యేన జీవనం గడిపి, అనాయాస మరణంపొందిన డా॥ శ్రీరామకృష్ణగారు పరమాత్మ సన్నిధి చేరారు అనటంలో ఏమాత్రం సందేహం లేదు.

చతురోక్తి, లోకజ్ఞత, సద్యస్ఫురణ, సూచన, హెచ్చరిక, స్పష్టత, స్వీయానుభవం, హాసం, హాస్యం తో కూడిన మాటలతో, మానవీయతే తన దృక్పదంగా, వాత్సల్యమే తన ఊపిరిగా జీవించిన డా॥ శ్రీరామకృష్ణగారు అందరికీ వందనీయులు, చిరస్మరణీయులు.

ఇట్లు

**కుటుంబ శ్రేయోభిలాషులు.**

# కృతజ్ఞతలు

**సదాశివ సమారంభాం శంకరాచార్య మధ్యమాం ।**
**అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం ॥**

నేను అర్థించిన వెంటనే మన గురువులు శ్రీ కస్తూరి రాఘవరావుగారు, శ్రీమతి మద్దూరి-కస్తూరి రాజ్యశ్రీ దంపతులు, శ్రీ మూల్పూరి విష్ణుప్రసాద్ గారు, శ్రీ శంకరాచార్య విరచిత **"తత్త్వ బోధ"** ప్రకరణ గ్రంథమును ప్రచురించుటకు అనుమతి నిచ్చి ఆమోదించినందుకుగాను నా హృదయపూర్వక వందనములు. ఈ కార్యములో నాకు సలహా ఇచ్చిన శ్రీ రమమోహన్ రావుగారికి నా హృదయపూర్వక నమస్కారములు.

ఈ ప్రకరణ గ్రంథములోని విషయములను, పారిభాషిక పదముల అర్థములను వివరముగా తెలియపరచిన శ్రీ విష్ణుప్రసాద్ గారికి నా నమస్సుమాంజలులు. ఈ గ్రంథము ఆద్యాత్మికతలో ఆరంభ సాధకులకు పునాది రాయి లాగా, చిరకాల సాధకులకు నిదిధ్యాసనము లాగా పనిచేసి మనిషిని అజ్ఞానిగా - మనీషిగా జ్ఞానిగా మార్చుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నాను.

**వాసుదేవేన్ద్ర యోగీన్ద్రమ్**
**నత్వాజ్ఞానప్రదం గురుమ్**
**ముముక్షూణాం హితార్థాయ**
**తత్త్వ బోధోభి ధీయతే**

**"మోక్షమే భూయాత్" ఇతి ఇచ్ఛా.**

ఈ గ్రంథము ద్వారా గురుకృప వలన, సాధన వలన ఆధ్యాత్మిక ఎదుగుదల ద్వారా జ్ఞాన ప్రాప్తి, మోక్ష ప్రాప్తి కలుగునని ఆ పరమాత్ముని ప్రార్థిస్తూ

ఇట్లు
**డా. ఇందిరాబాలామణి**

# శ్రీ గణపతి ప్రార్థన

ఓం గణానాం త్వా గణపతిగ్ం హవామహే
కవిం కవీనాముపమశ్రవస్తమమ్।
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆ నః
శ్రుణ్వన్నూతిభిస్సీద సాదనమ్ ॥
ప్రణో దేవీ సరస్వతీ వాజేభిర్వాజినీవతీ ।
ధీనామవిత్ర్యవతు । గణేశాయనమః ।
సరస్వత్యైనమః । శ్రీ గురుభ్యోనమః ।

హరిః ఓమ్ ॥

ఓం శాంతిః శాంతిః శాంతిః

# శ్రీ పంచదశాక్షరీస్తవమ్

**(రచయిత డా॥బి.ఎ.ఎల్. ఆచారి)**

కళ్యాణీ। భవబంధ। మోచనకరీ। కాత్యాయనీ పార్వతీ।
ఏకాష్టీల నివాసినీ। భగవతీ। శ్రీచంద్రమౌళీశ్వరీ॥
ఈషత్పాండువర్ణ సూక్ష్మపద। మధ్యేకాంతసంచారిణీ॥
లక్ష్మీనాథ। విరించి పోషజననీ। లక్ష్మీ జగత్పాలినీ॥
హ్రీంకారీ। పరమేశ్వరీ। సురనుతా। హ్రీం రాజరాజేశ్వరీ।
హంసాలాపనకారిణీ॥ త్రిభువనీ। ఆరోగ్య సంపత్కరీ॥
సర్వైశ్వర్యకరీ। సదాప్రియకరీ। సర్వేశ్వరీ శాంభవీ।
కర్మారణ్య। విహారిణీ। ప్రథమ చక్రద్వారసంరక్షణీ॥
హంసద్వంద్వరథాధిరూఢగమనీ। ఆనందసంధాయినీ॥
లబ్ధజ్ఞాన। సమున్నతీ। శుభకరీ। లాస్యప్రియాశాంకరీ॥
హ్రీంకారీ। పరదేవతా। భగవతీ। హ్రీం రాజరాజేశ్వరీ॥
సంకల్పార్జిత। జన్మదుఃఖదహనీ। షట్ పద్మ షట్పాదినీ॥
కంజాతారుణ। చిత్రదేహ। కుటిలాకారీ రిపుధ్వంశినీ॥
లక్ష్యాలక్ష్య। కటాక్షవీక్షణకృపా। లక్ష్మీతవాంఘ్రింభ జే ।
హ్రీం ఆచార్య। సుషుమ్న। కందరీచరీ। హ్రీం రాజరాజేశ్వరీ॥

# గురుస్తోత్రం

అఖండమండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్ ।
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః ॥ 1

అజ్ఞానతిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా ।
చక్షురున్మీలితం యేన తస్మై శ్రీగురవే నమః 2

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురురేవ పరం బ్రహ్మ తస్మై శ్రీగురవే నమః 3

స్థావరం జంగమం వ్యాప్తం యత్కించిత్సచరాచరమ్ ।
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః 4

చిన్మయం వ్యాపి యత్సర్వం త్రైలోక్యం సచరాచరమ్ ।
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః 5

సర్వశ్రుతిశిరోరత్న విరాజితపదాంబుజః ।
వేదాంతాంబుజసూర్యో యస్తస్మై శ్రీగురవే నమః 6

చైతన్యః శాశ్వతః శాంతో వ్యోమాతీతో నిరంజనః ।
బిందునాదకలాతీ తస్మై శ్రీగురవే నమః 7

జ్ఞానశక్తిసమరూఢః తత్త్వమాలావిభూషితః ।
భుక్తిముక్తిప్రదాతా చ తస్మై శ్రీగురవే నమః 8

అనేకజన్మసంప్రాప్తకర్మబంధవిదాహినే ।
ఆత్మజ్ఞానప్రదానేన తస్మై శ్రీగురవే నమః 9

శోషణం భవసింధోశ్చ జ్ఞాపనం సారసంపదః ।
గురోః పాదోదకం సమ్యక్ తస్మై శ్రీగురవే నమః 10

న గురోరధికం తత్త్వం న గురోరధికం తపః ।
తత్త్వజ్ఞానాత్ పరం నాస్తి తస్మై శ్రీగురవే నమః 11

మన్నాథః శ్రీజగన్నాథః మద్గురుః శ్రీజగద్గురుః ।
మదాత్మా సర్వభూతాత్మ తస్మై శ్రీగురవే నమః 12

గురురాదిరనాదిశ్చ గురుః పరమదైవతమ్ ।
గురోః పరతరం నాస్తి తస్మై శ్రీగురవే నమః 13

త్వమేవ మాతా చ పితా త్వమేవ
త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ ।
త్వమేవ విద్యా ద్రశిణం త్వమేవ
త్వమేవ సర్వం మమ దేవదేవ 14

# తత్త్వబోధ

ఓం వాసుదేవేంద్ర యోగీంద్రం । సత్వాజ్ఞానప్రదమ్ గురుమ్ ॥
ముముక్షూణం హితార్థాయ । తత్త్వబోధో భిధీయతే॥

శ్లో॥ సాధన చతుష్టయ సంపన్నా ధికారినాం ।
మోక్షసాధన భూతం । తత్త్వవివేక ప్రకారం వక్ష్యామః॥

1. సాధన చతుష్టయమ్ కిమ్ః ।
నిత్యానిత్య వస్తు వివేకః ।
ఇహా ముత్రార్థ ఫలభోగ విరాగః ।
శమాదిషట్క సంపత్తి ః
ముముక్షుత్వం చేతి ।

1.1 నిత్యానిత్య వస్తువివేకః కః ? ।
నిత్య వస్త్వేకం బ్రహ్మ । తద్వ్యతిరిక్తం। సర్వమనిత్యమ్ ।
అయమేవ నిత్యానిత్య వస్తువివేకః ।

1.2 విరాగః కః ?
ఇహాస్వర్గ భోగేషు । ఇచ్ఛా రాహిత్యమ్ ।

1.3 శమాదిసాధన సంపత్తిః కా? ।
శమోదమ ఉపరమస్తితిక్షా శ్రద్ధా । సమాధానం చేతి॥

1.3.1 శమః కః ?
మనో నిగ్రహః ।

1.3.2 దమః కః?
చక్షురాది బాహ్యేంద్రియ నిగ్రహః

1.3.3 ఉపరమః కః ?
స్వధర్మానుష్ఠానమేవ।

1.3.4 తితిక్షాకా?
శీతోష్ణసుఖదుః ఖాది సహిష్ణుత్వమ్ ।

1.3.5 శ్రద్ధాకీదృశీ?
గురువేదాంత వాక్యాదిషు । విశ్వాసః శ్రద్ధా।

1.3.6 సమాధానం కిమ్?
చిత్తైకాగ్రతా।

1.3.7 ముముక్షుత్వమ్ కిమ్ ।
'మోక్షోమే భూయాత్। ఇతి ఇచ్ఛా ।
ఏతత్ సాధన చతుష్టయం ।
తతస్తత్త్వ వివేక స్యాఽధికారిణో భవన్తి

2.1 తత్త్వ వివేకః కః ?
ఆత్మాసత్యం । తదన్యత్ సర్వం మిథ్యేతి ।

2.2 ఆత్మాకః ?
స్థూలసూక్ష్మ కారణశరీరాత్। వ్యతిరిక్తః పంచకోశాతీతఃసన్
అవస్థాత్రయాసాక్షీ । సచ్చిదానంద స్వరూపఃసన్
యస్తిష్ఠతి స ఆత్మా ।

3.1 స్థూలశరీరమ్ కిమ్?
పంచీకృత మహాభూతైః కృతం । సత్కర్మజన్యం

సుఖదుంఖాది భోగయతనం శరీరం, అస్తి జాయతే
వర్ధతే । విపరిణమతే । అపక్షీయతే.
వినశ్యతీతి । షడ్వికార వదేతత్ । స్థూల శరీరమ్ ।

సూక్ష్మశరీరం కిమ్ ?
అపంచీకృత మహాభూతైః కృతం । సత్కర్మ జన్యం
సుఖదుఃఖాది భోగసాధనం । పంచజ్ఞానేంద్రియాణి,
పంచ కర్మేంద్రియాణి, । పంచ ప్రాణాదాయః.
మనశ్చైకం । బుద్ధి శ్చైకాఏవం । సప్తదశకలాభిః ।
సహయత్తిష్ఠతి । తత్సూక్ష్మశరీరమ్ ॥

3.2.1 శ్రోత్రం త్వక్ చక్షుః రసనాఘ్రాణం ।
ఇతి పంచజ్ఞానేంద్రియాణి ।
శ్రోత్రస్యదిక్ దేవతా ।
త్వచోవాయుః ।
చక్షుషః సూర్యః
రసనాయావరుణః।
ఘ్రాణస్య అశ్వినౌ ।
ఇతిజ్ఞానేంద్రియదేవతాః ॥
శ్రోత్రస్య విషః శబ్దగ్రహణమ్।
త్వచో విషయః స్పర్శ గ్రహణమ్ ।
చక్షుషో విషయః రూపగ్రహణమ్ ।
రసనాయా విషయః రసగ్రహణమ్।
ఘ్రాణస్య విషయః గంధ గ్రహణమ్ । ఇతి

3.2.2 వాక్పాణిపాద పాయూ పస్థానీతి । పంచకర్మేద్రియాణి।
వాచో దేవతా వహ్నిః ।
హస్త యోరింద్రః।
పాదయోర్విష్ణు ః
పాయోర్మృత్యుః ।
ఇతి కర్మేంద్రియ దేవతా ః ॥
వాచో విషయ భాషణమ్ ।
పాణ్యోర్విషయ వస్తుగ్రహణమ్ ।
పాదయోర్విషయః గమనమ్।
పాయోర్విషయః మలత్యాగః
ఉపస్థస్య విషయః ఆనంద ఇతి ।

3.3 కారణ శరీరం కిమ్?
అనిర్వాచ్యానాద్యా విద్యారూపం । శరీరద్వయస్య
కారణ మాత్రం సత్స్వరూపాజ్ఞానం
నిర్వికల్పక రూపం । యదస్తి । తత్కారణ శరీరం ।

4. అవస్థాత్రయం కిమ్?
జాగ్రత్స్వప్న సుషుప్త్యావస్థా।

4.1 జాగ్రదవస్థాకా?
శ్రోత్రాదిజ్ఞానేంద్రియైః । శబ్దాది విషయైశ్చజ్ఞాయతే ఇతి
యత్సా । జాగ్రదవస్థా । స్థూలశరీరాభిమాని
ఆత్మా విశ్వ ఇత్యుచ్యతే ॥

4.2 స్వప్నావస్థాకా?
స్వప్నావస్థాకేతిచేత్ । జాగ్రదవస్థాయాం ।
యద్దృష్టం । యద్ శృతం । తజ్జనిత వాసనాయా ।
నిద్రాసమయే। యః ప్రపంచప్రతీయతే ।

సా । స్వప్నావస్థా । సూక్ష్మ శరీరాభిమాని
అత్మా । తైజస ఇత్యుచ్యతే ॥

4.3 అతఃసుషుప్త్యావస్థాకా?।
అహంకిమపినజానామి। సుఖేనమయా। నిద్రఅనుభూయత।
ఇతిసుషుప్త్యావస్థా। కారణ శరీరాభిమాని అతా । పాజ్ఞ
ఇత్యుచ్యతే।

5. పంచకోశాః కే?।
అన్నమయః ప్రాణమయః । మనోమయః విజ్ఞానమయః
ఆనందమయశ్చేతిః ।

5.1 అన్నమయః కః?
అన్నరసేనైవ భూత్వా । అన్నరసేనైవ వృద్ధిం
ప్రాప్య। అన్నరూప పృథివ్యాం । యద్విలీయతే।
తదన్నమయః కోశః। స్థూలశరీరమ్ ॥

5.2 ప్రాణమయః కః?।
ప్రాణాద్యాపంచవాయవః। వాగాదీంద్రియ పంచకమ్।
ప్రాణమయః కోశః ।

5.3 మనోమయః కః ? ।
మనశ్చజ్ఞానేంద్రియ పంచకం । మిలిత్వాయోభవతి।
స । మనోమయః కోశః।

5.4 విజ్ఞాన మయః కః? ।
బుద్ధి జ్ఞానేంద్రియ పంచకమ్। మిలిత్వాయోభవతి।
స । విజ్ఞానమయః కోశః ।

5.5 ఆనందమయః కః ? ।
ఏవమేవ కాదణశరిర భూతా । అవిద్యాస్థ మలినసత్త్వం ।
ప్రియాతివృత్తి సహితం । ఏతత్ కోశపంచకమ్ ॥

5.6 మదీయం శరీరం । మదీయాః ప్రాణాః । మదీయం మనశ్చ।
మదీయాబుద్ధిః ప్రదీయం జ్ఞానమితి । స్వేనైన
జ్ఞాయతే । తద్యథా। మదీయత్వేన । కటక కుండల
గృహాదికం । స్వస్మాద్భిన్నం । కథా పంచకోశాధికం ।
స్వస్మాత్భిన్నం । మదీయత్వే నజ్ఞాతం । ఆత్మానభవతి ।

6. ఆత్మాతర్హికః ।
సచ్చిదానంద స్వరూపః ।
సత్కిమ్?
కాలత్రయే అపి । తిష్ఠతీతి । సత్ ।

చిత్కిమ్?
జ్ఞాన స్వరూపః ।
ఆనందః కం?
సుఖ స్వరూపః ।
ఏవం। సచ్చిదానంద స్వరూపం । స్వాత్మానం విజానీయాత్ ।

7. అథ।చతుర్విం శతి।తత్త్వోత్పత్తి ప్రకారం । వక్ష్యామః ।
బ్రహ్మాశ్రయా। సత్త్వరజస్త మోగుణాత్మకా । మాయాఅస్తి।
తత । ఆకాశ స్సంభూతః । ఆకాశాద్వాయుః।
వాయోస్తేజః । తేజసఅపః । అద్భ్యఃపృథివీ ।

8. ఏతేషాం । పంచతత్త్వానాంమధ్యే । ఆకాశస్యసాత్త్వికాంశాత్।
శ్రోత్రేంద్రియం సంభూతం ।

వాయోః । సాత్వికాంశాత్ । త్వగింద్రియం సంభూతమ్।
అగ్నేః । సాత్వికాంశాత్ । చక్షురింద్రియం సంభూతమ్।
జలస్య సాత్వికాంశాత్ । రసనేంద్రియం సంభూతమ్ ।
పృథివ్యాఃసాత్వికాంశాత్ । ఘ్రాణేంద్రియం సంభూతమ్ ।
ఏతాషాం । పంచతత్వానాం, సమిష్టి సాత్వికాంశాత్
మనో బుద్ధ్యహంకార । చిత్తాంతః కరణాని । సంభూతాని ।
సంకల్ప వికల్పాత్మకం మనః । నిశ్చయాత్మికాబుద్ధిః ।
అహం కర్తా అహంకారః । చింతనకర్తృ చిత్తమ్ ।
మనసో దేవతా చంద్రమాః । బుద్ధేః బ్రహ్మ ।
అహంకారస్య రుద్రః । చిత్తస్య వాసుదేవః ।
ఏతేషాం । పంచతత్వానాం మధ్యే । ఆకాశస్యంరాజసాంశాత్
వాగింద్రియంసంభూతమ్ ।

వాయోః రాజసాంశాత్ । పాణీంద్రయం సంభూతమ్।
వహ్నేః రాజసాంశాత్ । పాదేంద్రియ సంభూతమ్।
జలస్య రాజసాంశాత్ । గుదేంద్రియమ్ సంభూతమ్ ।
పృథివ్యారాజసాంశాత్ / ఉపస్థేంద్రియమ్ సంభూతమ్ ।
ఏతేషాం । సమష్టి రాజసాంశాత్ । పంచప్రాణాః । సంభూతాః
ఏతేషాం । పంచతత్వానాం । తామసాంశాత్
పంచీకృత పంచతత్వానిభవన్తి ।
పంచీకరణంకథం ఇతిచేత్ । ఏతేషాం పంచమహా
భూతానాం । తామసాంశ స్వరూపమ్ । ఏకమేకం భూతమ్ ।
ద్విధావిభజ్య / ఏకమేకమర్ధం । పృథక్ తూష్ణీం
వ్యవస్థాప్య అపరపరమర్ధం ।
చతుర్ధావిభజ్య । స్వార్ధ । మన్యేషు అర్ధేషు / స్వభాగ
చతుష్టయ సంయోజనం । కార్యమ్ ।
తదాపంచీకరణం భవతి ।
ఏతేభ్యః । పంచీకృత పంచమహాభూతేభ్యః ।
స్థూలశరీరం భవతి ।
ఏవం పిండ బ్రహ్మాండయో రైక్యం సంభూతమ్ ।

9. స్థూలశరీరాభిమాని జీవనామకం । బ్రహ్మ । ప్రతిబింబం భవతి ।
సయేవ జీవః । ప్రకృత్యాస్వస్మాత్। ఈశ్వరం
భిన్న త్వేనజానాతి ।
అవిద్యోపాధిఃసన్ । ఆత్మా । జీవః ఇత్యుచ్యతే ।
మాయోపాధిఃసన్ । ఈశ్వరంః ఇత్యుచ్యతే ।
ఏవం । ఉపాధి భేదాత్ జీవేశ్వర భేద దృష్టిః ।
యావత్ పర్యంతం తిష్ఠతి । తావత్పర్యంతం ।
జన్మమరణాది రూప । సంసారోన నివర్తతే ।
తస్మాత్ కారణాత్ । న । జీవేశ్వర యోఃర్భేది బుద్ధిః । స్వీకార్యా॥

10. ననుసాహంకారస్య । కించిజ్ఞస్య । జీవస్యనిరహంకారస్య ।
సర్వజ్ఞస్య । ఈశ్వరస్య । తత్త్వమసీతి మహావాక్యాత్ ।
కథం। అభేదబుద్ధిః స్యాత్। ఉభయోః విరుద్ధ
ధర్మాక్రాన్తత్వాత్।
ఇతి చేన్న స్థూలసూక్ష్మ శరీరాభిమాని ।
త్వంపదవాచ్యార్థంః । ఉపాధి వినిర్ముక్తం । సమాధి
దశాసంపన్నం । శుద్ధ చైతన్యం । తత్పదలక్ష్యార్థః ।
ఏవం । సర్వజ్ఞత్వాది విశిష్టః । ఈశ్వరః ।
తత్పదవాచ్యార్థః । ఉపాధి శూన్యం । శుద్ధ చైతన్యం ।
తత్పద లక్ష్యార్థః । ఏవంచ। జీవేశ్వరయోః ।

చైతన్య రూపేనా । భేదే బాధకాభావః ।

11. ఏవంచ । వేదాంత వాక్యైః । సద్గురూపదేశేనచ
సర్వేష్వసి భూతేషు । యేషాం । బ్రహ్మాబుద్ధిరుత్పన్నా । తే

జీవన్ముక్తాః । ఇత్యర్థంః ।
నను । జీవన్ముక్తః కంః ?
యథా । దేహోహం । పురుషోహం । బ్రాహ్మణోహం ।
శూద్రోహమస్మీతి । దృఢనిశ్చయః । తథా । నాహం
బ్రాహ్మణః । నశూద్రః । నపురుషః । కింతు అసంగః
సచ్చిదానంద రూపః । ప్రకాశరూపః
సర్వాంతర్యామీ । చిదాకాశరూపః । అస్మీతి దృఢనిశ్చయ
రూపః । అపరోక్షజ్ఞానవాన్ । జీవన్ముక్తః ।
బ్రహ్మైవాహమస్మీత్యా పరోక్షజ్ఞానేన । నిఖిలకర్మ
బంధవినిర్ముక్త ః స్యాత్ ॥

12. కర్మాణికతి విధాని సన్తి । ఇతిచేత్। అగామసంచిత।
ప్రారబ్ధ బేదేవ । త్రవిధానిసన్తి ।
జ్ఞానోత్పత్త్యనంతరం । జ్ఞానిదేహకృతం । పుణ్యపాప
రూపం । కర్మయదస్తి । తదాగామీత్య భిధీయతే ।
సంచితం । కర్మకిం? ।
అనంతకోటీ జన్మానాం । బీజభూతం సత్ । యత్కర్మ
జాతం । పూర్వార్జితం । తిష్ఠతి । తత్ । సంచితమ్ । జ్ఞేయమ్ ।
ప్రారబ్ధంకర్మ । కిమి తిచేత్ ? ।
ఇదం । శరీర ముత్పాద్య । ఇహలోకే । ఏవం
సుఖదుఃఖాది ప్రదం। యత్కర్మ । తతత్ప్రారబ్ధం ।
భోగేన నష్టంభవతి ।

13. సంచితం కర్మ । బ్రహ్మైవాహ మితి । నిశ్చయాత్మక
జ్ఞానేనశ్యతి - ఆగామికర్మ అపిజ్ఞానేన నశ్యతి ।
కించ ఆగామి కర్మనాం । నళినీ దళగత జలవత్ ।
జ్ఞానినాం । సంబంధోనాస్తి । కించయే ।
జ్ఞానినం స్తువంతి । భజన్తి, అర్చయన్తి ।
తాన్ప్రతి । జ్ఞానికృతం అగామి । పుణ్యం గచ్ఛతి ।
యేజ్ఞానినం నిందన్తి । ద్విషన్తి । దుఃఖ ప్రదానం కుర్వంతి ।
తా న్ప్రతి । జ్ఞానికృతం । సర్వమాగామి క్రియమాణం ।
యద వాచ్యం కర్మ । పాపాత్మకం । తద్గచ్ఛతి ।
తథాచాత్మవిత్ । సంసారం తీర్త్వా । బ్రహానంద మిహైవ
ప్రాప్నోతి । తరతి। శోకమాత్మ విత్ । ఇతిశ్రుతేః ।

తనుంత్యజమ్ వాకాశ్యాం ।
శ్వపచస్య గృహేథవా ।
జ్ఞాన సంప్రాప్తి సమయే ।
ముక్తోసావిగతాశయః । ఇతిస్మృతేశ్చ ॥

ఇతితత్త్వ బోధ ప్రకరణ । సమాప్తం ......

ఓం శాంతిః శాంతిః శాంతిః

ఓంతత్సత్

# తత్త్వబోధ

## వివరణ గ్రంథము

స్వామి పరమార్థానంద బోధనల స్ఫూర్తితో
స్వేచ్ఛానువాదం

మూల్పూరి విష్ణుప్రసాదు

# తక్కువేమి మనకూ విష్ణుండొక్కడుండు వరకూ!

ఇది అక్షరసత్యం. ఈ గ్రంథరాజమే దానికి ప్రత్యక్ష నిదర్శనం. శ్రీమతి డా॥ ఇందిరగారు, వారి భర్త డాక్టర్ తాయి శ్రీరామకృష్ణ గారి జ్ఞాపకార్థం ఏదైనా పుస్తకాన్ని ముద్రించాలని, వారం రోజులలోగా కావాలని కోరితే, మాకు వెంటనే ఆపద్బాంధవునిలా విష్ణుప్రసాదు గారే గుర్తుకొచ్చారు. శ్రీ ముల్పూరి విష్ణుప్రసాదు గారు ఏంచేసినా ఒక పద్ధతి ప్రకారం, ఒక ప్రణాళికను అనుసరించి చేస్తారు. అందువల్లనే ఆయన యం.యస్. టీమ్స్‌లో తను బోధిస్తున్న తత్త్వబోధను ప్రచురించటానికి వీలుగా, వద్దించిన విస్తరిలా మాకు అందజేశారు.

డాక్టర్ ఇందిరగారు కూడా చాలా సంతోషించారు. తత్త్వబోధ అంటే నాకు చాలా ఇష్టమండీ! మా తమ్మునికి కూడా విష్ణుప్రసాదు గారి క్లాసు వినమని చెబుతుంటాను అన్నారు. అందువల్ల ఆవిడ కోరిందే తడవుగా, తత్త్వబోధను ఆవిడ ప్రచురించటానికి వీలుగా అందివ్వగలిగాము. విష్ణుప్రసాదు గారు ఆధ్యాత్మిక జీవనంలో తాను ఎదుగుతూ, మేము కూడా ఎదగటానికి తోడ్పడుతూ వస్తున్నారు. పరమార్థానంద స్వామీజీ బోధలు 19 పుస్తకాలుగా ప్రచురించామంటే, ఈ బ్రహ్మయజ్ఞానికి శ్రీకారం చుట్టింది ఆయనే. ఇన్ని గ్రంథాలు రాసే ఉద్దేశ్యం లేనిరోజుల్లోనే 'రాజీ పదకొండు ఉపనిషత్తులు వ్రాయాలి, అవి మనం ప్రచురించాలి' అనేవారు. వారి సత్సంకల్పం ఫలించింది కూడా.

**భాష రాజీది, భావం రాఘవది, సత్సంకల్పం విష్ణువుది.**

శ్రీ విష్ణుప్రసాదు గారు స్వామీ పరమార్థానందజీ ద్వారా నేర్చుకున్న విద్యను నలుగురికీ పంచాలి, వారు మోక్షం పొందాలి, దానికి తగ్గట్టుగా వారిని తీర్చిదిద్దాలి అనే తపనతో ఇప్పటిదాకా ఆన్‌లైన్లో ఆత్మబోధ, భజగోవిందం, ఉపదేశసారం బోధించి, ఇప్పుడు తత్త్వబోధ బోధిస్తున్నారు.

ఆత్మబంధువులారా అంటూ ఆప్యాయతతో సంబోధిస్తూ, సభ్యులను ప్రోత్సహిస్తూ, కొండకచో మందలిస్తూ, నవ్వుతూ, నవ్విస్తూ, తనదైన బాణిలో బోధిస్తూ, సభ్యులను ఆత్మజ్ఞానంలో నిష్ణాతులను చేస్తున్నారు. రీకాప్ చేయటానికి భయపడేవారిని కూడా ప్రోత్సహించి, వారిచేత రీకాప్ చేయిస్తారు.

తత్త్వబోధ అందరూ నేర్చుకుని తీరాల్సిన ప్రకరణ గ్రంథము.ఇది స్వామీజీకి కూడా చాలా ఇష్టమైన గ్రంథము. వేదాంతంలో తప్పటడుగులు వేసేవారికి నడకలు నేర్పిస్తే, వేదాంతంలో ఆరితేరినవారిని ఆ నిష్ఠలో నిలబెట్టటానికి తోడ్పడుతుంది. వేదాంత పరిభాష నేర్చుకోవాలి, గుర్తుంచుకోవాలి. అందులో ముఖ్యమైనది ఆత్మ నిర్వచనం!

**ఆత్మా కః? స్థూలసూక్ష్మకారణశరీరాత్ వ్యతిరిక్తః పంచకోశాతీతః సన్**
**అవస్థాత్రయ సాక్షీ సచ్చిదానంద స్వరూపః సన్ యస్తిష్ఠతి స ఆత్మా ॥**

ఇంత అద్భుత గ్రంథాన్ని బోధించే, ఓం నమో భగవతే వాసుదేవాయ అని పలకరించే శ్రీ విష్ణుప్రసాదు గారినీ, వారి సతీమణి లక్ష్మీకుమారిగారినీ, వారు కొలిచే వాసుదేవుడు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ఆధ్యాత్మిక చింతన, జ్ఞానప్రాప్తి, జ్ఞాననిష్ఠ మెండుగా ప్రసాదించుగాక! గురుకృప అఖండంగా కురియుగాక!

**రాఘవరావు, రాజ్యశ్రీ**

# నా స్పందన

**ఓం నమో భగవతే వాసుదేవాయ**

ఆత్మబంధువులారా!

స్వామి పరమార్థానంద ఆంగ్లములో చెప్పిన తత్త్వబోధ ఉపన్యాసములను తెలుగులోకి తర్జుమా చేసుకుని, ఆర్షవిద్యా తరంగిణి సత్సంగ్ సభ్యులకు నేను ఆన్‌లైన్ క్లాసుల ద్వారా వినిపిస్తున్నాను. మా సత్సంగ్ సభ్యులు అందరమూ ప్రొద్దున నిద్ర లేస్తూనే ఉచ్చరించే మొదటిమాట 'గురుదంపతులు'. మరల మేము నిద్రించే ముందు తలుచుకునే చివరిమాట 'గురుదంపతులు'. మా దినచర్యలో ఒక భాగంగా పదేపదే పవిత్రంగా, పలుమార్లు చెప్పుకునేమాట 'గురుదంపతులు'.

అయితే ఎవరీ గురుదంపతులు? – శ్రీ కస్తూరి వీరరాఘవరావు గారు, వారి సతీమణి శ్రీమతి మద్దూరి రాజ్యశ్రీగారు. ఈ దంపతులను మేము ప్రేమగా, గౌరవంగా 'గురుదంపతులు' అని పిలుచుకుంటాము. వారు గురుదంపతులు ఎలా అయ్యారు? కారణం చెబుతాను.

వారు ఇంతవరకు మాకు పందొమ్మిది ఆధ్యాత్మిక గ్రంథములను స్వహస్తములతో రాసి, అనగా స్వామి పరమార్థానంద బోధనలను తెనుగీకరించి ప్రసాదించారు. వారు మాకు అందించిన గ్రంథములు – భగవద్గీత–మూడు షట్కములు, పదకొండు ఉపనిషత్తులు – ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండ, మాండూక్య, తిత్తిరిః, ఐతరేయం, ఛాందోగ్యం, బృహదారణ్యకం, కైవల్యం. బ్రహ్మసూత్రములుగా చతుస్సూత్రి, ఇంకా ప్రకరణ గ్రంథములు అయిన అద్వైత వేదాంత పరిచయం, దృక్‌దృశ్య వివేకము, భజగోవిందము. అంతేగాదు వేదాంత జీవనవిధానము అనే అమూల్యమైన, ప్రత్యేకమైన గ్రంథము. బ్రహ్మవిద్యను అతి తేలికగా మాకు ప్రస్థానత్రయం రూపంలో అమృతగుళికలుగా మార్చి బోధిస్తున్నారు. ప్రస్థానత్రయం అనగా భగవద్గీత, బ్రహ్మసూత్రములు మరియు ఉపనిషత్తులు. ఇటువంటి ప్రస్థానత్రయాన్ని బోధించే గురుదంపతుల పాదపద్మములకు నా సాష్టాంగ దండప్రణామములు.

గురుదంపతులకు ఇంతటి కీర్తిప్రతిష్ఠలు ఎలా వచ్చాయి? వారు తమ గురువుగా స్వామి పరమార్థానంద గారిని స్వీకరించి, వారి ఆంగ్లబోధలను శ్రద్ధగా విని, మనకు తెలుగులో అందించటమే అసలు రహస్యం. మరొక్క మాట. గురుదంపతుల ఆధ్యాత్మిక ఉపన్యాసములను, వారు బోధించిన మరుక్షణమే – యూట్యూబ్‌లో పోస్టుచేసి ప్రపంచానికి అందిస్తున్నారు ఒక మహానుభావుడు. ఆయన పేరు డాక్టర్ శ్రీ మంచిరాజు వెంకట రామానందశర్మగారు. నేను బోధించిన ఆత్మబోధ, తత్త్వబోధ మొదలగు బోధలను కూడ యూట్యూబ్‌లో పోస్ట్‌చేసి, మన సనాతనధర్మ వైభవానికి తనవంతు కృషిని చేస్తున్నారు డాక్టర్ శర్మగారు. వారికి నా సాష్టాంగ దండప్రణామములు.

ఇపుడు మీ చేతిలో ఉన్న తత్త్వబోధ గ్రంథము వెలుగులోనికి రావటానికి ముఖ్యకారకులు ఎవరో చెబుతాను. 1) స్వామి పరమార్థానంద, 2) గురుదంపతులు, 3) డాక్టర్ మంచిరాజు వెంకట రామానందశర్మగారు. వారికి నా వందనములు.

ఇంతేకాదు, ఇంకా ఎందరో మహానుభావులున్నారు. వారిపేర్లు వరుసగా – శ్రీ తిరుమలశెట్టి రామమోహనరావు గారు, డాక్టర్ బోయినపల్లి యాదగిరిరావు గారు, కుర్రా రవి గారు, సిరిపురపు రాజేంద్ర కుమార్ గారు (డి.టి.పి), శ్రీమతి దేవరకొండ అరుణా యశోద గారు, శ్రీ దంతులూరి శ్రీనివాసరాజు గారు, శ్రీ ఆటుకూరి దినకర్ గారు, అబ్బరాజు కామాక్షి గారు, చివరగా నా శ్రీమతి చింతమనేని లక్ష్మీకుమారి గారు. వీరందరూ నాకు ఇతోధికంగా సహాయసహకారాలు అందించినవారే. వారికి కూడా నా వందనములు.

డాక్టర్ తాయి ఇందిర గారు, ఎక్కడో అబుదాబీలో ఉంటూ, నేను చెప్పిన తత్త్వబోధ క్లాసులను ఆన్‌లైనులో శ్రద్ధగా విన్నారు. అంతేగాదు, ఆమె ఒకడుగు ముందుకేసి, ఈ తత్త్వబోధ గ్రంథమును ముద్రించటానికి పూనుకున్నారు. ఆమె భర్త డాక్టర్ తాయి శ్రీరామకృష్ణ గారు ఇటీవలే బ్రహ్మనిర్వాణము చెందారు. ఆయన సంస్మరణ కానుకగా, ఆమె ఈ తత్త్వబోధను ముద్రించి, ఈ లోకానికి దైవసంపదను అందిస్తున్నారు. డాక్టర్ తాయి శ్రీరామకృష్ణ గారు, డాక్టర్ తాయి ఇందిరగారు దంపతులు వైద్యవృత్తిలో నిష్ణాతులు.

ఆత్మబంధువులారా, డాక్టర్ ఇందిర గారు మరియు కుటుంబ సభ్యులకు, మీకు, మనందరికి, నా ఆరాధ్యదైవమైన జగద్గురువు శ్రీకృష్ణపరమాత్మ ఆయురారోగ్యములను, పరావిద్యప్రాప్తిని ప్రసాదించాలని వేనవేల దండాలతో వినమ్రంగా వేడుకుంటున్నాను.

**విష్ణుప్రసాద్**

# తత్త్వబోధ - లెక్చరు 1

మొత్తం మన శాస్త్రం అంతా కుదించితే భగవద్గీత అనే అమృతం వస్తుంది. అంటే ప్రస్థానత్రయంను కుదిస్తే – అది భగవద్గీత అవుతుంది. భగవద్గీతను మిక్సీలో వేసి రసం తీస్తే – "తత్త్వబోధ" వస్తుంది. శాస్త్రసారము, భగవద్గీత. భగవద్గీత సారము తత్త్వబోధ.

భగవద్గీతలో – 9 అంశాలున్నాయి; 18 అధ్యాయాలున్నాయి; 3 షట్కాలున్నాయి.

1) మొదటి షట్కంలో – 3 అంశాలు – జీవ (స్వరూపం / ప్రయత్నం) + కర్మయోగం

2) రెండవ షట్కంలో – 3 అంశాలు – ఈశ్వర (స్వరూపం / అనుగ్రహం) + ఉపసానాయోగం

3) మూడవ షట్కంలో – 3 అంశాలు – జీవ ఈశ్వర ఐక్యం + జ్ఞానయోగం + విలువలు.

మూడు మూడు అంశాలు కలిపి చూద్దాం.

| | | | |
|---|---|---|---|
| 1) జీవప్రయత్నం | – ఈశ్వర అనుగ్రహం | – విలువలు | – మొదటి షట్కము |
| 2) జీవస్వరూపం | – ఈశ్వరస్వరూపం | – జీవఈశ్వర ఐక్యం | – రెండవ షట్కము |
| 3) కర్మయోగం | – ఉపాసనయోగం | – జ్ఞానయోగం | –మూడవ షట్కము |

భగవద్గీతలోని 240 లెక్చర్లలోని అంశాల సారము – 22 లెక్చర్లలో తత్త్వబోధలో వుంది. ఈ తత్త్వబోధ ప్రకరణ గ్రంథమును శ్రద్ధగా అధ్యయనం చేస్తే మీలో కొన్ని మార్పులు జరుగుతాయి. 1) నుదిటిమీద – పెసరగింజంత ఓంకార రూపంలో ఒక బుడుపు వస్తుంది. 2) నెత్తిమీద బ్రహ్మరంధ్రం దగ్గర – ఒక చిన్న బుడుపు వస్తుంది. 3) తల వెనుక – మెరుపులు, కాంతులు – దివ్యకాంతి కన్పిస్తాయి. 4) మీరు మనసులో ఏమి అనుకుంటే – అది ఖచ్చితంగా జరుగుతుంది (దైవశక్తి) సంకల్పశక్తి. 5) మీరు – ఎవరినైనా ఆశీర్వదిస్తే – అది జరిగితీరుతుంది (వాక్శుద్ధి).

**ఇలాంటి విభూతులు వస్తాయని మీరు అనుకోవద్దు.**

అయితే ఒక విషయం ఖచ్చితంగా చెప్పవచ్చు. తత్త్వబోధ శ్రద్ధగా విన్నవారికి తత్త్వబోధ వస్తుంది. అంటే ఆత్మజ్ఞానం వస్తుంది. జీవించి ఉండగానే ఆత్మజ్ఞానం వస్తే – వారిని జీవన్ముక్తులు అంటారు. అంటే మీరందరూ తప్పనిసరిగా జీవన్ముక్తులు అవుతారు. ఇది నా మాటకాదు. తత్త్వబోధ రాసిన అదృశ్యంగా ఉన్న ఆచార్యుని మాట. శాస్త్రం నమ్ముకున్నవాడు ఎప్పుడూ చెడిపోడు. ప్రపంచంలో చీకటి ఉందని బాధపడకు – నీ చుట్టూ కాంతి వలయముంది. నీ బ్రతుకు శాంతి నిలయమవుతుంది. నన్ను నమ్మండి – తత్త్వబోధలోకి ప్రవేశిద్దాం పదండి.

తత్త్వబోధ ఒక గద్యభాగంలో వున్న ఒక సంస్కృత గ్రంథం. వేదాంతమును బాగా అర్థం చేసుకోవటానికి ఉపకరిస్తుంది తత్త్వబోధ. తత్త్వము అంటే – నా స్వస్వరూపము, బోధః అంటే జ్ఞానము. తత్త్వబోధ అనగా ఆత్మజ్ఞానము.

Q. మనం ఆత్మజ్ఞానమును ఎందుకు పొందాలి? ఏమిటి అవసరం? నాకు ఏం లాభం వస్తుంది? లాభం లేని పని మనుషులు చెయ్యరు.

భగవద్గీత క్లాసులకు వస్తున్నారు అంటే – మీకు లాభం లేకపోతే రారు. ఇతరులు మిమ్మల్ని ఆశ్చర్యంగా చూస్తారు. మీరు కాలాన్ని వృథా చేసుకుంటున్నారు అని వారి అభిప్రాయం. మీకు ఈ వేదాంతంవలన – లాభం వుంది అని మీకు ఖచ్చితంగా నమ్మకం లేకపోతే మీరు రారు.

**ఆత్మజ్ఞానంవలన నాకు ఏం ప్రయోజనం?**

చాలా చాలా లాభాలున్నాయి. ప్రస్తుతానికి మనం 5 ప్రయోజనాలు చూద్దాము.

**1) జిజ్ఞాసా నివృత్తి:** – వికసించిన బుద్ధి ఉండటంవలన ప్రతి మనిషి తన చుట్టూ ఉన్న విషయాలను ఆసక్తిగా గమనిస్తాడు. ఈ క్లాసులకు ఎవరెవరు వచ్చారు? ఎంతమంది వచ్చారు? ఈ స్వామీజీ కాషాయం ఎందుకు కట్టారు? బాల్యంలో పిల్లలు అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పలేక – తల్లిదండ్రులు విసిగిపోతారు. జ్ఞానము పొందటానికి ఈ ఆసక్తే ముఖ్యకారణం. ఈ భూమ్మీద ఏమున్నాయి? భూమి అడుగున ఏమున్నాయి? ఖనిజసంపదలు. సముద్రంలో – సముద్రగర్భంలో ఏమున్నాయి? సముద్రపు లోతు ఎంత? 11 కిలోమీటర్లు. నిజమేనా!

Animal planet అని మనకు ఒక TV Channel ఉంది. Ant నుండి Elephant వరకు – వాటివాటి జీవనవిధానాల్ని మనకు స్పష్టంగా చూపిస్తారు. ఆకాశంలో ఏమి ఉన్నాయి? నక్షత్రాలు, సూర్యమండలం, చంద్రమండలం.

ఈ సృష్టి ఏమిటి? ఎప్పుడు మొదలైంది? సృష్టికర్త ఎవరు? దైవం ఉన్నాడా? ఉంటే ఎలా ఉంటాడు? ఎక్కడ ఉన్నాడు? భగవంతుడు – ఈ సృష్టిని ఎందుకు చేశాడు? అసలు నన్ను ఎందుకు సృష్టించాడు? ఈ హైదరాబాద్‌లోనే నన్ను ఎందుకు ఉంచాడు? అసలు – ఈ జీవితానికి ఆది-అంతం ఎక్కడ? నా పూర్వజన్మ ఏమిటి? నా భవిష్యత్తు జన్మ ఏమిటి? మరణించిన తర్వాత నేను ఏమవుతాను?

వికసించిన బుద్ధివలన మనిషికి ఇలాంటి ఎన్నో ఎన్నెన్నో ప్రశ్నలు ఉదయిస్తాయి.

**ముఖ్యంగా మూడు ప్రాథమిక అంశాల గురించి మనిషి తెలుసుకోవాలని అనుకుంటాడు**

1) జీవుడు, 2) జగత్, 3) ఈశ్వరుడు. జిజాస అంటే ఆసక్తి. ముఖ్యంగా నేనెవరు అనే జిజ్ఞాస ప్రధానమైనది. నా జీవితం స్వతంత్రమైనదా? లేక ఇతరులమీద ఆధారపడినదా? ఎందుకని నా జీవితంలో నా అనుమతి లేకుండానే కొన్ని సంఘటనలు జరిగిపోతున్నాయి? ఇలాంటి ఎన్నో ప్రశ్నల పరంపర వస్తాయి.

**ఈ ప్రశ్నలు – పిల్లలు – తల్లిదండ్రుల్ని అడుగుతారు. తల్లిదండ్రులు సమాధానాలు చెప్పరు, చెప్పలేరు. ఏమి చెప్పాలో వారికి తెలియదు.**

పిల్లలు పెరిగి పెద్దవారవుతారు. వారి పిల్లలు వారిని ఇవే ప్రశ్నలు అడుగుతారు. వారు కూడా – జవాబు చెప్పలేక తలలు పట్టుకుంటారు.

**ఈ ప్రశ్నలు – ఇలాగే తరతరాలుగా ప్రశ్నలుగా మిగిలిపోయాయి.** ఎవరికీ జవాబులు తెలియవు. **అజ్ఞానము**వలన మనిషికి ఆందోళన వచ్చి, ఏదో వెలితి, ఏదో కొరతతో మానసిక అశాంతితో, అసంతృప్తితో జీవించి కన్నుమూస్తాడు.

నేను – ఇప్పుడు మీకు – తత్త్వబోధ గురించి చెబుతున్నాను. ఇక్కడ నా ప్రక్కనే ఒక పెట్టె ఉంది. దానిమీద ఒక గుడ్డ కప్పారు. మీరు నేను చెప్పే ప్రసంగం సరిగా వినలేరు. ఆ పెట్టెలో ఏముంది? ప్రసాదమా, తత్త్వబోధ పుస్తకములా – అని మీ మనసు పరిపరి విధాల ఆలోచిస్తుంది. నా తత్త్వబోధ లెక్చర్ గాలిలో కల్సిపోతుంది.

మీరు రోడ్డుమీద నడుస్తున్నారు. దారిలో నలుగురు గుమిగూడితే – మీరు ఆలోచిస్తారు. ఏమైవుంటుంది? ఏం జరిగివుంటుంది?

కాబట్టి ఆత్మజ్ఞానంవలన ఈ ప్రాథమిక అజ్ఞానం తొలగిపోతుంది. నేనెవరు? నేను ఇక్కడ ఎందుకున్నాను? నా గమ్యం ఏమిటి? నేను సరైన మార్గంలో ప్రయాణం చేస్తున్నానా? ఈ ప్రశ్నలకు జవాబులు లభిస్తాయి. నీ ఆసక్తి అనే దాహం తీరిపోయి, మానసిక ప్రశాంతత, ఆనందం లభిస్తాయి.

**జిజ్ఞాసానివృత్తి. ఇది ఆత్మజ్ఞానం వలన మొదటి ప్రయోజనం.**

**2) విద్యానంద ప్రాప్తి:** ఆత్మజ్ఞానంవలన ఆత్మానందం లభిస్తుంది. నీకు ఏదైనా రుచికరమైన ఆహారం తింటే ఆనందం కలుగుతుంది. అది భౌతిక ఆనందం. సంగీతం విన్నావు – మానసిక ఆనందం లభించింది. ఇది కొంచెం better. ఆత్మ గురించి తెలిస్తే ఆనందం – the best. అది విద్యానంద. మనం చిన్నప్పుడు ఆర్కమెడీస్ principle అని చదువుకున్నాము. బాత్‌రూమ్‌లోనుండి నగ్నంగా రాజు దగ్గరికి పరుగులు పెట్టాడు సైంటిస్టు ఆనందంతో. కాని studentsగా మనకు అంతగా ఆనందం కలుగదు. మనకు పరీక్షలు, మార్కులు గుర్తుకువస్తాయి. ఆర్కమెడీస్‌లాగా ఆనందించలేము.

ఆత్మ విద్యానందవలన ఆనందం కలుగుతుంది. ఎందుకు? మనకు మన గురించి – స్పష్టంగా చెబుతుంది గనుక. వేదాంతం చెబుతుంది – నేను అనంతమైన బ్రహ్మను అని. లోపంలేని **మనిషిని అని. కాని నా గురించి నాకు – కొన్ని నిర్దిష్టమైన, స్థిరమైన అభిప్రాయాలున్నాయి.** నేను ఒక అసమర్థుడిని, అవివేకిని. 8th class fail అయ్యాను, 10th class fail అయ్యాను. తెలివితేటలు అంతంత మాత్రం. నా భార్య/భర్త/పిల్లలు నా మాట వినరు. మా ఆఫీసులో వారు కూడా నన్ను ఒక అప్రయోజకునిలా చిన్నచూపు

చూస్తారు. కాని శాస్త్రం – **నన్ను బ్రహ్మ అని ఆకాశానికి ఎత్తేస్తుంది.** కాని నా self imageని పెంచుకోవటానికి నేను నిరంతరం తాపత్రయ పడిపోతూ ఉంటాను. జుట్టుకు నల్లరంగు వేసుకుంటాను, నొసలు కూడా. చట్టి ముక్కును plastic surgery ద్వారా అందంగా అమర్చుకున్నాను. నా పలువరుస alignment change చేసుకున్నాను. చిరునవ్వుకు 4 muscles ముఖంలో స్పందిస్తే చాలు. ఏడుపు ముఖానికి 80 muscles స్పందించాల్సి ఉంటుంది అంటారు డాక్టర్లు. ఎన్ని మార్చుకున్నా ముఖానికి చిరునవ్వు రాదు. ఎన్నో మిలియన్స్, బిలియన్స్ డాలర్లు ఖర్చు పెడుతున్నారు. ఈ లోకం, ముఖానికి ఆర్టిఫిషియల్ చిరునవ్వు, ఆర్టిఫిషియల్ అందంకోసం. అంతా అరువు తెచ్చుకున్న అందమే. ఈ society లో అంతా కృత్రిమత్వమే. సహజత్వం లేనేలేదు.

అందుకే మన ఇంటికి ఎవ్వరూ ఫోన్ చేయకుండా రావటం మనకు ఇష్టం ఉండదు. మన డొల్లతనం బయటపడిపోతుందని మనకు భయం. ఫోన్ చేసివస్తే, మనకు మేకప్ చేసుకుని వారికి అందంగా కన్పించే అవకాశముంటుంది. నా వ్యక్తిత్వంమీద నాకు అంతులేని అసంతృప్తి. నేను విగ్ తీసి రెస్ట్ తీసుకుంటున్నప్పుడు మా ఇంటికి ఎవరూ రాకూడదు. నా బట్టతల బయటపడిపోతుందనే భయం. విద్యానందవలన నిత్యశుద్ధబుద్ధముక్త అసంగ, సర్వగత, స్వరూపః, తత్త్వమసి. అని తెలుస్తుంది

**ఆ self imageమీద భయం పోయి, భ్రాంతి పోయి, ఆత్మసౌందర్యంమీద, తత్త్వమసిమీద, నిశ్చయజ్ఞానం కలిగింది. ఇదే విద్యానందప్రాప్తి. రెండవ ప్రయోజనం.**

**3) కార్పణ్య నివృత్తి:** Self knowledge వలన వచ్చిన నిత్య ఆనందం, విద్యానందం, ఆత్మానందం. నాకు 24/7 అన్నివేళలా ఉంటుంది. అది వచ్చిపోయేది కాదు. అన్ని ఆనందాలూ అనిత్యం. కాల-దేశ పరిచ్ఛేదం. కాని ఇది అలా కాదు. సంగీత ఆనందం సంగీతం ఉన్నంతసేపు మాత్రమే ఉంటుంది. దానికి ఆది-అంతములున్నాయి. దానికి చాలా షరతులున్నాయి. నీ "వినికిడి శక్తి" మీద ఆధారపడివుంది.

డ్రామా, ఆనందం, కాలంలో వచ్చిపోయే విషయానందములు. విషయానందములవలన ఆందోళన, ఒత్తిడి, భయం, నిరాశ ఉంటాయి.

ఊహించండి – అది ఒక పెద్ద ఆడిటోరియమ్. ఆరువేల మంది ఆసీనులవుతారు. మా గురువు గారు – స్వామి పరమార్థానంద గారి ఉపన్యాసముల పరంపర 15 రోజులు వరుసగా జరుగుతాయి. వారిని మనం మొదటి ప్రశ్న ఏం అడుగుతాం? మీ వద్ద generator ఉందా అని. మనకు మన విద్యుచ్ఛక్తి మీద నమ్మకం లేదు గనుకే; ప్రత్యామ్నాయంగా జనరేటర్ ఉండాలి. కార్పొరేషన్ నీటిమీద మనకు నమ్మకం లేదు. ఇంకా ఇది సరిపోదని బోర్‌వెల్‌ని పెట్టుకుంటాం. Unpredictable Income వలన మన కుటుంబం ప్రశాంతంగా బ్రతకగలదా? ఒక నెలలో ఆదాయం 20 వేలు, మరొకనెలలో వేయి రూపాయలు మాత్రమే. Unpredictable source ఎప్పుడూ ఆదుర్దాని కలుగజేస్తుంది. వ్యవసాయదారుడు పంట వేసి, వానమీద ఆధారపడతాడు. ఊహించినట్లుగా సకాలంలో వానలు పడకపోతే నష్టపోతాడు, దిగులు పడతాడు.

విషయానందంవలన తాత్కాలిక ఆనందం కలుగుతుంది. కాని ఆత్మానందం ఒక standby గా, store house గా వుండి, శాశ్వత ఆనందం దక్కుతుంది. మన నెలసరి ఆదాయానికి ఏదైనా కొంత ధనాన్ని, బంగారాన్ని standby గా పెట్టుకుంటాం (real estate).

తెలివిగల మనిషి – అశాశ్వతమైన వస్తువునుండి శాశ్వతమైన ఆనందాన్ని ఆశించడు. శాస్త్రం – విద్యానంద, విషయానందమునకు ఒక standby గా ఉంటుందని చెబుతుంది. ఒక్కసారి మనకు standby ఉందని తెలిస్తే, మనకు relaxation. Laptop కి – UPS – Uninterrupted Power Supply. Electricity కి generator standby. Advantage of standby is relaxation. No desperation dependence on unpredictable factor is desperation.

జగత్తునుండి ఆనందం దొరికితే మంచిదే. ఒకవేళ విషయానందం దొరకకపోతే, నాకు ఆత్మానందం ఆలంబనగా వుందనే భరోసా ఉంది. విద్యానంద అంటే ఆత్మానంద. ఆత్మజ్ఞానము వలన కలిగిన ఆనందం. ఇది మూడో లాభము. Freedom from desperation, helplessness. Sanskrit లో కార్పణ్యనివృత్తి అంటారు. No stress, no strain. ఈ రోజుల్లో – stress & strain ఒక చర్చనీయాంశంగా మారింది. seminar లు conduct చేస్తారు. ఒత్తిడిలేని, ఆందోళన లేని జీవితం అనే అంశం. కాని నిర్వాహకులకు ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతుందా అని ఒత్తిడి. ఎందుకంటే, ఎలక్ట్రిసిటీ ఉండదు, power fluctuations. How to be free from stress & strain అనేది అంశం. Power-cut వలన ఆందోళన. ఇది మూడో ప్రయోజనం. ఆత్మానంద అనేది నాకు అందుబాటులో ఉంటే – విషయానందం వున్నా, లేకున్నా నేను ఎక్కువగా చలించను.

**4) ఆఘాత నివృత్తి:** మన జీవితాలు ఆనందమయం కాదు. వడ్డించిన విస్తరి కాదు. Bed of roses కాదు. దుఃఖాలయం జీవితం. Life is not always a bed of roses. It is not always smooth sailing. చాలా విషయాలు, చాలా పనులు – మన ప్లాన్ ప్రకారం అనుకున్నవి, అనుకున్నట్లుగా జరుగుతాయి. కాని కొన్ని కొన్ని సంఘటనలు మనం అనుకున్నట్లు జరగవు. మన ఇష్టానికి వ్యతిరేకంగా జరిగి, మనకు శోకాన్ని, బాధల్ని మిగులుస్తాయి. కాబట్టి, జీవితం – ఒక మిశ్రమము – దుఃఖాలయం, సుఖాలయం కూడ. ఒకే నాణానికి ఒక పక్క సుఖ అనుభవాలు, రెండో పక్క దుఃఖ అనుభవాలు ఉంటాయి. దుఃఖాల్ని సుఖాలుగా మార్చుకోవటానికి ప్రతి మనిషి ప్రయత్నిస్తాడు.

Power పోతే generator పెట్టుకుంటాం ; laptop కి UPS – Uninterrupted Power Supply పెట్టుకుంటాం. వేసవితాపం భరించలేక AC పెట్టుకుంటాం. ఆటోలు, టాక్సీలు ఎక్కలేక ఒక కారు కొనుక్కుంటాము. చాలా సమస్యలకు మనకు పరిష్కారాలు దొరుకుతాయి. కాని కొన్ని సమస్యలకు పరిష్కారాలు ఉండవు. మనకుగా మనం పరిష్కరించుకోలేని సమస్యలు కోకొల్లలు.

డాక్టర్లకు అర్థంకాని రోగాలుంటాయి. నీవు ఈ జబ్బుతో బాధపడవలసిందే అని చేతులెత్తేస్తారు. **ఇడియోపతిక్ డిసీజ్.** When the condition of the patient is pathetic, such disease is called idiopathic diseases. Why? No BP, No sugar, No indigestion, No acidity. అన్ని అవయవాలూ సవ్యంగా పనిచేస్తున్నాయి. కాని continuous fever, continuous headache. ఇలా ఏదో దేహబాధలుంటాయి. డాక్టర్‌కి అంతుబట్టదు ఆ జబ్బు.

ఇదొక ఉదాహరణ. ఇలాంటివి ఎన్నో సమస్యలుంటాయి నీ జీవితంలో. నీ కుటుంబసభ్యులు నీ మాట వినరు, వింతగా ప్రవర్తిస్తారు. నీ భార్య/భర్త, అత్తమామలు, తల్లిదండ్రులు, వయస్సులో ఉన్న నీ పిల్లలు, కొంతమందిని నీకు అనుకూలంగా మార్చుకోగలవు. కాని చాలామంది నీకు ప్రతికూలంగా ప్రవర్తిస్తారు.

శ్రీకృష్ణుడు గీతలో అంటాడు – అపరిహార్యే అర్థే – choiceless situation, which you have to live with. You can't escape. కొంతమంది ఈ సమస్యలకు పరిష్కారం దొరకక, ఆత్మహత్య చేసుకుంటారు. కాని, వారు తాగిన మందు పనిచేయక తిరిగి బతుకుతారు. పరిహార్యం అంటే పరిష్కరించ గలిగిన సమస్యలు; అపరిహార్యం అంటే పరిష్కరించలేనివి. మన రోడ్లు బాగుపడవు. ఎవరో తవ్వుతారు – ఎందుకు త్రవ్వారో వారికే తెలియదు. అపరిహార్య అర్థ.

అపరిహార్య అంటే remediless; అర్థ అంటే situations అని అర్థము. Choiceless situations. So we can't find a remedy for choiceless situations. Why?... That's why they are called choiceless situations. Remedy ఉంటే– choiceful situations అనేవారమే గదా! (పరిష్కరించలేని సమస్యలు). పరిష్కారం లేని సమస్యలు. కాని శాస్త్రం ఏమంటుందంటే– అటువంటి విపత్కర, వింత సమస్యలు పరిష్కారం లేనివి కూడా, నిన్ను బాధించకుండా ఉపశమనం కలిగిస్తుంది అని. శాస్త్రం situations ను మార్చదు. కాని దానివలన కలిగే బాధను, దుఃఖాన్ని మారుస్తుంది. తట్టుకునే శక్తిని, ధైర్యాన్ని ఇస్తుంది.

ఉదాహరణకు – ఒకే కుటుంబంలోని వ్యక్తులు అందరూ ఒక సంఘటనకు ఒకేలాగా స్పందించరు. ఇంట్లో ఒక బొమ్మ కిందపడి ముక్కలయింది. ఆ సంఘటనవలన, మీ పిల్లలు క్రిందపడి ఏడుస్తారు, రోదిస్తారు. కాని అమ్మకు అంతగా దుఃఖం వుండదు. జీవన్ముక్త స్థితిలో ఉన్నట్లు బిడ్డను ఊరడిస్తుంది. ఆ బొమ్మ పగిలితే, మరొక బొమ్మను కొనుక్కోవచ్చులే అంటుంది. సంఘటనలు మారవు. మన ప్రతిచర్యను నివారించకోగలం.

ఎవరో ఒక మంచి ప్రయోగాత్మకమైన ఉదాహరణ చెప్పారు. మూడు గ్లాసులు తీసుకోండి. ఒకపక్క గ్లాసులో ice water, మరొకపక్క గ్లాసులో hot water, మధ్య గ్లాసులో warm water నింపండి. గోరువెచ్చని, చల్లని, వేడి నీటితో నింపారు. ఇప్పుడు మీరు మీ చేతివేళ్ళల్లో ఒక వేలును ice water లోనూ, ఒక వేలును వేడినీటిలోనూ ముంచి, అదే వేలును మధ్య గ్లాసులోని గోరువెచ్చని నీటిలో ముంచండి. మధ్య గ్లాసులో temp. రెండు వేళ్ళకు సమానమే. కాని నీ చేతివేళ్ళు – ఎవరి చేతివేళ్ళో కాదు, నీ own fingers – స్పర్శ అనుభవాలు వేరుగా ఉంటాయి. చల్లని నీటిలో ముంచిన వేలు – చాలా వేడిగా ఉన్నట్లు అనుభూతి చెందుతుంది. వేడినీటిలో ముంచిన వేలు – చాలా చల్లగా ఉన్నట్లు అనుభూతి చెందుతుంది. దీనినిబట్టి మనకు ఏమి అర్థమయ్యింది. ఒకే సంఘటనకు మన ప్రతిచర్యను మార్చుకోవచ్చు.

పరిస్థితులు మన ఆధీనంలో ఉండవు. కాని ప్రవర్తన మన ఆధీనమే. జగత్తులోని సంఘటనలు మనం మార్చలేము. కాని ప్రతి స్పందనను – మార్చుకోగలము – శాస్త్రం అధ్యయనం ద్వారా. నీ కుటుంబసభ్యుల ప్రవర్తనను నీవు మార్చలేవు. కాని ప్రతిస్పందనను నివారించుకోగలవు. స్పందనకు సంస్కృతంలో అర్థం ఆఘాతః, Trauma; deep & permanent injury – మన కుటుంబసభ్యుల వింత ప్రవర్తనవలన కలిగే గుండెనొప్పిని నివారించుకోవచ్చు.

మన ప్రాణస్నేహితుల ప్రవర్తన, ఆఫీసులో జరిగే కొన్ని సంఘటనలూ – మనస్సులో ఒక మాయని మచ్చలాగా ఉండి, నిరంతరం మనల్ని బాధిస్తాయి. Depression లోకి వెళ్ళేలా చేస్తాయి. ఈ మచ్చను – సంస్కృతంలో ఆఘాతః అంటాం. ఆత్మజ్ఞానం ఒక shock absorber లాగా పనిచేస్తుంది. ఆ నొప్పిని నివారిస్తుంది. రోడ్డుమీద గుంతలు పూడ్చలేము, కాని మన కారుకి shock absorber ఉంటే, ఆ గుంతలు మనల్ని బాధించవు. ఆత్మజ్ఞానం అనే shock absorber వలన దుఃఖనివృత్తి కలిగి, సామాన్యజీవితం గడపగలుగుతాం. ఇలా మనస్సుని ధృడపరుచుకోవటాన్ని, mental immunity ని, మానసిక సంసిద్ధతను ఆఘాతనివృత్తి అంటారు.

ఆ నాలుగు ఏమిటి? జిజ్ఞాసా నివృత్తి, విద్యానందప్రాప్తి, కార్పణ్య నివృత్తి, ఆఘాత నివృత్తి.

**5) దక్షతా ప్రాప్తి:** మన దైనందిన జీవితంలో మనకు రెండు సంఘటనలు ఎదురు బొదురుగా జరుగుతుంటాయి. అవి **కర్తా–భోక్తా.** ఒకటి ఏమిటంటే – మనకు నిరంతరం అనుభవాలు ఎదురవుతాయి. భోక్త – the receiver. వ్యక్తులు, బంధువులు, సంఘటనలూ – ఇది Receiver 1 భోక్తా 1.

మరొకపక్క – నా ప్రతిస్పందన. అవి తీపి అనుభవాలు, చేదు అనుభవాలు, మిశ్రమ అనుభవాలు, ఏవైనా కావచ్చు. Emotional reactions. Receiver & Reactor – రాగ, కామ, క్రోధ, లోభ, మోహ, మదమాత్సర్యాలు కర్తాగా నేను చాలా పనులు చేయాలి. నా ముందు చాలా గమ్యాలున్నాయి. పిల్లల్ని పైకి తీసుకురావాలి. ఒక కొడుకు B.Com 1st Year, మరొకడు Inter 1st year, అమ్మాయి 8th class. ఒకర్ని డాక్టర్, ఒకర్ని ఇంజనీర్, అమ్మాయిని C.A. చెయ్యాలి. నా జీవితానికి సరిపడా agenda ఉంది. మధ్యలో తాత్కాలిక గమ్యాలు వచ్చి చేరతాయి. ఇది నా "కర్తా" personality.

**భోక్తా & కర్తా. Receiver of experiences & performer of actions.**

"భోక్తా & కర్తా" ఈ రెండూ ఒకదానిమీద మరొకటి ఆధారపడివుంటాయి. ఒకే నాణేనికి – ఒకటి బొమ్మ, మరొకటి బొరుసు. భోక్త effect కర్తమీద ఆధారపడుతుంది. Sport లో కూడ ఆటగాడి ప్రతిభ – తమ జీవిత సంఘటనలు నిర్ణయిస్తాయి. తన తల్లిదండ్రుల కష్టాలు, తన విఫలమైన ప్రేమ తన ఆటను దిగజారుస్తాయి. Tennis లో No.1, No. 22 గా మారిపోతుంది. ఎందుకని? తన personal జీవితసంఘటనలు మార్చేస్తాయి. భోక్తా disturb అయితే, ఆ disturbance కర్తమీద పడుతుంది. భోక్తాకు కలిగిన disturbance, కర్త efficiency మీద ప్రభావం చూపుతుంది.

ప్రొద్దున్నే – ఏదైనా ఒక చిన్న సమస్య వస్తే, mind disturb అయితే, రోజంతా ఆ సమస్యతోనే సతమతమైపోయి, రోజువారీ చేసే పనులు సరిగా చేయలేవు. చాలా తేడా తెలుస్తుంది. నా క్లాసుకి వచ్చేముందు మీరు ఇంట్లోగాని, మరెవరితోనైనా గాని కొట్లాడితే, నా క్లాసుని – ఈ తత్త్వబోధను సరిగా వినలేరు. కారు పార్కింగ్ వద్ద గొడవ నా క్లాసుని విననివ్వదు. భోక్తా improve అయితే, కర్తా improve అవుతుంది.

4వ ప్రయోజనం – ఆఘాతనివృత్తి అని చెప్పుకున్నాం కదా! shock absorber ద్వారా బాధల్ని మర్చిపోతున్నావు. అలాగే భోక్తాకు shock absorber పెట్టుకుంటే, as కర్తా – నీ performance బావుంటుంది. ఆఘాత నివృత్తివలన – దక్షతాప్రాప్తి కలుగుతుంది. కర్త – బాగా పనులు చేయగలుగుతుంది. భోక్తా పెద్దగా ప్రభావితం కాలేదు. కాబట్టి కర్తా మంచిగా పనిచేస్తుంది. Improvement of the efficiency of whatever you choose to do in life. As a భోక్తా, నీకు shock absorber వుంది గదా! అందుకని మనసు ప్రశాంతంగా ఉంటుంది. నీ దక్షత పెరుగుతుంది.

పిల్లలలో మీరు ఈ విషయం గమనించవచ్చు. ఇంట్లో ఏవైనా కీచులాటలు జరిగితే వారు exam సరిగా రాయరు. Q. paper లో choice ఉంటుంది. అయినా మొదటి ప్రశ్నకు జవాబు సరిగా తెలియకపోతే దుఃఖపడతారు. రెండవ ప్రశ్న బాగా తెల్సిందే అయినా – disturbed mind ఉండటం వలన సరిగా రాయలేరు. Restless mind వలన పరీక్ష overall గా చెడగొడతారు. మానసిక ఒత్తిడి లేకపోతే, భోక్తా child ఖంగారు పడకపోతే, కర్తా child, Q.paper చక్కగా choice of questions ని ఉపయోగించుకుని 100% మార్కులు సంపాదించగల్గివుండేది.

పుట్టినప్పుడు start అయిన గుండె, public speech వరకు ఆడుతుంది – నిరాటంకంగా. మొదటిసారి Public speechఎంతో ఒత్తిడి కలుగజేస్తుంది. Try చేయండి. Total thoughtless state. నిర్వికల్పక సమాధి వచ్చేస్తుంది. Blank mind అవుతుంది - prepare అయ్యింది మొత్తం మర్చిపోతారు. దక్షత అంటే efficiency; ప్రాప్తి పొందటం. అనగా సమర్ధవంతంగా, నేర్పుగా పనిచేయటం.

అనపేక్షతు శుచిర్దక్షః దాసీనోగతః వ్యథః – Increasing your efficiency in every field. ఇది 5వ ప్రయోజనం. ఈ అయిదు ప్రయోజనాలు ఆత్మజ్ఞానంవలన పొందవచ్చు.

మీకు ఆత్మజ్ఞానంమీద interest ఉంటే, మీరు నా తత్త్వబోధ next class, II class attend అవ్వండి.

# తత్త్వబోధ - లెక్చరు 2

1వ లెక్చర్‌లో ప్రాథమిక వేదాంత గ్రంథమైన తత్త్వబోధ గురించి చూశాము. తత్త్వబోధ అనగా self knowledge. ఆత్మజ్ఞానము. ఆత్మజ్ఞానముయొక్క ప్రయోజనాలు చెప్పుకున్నాము. చాలా లాభాలు చెప్పారు శాస్త్రంలో. నేను మీకు అయిదు మాత్రమే చెప్పాను.

**1) జిజ్ఞాసానివృత్తి:** నేను ఎవర్ని? ఎక్కడినుండి వచ్చాను? ఎక్కడికి వెడుతున్నాను? ప్రతి మనిషికి ఇటువంటి ఆలోచనలు సహజంగా వస్తాయి. ఆ ప్రశ్నలకు తృప్తిగా జవాబులు దొరికాయి. Intellectual satisfaction. నా దాహం తీరింది. Removal of the basic quest or urge to know about ourselves.

**2) విద్యానంద ప్రాప్తి:** A happiness or joy born out of the discovery of my real nature. నా స్వభావము నాకు తెలిసింది. కాబట్టి నేను ఆనందంగా ఉన్నాను. నేను అసంపూర్ణమైన జీవుణ్ణి గాదు. పరిపూర్ణమైన, Limitless, Infinite బ్రహ్మను. ఆత్మజ్ఞానము శాశ్వతమైనది. మిగిలినవి కాలంలో వచ్చిపోయే ఆనందాలు. ఈ దేహం, ఈ ధనం – కాలగర్భంలో కలిసిపోయేవే. కాని ఆత్మజ్ఞానం మాత్రం కాలాతీతం. ఎవరితోనైనా పంచుకుంటే కరిగిపోయేది. తరిగిపోయేది కాదు.

శ్లో॥ న చోరహార్యం, న చ రాజహార్యం, న భ్రాతృభాజ్యం,
న చ భారకారే, వ్యయేకృతే వర్ధత ఏవ నిత్యం,
విద్యాధనం – సర్వధనాత్ ప్రధానం

తా॥ ఆత్మజ్ఞానం దొంగలు ఎవరూ అపహరించలేరు. Govt. tax లాగా తీసుకోలేదు. బంధువులు తీసుకోలేరు. ఆత్మజ్ఞానం ఒక burden కాదు. ఎవరితోనైనా పంచుకుంటే ఆత్మజ్ఞానం పెరుగుతుంది. తరగదు. విద్యాధనం – సర్వధనాత్ ప్రధానం, విద్యానంద – శాశ్వతంగా ఉండే ఆనందం. Permanent source of joy.

**3) పారతంత్ర్య నివృత్తి లేక పారవశ్య నివృత్తి లేక కార్పణ్య నివృత్తి.**

విద్యానంద – ఆత్మానంద అనే శాశ్వతానందం నా వద్ద ఉంది గనుక, మూలధనంగా ఉంది గనుక, నేను ఈ జగత్తు ఇచ్చే చిన్న చిన్న విషయానందంమీద ఆధారపడను. ఈ లౌకిక సుఖాలకు బానిసను కాను. జగత్తు నాకు ఆనందం ఇవ్వవచ్చు, ఇవ్వక పోవచ్చు. నావద్ద శాశ్వతమైన విద్యానందం లేక ఆత్మానందం ఉంది. కాబట్టి నాకు బెంగలేదు. బ్యాంక్‌లో Fixed deposit వుంది, నాకు బెంగ లేదు. Borewell water ఉంది కాబట్టి municipal water మీద నేను ఆధారపడను. ఆత్మానందం అనే మూలధనం నా వద్ద భద్రంగా ఉంది గనుక, జగత్తు ఇచ్చే చిల్లర ఆనందాలమీద నేను ఆధారపడను. Reduction of desperate dependence upon the joy given by worldly people, relatives, position, Govt. (Freedom from desperate dependence on the world.)

**4) ఆఘాతనివృత్తి:** ఆత్మజ్ఞానం ఒక shock absorber లాగా నాకు ఉపయోగపడుతుంది. దైనందిన జీవితంలో తగిలే ఎదురుదెబ్బలు నేను లెక్కచేయను. నా కారుకి shock absorber ఉంటే – రోడ్డుమీద ఉన్న గుంతలు నన్నేమీ కదిలించలేవు. లేకపోతే నాకు psychological spondilitis వస్తుంది. (depression, anxiety, fear, etc.). Freedom from that. ఆఘాతనివృత్తి – సంస్కృతంలో ఆఘాత అనగా shock; జ్ఞానులు షాక్‌కు గురికారు.

**5) దక్షతాప్రాప్తి:** నాకు ఆత్మజ్ఞానం అనే shock absorber ఉంది గనుక నా మైండ్ సమతుల్యంగా balanced గా ఉండి, రాగద్వేషాలకు అతీతంగా ఉంటుంది. ప్రశాంతంగా ఉన్న మనస్సులో భావోద్రేకాలు, రాగద్వేషాలు (emotional disturbances) ఉండవు. E.Q., I.Q. కంటే important అని కొత్తగా scientistలు psychologistలు అంటున్నారు. EQ = Emotional Quotient; IQ = Intelligent Quotient. Problems కి డీలా పడకుండా తట్టుకుని నిలబడతాడని అర్థం. భావోద్రేకాల నియంత్రణ ముఖ్యం.

రెండు మూడు లైనులు డిగ్రీలున్నవాడు కూడా EQ లేనిదే డీలాపడిపోతాడు. EQ గనుక ఉంటే, డిగ్రీలు లేకపోయినా నెగ్గుకువస్తాడు. EQ వలన తనకున్న కొద్దిపాటి తెలివితేటల్ని పూర్తిగా సద్వినియోగపరచుకుంటాడు. Emotional disturbances (భావోద్వేగాల పరంపర) ఒక VIRUS లాంటిది brain అనే computer కి. (VIRUS - Imp.) Vital, Information, Resources Under Seize = VIRUS. అంటే – అందుబాటులో లేవని అర్థం. నా తెలివితేటల్ని టెర్రరిస్టులు అపహరించారు. Self knowledgeవలన ఈ VIRUSతో ఆగిపోతుంది.

శ్రీకృష్ణుడు గీతలో అంటాడు - అనపేక్షః ప్రాప్తిదక్షః ఉదాసీన.......

ఇంతవరకు last class లోచూశాం.

What is the source of self knowledge? Where can we find this knowledge? అపరావిద్య Physics, Chemistry పుస్తకాలలో దొరకదు.

Physics book లో physics knowledge ఉంటుంది, chemistry book లో chemistry knowledge ఉంటుంది. ఏ science book లోనూ self knowledge ఉండదు. అందుకే గొప్ప గొప్ప శాస్త్రజ్ఞులు కూడా, జీవిత సమస్యలు ఎదుర్కోలేక డీలా పడిపోతారు. వారికి ఎన్నో లైన్ల డిగ్రీలుంటాయి... M.A; Ph.d, F.R.C.S. ఇలా. Spouse తో problem, పిల్లలతో problem - ఎదుర్కోలేరు. Flat అయిపోతారు. విద్యాసంబంధమైన డిగ్రీలు ఎన్నివుండి ఏంలాభం?

సాంప్రదాయబద్ధమైన శాస్త్ర అవగాహన ఉండాలి. కాబట్టి మన శాస్త్రాన్ని 4 దశలుగా చెబుతారు - 4 layers of scriptures, self knowledge గురించి.

**1) వేదములు లేక శ్రుతులు - original layer** - భగవంతుడు స్వయంగా ఇచ్చినవి ఋషులకు. ఋషులు స్వయంగా వారి చెవులతో విన్నారు. వారియొక్క సాత్త్వికబుద్ధివలన. TVకి Transmission centre, Receiving centre రెండూ ఉంటాయి. Remote నొక్కితే ABN, ETv ఛానెల్స్ వస్తాయి- అలాగే Transmission centre భగవంతుడు; Receiving centre ఋషులు; ఋషులు ధ్యానముద్రలో ఉన్నప్పుడు Lord's teachingకి connect అవుతారు. Transmission centre కి tune చేస్తే TV programme చూడవచ్చు; అలా అన్నమాట. The reception centre, transmission centreకి tune అయితే, TV programme చూడవచ్చు. **రిసీవతే ఇతి ఋషిః** (నిజమైన సంస్కృతపదం కాదు, funny గా coin చేసిన word). వేదాలు అంటే source of knowledge.

**2) స్మృతి** - ఋషులు శ్రుతుల్ని వివరిస్తూ, స్మృతులు రాశారు, రచించారు. ఋషులు authors of స్మృతి; శ్రుతులకు ఋషులు authors కాదు. శ్రుతులను విపులంగా రాశారు.

**3) సూత్రాలు** - వ్యాసమహర్షి బ్రహ్మ సూత్రాలు రాశారు. మొత్తం 555 సూత్రాలున్నాయి. Logical support ఇచ్చి శ్రుతులను, స్మృతులను అర్థమయ్యేటట్లు supporting గా రాశారు. Rational intellect, Reasoning intellect - satisfy అయ్యేట్లు రాశారు. సూత్ర literature శ్రుతులను, స్మృతులను - support చేస్తుంది. తర్కం ద్వారా, న్యాయం ద్వారా. న్యాయం అంటే Reasoning.

ఈ మూడు శాస్త్రంలో చాలా ముఖ్యమైనవి. Foundations or pillars of our traditional wisdom. **ఈ మూడు కలిపి ప్రస్థానత్రయం అంటారు (శ్రుతి, స్మృతి & సూత్ర). ప్రస్థాన అంటే the method of gaining knowledge.** ఆత్మజ్ఞానం పొందే పద్ధతిని **ప్రస్థానం** అంటారు. The way of knowing; the path of knowing. త్రయం అనగా Fundamental three. Basic pillars of our traditional wisdom. మన సాంప్రదాయానికి ప్రాథమిక స్తంభాలు.

**4) ప్రకరణాలు** - గురువులు మన గురుశిష్యపరంపరలోనివారు శంకరాచార్య, సురేశ్వరాచార్య, విద్యారణ్యలాంటి గురువులు - ప్రస్థానత్రయం అనే tank నుండి, pipes ద్వారా knowledge ని మనకు అందించారు. ప్రకరణములను ఆచార్యులు రాశారు (ఋషులు కాదు). మొదటి మూడు ఋషులందించారు; 4వది ఆచార్యులు అందించారు. ఏ భాషలోనైనా సరే ప్రకరణములు రాయవచ్చు. Self knowledge ఈ sources ద్వారా లభిస్తుంది.

మనకు ఆచార్యులు రచించిన ఎన్నో ప్రకరణ గ్రంథాలున్నాయి. సాధారణంగా మనం ప్రకరణ గ్రంథాల అధ్యయనం ద్వారానే శాస్త్ర అధ్యయనం ప్రారంభిస్తాం. ప్రస్థానత్రయంతో మన చదువును మొదలుపెట్టము.

Q. Why do we choose ప్రకరణాలు? Modern generation minds ని అర్థం చేసుకుని, ఆచార్యులు ప్రకరణ గ్రంథరచన చేశారు. Present generation కి అర్థమయ్యే భాషలో రాశారు... Telugu, Tamil, English. మూలగ్రంథాలు Sanskritలో వున్నాయి. మనం ప్రకరణములతోనే మన native language లేక English లో అధ్యయనం ప్రారంభిస్తాం. Simple ప్రకరణం - తత్త్వబోధ. మనం చదవబోతున్నాం, అధ్యయనం చేయబోతున్నాం.

తత్త్వబోధ ప్రస్థానత్రయం క్రిందికి రాదు. అది ప్రకరణ గ్రంథం. తత్త్వబోధ prose work అనగా గద్యభాగము. ఎవరు రచించారు? వాసుదేవేంద్ర సరస్వతి అనే ఆచార్యుడి శిష్యుడు రాశారు. ఇంద్ర సరస్వతి అనేది - common suffix of కంచి మఠ

పరంపర. కొంతమంది శంకరాచార్య (ఆదిశంకరాచార్య స్వయంగా రాశారని కొంతమంది అభిప్రాయం) సంతతివారు రాశారని అంటారు. తత్త్వబోధవలన మనకు 2 లాభాలున్నాయి.

1) Systematically acquired self knowledge ని అందిస్తుంది (5 fold benefit చూశాం).

2) Systematically technical terms are introduced to understand the scriptures. Jargan of a particular science. Eg. (1) A lawyer uses legal jargan; (2) Dr. uses medical jargan. Engineer కి తన jargan, dancer కి తన jargan, Science కి తన technical terms ఉన్నాయి. Technical terms ని translate చేసి చెప్పటం కష్టం. అందువలన Technical terms ని శాస్త్రంలో ఉన్నవి ఉన్నట్లుగా అర్థం చేసుకోవాలి. తెలుగులోకి లేక ఇంగ్లీషులోకి తర్జుమా చేయలేం. సంస్కృతంలో Technical terms ని "పరిభాష శబ్దాలు" అంటారు. తర్క, మీమాంస, యోగశాస్త్రం ఉన్నాయి. అన్నింటికి పరిభాష పదాలున్నాయి. భగవద్గీత స్మృతిగ్రంథం. వ్యాసులు రాశారు. మహాభారతం. ఉపనిషత్తులు – శ్రుతిప్రస్థానం, బ్రహ్మసూత్రాలు – న్యాయప్రస్థానం, న్యాయ అనగా logic, తర్కం.

**ఇప్పుడు మనం తత్త్వబోధ text proper లోకి వెళదాం.**

గద్యభాగం. 1st & last protion పద్యభాగం. 1st verse, last verse - మధ్యలో prose form. మొదట్లో పద్యం, చివరలో పద్యం, మధ్యలో గద్యం.

**ప్రార్థన: వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽ భిధీయతే॥**

ఇండియన్ కల్చర్‌లో prayerful attitude ప్రధానం. మన సాంప్రదాయంలో Prayer తో మొదలుపెట్టడం ఆనవాయితీ. Whole life prayerful, every activity is the worship of Lord. అందుకే దేవినవరాత్రిలో చివరగా ఆయుధపూజ చేస్తారు. మనం వాడే ప్రతి వస్తువును పూజిస్తాం. ఒక bus driver తన bus ని బయటకు తీసేముందు steering కి పూజచేసి బయటకు తీస్తాడు. కారుని కాని, బస్సును కాని బయటకు తీసేముందు మొదట ముందుకు తీసి, తర్వాత వెనక్కి వెళతారు. Back కి వెళ్ళాలంటే direct గా వెళ్ళరు. ఎందుకు? అదొక attitude. ఎప్పుడూ ముందుకే వెళ్ళాలని సందేశం lifeలో.

కాబట్టి మనం ప్రార్థనతో ప్రారంబిద్దాము. Success always depends on two factors: 1) Our own sincere effort ప్రయత్నం 2) ఈశ్వర అనుగ్రహం the grace of the Lord. All other factors should be favourable – అదే దైవకృప.

నేను విత్తనం వేస్తాను. కాని సకాలంలో వానలు కురవాలి. Planned గా రోడ్డుమీద బయలుదేరితే traffic jam ఉంటుంది. నా చేతిలో లేని ఈ factors అన్నింటిని దైవం అంటాం. దైవం అనగా unpredictable, uncontrollable factors అని అర్థం ఊహించలేని, నివారించలేని పరిస్థితుల్ని దైవం అంటాం. సైక్లోన్‌ను ఎప్పుడు వస్తుందో తెలుసుకోగలం కానీ, సైక్లోన్‌ను నివారించలేము. ఇదివరలో సైక్లోన్‌ను predict చేయగలిగేవారం గాదు. ఇప్పుడు science advance అవ్వటంవల్ల predict చేయగలుగుతున్నాం. ఆ ప్రదేశంలోని ప్రజల్ని ఖాళీ చేయిస్తున్నాం. సైక్లోన్‌ను నివారించటం మనవల్ల గాదు. భూకంపంను ఊహించలేం, నివారించలేం. దీనినే మనం దైవం అంటాం.

ఆ దైవం నాకు favourable గా ఉండాలి. Good luck అంటారు అన్యమతస్తులు. Good luck అని మనం అనము, దైవానుగ్రహం అంటాం. దైవం అనుకూలంగా ఉండటానికి prayer చేస్తాం. Prayer కు ఆ శక్తి ఉంది. దైవాన్ని మనకు అనుకూలంగా వుండేట్లు చేసే శక్తి ప్రార్థనకు ఉంది. **అందుకే ఈ తత్త్వబోధ – Author, Prayer తో మొదలుపెట్టి, ఈ పుస్తకం నిరాటంకంగా పూర్తికావాలని కోరుతున్నాడు.**

కాని మనం ఈ prayer ని చదివినపుడు, మనకు book complete చేయటం మన ఉద్దేశ్యం కాదు. మనకు తత్త్వబోధ బాగా అర్థంకావాలి, ఆచరణయోగ్యం కావాలని అర్థం.

మన సాంప్రదాయంలో గురువుల్ని మనం భగవంతుడిలాగా భావిస్తాం.

**గురుర్ బ్రహ్మా, గురుర్ విష్ణుః, గురుర్‌దేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పరంబ్రహ్మా తస్మైశ్రీ గురవేనమః.**

ఈ Author కి గురువే దైవం కాబట్టి, prayer to the Lord is prayer to the గురు. ఈశ్వర ప్రార్థన ద్వారా గురుప్రార్థన చేశాడు రచయిత. తత్త్వబోధ రచయిత తన నమస్కారాన్ని తన గురువుకి ఇస్తున్నాడు. వాసుదేవేంద్ర సరస్వతి యొక్క శిష్యుడు రచయిత. మనకు అంతవరకే తెలుసు. పేరు తెలియదు.

వాసుదేవేంద్ర యోగీంద్ర రచయిత – తన గురువైన వాసుదేవేంద్ర సరస్వతికి నమస్కరిస్తున్నాడు. మనం కూడా Author తో కలిసి prayer చేస్తున్నాం.

వాసుదేవేంద్ర సరస్వతి ఒక గొప్పయోగి. ఇంద్ర అంటే great. యోగి ఇంద్రః అనగా great యోగి. సింహేంద్ర means, great సింహం. మనుష్యేంద్ర means, great మనుష్య. ఇంద్ర పదానికి చివరలో వస్తే శ్రేష్ఠః, the great అని అర్థం. యోగీంద్రః means, a great యోగి. యోగ అంటే చాలా అర్థాలున్నాయి. Various యోగాసనాలు కూడా ఉన్నాయి. ఈ context లో యోగ అంటే self knowledge. యోగి అనగా the one who has self knowledge. ఆత్మజ్ఞానం కలిగిన వ్యక్తిని యోగి అంటారు ఈ సందర్భంలో. యోగి అంటే జ్ఞాని అని అర్థం.

యోగీంద్రః అనగా జ్ఞానీంద్రః అనగా great జ్ఞాని.

నేను నమస్కరిస్తున్నాను.

మరొక మాట – వాసుదేవ అంటే కృష్ణుడు అని కూడా అర్థం ఉంది. పరోక్షంగా మనం వాసుదేవేంద్ర సరస్వతితో పాటు శ్రీకృష్ణుడికి కూడా నమస్కరిస్తున్నాం. శ్రీకృష్ణుడు కూడా గురువే.

**వసుదేవసుతం దేవం, కంసచాణూర మర్దనం దేవకీ పరమానందం, కృష్ణం వందే జగద్గురుం**

జగద్గురువైన ఆ శ్రీకృష్ణపరమాత్మకు నా నమస్కారం సమర్పిస్తున్నాను.

Author ఎందుకు నమస్కరిస్తున్నాడు? నా గురువు, నా ఆచార్య, నా teacher. నాకు జ్ఞానాన్నిచ్చాడు అని. గురువువద్దకు శిష్యులు ఎన్నో ఆశించి వస్తారు. జ్ఞానం ఒక్కటి తప్ప, మిగిలినవన్నీ అడుగుతారు గురువుని శిష్యులు. ఆత్మజ్ఞానం మాత్రం అడగరు.

ఇక్కడ నా గురువు నన్ను జ్ఞానంతో bless చేశాడు. ఇక్కడ ఆత్మజ్ఞానం అని చెప్పలేదు. మనం అర్థం చేసుకోవాలి – ఆత్మజ్ఞానం అని. Author మరొక idea - Hint ఇస్తున్నాడు. Self knowledge - self studyవలన రాదు. నేను self knowledge నా గురువువల్ల, గురుబోధవల్ల మాత్రమే పొందానని చెబుతున్నాడు.

ప్రతి Research Scholar కి, Ph.D. person కి guide ఉన్నట్లే, ఈ ఆధ్యాత్మిక విద్య విషయంలో కూడా గురువు తప్పని సరిగా కావాలి. గురువు లేని విద్య గుడ్డివిద్య అంటారు.

Author అంటాడు – నా గురువు ద్వారా నాకు ఆత్మజ్ఞానం వచ్చింది. అలా గురుపరంపర సాగిపోతుంది. Translations చదివి ఆత్మజ్ఞానం పొందటం సాధ్యం కాదు. cricket కి guide ఉంటాడు, tennis కి guide ఉంటాడు, sport కి గురువు అవసరం ఉంటే, ఎంతో విలువైన ఆత్మజ్ఞానం, విషయంలో గురువు అవసరం ఉండదా!

జ్ఞానప్రదం గురు నత్వా.

I offer my prostrations తత్త్వబోధః – అభిధీయతే;

| | |
|---|---|
| అభిధీయతే | = To teach, to impart |
| తత్త్వబోధః | = The knowledge of the real self |
| తత్త్వం | = My real nature, Superior, Basic, Inner, Real, Essential, Higher Nature. |
| పెద్ద నేను | = My original nature is called తత్త్వం. |
| బోధః | = knowledge. మనం బయటకు చూసేది నిజంకాదు. |

Scientists చెప్పారు సృష్టి అనగా – Creation - combination of elements is the creation = Various molecules = Various atoms = Sub atomic particles is the creation = Energy in motion is the creation. మనం స్పష్టంగా చూసే ఈ గోడ నిజంకాదు. According to scientists, energy in motion. Energy ని చూడలేం. గోడని చూస్తున్నాను. Energy ని touch చేయలేం కాని గోడని touch చేయగలం.

Untouchable, imperceptible energy is tangible in perceptible wall. నేను చూసేది నిజం కాదు. జ్ఞానేంద్రియాల ద్వారా నేను గ్రహించేది నిజంకాదు. అలాగే నేను నిన్ను చూస్తున్నాను. నీవు నిజంగాదు. Sense organs do not report the real nature. The knowledge of the real nature, I am going to impart. నేను ఆత్మ జ్ఞానం పొందుతాను.

**ఎందుకు? 5 Fold benefitsకోసం. 5 benefits కలిసి మోక్షం అంటాం as a package. Details next class లో చూద్దాం.**

# తత్త్వబోధ - లెక్చరు 3

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**

**ముమూక్షూణాం హితార్థాయ తత్త్వబోధోஉభిధీయతే॥**

**తాత్పర్యం** – జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

**తాత్పర్యం** – జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

గురువు blessings నేను ఎందుకు కోరుతున్నాను?

తత్త్వబోధ – పుస్తకం, రచయిత, ఒక ప్రార్థనాశ్లోకంతో ప్రారంభిస్తున్నాడు. ఆ prayer ద్వారా తన గురువుని ప్రార్థిస్తున్నాడు. మన సాంప్రదాయంలో గురువు భగవంతుడితో సమానం. అందువలన గురుప్రార్థన దైవప్రార్థనతో సమానం.

తత్త్వబోధ రచయిత మనకు స్పష్టంగా తెలియదు. ఆదిశంకరాచార్య అని కొందరంటారు. మరికొంతమంది వాసుదేవేంద్ర సరస్వతి శంకర పరంపరలో వచ్చిన, తదుపరి పీఠాధిపతులను శంకరాచార్య అంటారు. మరికొంతమంది వాసుదేవేంద్ర సరస్వతి శిష్యుడు తత్త్వబోధను రచించారు అంటారు. వాసుదేవేంద్ర యోగీంద్రను సంభోదిస్తూ ప్రార్థన చేశాడు. కాబట్టి మనం వాసుదేవేంద్ర యోగీంద్ర శిష్యుడు రచించాడని అనుకుందాము.

నత్వా = నేను నమస్కరిస్తున్నాను. I offer my Namaskaras or salutations. ఎందుకు నమస్కరిస్తున్నాను?
జ్ఞానప్రదం గురు = ఆయన నాకు ఆత్మజ్ఞానం ప్రసాదించిన గురువు. గు = the darkness అంధకారం, రు = the light వెలుగు.

గురు = means darkness removing light. అంధకారం నిర్మూలించే వెలుగు.

గు = darkness or ignorance అజ్ఞానం; రు = darkness removing light అజ్ఞానమును తొలగించే జ్ఞానము.

గురువు – ఆత్మ అజ్ఞానము తీసివేస్తాడు కాబట్టి, ఆయనను గురువు అంటాం. కాంతి – బాహ్యంగా వున్న చీకటిని పోగొడుతుంది. జ్ఞానము – ఆంతరంగా, లోపల వున్న చీకటిని, అజ్ఞానాన్ని తొలగిస్తుంది.

గురుం = అజ్ఞాన తిమిరం తొలగిస్తాడు. ఎలా? జ్ఞానప్రదం – By way of lighting up of the lamp. జ్యోతిప్రజ్వలన ద్వారా, గురువు ఆత్మజ్ఞానము అనే లైటును, candle ని, జ్యోతిని వెలిగిస్తాడు.

ఎక్కడ వెలిగిస్తాడు? – శిష్యుడి హృదయంలో. if the disciple co-operates – అది చాలా ముఖ్యం. శిష్యుడికి అంగీకారం కావాలి. అంటే ఏమిటి – (1) శిష్యస్తేహం, (2) శాధి మామ్ (3) త్వాం ప్రపన్నమ్.

1) నేను నీ శిష్యుడ్ని, 2) నాకు బోధింపుము, 3) నిన్ను శరణాగతి కోరుతున్నాను అని శిష్యడు అనాలి. అలా అంటేనే శ్రీకృష్ణుడు అర్జునునికి గీత బోధించాడు.

నా గ్రంథం ఏమిటి? తత్త్వబోధః అభిధేయతే

తత్త్వం = నా స్వస్వరూపం = the real nature of oneself; ఆత్మతత్త్వం = Self; బోధః = జ్ఞానం.

తత్త్వబోధ = ఆత్మజ్ఞానం. ఈ ప్రకరణ గ్రంథం పేరే తత్త్వబోధ అని పెట్టారు.

∴ తత్త్వబోధ = ఆత్మజ్ఞానమును బోధించే గ్రంథం.

అభిధీయతే = is presented by me. నేను బోధిస్తున్నాను.

**Q. నేను ఎందుకు ఈ గ్రంథము రాస్తున్నాను.– తత్త్వబోధ?** ప్రయోజనం ఏమిటి?
హితార్థాయ. హితం = benefit. ముమూక్షూణాం – మోక్ష. ముముక్షుః = మోక్షమును కోరే భక్తుడు.

ఈ గ్రంథము ద్వారా నేను ఆత్మజ్ఞానాన్నిస్తాను. ఆత్మజ్ఞానం ద్వారా శిష్యుడు మోక్షం పొందుతాడు.

**Q. మోక్షం అనగానేమి? – ఆత్మజ్ఞానంవలన మనం 5 లాభాలు – ప్రయోజనాలు పొందుతాము. అదే మోక్షం అంటే.**

1) జిజ్ఞాసానివృత్తిః – నేను ఎవర్ని? అనే ఆలోచనాదాహం తీరింది.

2) విద్యానందప్రాప్తిః – **"విద్యానందనివృత్తి" అని అనకూడదు.** ఇది అనంతమైన ఆత్మానందం. ఇది కరగదు, తరగదు. శాశ్వతంగా నాతో ఉంటుంది. UPS. Uninterrupted ఆనంద – is this విద్యానంద.

3) దైన్యనివృత్తి or కార్పణ్యనివృత్తి – విద్యానంద. విద్యానందం – నాకు bank locker లో standby గా ఉంది కాబట్టి, జగత్తు ఇచ్చే చిన్నచిన్న ఆనందాలమీద నేను ఆధారపడను. ఇలా జగత్తుమీద గుడ్డిగా ఆధారపడకుండా విద్యానందంమీద ఆధారపడటాన్ని కార్పణ్యనివృత్తి అంటారు. నాకు స్వేచ్ఛ లభిస్తుంది. నేను నిస్సహాయుణ్ణి కాదు. నాకు నిరాశ లేదు.

4) ఆఘాత నివృత్తిః – ఈ ఆత్మజ్ఞానం అనే ఆనందం ఒక కుషన్‌లాగా, ఇన్స్యూరెన్స్‌లాగా పనిచేసి జగత్తు ఇచ్చే బాధలనుండి విముక్తి కలిగిస్తుంది. This knowledge & the joy serve as a wonderful cushion to protect. It serves as an insurance for the Traumas & the other painful experiences. Your life insurance & other insurance will take care of the financial shock only; because you have got alternative source of money. Life insurance saves you against financial shock. But what insurance have you got against psychological shock? జీవనభీమా పథకం ఆర్థికంగా ఇబ్బందుల్ని తొలగిస్తుంది. ఆత్మానందం అనే insurance మానసిక ఆందోళనలనుండి రక్షిస్తుంది. విద్యా is the greatest psychological. Shock insurance.

5) దక్షతాప్రాప్తిః – నీ mind ప్రశాంతంగా ఉంది. రాగద్వేషాలు లేవు. సుఖదుఃఖాలు లేవు. Balanced గా, poised గా, equanimous గా ఉంది. Disturbed mind కంటే, ప్రశాంతమైన మనస్సు మంచి కార్యక్రమాలు చేయగలదు. E.Q. ని మంచిగా నిలుపుకోగలదు. Emotional Quotient - భావోద్రేకాల నియంత్రణ. F.I.R. తగ్గిపోతుంది. కోపతాపాలు తగ్గిపోతాయి. Impulsive reactions తగ్గిపోతాయి. జంతుప్రవృత్తి పోతుంది.

I.Q. – Intelligent Quotient ఎంత వుంటే అంత, పూర్తిగా వినియోగించుకుంటుంది. ఇదే increase in efficiency, increase in proficiency.. ఏ పనైనా నిర్విఘ్నంగా చేయగలం. ఇదే దక్షతాప్రాప్తిః.

**ఇక్కడ "దక్షతా నివృత్తి" అనగూడదు. మూడు నివృత్తి, రెండు ప్రాప్తి.**

విద్యానందనివృత్తి, ఆఘాతప్రాప్తి అనగూడదు.

ఆత్మజ్ఞానంవలన ఈ 5 ప్రయోజనాలు ఉన్నాయి. ఈ 5 ప్రయోజనాలు కలిసి – మోక్షం అని అంటాం. ఈ 5 ప్రయోజనాలు కావాలనుకునే సాధకుణ్ణి ముముక్షుః అంటారు.

ముమూక్షూణాం హితార్థాయ – ముముక్షువుల హితమును కోరి, నేను తత్త్వబోధ గ్రంథమును బోధిస్తున్నాను.

ఇది మంగళశ్లోకం; ప్రార్థనాశ్లోకం (Benedictory verse అంటారు Englishలో). వేదములలో ఈ prayer ను శాంతిపాఠం అంటారు. ఇది పద్యరూపంలో ఉంది. ఇకముందు తత్త్వబోధ గద్యభాగంలో ఉంటుంది.

**తత్త్వబోధ – ప్రకరణగ్రంథంలోనికి ప్రవేశిస్తున్నాము.**

**సాధన చతుష్టయ సంపన్నాధికారిణాం మోక్షసాధనభూతం తత్త్వవివేకప్రకారం వక్ష్యామః**

రచయిత systematic గా చెబుతున్నాడు. ముఖ్యంగా 3 పాయింట్లు ఈ లైనులో.

1) What am I going to teach – నేను ఏమి బోధించదలుచుకున్నాను? OR what is the subject to be taught?

2) ఏ ప్రయోజనం ఆశించి నేను బోధిస్తున్నాను. (a) గ్రంథము (b) ప్రయోజనము (c) ఎవరికోసం చెప్పారు.

3) నేను ఎవరికోసం బోధిస్తున్నాను?

బట్టతల ఉన్నవాడికి దువ్వెన అమ్మగలమా? లేదు.

**1) ఏమి బోధిస్తున్నాను?**

**తత్త్వవివేక ప్రకారం**

**తత్త్వ =** నా స్వస్వరూపమును శాస్త్రంలో ఆత్మ అంటారు.

ఆత్మ లేక తత్త్వం అంటే – స్వస్వరూపము.

వివేకః అనగా విచార.

తత్త్వవివేకః అనగా ఆత్మవిచారం **"నేను ఎవరు?"**

ప్రకారః అనగా పద్ధతి.

ఈ మూడు మాటలు కలిపితే, తత్త్వ – వివేక – ప్రకారః.

**ఆత్మవిచారణ చేసే పద్ధతి**

ఆత్మవిచారణ – ఇది గ్రంథము.

ఆత్మవిచారణ ఆత్మజ్ఞానానికి దారితీస్తుంది.

ఇప్పుడు మన విషయం ఆత్మజ్ఞానము. ఆత్మవిచారణ ద్వారా ఆత్మజ్ఞానమును పొందుతావు. ఇది అసలు విషయం. నీ గురించి నీవు తెలుసుకోబోతున్నావు. నా గురించి నేను తెలుసుకోబోతున్నాను. నా గురించి నాకు బాగా తెలుసు. శాస్త్రం, గురువు చెప్పవలసిన పనిలేదని నీవు అంటే, శాస్త్రం ఏమి చెబుతుంది అంటే... నీ గురించి నీకు తెలుసని నీవు అనుకుంటున్నావు. నిజంగా నీవు ఎవరో నీకు తెలియదు అంటుంది శాస్త్రం.

**నీకు తెలియదు మంచిదే. అజ్ఞానం ఆనందాన్నిస్తుంది.** నీ గురించి నీకు చాలా అపోహలు ఉన్నాయి. అపోహలవలన జీవితాన్ని నరకం చేసుకుంటున్నావు, శోకసముద్రంలో మునిగిపోతున్నావు. ఆత్మ అజ్ఞానం + అపోహలు. కాబట్టి, నీవు ఏంచెయ్యాలి? ఆత్మ అజ్ఞానాన్ని తొలగించాలి; అపోహల్ని కూడా తొలగించుకోవాలి. అప్పుడు మాత్రమే నీవు నీకు స్పష్టంగా తెలుస్తావు.

నేను ఎవరు? ఇది మన ప్రధాన అంశం. **నా అసలు స్వరూపం ఏమిటి?**

**2) నాకు ఏం ప్రయోజనం? ఈ ఆత్మజ్ఞానం పొందటంవలన?**

నా వయస్సు 75 సం॥. ఇన్ని రోజులూ ఆత్మ అజ్ఞానంతో కాలక్షేపం చేశాను. ఇంకా కొన్నాళ్ళు – అలా హాయిగా గడిపేస్తే – అజ్ఞానంతోనే చనిపోవచ్చు. నా బాల్యం, యౌవనం – అజ్ఞానంతో గడిచింది. పెళ్ళి, పిల్లలు, మనుమలు, వృద్ధాప్యం – అంతా అజ్ఞానమే. ఇప్పుడు ఈ వయస్సులో నాకు ఆత్మజ్ఞానం అవసరమా? ఎందుకు నా జీవితంతో ఆటలాడుకుంటున్నారు గురువుగారూ అని మీరు అడగవచ్చు. **వేదాంత విచార క్లాసులు బోర్ కొడతాయి. నేను రాను అని మీరనవచ్చు.**

**"తత్త్వబోధ రచయిత" ఏమంటాడు? ఈ ఆఖరి రోజులైనా ఆత్మజ్ఞానం పొంది, అపరిమితమైన ఆనందాన్ని పొందవచ్చుగదా! అని వూరడిస్తున్నాడు.**

రచయిత – మోక్షసాధన భూతం అంటున్నాడు. ఆత్మజ్ఞానం నీకు మోక్షాన్నిస్తుంది అంటున్నాడు. మోక్ష అంటే 5 ప్రయోజనాలు – ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి. జిజ్ఞాసానివృత్తి, విద్యానందప్రాప్తి, కార్పణ్యనివృత్తి, ఆఘాతనివృత్తి & దక్షతాప్రాప్తి. మోక్ష వలన ఏం ప్రయోజనం? నీ జీవితరూపరేఖలు మారిపోతాయి. రోదతి, రోదతి, రోదతి ఏవ మార్పు చెంది నందతి, నందతి, నందతి ఏవ అవుతుంది. నీ దృక్పథంలో మార్పు వస్తుంది. నీ జీవితంలో మార్పు సంభవిస్తే – **నీ కుటుంబసభ్యులకు కూడా ప్రయోజనం కలుగుతుంది.** వారందరికీ మనశ్శాంతి పెరుగుతుంది.

మోక్షసాధన భూతం. భూతం ఈ రూపంలో; సాధనం అనగా కారణం. మోక్షః = మోక్షం
మోక్షసాధనభూతం మోక్షం రావటానికి కారణమైన సాధన.

నేను నీకు ఆత్మజ్ఞానం బోధిస్తాను – అది నీకు మోక్షాన్నిస్తుంది.

**తరువాతి అంశం – ఆత్మజ్ఞానం అందుకునే అర్హత ఎవరికి ఉంది?** U.S. వెళ్ళాలంటే, GRE, TOEFL, GMAT ఎన్నో qualifications ఉండాలి, eligibility ఉండాలి.

అధికారిణాం – అంటే అర్హత ఉన్న శిష్యులకు నేను self knowledge ని బోధిస్తున్నాను. ఆ అర్హత ఏమిటి? నేను ఏం ప్రవేశపరీక్షలు రాయాలి?

**తరువాతి ప్రశ్న – ఆత్మజ్ఞానానికి అర్హత ఏమిటి?**

**జవాబు –** సాధన చతుష్టయ సంపత్తి. సంపత్తి అనగా విలువలు.

సాధన చతుష్టయం – 4 రకాల విలువలు. 4 విధాల క్రమశిక్షణ.

**ఆ విలువలు ఏమిటి?**

నీకు మోక్షం రావటంకోసం, నేను నీకు ఆత్మజ్ఞానం బోధిస్తున్నాను. అర్హత ఉన్న విద్యార్థులకు బోధిస్తున్నాను.

**వక్ష్యామః = మేము బోధిస్తున్నాము.**

సాధన చతుష్టయం కిమ్?

**నిత్యానిత్య వస్తువివేకః; ఇహాముత్రార్థ; ఫలభోగవిరాగః; శమాదిషట్కసంపత్తిః; ముముక్షుత్వం చేతి,**

డైలాగు రూపంలో రచయిత చెబుతున్నాడు. గురుశిష్యసంవాదమును ఊహిస్తారు. శిష్యుడు ప్రశ్న అడుగుతాడు, గురువు జవాబు చెబుతాడు. శిష్యుడు అడిగే ప్రశ్నలు సాధారణంగా అందరికీ ఉపయోగపడేవిగా ఉంటాయి. F.A.Q. – Frequently Asked Questions. తరచుగా అడిగే ప్రశ్నలు.

**శిష్యః ఉవాచ – హే గురో, సాధన చతుష్టయం కిమ్?**

ఆత్మజ్ఞానానికి కావలసిన 4 విధాల క్రమశిక్షణ ఏది?

నా వద్ద ఆ అర్హత లేకపోతే నేను పొందుతాను.

**ఇప్పుడు గురువు బోధిస్తాడు. నాలుగు విధాల అర్హతలో ఎన్ని ఉంటాయి?**

జవాబు – 4. ఇప్పటి పిల్లల్ని అడగండి – పంచపాండవులు ఎంతమంది అని? పంచ అంటేనే 5 గదా! అయినా చెప్పలేరు. క్రికెట్ గురించి అడిగితే టక్కున జవాబు చెబుతారు.

**నిత్యానిత్య వస్తువివేకః.** మొదటి అర్హత – "వివేకః" అంటే – ఆలోచనలలో స్పష్టత ఉండాలి. "విచక్షణ". జీవితంలో మొదటి పాఠం ఏమిటంటే – గజిబిజిగా ఆలోచించగూడదు. ఆలోచనలలో స్పష్టత ఉండాలి. **శంకరాచార్య "వివేక చూడామణి"** అని ఒక గ్రంథం రచించారు. 580 లేక 600 శ్లోకాలున్నాయి. చూడామణి అంటే వజ్రం, Jewel, crest jewel. వివేక అనగా స్పష్టమైన ఆలోచన.

శంకరాచార్య అంటారు – స్పష్టంగా ఆలోచించటం మనిషికి ఉండవలసిన ప్రాథమిక లక్షణం, ప్రాథమిక ఆభరణం. చూడామణి – **మంచి రత్నం. వివేకః = విచక్షణ.** న్యూస్ పేపర్లలో కులవివక్ష, లింగవివక్ష రాస్తారు. ఇక్కడ అదిగాదు అర్థం. ఇక్కడ పక్షపాతం చెబుతారు.

కాని వేదాంతంలో స్పష్టమైన ఆలోచనలు అని అర్థం.

2 **Q – ఇహాముత్రార్థ ఫలభోగవిరాగః**

**ఇహ అర్థ అంటే ప్రస్తుత భోగాలు, అముత్ర అర్థ అంటే భవిష్యత్తు భోగాలు.**

వ్యసనాలనుండి స్వేచ్ఛ, భావోద్వేగాలనుండి విముక్తి.

ఇంకో రకంగా చెప్పాలంటే Mastery ని విరాగః అంటారు. బానిసత్వపు బ్రతుకులో ఒత్తిడి, ఆందోళన, భయం ఉంటాయి. ఒక బానిస స్పష్టంగా ఆలోచించలేడు. కాబట్టి భావోద్వేగాల నియంత్రణ కావాలి. భావోద్రేకాల పరంపరనుండి బయటపడగలగాలి.

విరాగః అంటే బానిసత్వపు బ్రతుకునుండి విముక్తి.

**3) శమాది షట్కసంపత్తిః.** షట్ = ఆరు. ఆరురకాల క్రమశిక్షణ. సంపత్తిః = ధనం; క్రమశిక్షణ అనే ధనం.

| | | |
|---|---|---|
| 1. శమము | Mind control | మనోనిగ్రహం |
| 2. దమము | Sense control | ఇంద్రియనిగ్రహం |
| 3. ఉపరమము | Introversion of sense organs | అంతర్ముఖం |
| 4. తితిక్ష | Mental immunity | మానసిక దృఢత్వం |

5. శ్రద్ధ Faith on Guru & Scriptures గురువు, శాస్త్రంమీద విశ్వాసం
6. సమాధానము Focus on the goal లక్ష్యంమీద దృష్టి

Discipline = Inner wealth of a human being అంటుంది శాస్త్రం. లౌకిక ధనం ఉండవచ్చు, ఉండకపోవచ్చు. Self discipline - inner wealth ఉండాలి అంటుంది శాస్త్రం. అంతర్గత సంపద, దైవసంపద, ఆధ్యాత్మిక సంపద.

ఈ ఆంతర ధనాన్ని ఆరు విధాలుగా చెప్పింది శాస్త్రం – షట్కసంపత్తిః. అందరినీ అదుపులో ఉంచుతావు. నిన్ను నీవు అదుపులో ఉంచుకోవాలి.

**4) ముముక్షుత్వం.** మోక్షము పట్ల తీవ్రమైన కోరిక.

5 ప్రయోజనాలు గుర్తు పెట్టుకోండి – మోక్షం నేను నీకు ఏదైనా ఇవ్వాలంటే, నీవు తీసుకోవాలి. అప్పుడే ఇవ్వగలను. ఇవ్వటానికి రెండు కావాలి – 1) ఇచ్చేవాడు, 2) పుచ్చుకునేవాడు. నేను మోక్ష ఇస్తాను. తీసుకునేవాడు వుండాలి గదా!

తీవ్రమైన కోరిక – నాకు మోక్షమే కావాలి. ఇదే ముముక్షుత్వం.

1) Discrimination 2) Dispassion 3) Discipline 4) Desire – 4 D's eacy to remember.

Discrimination వివేకము – నిత్య అనిత్యవివేకము.

నిత్యవస్తువు శాశ్వతమైన వస్తువు.
అనిత్యవస్తువు అశాశ్వతమైన వస్తువు.

ఏ వస్తువు శాశ్వతము; ఏ వస్తువు అశాశ్వతము తెలుసుకునే శక్తిని వివేకము అంటారు. నేను ఎందుకు తెలుసుకోవాలి? నిత్యం–అనిత్యం – ఎందుకంటే, అనిత్యవస్తువునుండి నాకు తప్పుడు అంచనా ఉండదు. అనగా అనిత్యవస్తువుమీద నేను ఆధారపడను. ఉదాహరణకు, అనిత్యవస్తువు శాశ్వతమైన ఆనందాన్ని ఇవ్వలేదు. అనిత్యవస్తువు శాశ్వత భద్రతను ఇవ్వలేదు. ఒకవేళ నేను అలా అంచనా చేస్తే, అది మూర్ఖత్వం అవుతుంది... దుఃఖానికి దారితీస్తుంది.

ముఖ్యంగా మన కష్టాలకు కారణం జగత్తు కాదు. నా తప్పుడు అంచనాలవలననే సమస్యలు వస్తున్నాయి. బాల్యంలో నాకు కొన్ని ఇష్టాయిష్టాలు ఉండేవి. ఇపుడు లేవు. ఇప్పుడు వృద్ధాప్యంలో నా likes & dislikes మారిపోతున్నాయి. Likes, dislikes permanent కాదు. ఇది వ్యక్తులకు కూడ వర్తిస్తుంది. ఒక్కసారి I Love You అన్నవారు, కొన్ని రోజుల తర్వాత I hate you అంటారు. భార్యాభర్తల మధ్య బంధం ఇటువంటిదే.

Body changes, mind changes, values change, ideas change, Indian culture లో సాధారణంగా తలాక్‌లు వుండవు. అవి change అవ్వకుండా ఉండాలనుకుంటే, అది నా భ్రమ. అది నా మూర్ఖత్వం. నాకు శాశ్వత భద్రత, శాశ్వత ఆనందం కావాలంటే శాశ్వతమైన వస్తువు కావాలి. తాత్కాలిక ఆనందం తాత్కాలిక వస్తువునుండి రావాలి. ఇది సహజం.కాని శాశ్వత ఆనందం తాత్కాలిక వస్తువునుండి ఆశించడం మూర్ఖత్వం. నిరాశ. స్పష్టమైన ఆలోచన ఉండాలి. ఎవరినుండి ఏది ఆశించాలో తెలిసివుండాలి. బట్టలషాపుకు వెళ్ళి చెప్పులు అడగకూడదు. శాశ్వతం ఏది, తాత్కాలికం ఏది తెలుసుకోవటమే వివేకం అంటారు.

2) విరాగః – వ్యసనాలనుండి విముక్తి, వ్యామోహాలు, చికాకులనుండి విముక్తి. ఇంద్రియ సుఖాలు రెండు రకాలు: 1) ఇహ అర్థ, 2) అముత్ర అర్థ.

1) ఇప్పుడు అనుభవించే ఇంద్రియ సుఖాలు.

2) The future sense pleasure, building castles in the air. 2½ months baby – వాడు డాక్టర్ అయినట్లు ఊహించి సంతోషపడతాం. నాకు ఇంజెక్షన్ చేస్తాడు. – ఊహాచిత్రము, కల్పిత సంతోషం. మన mind ఈ రెండు ఇంద్రియ సుఖాలలో తేలియాడుతుంది.

Freedom from obsession, ఆందోళననుండి విముక్తి.
Present ని వదిలి future గురించి ఆందోళన.
∴ Don't miss the bus, ఇహ అముత్ర అర్థః

ఇంద్రియ సుఖాలు – నీ కర్మఫలం – రెండూ Present & future sense pleasures. కర్మఫలం = the result of your own effort. Freedom from craving, madness is విరాగః.

**3) శమాది షట్కసంపత్తి** – Six fold discipline

శమ, ఆది, etc.

శమ – మనోనిగ్రహం, ఆలోచనల నియంత్రణ.

**4) ముముక్షుత్వం.** చేతి = చ ఇతి అని అర్థం.

నిత్యానిత్యవస్తువివేకః కః।

నిత్యవస్తుః ఏకం బ్రహ్మ। వ్యతిరిక్తం, సర్వం అనిత్యం।

ఇది – అయమేవ, నిత్యానిత్య వస్తువివేకః

శిష్యుడు ఒక్కొక్కటీ వివరంగా చెప్పమని అడుగుతున్నాడు.

వివేకః కః. వివేకః అనగా నేమి?

నిత్య–అనిత్య వస్తువివేకం – నిజం చెప్పాలంటే ఈ ప్రపంచంలో మనం చూసేవి అన్నీ అనిత్యములే. నిత్యమైన వస్తువు మన కళ్ళకు కనిపించదు. భూమి, సూర్యుడు, చంద్రుడు – అన్నీ అనిత్యములే. నక్షత్రాలు కూడా అనిత్యములే. నిత్యవస్తుః ఏకం బ్రహ్మ. అనిత్యమైన వస్తువులు అనేకం ఉంటాయి.

బ్రహ్మ = అనంతమైన పెద్దది లేక అపరిమితమైన పెద్దది.

బృహ్ = అనగా పెద్దది. బ్రహ్మ అనగా అనంతం, సర్వవ్యాపకం.

1) దేశపరిచ్ఛేదము లేనిది
2) కాలపరిచ్ఛేదము లేనిది

1) శరీరము – నేను ఇంట్లో ఉన్నాను. అంటే క్లాసులో లేను. ఇది దేశపరిచ్ఛేదము.
2) వార్తాపత్రికలో జననమరణాలు రాసి సంతాపము తెలియజేస్తారు. జననమునకు ముందు – మరణం తరువాత ఆ వ్యక్తి ఉండడు. ఇది కాలపరిచ్ఛేదము.
3) బ్రహ్మకు ఆ పరిమతులు లేవు.

నిత్యవస్తు ఏకం బ్రహ్మ – ఎక్కడ ఉన్నాడు బ్రహ్మ? సర్వవ్యాపకం – అంతటా ఉన్నాడు. Discover that బ్రహ్మ. బ్రహ్మ మినహా everything is impermanent.

బ్రహ్మ సత్యం జగన్మిథ్యా అంటుంది శాస్త్రం.

# తత్త్వబోధ - లెక్చరు 4

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**

**ముమూక్షూణాం హితార్థాయ తత్త్వబోధోஉ భిధీయతే॥**

**తాత్పర్యం** - జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

సాధన చతుష్టయ; సంపన్నాధికారిణాం; మోక్ష సాధన భూతం తత్త్వవివేక ప్రకారం; వక్ష్యామః

**సాధన చతుష్టయం - కిమ్? నిత్యానిత్యవస్తువివేకః ఇహాముత్రఫలభోగవిరాగః శమాదిషట్కసంపత్తిః; ముముక్షుత్వం చేతి**

**నిత్యానిత్యవస్తు వివేకః కః? నిత్యవస్త్వేకం బ్రహ్మ తత్ వ్యతిరిక్తం సర్వమనిత్యమ్ అయమేవ నిత్యానిత్య వస్తువివేకః**

ఈ ప్రకరణ గ్రంథం - తత్త్వబోధ - రచయిత - ప్రారంభంలో నిర్వచనం చెప్పాడు. తత్త్వబోధ అనగా ఆత్మజ్ఞానం.

నా స్వస్వరూపము గురించిన జ్ఞానము. తత్త్వబోధ ప్రయోజనం - మోక్షప్రాప్తి; మోక్ష అనగా 5 లాభాలు.

(1) జిజ్ఞాసా నివృత్తి, (2) విద్యానంద ప్రాప్తిః, (3) పారతంత్ర్య నివృత్తిః లేక కార్పణ్య, (4) ఆఘాత నివృత్తిః, (5) దక్షతాప్రాప్తిః. ఈ అయిదు లాభాలు కలిసి మోక్ష అంటాం.

**మోక్షం పొందాలంటే అర్హతలు ఏమిటి?**

సైన్స్ చదవాలన్నా, టెన్నిస్, క్రికెట్ ఆడాలన్నా కొన్ని అర్హతలు కావాలి. ఆత్మజ్ఞానమునకు అర్హతలు - తత్త్వబోధలో రచయిత చెబుతున్నారు. 4 అర్హతలు కావాలి. వాటిపేరు - సాధన చతుష్టయం.

సాధన అంటే అర్హత. చతుష్టయం అంటే నాలుగు. నాలుగు అర్హతలు. రచయిత అవి ఏమిటో చెప్పారు.

1) నిత్యానిత్య వస్తువివేకః; క్లుప్తంగా వివేకః
2) ఇహాముత్రార్థ ఫలభోగ విరాగః; క్లుప్తంగా విరాగః
3) శమాదిషట్క సంపత్తిః; క్లుప్తంగా షట్క సంపత్తి
4) ముముక్షుత్వంః

ఇంగ్లీషులో 4D's. (1) Discrimination (2) Dispassion (3) Discipline and (4) Desire.

**Next Q. – వివేకః అనగా ఏమి?**

గురు, శిష్య సంవాదరూపంలో రచయిత చెప్పాడు.

నిత్యానిత్యవస్తువివేకః కః? - శిష్యుడు అడుగుతాడు.

గురువు చెబుతాడు - నిత్య-అనిత్య వస్తువివేకము - సూక్ష్మబుద్ధితో చేయాలి.

**Q.** నిత్యం ఏది?

మన అనుభవంలోకి వచ్చే ప్రతి వస్తువూ అనిత్యమే. భూమి అనిత్యం, సూ-ర్యమండలం అనిత్యం.

నిత్యం - ఏకం - అది బ్రహ్మ.

నిత్యవస్తు ఏకం బ్రహ్మ. మతపరంగా కర్మకాండలో బ్రహ్మను భగవంతుడు లేక ఈశ్వరుడు అంటారు. కాని వేదాంతంలో బ్రహ్మ అంటారు. బ్రహ్మ అంటే అర్థం ఏమిటి?

Infinite – అపరిమితము. బృహత్ అంటే పెద్దది. బ్రహ్మ అనగా అత్యధికమైన పెద్దది. అనంతం అంటే అపరిమితం.

పరిమితము 2 రకములు. (1) దేశపరిచ్ఛిన్నం, (2) కాలపరిచ్ఛిన్నం.

అంటే బ్రహ్మ దేశ, కాల అపరిచ్ఛిన్నం అని అర్థం. అనగా బ్రహ్మ నిత్యం. బ్రహ్మ అనాది. No beginning, No end. Date of Birth లేదు. Date of Death లేదు.

ప్రళయంలో జగత్తు అంతా లయించినా కూడా, బ్రహ్మ అలాగే ఉంటాడు. బ్రహ్మ దశ అపరిచ్ఛిన్నం – అంటే సర్వగతః, సర్వవ్యాపి. బ్రహ్మ ఒక ప్రత్యేకమైన ప్రదేశమునకు పరిమితం కాదు.

God is all pervading అంటాము. సర్వవ్యాపినే నమః లేక అనంతాయ నమః

**అపరిచ్ఛిన్న బ్రహ్మ ఎక్కడున్నాడు?**

సర్వవ్యాపి ఒకచోటుకి పరిమితం కాదు.

**ఎవరైనా మిమ్మల్ని అడిగితే – దేవుడు వైకుంఠంలో** ఉన్నాడా? – లేదు అనగూడదు. భగవంతుడు వైకుంఠంలో **కూడా** ఉన్నాడు అని చెబుతాం. **భగవంతుడు వైకుంఠంలో మాత్రమే ఉన్నాడు అంటే – అది పొరపాటు.** భగవంతుడు స్వర్గంలో కూడా ఉన్నాడు అనాలి.

భగవంతుడు గుడిలో మాత్రమే లేడు. గుడిలో **కూడా** ఉన్నాడు అనాలి. దైవం నా హృదయంలో ఉన్నాడు – తప్పు. భగవంతుడు నా హృదయంలో **కూడా** ఉన్నాడు అనాలి. బ్రహ్మ నిత్యం మరియు సర్వవ్యాపి. క్లుప్తంగా చెప్పాలంటే, అనంతం బ్రహ్మ.

శాస్త్రం ప్రకారం – అనంతంగా ఉన్న వస్తువు మాత్రమే శాశ్వత ఆనందాన్ని ఇవ్వగలదు. అనంతం మాత్రమే ఆనందాన్ని ఇవ్వగలదు. అందువలన బ్రహ్మ మాత్రమే real source of ఆనంద అని చెప్పాలి. ఈ జ్ఞానాన్ని "వివేక" అంటారు.

**"నిత్యవస్తు ఏకం బ్రహ్మ"** ఈ వాక్యంలో – ఒక్క బ్రహ్మ మాత్రమే నిజమైన ఆనందం. శాశ్వతమైన ఆనందాన్ని ఇవ్వగలడు. శాశ్వతమైన భద్రతను ఇవ్వగలడు. అనిత్యవస్తువు నాకు భద్రతను ఇవ్వలేదు. ఎందుకని? అనిత్యవస్తువంటేనే భద్రత లేదని అర్థం.

ఒక అనిత్యవస్తువు మరొక అనిత్యవస్తువుకు భద్రతను ఎలా ఇస్తుంది?

**ఒక ముష్టివాడు మరొక ముష్టివానికి ధనాన్ని ఎలా ఇవ్వగలడు?**

కాబట్టి, భద్రత, ఆనంద – బ్రహ్మనుంచి మాత్రమే వస్తాయి. ఇది స్పష్టంగా తెలిసిన వ్యక్తిని "వివేకి" అంటారు.

తత్ వ్యతిరిక్తం సర్వం – బ్రహ్మ మినహా మిగిలినదంతా అనిత్యం. అనిత్యం అంటే Impermanent.

Limited in terms of space; limited in terms of time. మనకు భద్రత, ఆనందం ఇవ్వలేవు. సర్వం అనిత్యం **అయం ఏవ** (ఈ రకంగా అర్థం చేసుకోవటాన్ని) అంటారు. ఇది అర్థం చేసుకుని, జీర్ణించుకున్న వ్యక్తిని "వివేకి" అంటారు.

**Discrimination meaning – నిత్య అనిత్యవస్తు వివేకః**

**శిష్యుడు రెండవ అర్హతను అడుగుతున్నాడు.** Dispassion OR విరాగః.

విరాగః కః; శిష్యః ఉవాచ.
శిష్యుడు విరాగః అంటే ఏమిటని అడుగుతున్నాడు. వైరాగ్యం = విరాగః.

దేనినుండి వైరాగ్యం. దేనినుండి Dispassion? ఇహస్వర్గ భోగేషు; ఇచ్ఛారాహిత్యం;

ఇచ్ఛా అనగా వ్యసనం, బానిసత్వం. పూర్తిగా ఆధారపడటాన్ని ఇచ్ఛా అంటాం. స్వేచ్ఛను విరాగః అంటాం.
**భోగేషు; భోగ = sense pleasures**.Freedom from addiction to sensory pleasures.

ఇంద్రియసుఖాలు వద్దు అనటం లేదు. ఇంద్రియసుఖాలు అతిగా వద్దు అంటున్నాం. వ్యసనం వద్దు అంటున్నాం. బానిస కావద్దు అంటున్నాం.

ఇంద్రియసుఖాలు 2 రకాలు. (1) అధార్మిక ఇంద్రియసుఖాలు (ధర్మ విరుద్ధభోగః) Unethical; Immoral sensory pleasures. (2) ధార్మిక కామః, ధార్మిక భోగః Ethical, Moral.

అధార్మిక కామములనుండి బయటపడాలని శాస్త్రం చెబుతుంది (Total rejection or avoidance). ధార్మిక కామములు పరిమితంగా అనుభవించవచ్చు.

(1) ఇహలోక భోగః, (2) పరలోక భోగః అని రెండురకాల ఇంద్రియసుఖాలు.

1) This world – ఇక్కడ అనుభవించే ఇంద్రియసుఖాలు – ఈ జీవితంలో.
2) పరలోక ఇంద్రియసుఖాలు – after death, next life లో అనుభవించేవి – స్వర్గలోక సుఖాలు.

Present pleasures, future pleasures అని అంటారు. Present, future నుండి కూడా ఇచ్ఛారాహిత్యం వదిలించుకోవటం – బయటపడటం – ఇదే వైరాగ్యం అని అర్థం.

ఇది రెండో అర్హత – **ఆత్మజ్ఞానము పొందటానికి కావాలి.**

**వైరాగ్యం కావాలని ఎందుకు అంటున్నావు?**

ఇంద్రియసుఖాలకు బానిస అయిన వ్యక్తి జీవితమంతా అందులోనే మునిగి తేలుతుంటాడు. బయటపడలేడు. వేదాంతానికి సమయం కేటాయించలేడు. అందుకే దేనికీ బానిస అవవద్దు. వేదాంత నేర్చుకున్న తర్వాత వేదాంతానికి కూడా బానిస కాకూడదు.

**సర్వధర్మాన్ పరిత్యజ్య** – ధర్మానికి కూడా బానిస కావద్దు అంటాడు శ్రీకృష్ణుడు. భగవద్గీత చివర్లో చెప్పాడు ఈ విషయం.

మొదట అధర్మంను వదిలి, ధర్మంను పట్టుకోవాలి. ఆ తర్వాత "ధర్మం"ను వదిలిపెట్టాలి. Develop good addictions to get rid of bad addictions. ఒక ముల్లుతో కాలిలో విరిగిన మరొక ముల్లును తీసినట్లు, Bad addictions are removed by good addictions & later, the good addictions also we transcend through wisdom. జ్ఞానంతో మంచి అలవాట్లకు బానిస అవ్వటం కూడా వదిలేస్తాం. జ్ఞానం ద్వారా **నేను ధర్మం, అధర్మం – రెండూ వదలగలుగుతాను.**

ఇచ్ఛారాహిత్యం అంటే ఇంద్రియ లోలత్వంనుండి విముక్తి అని అర్థం.

శమాది సాధన సంపత్తికా? శమోదమః ఉపరమ తితిక్షా శ్రద్ధా సమాధానం చేతి;

**శిష్య ఉవాచ** – కా సంపత్తిః అని అడుగుతున్నాడు. What is the inner wealth? సంపత్తి అంటే wealth, discipline, internal wealth – అంటే శమాది సాధనం; అంటే ఆరు రకాల క్రమశిక్షణ.

1) శమః – మనోనిగ్రహం Mind control.
2) దమః – ఇంద్రియనిగ్రహం Sense control; sensory control.
3) ఉపరతిః – అంతర్ముఖమైన ఇంద్రియాలు బహిర్ముఖం అవకుండా చూసుకోవటం. withdrawal OR quietitude
4) తితిక్ష – మనోదృఢత్వము Mental toughness; Endurance; Patience, forbearance.
5) శ్రద్ధా – Faith Or Trust on గురు & శాస్త్రం.
6) సమాధానం – Concentration, focussing power.

చ ఇతి అనేది మరొక క్రమశిక్షణ కాదు (and అని అర్థం.)

**ఇప్పుడు గురువు ఒక్కొక్కటే వివరంగా చెబుతారు.**

శమః కః? మనోనిగ్రహః; దమః కః; చక్షురాది; బాహ్యేంద్రియ నిగ్రహః; ఉపరమః కః; స్వధర్మానుష్ఠానం ఏవ; తితిక్షా కా? శీతోష్ణ సుఖదుఃఖాది; సహిష్ణుత్వం; శ్రద్ధా కీదృశీ; గురువేదాంతవాక్యాదిషు విశ్వాస శ్రద్ధా; సమాదానం కిమ్? చిత్తైకాగ్రత;

**శమః కః – శిష్యః ఉవాచ. మనోనిగ్రహం లేక శమ అనగానేమి?**

Peace, poise; tranquility of mind; A mind which is free from stress & strain. Stress management programme లు పెడుతున్నారు. ప్రశాంతంగా వున్న మనస్సు, ఒత్తిడి, ఆందోళన లేని మనస్సు.

ఆ ప్రోగ్రాములు పెట్టేవారు ఒత్తిడికి గురి అవుతారు. మనశ్శాంతి important అని ఎందుకు అంటున్నాం? ఒత్తిడి వున్న మనస్సు నాకు భారం అనిపిస్తుంది. అశాంతస్య మనోభారః. ఎవరినైనా ఎలా ఉన్నారని అడిగితే, how is life? Wonderful అని ఎవరూ అనరు. Pulling on, dragging on, చల్‌తా హై, ఏదో అలా బ్రతుకుతున్నాం అంటారు. Journey becomes burden; life becomes hell.

మనస్సు ప్రశాంతంగా ఉంటే, ఒత్తిడి లేకుండా ఉంటే, మనస్సు తేలికగా ఉంటుంది. భారం అనిపించదు. మనస్సు తేలికగా ఉంటే ప్రయాణం ఆనందంగా సాగిపోతుంది. తేలికగా ఉన్న మనస్సు మాత్రమే చతుర్విధ పురుషార్థములను సాధించగలదు. గమ్యము చేరగలదు.

మానవ జీవితాన్ని ఒకసారి పరిశీలిస్తే, మనస్సు ప్రధానపాత్ర పోషిస్తుందని తెలుస్తుంది. జంతువులకు, మనిషికి తేడా ఏమిటి? మనిషికి మాత్రమే వికసించిన మనస్సు ఉంది. Superior mind ఉంది. లౌకిక గమ్యంగావచ్చు, ఆధ్యాత్మిక గమ్యంగావచ్చు - మనస్సే కారణం. నీ జీవితం స్వర్గమా, నరకమా - మనస్సే నిర్ణయిస్తుంది. మనస్సుని అంతఃకరణం అంటుంది శాస్త్రం.

కరణం అంటే పరికరం.

స్కూలులో డ్రామా వేసేటప్పుడు మహాభారతంలో భీముడి పాత్రకు ఒక "గద" ఉంటుంది. చాలా బరువు ఉంటుంది. పిల్లలు దాన్ని మొయ్యలేరు. గదే మొయ్యలేకపోతే దానిని ఎలా ఉపయోగిస్తావు. దానితో ఎలా fight చేయగలవు. అది తేలికగా ఉంటే నేను మోస్తాను. ఉపయోగిస్తాను. అలాగే mind కూడ. నేను సరిగా వాడుకోవాలంటే - తేలికగా ఉండాలి. Physical health బాగా ఉండాలంటే మనశ్శాంతి కావాలి. ఇంకా గమ్యం సంగతి చెప్పేదేముంది. అంటే గమ్యం చేరటానికి తప్పనిసరిగా కావాలని అర్థం.

ఒత్తిడి continuous గా ఉంటే, అనేక రకాల దేహబాధలు కూడ వస్తాయి. కాబట్టి, శారీరక ఆరోగ్యం కావాలంటే కూడా ఒత్తిడి లేని మనస్సు ప్రధానంగా కావాలి.

మన ఇంటిలిజెన్స్‌ని అనగా తెలివితేటల్ని, సూక్ష్మబుద్ధిని, మనశ్శాంతి ఉంటేనే - సరిగా వినియోగించుకోగలము. మనస్సు అశాంతిగా ఉంటే ఎంత గొప్ప విద్యావేత్త అయినా, ఎన్ని లైన్ల డిగ్రీలు పేరు పక్కన వున్నా - నీకున్న జ్ఞానం అంతగా ఉపయోగపడదు. కంప్యూటర్‌కి వైరస్ వచ్చినట్లు.

VIRUS – Vital; Information; Resources, Under Sieze. Sieze అంటే blocked OR obstructed.

చాల valuable information computerలో store చేసి ఉన్నప్పటికీ మనకు వైరస్‌వలన నిరుపయోగంగా ఉండిపోతుంది. అలాగే మన మనస్సు అశాంతిగా ఉంటే మనలో దాగివున్న ప్రతిభ, చురుకుదనం, జ్ఞానం, I.Q. అన్నీ నిరుపయోగంగా మిగిలిపోతాయి. అందుకే మనం I.Q. కంటే E.Q. చాలా ముఖ్యం అంటాము.

Emotional quotient అనగా balanced mind. భావోద్వేకాలు లేని మనస్సు ఉంటేనే I.Q., తెలివితేటలు ఉపయోగపడతాయి. మనశ్శాంతి - శారీరక ఆరోగ్యానికి కావాలి. మనశ్శాంతి - మానసిక ఆరోగ్యానికి కావాలి. మనశ్శాంతి - ఆధ్యాత్మిక ప్రయాణానికి ముఖ్యంగా కావాలి.

భగవద్గీతలో శ్రీకృష్ణుడు అంటాడు - శాంతి మాత్రమే ఆనందాన్నిస్తుంది. మనశ్శాంతి లేనిదే ఆనందం అసాధ్యం. అందుకని మొదటి క్రమశిక్షణ - stress management. మానసిక ఒత్తిడి, ఆందోళన లేకుండా చూసుకోవటం. మొదటి పాఠం ఏమిటి? Learn to enjoy a poised mind. నిశ్చలమైన మనస్సు ఉండాలి. ప్రయత్నపూర్వకంగా మనస్సును నిశ్చలంగా, నిర్మలంగా పెట్టుకోవాలి. ఇది మనం తప్పనిసరిగా పాటించవలసిన మొదటి అంశం.

**తత్త్వబోధలో చెప్పలేదు కాని, మనస్సును నిశ్చలంగా ఎలా ఉంచుకోవాలి?**

రచయిత - Manage your mind అని మాత్రమే అన్నాడు. ఎలా అనేది చర్చించలేదు. భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్మ the method of stress management చెప్పాడు. తర్వాత చెబుతాను.

2) దమః కః? ఇంద్రియ నిగ్రహః; నిగ్రహః అనగా నియంత్రణ, control; mastery జ్ఞానేంద్రియాలు - బాహ్య ఇంద్రియాలు. బాహ్య - External అని ఎందుకు అంటున్నాం? Mind – internal. The eyes, the ears, the nose, the tongue and the skin – 5 external sense organs. చెవి, చర్మము, కన్ను, నాలుక, ముక్కు - నిగ్రహః అంటే నియంత్రించుకోవాలి.

Control లేక Management అంటే ఏమిటి? Control అంటే Suppression కాదు. అణచివేత కాదు.

వేదాంతం ఎప్పుడూ అణచివేయమని సలహా చెప్పదు. అది అపాయం. భవిష్యత్తులో ఒక్కసారిగా భగ్గుమని పేలిపోతుంది. కంట్రోల్ అంటే తెలివిగా ఇంద్రియాలని channelise చేసుకోవటం. ఇంద్రియాల్ని వాటి ఇష్టం వచ్చినట్లు వెళ్ళనివ్వకుండా, మనం చెప్పినట్లు అవి బుద్ధిగా వినాలి. నదికి ఆనకట్టి కట్టి, 'dam' ఆ నీటిని పంటపొలాలకు వినియోగించుకున్నట్లు. ఆనకట్ట లేకపోతే, నది నీరు నిరుపయోగంగా సముద్రంలో కలిసిపోతుంది. ఆనకట్ట ఎందుకు కడుతున్నాము? నీటిని నా ఇష్ట ప్రకారం channelise చేసుకుని త్రాగునీరు లేక సాగునీరు ఎలా వాడుకోవాలో అలా వాడుకుంటాను.

ఇంద్రియనిగ్రహః అంటే ఇంద్రియాలశక్తి దుర్వినియోగం అవకుండా, సద్వినియోగం చేసుకోగలగటం. నీవు తత్త్వబోధ క్లాసుకు వచ్చావు. నీ చెవులు ఎక్కడ ఉండాలి? ఈ క్లాసుకే పరిమితం కావాలి. అలా జరగకపోతే – you are here, but you don't hear. నీవు ఇక్కడ ఉన్నావు. నీ చెవులు వింటున్నాయి అంటే నీకు ఇంద్రియ నిగ్రహం ఉన్నట్లు అని అర్థం. **సాధారణంగా ఇంద్రియాలు మన మాట వినవు. మనస్సుని తప్పుదారి పట్టిస్తాయి.**

**చక్షురాది బాహ్యేంద్రియ నిగ్రహః** – Sensory control. మనకు ఎందుకు కావాలి? చాలా కారణాలున్నాయి. భగవద్గీతలో శ్రీకృష్ణుడు విపులంగా చర్చిస్తాడు. ఒక కారణం ఏమిటంటే – మన మానసిక స్థితిని ఇంద్రియాలు నిర్ణయిస్తాయి. జగత్తులోని మంచి లేక చెడ్డ విషయాలు ఇంద్రియాలే మనసుకు చేరవేస్తాయి.

మనస్సుకు తలుపులు (డోర్స్) ఇంద్రియాలే. ఇంద్రియాల్ని అదుపులో పెట్టకపోతే anything and everything will enter my mind without my permission. A lot of disturbance. ఇప్పుడు నేనేం చెయ్యాలి? No admission without my permission అని మైండ్‌కి బోర్డు పెట్టాలి.

No trespassing allowed ఇది దమః or sensory control. మానసిక ఆరోగ్యానికి ఇది తప్పనిసరిగా కావాలి. మానసిక ఆరోగ్యం ఆత్మజ్ఞానం పొందటానికి కావాలి.

3) **శిష్యుడు అడుగుతాడు – ఉపరమః కః?**

ఉపరమః అనగా ఏమిటి? చాలా అర్థాలున్నాయి. మూడు అర్థాలు చూద్దాం.

**మొదటి అర్థం** – శమ. "శమ" ద్వారా అంతర్ముఖమైన ఇంద్రియాల్ని మరల బహిర్ముఖం అవ్వకుండా అలాగే ఉంచటం. మానసిక శాంతిని అలాగే ఉంచుకోగలగటం.

**శమ – ఉపరమ – ఈ రెండింటికీ ఏమిటి తేడా?**

Calming the distrubed mind is శమః. మానసిక శాంతి పొందటం శమః.

Not allowing further disturbance is ఉపరమః. ఒక్కసారి పొందిన మనశ్శాంతిని మరల పోకుండా, అలాగే మనశ్శాంతిని కాపాడుకోవటం – ఉపరమః అంటారు.

Remedy for the disturbed mind is శమః. Prevention of further disturbance is ఉపరమః.

ఒకటి disease కి ట్రీట్‌మెంట్. రెండోది preventive medicine, not allowing the disease to come.

Stopping the disease is శమః.
Preventing the disease is ఉపరమః.

**రెండవ అర్థం – సన్న్యాస ఆశ్రమ** – సన్న్యాస జీవితాన్ని ఉపరమః అంటారు. ప్రయత్నపూర్వకంగా సన్న్యాస జీవితం (మానసిక సన్న్యాసం అని అర్థం) గడపటం.

**మూడవ అర్థం – స్వధర్మ అనుష్ఠానం ఏవః** – పరిభాషా పదం tehcnical word. శాస్త్రంలో చెప్పినట్లు మనం వివిధ రకాల కర్మలు చేస్తాం. ముఖ్యంగా ఐదు రకాల కర్మలు చెప్పారు శాస్త్రంలో.

1) నిత్యకర్మ 2) నైమిత్తిక కర్మ 3) కామ్యకర్మ 4) ప్రాయశ్చిత్త కర్మ 5) నిషిద్ధ కర్మ

ఈ అయిదు కర్మల్లో మూడు కర్మల్ని ప్రయత్నపూర్వకగా తొలగించుకోవాలి. రెండు కర్మల్ని చేయాలి. నిత్యకర్మలు, నైమిత్తిక కర్మలు చేయాలి. మిగిలిన మూడూ సాధ్యమైనంత వరకూ తగ్గించాలి.

కామ్య, ప్రాయశ్చిత్త మరియు నిషిద్ధ – ఈ మూడూ వదిలించుకోవాలి. ఆధ్మాత్మిక ప్రగతికి నిత్య, నైమిత్తిక కర్మలు అనుకూలంగా ఉండి, సహాయం చేస్తాయి.

ఇవి వేదాంత అనుకూల friendly కర్మలు. Eco-friendly అంటాం కదా! మిగిలిన మూడు – వేదాంత unfriendly కర్మలు. వేదాంత ప్రతికూల కర్మలు.

ఇక్కడ రచయిత – "స్వధర్మ" అనే పదం వాడారు. ఇక్కడ స్వధర్మ అంటే నిత్య, నైమిత్తిక కర్మలని అర్థం.

So, Avoid కామ్య, ప్రాయశ్చిత్త & నిషిద్ధ కర్మలు.

తర్వాత క్లాసులో ఈ ఐదు రకాల కర్మల్ని వివరంగా చూద్దాం.

# తత్త్వబోధ - లెక్చరు 5

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**

**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోஉభిధీయతే॥**

**తాత్పర్యం** - జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

తత్త్వబోధ రచించిన ఆచార్య డైరక్ట్‌గా సబ్జెక్టుని introduce చేశాడు. తత్త్వబోధ = ఆత్మజ్ఞానము. ఆత్మజ్ఞానము వలన మోక్షం వస్తుంది. మోక్షం కావాలంటే ఆత్మజ్ఞానం పొందాలి. ఇందుకు కొన్ని అర్హతలు కావాలి. అర్హతలు లేనిదే ఆత్మజ్ఞానం రాదు.

అర్హత అనగా సాధన చతుష్టయం, 4 అర్హతలు.

1) వివేకః లేక Discrimination, నిత్య అనిత్య వస్తువివేకము.

2) విరాగః లేక వైరాగ్యం Dispassion; విషయ భోగముల లోలత్వంనుండి విడుదల. చెడ్డ అలవాట్లకు బానిస కాకుండా బయటపడటం.

3. షట్కసంపత్తిః - 6 విధముల క్రమశిక్షణ; 6 Fold Discipline.

4) ముముక్షుత్వం Desire

ఒక్కొక్క అర్హతను విపులంగా వివరించాడు రచయిత. వివేకము, వైరాగ్యము - ఈ రెండూ చూశాము. షట్కసంపత్తిని చూస్తున్నాము.

1) శమః = మనోనిగ్రహః Mastery over the mind - మానసిక శాంతిని అనగా మనశ్శాంతిని పొందటం. మనశ్శాంతి లేని జీవితం భారంగా గడుస్తుంది. ఏ పనైనా సవ్యంగా చేయలేము. ఇంకా ఆధ్యాత్మిక గురించి చెప్పేదేముంది - అసాధ్యం.

2) దమః = ఇంద్రియ నిగ్రహః Control over OR mastery over the sense organs, consisting of చెవి, చర్మం, కన్ను, నాలుక, ముక్కు - అవి నా చెప్పుచేతల్లో ఉండాలి. నేను చెప్పినట్లు అవి వినాలి. వాటికి నేను బానిస కాకూడదు. Sense control అనగా దమః.

3) ఉపరమః లేక స్వధర్మ అనుష్ఠానం. మనం 5 రకాల కర్మలు చేస్తాం. శాస్త్రం మనకు ఈ 5 కర్మలు చెబుతుంది.
ఎ) నిత్యకర్మ బి) నైమిత్తిక కర్మ సి) కామ్యకర్మ డి) ప్రాయశ్చిత్తకర్మ ఇ) నిషిద్ధకర్మ.

ఇక్కడ మనం వాటిని క్లుప్తంగా చూద్దాము.

మొదటి రెండూ నిత్యకర్మ మరియు నైమిత్తిక కర్మ మతపరమైనవి. శాస్త్రములో వేదపూర్వభాగంలో, కర్మకాండలో చెప్పారు. ఆధ్యాత్మిక ఎదుగుదలకు మాత్రమే చెప్పబడినవి. లౌకిక సంపదలకోసం కాదు. Material growth ధనసంపాదన, పడవంత కారు, లంకంత ఇల్లు, నౌకర్లు, భోగాలు గురించి చెప్పబడలేదు. ఆంతరిక ఎదుగుదల ముఖ్యం.

శారీరక దృఢత్వానికి కొన్ని వ్యాయామాలు చేస్తాం. మానసిక ఆరోగ్యానికి, ఆధ్యాత్మిక ఎదుగుదలకు మనం ఏం చేస్తున్నాం? శాస్త్రం - నిత్య, నైమిత్తిక కర్మలు చెప్పింది. భగవద్గీతలో వీటి గురించి శ్రీకృష్ణపరమాత్మ విపులంగా చెప్పారు. నిత్యనైమిత్తిక కర్మలు అనగా ఆధ్యాత్మిక ఎదుగుదలకు ఉపయోగపడే కర్మలు.

3) **కామ్యకర్మలు** - భౌతిక ఎదుగుదలకు ఉపయోగిస్తారు. భౌతిక ఎదుగుదల - శ్రేయస్సు, పేరు, కీర్తిప్రతిష్ఠలు, ధనసంపాదన, పద్మశ్రీ, పద్మభూషణ్ బిరుదులు పొందటానికి పనికివస్తాయి. భౌతికంగా ప్రయోజనం కల్గించే చర్యలు.

4) **ప్రాయశ్చిత్త కర్మలు** - పూర్వజన్మలో చేసిన పాపకర్మలకు విరుగుడుగా ప్రాయశ్చిత్త కర్మలు చేస్తారు. పాపప్రారబ్ధమును మనకు తగలకుండా తటస్థీకరించుటకు ఇవి సహకరిస్తాయి. భూతకాలంలో నేను చేసిన పాపకర్మలు నన్ను బాధించకుండా తటస్థంగా ఉండిపోతాయి. మందు వేసుకుంటే రోగం తగ్గినట్టు.

ఉదా: నేను ఏదో తిన్నాను. అరగలేదు. అజీర్ణవ్యాధితో బాధపడుతున్నాను. నేను ఏంచేస్తాను? డాక్టర్ వద్దకు వెళ్ళి, మెడిసిన్ తీసుకుని వ్యాధిని నిర్మూలించుకుంటాను. నేను మెడిసిన్ తీసుకున్నది, ఆధ్యాత్మిక ఎదుగుదల గురించి కాదు; భౌతిక ఎదుగుదల గురించి కాదు; వ్యాధి నిర్మూలనకు మాత్రమే. పాపకర్మలకు ప్రాయశ్చిత్తం.

ప్రాయశ్చిత్తకర్మలను పరిహారకర్మలు లేక రెమిడియల్ మెజర్స్ అంటారు.

5) **నిషిద్ధ కర్మలు** – నాకు లాభం చేకూరుస్తాయి. సెల్ఫిష్ కర్మలు ఇతరులకు హాని చేస్తాయి. అందువలన నాకు లాభం ఉన్నా నేను వాటిని చేయకూడదు. ఒక వ్యక్తి సిగరెట్టు కాల్చాలంటే, అది అతనికి మంచిది కాదు. అతని ఆరోగ్యానికి హానికరం. ఇతరులకు కూడా హాని కలిగిస్తుంది. **ఇటువంటి కర్మలను మీరు ఎన్నైనా ఊహించుకోవచ్చు.**

శాస్త్రం ఈ కర్మలను నిషేధించింది. బేన్ చేసింది. **Prohibited Action అంటారు (చేయకూడని పనులు)**

నిషిద్ధ కర్మలు శాస్త్రం పెద్ద లిస్టు చెప్పింది. ఎందుకు? మనల్ని చేయమని కాదు. మనల్ని చేయవద్దని చెప్పటమే శాస్త్రం ముఖ్య ఉద్దేశ్యం.

ఆహారం విషయంలో నియమాలుంటాయి. Do's & Don'ts. ఇవి Don'ts అని అర్థం. చేయదగినవి/చేయకూడనివి. Don't Diet యొక్క ఉద్దేశ్యం – తినమని కాదు; తినవద్దు అని అర్థం.

**ఉపరమః** అంటే క్రమక్రమంగా, నిత్యనైమిత్తిక కర్మలను పెంచుకోవటం. అనగా ఆధ్యాత్మిక ఎదుగుదల చేసుకోవటం. **ఆధ్యాత్మికతను పెంచే కర్మలు** పెరగాలి. మిగిలిన మూడు కర్మలు – కామ్య, ప్రాయశ్చిత్త, నిషిద్ధ కర్మలు తగ్గాలి.

ఉపరమః అంటే నిత్య, నైమిత్తిక పెరుగుదల; మిగిలిన మూడు తగ్గించుకోవటం. ప్రయత్నపూర్వకం – మనం ఈ పని చేయాలి. నిత్య, నైమిత్తిక పెంచుకోవటం; మిగిలిన కామ్య, ప్రాయశ్చిత్త, నిషిద్ధ తగ్గించుకోవం.

**ఉపరమః కః? స్వధర్మ అనుష్ఠానం ఏవ**

ఇక్కడ స్వధర్మ అంటే నిత్య, నైమిత్తిక కర్మలు. అనుష్ఠానం అంటే ఆచరించటం. ఏవ అంటే మాత్రమే అని. నిత్య, నైమిత్తిక మాత్రమే చేయమని అర్థం. మిగిలిన మూడు కర్మలు చేయవద్దు లేదా తగ్గించమని అర్థం.

**ఇంతవరకు మనం క్రిందటి క్లాసులో చూశాము. ఇప్పుడు మనం కొనసాగిద్దాం.**

తితీక్షా–కా; శీతోష్ణ సుఖదుఃఖాది; సహిష్ణుత్వం;

**తితిక్ష – ఇది నాలుగవ అర్హత – ఉపరమలో ఒకభాగం.**

తితిక్ష అనగానేమి? ఇది ఆధ్యాత్మికంగానే కాదు, ordinary people కి కూడా కావాలి. ఆధ్యాత్మిక ప్రగతి కోసమే కాదు. సగటు సాధారణ మనిషికి కూడా కావాలి. సాధారణంగా మనుష్యులు అందరూ జీవితంలో సుఖాలతోబాటు దుఃఖాలు అనుభవిస్తారు. ఇష్టమున్నా లేకపోయినా, కష్టాలు ఎదుర్కోక తప్పదు. ఎవ్వరి జీవితమూ కూడా పూలపాన్పు కాదు. వడ్డించన విస్తరి కాదు. దుఃఖాలు, కష్టాలు తప్పనిసరిగా ఎదుర్కోవాల్సి వస్తుంది.

అందుకే పురాణాలలో రాముడు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాడు. శ్రీకృష్ణుడు జైలులో జన్మించాడు. కృష్ణునికి పుట్టింది మొదలు కష్టాలే. ధర్మరాజు – ధర్మానికి ప్రతిరూపం అయినా అడవిలో కష్టాలు పడ్డాడు. నలుడు సంగతి చెప్పనక్కరలేదు. ఇలా ఎన్నో కథలున్నాయి. జీవితం అంటే సుఖాలు, దుఃఖాలు రెండింటి మిశ్రమం అని అర్థం చేసుకోవాలి. కష్టాలు శారీరకం కావచ్చు, మానసికం కావచ్చు.

శారీరక కష్టాలను వ్యాధి అంటారు. మానసిక దుఃఖాలను ఆధి అంటారు. **ఆధి వ్యాధి సహితం జన్మ.** దుఃఖం ఉంటే మనస్సు భారంగా మారుతుంది. అశాంతస్య మనోభారః; భారమైన మనస్సుతో మనిషి జీవనాన్ని కొనసాగించలేడు. నిర్మాణాత్మకమైన కార్యాచరణ చేయలేడు. ఆధ్యాత్మిక జీవితానికి పనికిరాదు. **ఇప్పుడు మనముందున్న సమస్య ఏమిటి?**

ఆధి – వ్యాధి ఎలా తొలగించుకోవాలి? రెమిడియల్ మెజర్స్ – మందులు తీసుకుంటాం. మందులు చాలా ఖరీదైనవి అయితే మానసికంగా ఒత్తిడి, ఆందోళన ఉంటాయి. సమస్యలు అంత తేలికగా దూరంకావు.

భాగవతంలో ఒకమాట చెబుతారు – ఒక భుజంమీద ఉన్న బరువును మరొక భుజంమీదకు మార్చుకుంటే – భుజం మారింది కాని బరువు అలాగే ఉంది. కొద్ది సమయం ఊరట అనిపిస్తుంది అంతే. భారం తగ్గదు.

1) Solution method. భుజం మార్చుకున్నట్లు Replacing the problem by another. ఏదో ఒక రకంగా బాధను తొలగించుకోగలగటం.

2) Blowing the top, letting out the steam on any victim, who comes in explosion solution. ఎదురుగా ఎవరు కనిపిస్తే వారిమీద విరుచుకు పడటం. భార్య, భర్త, పిల్లలు, బంధువులు – నిస్సహాయంగా ఈ పద్ధతిని అనుసరించటం.

3) మనం reactions చూపించలేము. అత్తమామ, తల్లిదండ్రులు, పెద్దవారు – వారిమీద మన కోపం ప్రదర్శించలేము. ఆయన నా బాస్; ఆయనమీద అరిస్తే – నా ఉద్యోగం పోతుంది. సైలెంట్‌గా నా భావోద్వేగాలు అణిచివేస్తాను. (1) Solution (2) explosion (3) suppression. సంవత్సరాల తరబడి అణిచి పెట్టుకోవటం వలన, నా మానసికస్థితి దెబ్బతింటుంది. డిప్రెషన్‌లోకి వెళ్ళిపోతాను. మనస్సుకు పెద్ద గాయం అవుతుంది. నన్ను నేను గాయపరచుకుంటాను. మనకు ఈ మూడే తెలుసు. మరొక పద్ధతి తెలియదు. ఆత్మహత్యా సదృశ్యం.

మన శాస్త్రం మనకు నాల్గవ పద్ధతి చెబుతుంది. భగవంతుడు మనకు బాధను భరించే శక్తిని ఇచ్చాడు. బాధలను ఓర్చుకునే శక్తిని ఇచ్చాడు. ఓర్చుకునే పరిమితి మనిషి మనిషికీ తేడా ఉంటుంది. అందుకే ముక్కు మీద కోపం. Short tempered person OR long tempered person. ఒకే situation కి ఒకరు వెంటనే ఎక్స్‌ప్లోడ్ అయితే మరొకరు మూడు రోజుల తర్వాత ఎక్స్‌ప్లోడ్ అవుతాడు. ఒకరు 10 రోజులలో ఎక్స్‌ప్లోడు అవుతాడు.

సాధన ద్వారా తితిక్షను సాధించవచ్చు. Pain limit ఎంత పెరిగినా, మనోదృఢత్వం చెక్కు చెదరదు. నొప్పి నొప్పి అనిపించదు. మన రోడ్ల పరిస్థితి చూడండి. సాధారణంగా మన రోడ్లు చాలా bad condition లో ఉంటాయి. మన తితిక్ష ఇక్కడే తెలుస్తుంది. మనం బ్యాడ్ రోడ్లకి అలవాటు పడిపోయాము. కొన్ని దేశాల వారికి మన రోడ్ల పరిస్థితి unimaginable. ఈ రోడ్లు ఎలా భరిస్తున్నారు అని వారు ఆశ్చర్యపోతారు. కాబట్టి pain is subjective. మనిషి మనిషికి మారుతుంది. pain ఒక level దాటితే అది pain అని తెలుస్తుంది. ఆ level లోపల ఉంటే, అది pain అని తెలియదు.

తితిక్ష అంటే increasing the level of endurance or immunity or resistance power, both physically & mentally. నిరోధక శక్తిని మానసికంగా పెంచుకోవటం. ముఖ్యంగా తితిక్ష అంటే Mental Health మానసిక ఆరోగ్యం.

శరీర ఆరోగ్యం బాగుంది అంటే – రోగాలు లేవు, రోగాలు రావు. శరీరం అనారోగ్యంగా ఉంటే రోగాలబారిన పడుతుంది. అలాగే ఆరోగ్యవంతమైన మనస్సు అంటే రోగనిరోధకశక్తి ఉన్న మనస్సు. ఇతరులకు దుఃఖం కలిగించే సన్నివేశాల్ని ఇతను లెక్కచేయడు. AIDS (Acquired Immunity Deficiency Syndrom) patient లాగా అన్ని జబ్బులకు ఆహ్వానం పలుకుతాడు. అసలు రోగనిరోధకశక్తి లేని మనిషిని AIDS patient అంటారు.

**శాస్త్రం చెప్పిన 4వ పద్ధతి ఏమిటి?**

1) Solution 2) Explosion 3) Suppression 4) Elevation of the threshold level of our pain in endurance capacity.

అందుకే రచయితను ఆచార్యుడు అంటారు.

Prepare your body & mind to withstand situations in life. సహిష్ణుత్వం – Endurance, forbearance.

At the physical level, it is called endurance; At the mental level, it is called patience.

**Both together is called తితిక్ష**

**Physical endurance + Mental patience = తితిక్ష**

**సహిష్ణుత్వం with regard to what?**

శీత–ఉష్ణ. శీత అంటే చల్లదనం, ఉష్ణ అంటే వేడి. సహిష్ణుత్వం అనగా ఒడిదుదుకులను తట్టుకునే శక్తి. వేసవికాలం వస్తుంది, చలికాలం వస్తుంది, వానలొస్తాయి. వేసవి తాపానికి ఏ.సి.లు వేసుకుంటాం. కరెంట్ పోతే ఏ.సి.లు పనిచేయవు. నీవు తత్త్వబోధ క్లాసుకి వెళ్ళావు. అక్కడ ఏ.సి. లేదు. నీ శరీరం సహకరించలేదు. ఏ.సి. లేదని గోల పెడుతుంది. నీవు తత్త్వబోధ క్లాసును వినలేవు. కాబట్టి physical toughness develop చేసుకోవాలి. శరీరానికి శీతోష్ణములను తట్టుకునే శక్తిని అలవాటు చేయాలి – ఇది భౌతిక సహిష్ణుత్వం. సుఖదుఃఖాలను తట్టుకునే శక్తి మానసిక సహిష్ణుత్వం.

మనిషికి చాలా అంచనాలుంటాయి. భార్య నుంచి, భర్తనుంచి, పిల్లలనుండి, బంధువులనుండి ఎన్నో అంచనాలు – నా కోడలు నాతో ఎలా ఉండాలి. నా కొడుకు, నా భార్య, భర్త – తల్లిదండ్రులు, అత్తమామలు – కాని నా అంచనాలు తలక్రిందులు అవుతాయి. నా మనుమలు ఎలా ఉండాలి. ఆటోరిక్షా డ్రైవర్, కారు డ్రైవర్ నాతో ఎంతో మర్యాదగా ఉండాలి. కాని అలా జరగదు. దుఃఖకారణము.

నీవు వారితో మాట్లాడతావు - వారు ఎటో దిక్కులు చూస్తూ ఉంటారు. నీ మనస్సు సున్నితం అయితే ఎంతో మానసిక వ్యధకు గురి అవుతావు. సున్నితత్వం పోవాలి, సహిష్ణుత్వం రావాలి. లేకపోతే జీవితం ఎంతో దయనీయంగా తయారవుతుంది. నీ బాధలను పంచుకోవటానికి ఎవరూ సిద్ధంగా ఉండరు. భర్త ఆఫీసునుండి అలసిపోయి వస్తాడు. తనతో మాట్లాడాలని అనుకుంటుంది భార్య. కాని భర్త టీవీ పెట్టుకుంటాడు. భార్య ఇచ్చిన టీ తాగుతాడు. కాని ఆమెవైపు కన్నెత్తి చూడడు. **ఇది చాలామంది భార్యల ఫిర్యాదు.** లేదా న్యూస్‌పేపర్ చూస్తూ కాలక్షేపం చేస్తాడు.

సుఖ, దుఃఖ - **ఆది.** ఆది అంటే like that. **అన్ని పరిస్థితులను తట్టుకునే మానసిక సంసిద్ధత అలవర్చుకోవాలి.** ఓరిమి అనగా ఓర్పును పెంచుకోవాలి. ఈ ఓర్పును తితిక్ష అంటారు. తితిక్షను అనగా tolerance limit పెంచుకున్న పిదప నీ పిల్లలు నీ మాట వినకపోయినా నీకు బాధ అనిపించదు.

పిల్లలను మందలిస్తాం - రెండు కారణాలవలన. (1) నాకు వారి ఆగడాలు భరించే శక్తి లేదు. (2) వారి మంచికోసం వారిని మందలిస్తాం. A man of తితిక్ష, a woman of తితిక్ష, పిల్లల మంచికోసమే చెప్తారు. వినకపోతే ఏమీ బాధపడరు.

**శీతోష్ణ సుఖదుఃఖాది సహిష్ణుత్వం - తితిక్ష. ఇది 4వ అర్హత. తితిక్ష.**

5) **శ్రద్ధా కీదృశీ; గురువేదాంత వాక్యాదిషు విశ్వాసః శ్రద్ధా;**

శ్రద్ధా అనగా faith. Faith దేనిమీద.

గురు, వేదాంత, వాక్యేషు;

గురు అంటే... గురు. శ్రోత్రియ బ్రహ్మనిష్ఠ, అంటే శాస్త్రం క్షుణ్ణంగా తెలిసి, నేర్పుగా శిష్యులకు బోధించేవాడిని గురువు అంటారు.

గురువు అంటే అక్షరాలా అర్థం చెప్పాలంటే, చీకటిని పోగొట్టేవాడు. లోపల ఉన్న చీకటిని అనగా ఆత్మ అజ్ఞానమును పోగొట్టేవాడిని గురువు అంటారు.

గు = అంధకారము, చీకటి, అజ్ఞానము.
రు = తొలగించేవాడు.

గురు అంటే అంధకారమును తొలగించేవాడు. వేదాంత ప్రకారం అజ్ఞానం వలననే, ఆత్మ అజ్ఞానంవలననే మనిషికి సమస్యలు - సంసార సమస్యలు వస్తున్నాయి.

భగవద్గీతలో ఇదే చెప్పాడు శ్రీకృష్ణపరమాత్మ - గతాసూన్ అగతాసూన్‌శ్చ న అనుశోచంతి పండితాః

భావోద్వేగ సమస్యలు అన్నీ (All emotional problems) ఆత్మ అజ్ఞానంవలననే వస్తాయి. భావోద్వేగ సమస్యల్ని "సంసార" అంటారు. "సంసార" అనే రోగము, bacteria called self ignorance ఆత్మ అజ్ఞానము వలననే వస్తుంది. సంసార, రోగమును నిర్మూలించాలంటే "భవరోగ" తగ్గాలంటే - డాక్టర్‌ని సంప్రదించాలి. అపుడు అజ్ఞానం అనే బాక్టీరియా నశిస్తుంది. యాంటీబయోటిక్స్ అనే మందు వేసుకోవాలి. ఇక్కడ యాంటీబయాటిక్స్ ఏమిటి? ఆత్మజ్ఞానము అనే టాబ్లెట్‌తో మాత్రమే భవరోగం తగ్గిపోతుంది. ఇది ఒక చికిత్స.

నీవు చికిత్స తీసుకుంటుంటే, ముఖ్యంగా నీకు డాక్టర్ మీద విశ్వాసం ఉండాలి. డాక్టర్ ఇచ్చే మందులుమీద కూడా విశ్వాసం ఉండాలి. విశ్వాసం లేకపోతే - మందులు పనిచేయవు. **డాక్టర్ మీద పూర్తి విశ్వాసం ఉంటే డమ్మీ మెడిసిన్ (మెడిసిన్ కాదు) కూడా జబ్బును తగ్గిస్తుంది. Modern medical system కూడా ఇది సమర్థిస్తుంది.**

**ఒకతనికి డాక్టర్ కోటు బటన్ చప్పరిస్తే, కడుపునొప్పి తగ్గిపోయింది.** Pure water injection కూడా రోగాన్ని తగ్గిస్తుంది. Faith, plays a very very imp. role in any therapy. ఆధ్యాత్మిక సాధన కూడా ఒక రకమైన చికిత్స. ఎందుకు? సంసార రోగం లేక భవరోగనిర్మూలనకు ఔషధం తీసుకుంటాము. డాక్టర్ మీద, system మీద నమ్మకముండాలి.

Homeopathy, allopathy, naturopathy, Ayurveda - విచిత్రం ఏమిటంటే ఒక system మరొక system ను ఖండిస్తుంది. 'అల్లోపతి మందులు ఆపెయ్యండి, అప్పుడే హోమియోపతి పనిచేస్తుంది' అని హోమియోడాక్టర్ అంటాడు. ఒకే హోమియోపతి సిస్టమ్‌లో ఇద్దరు డాక్టర్లు ఒకేలా ఆలోచించరు.

ఒక పేషెంట్ ఒక డాక్టర్ వద్దకు వెళ్ళాడు. 'ఇప్పటివరకు నేను వేరే డాక్టర్ వద్ద చికిత్స పొందాను' అని చెప్పాడు. ఆ డాక్టర్ 'ఏ foolish advice ఇచ్చాడు' అన్నాడు. 'ఆ డాక్టర్ నీ వద్దకు ట్రీట్‌మెంట్ తీసుకోమని సలహా ఇచ్చాడు' అని చెప్పాడు పేషెంట్.

ఒక డాక్టర్ కీమోథెరపీ ఇవ్వాలంటాడు. మరొక డాక్టర్ సర్జరీకి వెళ్ళమంటాడు. మరొక డాక్టర్ రేడియేషన్ తీసుకోమంటాడు. ఆయుర్వేద డాక్టర్ – ఏమీ తీసుకోవద్దు అంటాడు. నేను ఒక గుళిక ఇస్తాను, రేపటికి నీ జబ్బు తగ్గటం ఖాయం అంటాడు.

అయుర్వేద మెడిసిన్ గురించి హాస్యానికి ఒక మాట అంటారు –

**యస్యకస్య తరోర్మూలం, యేనకేన ప్రపేషయేత్**
**యస్మై కస్మై ప్రదాతవ్యః యద్వాతద్వా భవిష్యతి**

ఏదో ఒక చెట్టువేరు తీసుకో. ఒక పేస్ట్ తయారుచేయ్యి. ఏదో ఒకటి – పాలు, తేనె, వెన్న కలుపు. మందు తయారుచెయ్యి. బాధితుడు (రోగి) ఎవరు వస్తే, వాడికివ్వు. **ఏమి జరుగుతుంది?** ఏదో ఒకటి జరుగుతుంది. వాడి కర్మ. ఆయుర్వేద డాక్టర్‌లకు కోపం వస్తుంది. ఈ శ్లోకం చదివితే.

తీవ్రమైన వ్యాధులు వస్తే – రోగి మనస్సు గందరగోళ పరిస్థితులకు లోనవుతుంది. మానసిక ఒత్తిడి, ఆందోళనతో సగం చచ్చిబతుకుతాడు. కాబట్టి డాక్టర్ మీద విశ్వాసంతో మందు తీసుకోవాలి.

**వైద్యరాజా నమస్తుభ్యం యమరాజా సహోదరః**
**యమస్తు హరతి ప్రాణః వైద్యః ప్రాణ ధనాని చ**

శారీరక రుగ్మతలకు ఇంత తతంగం ఉంటే, spiritual disease లకు ఆత్మ అజ్ఞానం విషయంలో కూడా ఇంతే అయోమయం ఉంటుంది సంసారికి. **గురువును ఎలా ఎంచుకోవాలో ఒక పట్టాన అర్థం కాదు.**

ఫేక్ గురువు, అసలు గురువు ఎవరో నీకు ఎలా తెలుస్తుంది?

Fake note – అసలు note – original కంటే ఎక్కువ తళతళ మెరుస్తుంది.

గురువు వేదాంత బోధిస్తాడు.

**ఇక్కడ కూడా ఎన్నో అయోమయాలు వేదాంతంలో.**
**విశిష్ట అద్వైతం; ద్వైతం; అద్వైతం.**

నీవు ఏది ఎన్నుకోవాలి. నీకే తెలియదు. శ్రద్ధ లేనిదే నీకు ఏ వేదాంతం పనిచేయదు.

**"శ్రద్ధాకీ దృశీ" అన్నాడు రచయిత. విశ్వాసః, గురువేదాంత వాక్యేషు**

గురు అంటే డాక్టర్ పేరు. శిష్యులు బాధితులు, రోగులు.

వేదాంత system of medicine. చికిత్స తీసుకునే పద్ధతి. అల్లోపతిలాగా "వేదాంతోపతి". గురువుమీద, శాస్త్రంమీద విశ్వాసం ఉండాలి. అనుమానం ఉంటే, శిష్యుల్ని అడిగి తెలుసుకోవాలి. అవును, ఆ గురువును నేను follow అయ్యాను. ప్రయోజనం పొందాను. అంటే నీవు వెళ్ళు. పాత శిష్యుల సలహా తీసుకో.

గురు వేదాంత వాక్యేషు విశ్వాసః; ఇది చాలా ముఖ్యమైన అంశం.

6) **ఆరవది, ఆఖరిది అయిన సమాధానం – అర్హత.**

**సమాధానం కిమ్?** చిత్తైకాగ్రత;

సమాధానం అనగానేమి? చిత్త ఏకాగ్రత. The focussing capacity of mind.

మనసుయొక్క ఏకాగ్రతాశక్తి. concentration or concentration span; attention or attention span ను సమాధానం అంటారు. **మనిషికి తన గమ్యం ఏమిటో ముందు తెలియాలి.**

**What is my goal? What do I want?**

99% మంది మనుష్యులకు వారి గమ్యం వారికి తెలియదు. క్లారిటీ ఉండదు, స్పష్టత ఉండదు. నసుగుతారు, సణుగుతారు.

75 ఏళ్ళు గమ్యం అనేది లేకుండా లాజ్‌గా బతికేశారు. వారికి ఏమి కావాలో వారికే తెలియదు. వారి తల్లిదండ్రులు చేసిందే,

వారు చేశారు. ఏమిటి?

**LKG, UKG, primary, high-school** ఎందుకు? **I don't know.** చదువు అయింది. అందరిలానే ఉద్యోగం వచ్చింది; చేశాను. అందరిలాగానే పెళ్ళి చేసుకున్నాను. అందరిలాగానే పిల్లల్ని కన్నాను. పిల్లల్ని చదివించి, ఉద్యోగాలు, వారి పెళ్ళిళ్ళు. అది ఒక యాంత్రికమైన జీవితం. పెద్దలు చేశారు. నేను చేశాను. Purpose of life తెలియదు. Goal తెలియదు.దశ, దిశానిర్దేశం తెలియదు.

మొదట goal fix చేసుకోవాలి. Short term, long term – goal fix చేసుకోవాలి. తాత్కాలిక లక్ష్యం లేక స్వల్పకాలిక లక్ష్యం, దీర్ఘకాలిక లక్ష్యం తెలుసుకోవాలి. స్పష్టత ఉండాలి.

Priority of life. గమ్యానికి తగినట్లు సమయం కేటాయించాలి. చిల్లర విషయాలనుండి ఆత్మజ్ఞానం వైపుకి తిరగాలి. పూర్తి conviction తో ఈ పని జరగాలి. ఒక నమ్మకంతో, విశ్వాసంతో జీవితాన్ని మలుపు తిప్పుకోవాలి. **జీవితం అంటే – ధనసంపాదన, తిండి తినటం, బట్ట కట్టుకోవటం, ఇంద్రియసుఖాలు పొందటం – ఇంతేకాదు. ఉద్యోగం, పెళ్ళి, పిల్లలు, ఇదేనా జీవితం.** అదే గోల్ అయితే, అదే గమ్యం అయితే, జంతువులు మనకన్నా బెటర్. మనకన్నా సమర్థవంతంగా జంతువులు జీవిస్తున్నాయి.

**మనం జంతువులకన్నా హీనంగా జీవిస్తున్నాం. ఇది నిజం.** నా priority నాకు clear గా తెలియాలి. ఒకసారి తాత్కాలిక, దీర్ఘకాలిక గమ్యాలు ఫిక్స్ చేసుకోగలిగితే, ఇక అదేపనిగా జీవితాన్ని మలుపు తిప్పుకోవాలి.

ఒక బస్‌స్టాప్‌లో బస్ కోసం నిలబడ్డావు. నీవు ఒక నంబర్ బస్ ఎక్కితే సికిందరాబాద్ రైల్వేస్టేషన్‌కి వెళతావు. అది నీ గమ్యం. రోడ్డుకు అవతలపక్క ఉన్న బస్‌స్టాప్‌లో నిలబడి అదే నంబర్ బస్ ఎక్కితే ఏం జరుగుతుంది? నీ గమ్యానికి వ్యతిరేకదిశలో కొండాపూర్‌కి వెళతావు. నేను ఏ బస్‌స్టాప్‌లో నిలబడ్డాను? నా గమ్యం ఏమిటి? స్పష్టత ఉండాలికదా!

గమ్యంమీద ఏకాగ్రత అన్నివేళలా ఉండాలి. ఇదే చిత్త ఏకాగ్రత అంటే. చిల్లర విషయాలమీదనుండి చిత్తాన్ని గురువు, శాస్త్రం, వేదాంతం, శ్రవణం, మననం, నిదిధ్యాసనం వైపుకు మళ్ళించాలి.

**సమాధానం అంటే ఏమిటి?** Focus on the teaching given by the గురు.

నేను వచ్చాను. కూర్చున్నాను. లెక్చర్ ప్రారంభించాను. సాయంత్రం 6 గం॥ నుండి 7 గం॥ వరకు కొనసాగుతుంది. నేను ఏ ఆటంకాలు లేకుండా ఆ గంటా మీకు లెక్చర్ ఇవ్వగలిగితే అది wonderful focussing capacity. ఈ ఏకాగ్రత వేదాంతానికే కాదు; లౌకికగమ్యాలకు కూడా కావాలి.

క్రికెట్‌లో ఒక బేట్స్‌మాన్ ఫాస్ట్‌బౌలర్, స్పిన్‌బౌలర్ తేడా తెలుసుకుని ఆడతాడు. లేకపోతే ఒక్క నిముషంలో స్టంప్ ఎగిరిపోతుంది. మానవజీవితం వ్యర్థమైపోతుంది.

**Any success requires concentration. వేదాంతానికి కూడా కావాలి. ఏం కావాలి? చిత్త ఏకాగ్రత.**

ఇంతటితో 6 అంశాల అంతర్గత క్రమశిక్షణ six fold inner discipline పూర్తి అయింది. వివేకము, వైరాగ్యము, శమాది షట్కసంపత్తి – ఈ మూడు అర్హతలు వివరంగా చెప్పుకున్నాము. శమాదిషట్క సంపత్తిలో ఆరు అర్హతలు – శమము, దమము, ఉపరమము, తితిక్ష, శ్రద్ధ, సమాధానం వివరంగా చూశాము.

**ఇప్పుడు మనం తర్వాతి క్లాసులో, 4వ అర్హత desire ముముక్షత్వం చూద్దాము.**

# తత్త్వబోధ - లెక్చరు 6

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**

**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోஉభిధీయతే॥**

**తాత్పర్యం** - జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

తత్త్వబోధ రచయిత తత్త్వబోధ అనగా ఆత్మజ్ఞానము వలన మోక్షము వస్తుందని చెప్పాడు. ఆత్మజ్ఞానము పొందటానికి అర్హతలున్నాయని చెప్పాడు. ఆ అర్హతను సాధనచతుష్టయం అన్నాడు. 4 Fold qualification. నాలుగు విధాలుగా ఉన్న అర్హత.

1) వివేకము Discrimination
2) వైరాగ్యము Dispassion
3) షట్కసంపత్తి Discipline
4) ముముక్షుత్వము Desire

ఆ తర్వాత ఒక్కొక్క అర్హతనీ వివరించాడు. వివేకము, వైరాగ్యము, షట్కసంపత్తి మనం చూశాము. ఇప్పుడు నాలుగవ అర్హత - ముముక్షుత్వము చూద్దాము.

ఆత్మజ్ఞానము పొందటానికి ఏ కోరిక కావాలి? - Simple - ఆత్మజ్ఞానము కొరకు - కోరిక.

**ముముక్షుత్వం కిమ్?** మోక్షో మే భూయాత్; ఇతి ఇచ్ఛా;

శిష్యుడు అడుగుతాడు - ముముక్షుత్వం అనగానేమి?

గురువు చెబుతాడు - ఇచ్ఛా; తీవ్రమైన కోరిక - ఎందుకు?

మోక్షో మే భూయాత్ - నాకు మోక్షమే కావాలి.

ఈ తీవ్రమైన కోరికను ముముక్షుత్వం అంటాము. కోరికను ముముక్ష అంటారు. కోరిక ఉన్న వ్యక్తిని ముముక్షుః అంటారు. అటువంటి కోరిక ఉన్న వ్యక్తి ఆత్మజ్ఞానము పొందటానికి ప్రయత్నించాలి. ఎందుకంటే ఆత్మజ్ఞానము మాత్రమే మోక్షకారణము. 3 దశలలో అర్థం చేసుకోవాలి.

1) నీకు మోక్షం కావాలనే బలమైన కోరిక ఉండాలి.
2) నీకు Self knowledge ఆత్మజ్ఞానం కావాలనే కోరిక ఉండాలి.
3) నీకు అర్హతలుండాలి.

(1) మొదట అర్హత సంపాదించు (2) ఆత్మజ్ఞానం పొందు (3) మోక్షము పొందు.

Qualification of knowledge to liberation.
ఇది మన ఆధ్యాత్మిక ప్రయాణము.

ప్ర. **నాకు మోక్షం ఎందుకు కావాలి? నాకు అంత ఆసక్తి లేదు. I am not interested అని నీవు అంటావు అనుకుందాం. శాస్త్రం ఇచ్చే జవాబు ఏమిటి?**

బాబూ! నీకు మోక్షంయొక్క విలువ తెలియక అలా అంటున్నావు. అందుకే ప్రారంభంలోనే నీకు మోక్షంవలన కలిగే ఐదు ప్రయోజనాలు చెప్పాను. మరల చెబుతాను. 5 Fold benefit.

1) జిజ్ఞాసా నివృత్తిః
2) విద్యానందప్రాప్తిః
3) కార్పణ్యనివృత్తిః
4) ఆఘాతనివృత్తిః
5) దక్షతాప్రాప్తిః

ఈ లాభాలు ఏ మనిషి అయినా వద్దు అనుకుంటాడా! మనిషి అయితే అనుకోడు.

ఈ ఐదు లాభాల సమ్మేళనమే "మోక్షం" అంటారు.

నీకు మోక్షం కావాలంటే ఆత్మజ్ఞానం కావాలి. ఆత్మజ్ఞానం కావాలంటే, నీకు అర్హత కావాలి.

అందుకే రచయిత నాలుగు దశల అర్హతను చెప్పాడు. ఇప్పుడు ఆ అర్హత అనే అంశాన్ని ముగిస్తున్నాడు.

**ఏతత్ సాధన చతుష్టయం; తతః తత్త్వవివేకస్య అధికారిణః భవంతి**

ఏతత్ అంటే 4 అర్హతలు; వివేకం, వైరాగ్యం, షట్కసంపత్తి మరియు ముముక్షుత్వం. ఈ 4 qualifications. Technical గా సాధన చతుష్టయం అంటారు. ఇకముందు సాధన చతుష్టం అనేమాట వచ్చినప్పుడల్లా – మీరు దిక్కులు చూడగూడదు. ఆ నాలుగు మాటలూ 4 D's గుర్తు తెచ్చుకోవాలి.

తతః – సాధకుడు ఈ 4 అర్హతలు సాధిస్తే, సాధన చతుష్టయ సంపత్తి ప్రాప్తి అనంతరం; ఈ నాలుగు అర్హతలు పొందిన పిదప;

అధికారిణః భవంతి – ఆ వ్యక్తి అధికారి అవుతాడు. Eligible person, qualified person అవుతాడు.

ఇకముందు తత్త్వబోధలో "అధికారి" అనే మాట వస్తే – గెజిటెడ్ ఆఫీసర్, తాశీల్దార్, MRO, IAS officer అనుకోకూడదు.

**వేదాంతంలో అధికారి అంటే** – సాధన చతుష్టయ సంపత్తి ఉన్న వ్యక్తి. 4 D's ఉన్నవాడు – వివేకము, వైరాగ్యము, షట్కసంపత్తి, ముముక్షుత్వమును సాధించినవాడని అర్థం.

అతను / ఆమె దేనికి అర్హత సంపాదించినట్లు? క్రికెట్ మ్యాచ్‌కి కాదు. ఆత్మజ్ఞానము Self knowledge పొందటానికి అర్హత పొందినట్లు అర్థం.

**తత్త్వవివేకస్య** – తత్త్వబోధః అని. తత్త్వబోధః అంటే ఆత్మజ్ఞానము. A person becomes eligible for self knowledge. ఆత్మజ్ఞానమునకు అర్హత పొందిన వ్యక్తి అని అర్థం.
వివేకము, వైరాగ్యము, షట్కసంపత్తి, ముముక్షుత్వము ఈ నాలుగు అర్హతలు జ్ఞానప్రాప్తికి కావాలి.

ఒకవేళ ఆ నాలుగు అర్హతలూ నాకు లేకపోతే – నాకు Self knowledge అర్హత లేదని అర్థం. మరి నేను వాటిని ఎలా పొందాలి? కోచింగ్ సెంటర్‌కి వెళ్ళి పొందాలా? simple. అమెరికా వెళ్ళాలంటే – వీసా ఉండాలి, కొన్ని అర్హతలు ఉండాలి. అమెరికా అర్హతలకోసం ట్రైనింగ్ పొందుతాము.

**4 D's కి training ఎక్కడ పొందాలో రచయిత చెప్పలేదు.**

ప్ర. How to become eligible? What is the method of attaining సాధన చతుష్టయం? నేను సాధన చతుష్టయం ఎలా పొందాలి?

శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీతలో చాలా విపులంగా చెప్పాడు. ఈ సందర్భంలో క్లుప్తంగా చూద్దాము.

శ్రీకృష్ణపరమాత్మ ఒకే ఒక పద్ధతి ఉంది – సాధన చతుష్టయ సంపత్తి పొందటానికి అన్నాడు. అది – కర్మయోగంవలన మాత్రమే సాధన చతుష్టయం పొందగలం.

**కర్మయోగం అనగా అది ఒక జీవన విధానము. కొన్ని సం॥ కాలం కర్మయోగం** అనుసరించాలి, ఆచరించాలి. Crash programme కాదు. Instant coffee, instant idly లాంటిది కాదు. అది ఒక విధమైన జీవనవిధానం. కర్మయోగం way of life – కచ్చితంగా కొన్ని సంవత్సరాలపాటు జీవించాలి.

**ఒక్కమాటలో చెప్పాలంటే, మతపరమైన జీవన విధానము. A religious way of life style.** కర్మయోగం పాటిస్తే SCS degree వస్తుంది.

SCS degree – సాధన చతుష్టయ సంపత్తి.

B.Sc., M.Sc., MBBS degree కావాలంటే LKG నుండి మొదలుపెట్టి, 8th క్లాస్ రెండుసార్లు ఫెయిల్ అయ్యి, 9th క్లాస్ రెండుసార్లు ఫెయిల్ అయ్యి, చివరకు 25 సం॥లకు ఒక డిగ్రీ లౌకికంగా పొందుతాము. పేరు పక్కన MBBS అని పెట్టుకుంటాము. లౌకిక డిగ్రీకే 20, 25 సం॥ సమయం కావాలంటే, మరి ఆధ్యాత్మిక డిగ్రీ కావాలంటే – అరగంటలో వచ్చేస్తుందా? అసాధ్యం.

Crash programme చేస్తే, కుప్పకూలిపోతావు. workout అవ్వదు. శ్రద్ధగా అలవరచుకొని, పెంచి, పోషించుకోవాలి. Cultivated & nourished.

కర్మయోగ లేక మతపరమైన జీవనవిధానంలో 3 అంశాలు ఇమిడివున్నాయి. వాటిని క్లుప్తంగా చూద్దాము. శ్రీకృష్ణుడు భగవద్గీతలో విపులంగా చెబుతాడు. టీవీలో ముఖ్యమైన వార్తలు ముందు చెప్పినట్లు.

(1) సత్కర్మాణి (2) సద్గుణాః (3) సద్భావనాః

1) సత్కర్మాణి (good actions, noble actions) ఎక్కువమంది లబ్ధి పొందుతారు. No. of beneficiaries are more.

ఉత్తమ – maximum లబ్ధి పొందుతారు. మధ్యమ – నేను, నా ఫ్యామిలీ. అధమ – నేను మాత్రమే. ఇతరులు నష్టపోతారు.

**పరోపకార కర్మాణి । పర ఉదాసీన కర్మాణి । పర అపకార కర్మాణి**

పర ఉపకారలో నీవు కూడా లబ్ధి పొందవచ్చు. తప్పులేదు. నీవు నష్టపోవలసిన పనిలేదు.

2) సద్గుణాః Healthy virtues; healthy values like truthfulness, compassion, consideraion for others, healthy morals. విలువలు పాటించటం. నైతిక విలువలు, నీతి విలువలు, ధార్మిక విలువలు పాటించటం.

3) సద్భావనాః Healthy attitude towards everything in creation. కుటుంబసభ్యుల పట్ల ఎలా ఉండాలి. ఇరుగుపొరుగు వారితో ఎలా మెలగాలి. Animals, plants, nature. A reverential attitude towards everything.

ప్రకృతిలోని ప్రతి వస్తువుపట్ల గౌరవప్రదమైన వైఖరి, పూజ్యభావన ఉండాలి. నిర్లక్ష్య వైఖరి ఉండకూడదు. ప్రకృతి నీకు శత్రువు కాదు, మిత్రుడు. అందుకే మన సాంప్రదాయంలో మనం అన్నింటిని పూజిస్తాము. భూమిని పూజిస్తాం. నీరు, వాయువు, అగ్ని, చంద్రుడు, ఆహారము – **అన్నీ మనకు పవిత్రమైనవే. ధనం – పవిత్రంగా చూస్తాం; లక్ష్మీదేవి.** అన్ని భావనలు కలిసి సత్‌భావన అంటారు.

గురువు పాఠం చెబుతుంటే, శిష్యుడు క్రింద కూర్చుని వింటాడు. ఇది మన సాంప్రదాయం. ఎందుకు అలా కూర్చోవాలి. నేను ఎక్కడైనా, నా ఇష్టం వచ్చినచోట కూర్చుంటాను అంటావా! రివర్స్‌లో ఉంటుంది – గ్యాలరీ క్లాసులో. గురువు క్రింద వుంటాడు, శిష్యులందరూ పైన కూర్చుంటారు. గురువు పైకి చూస్తూ శిష్యులకు పాఠం చెప్పాలి. శిష్యులు క్రిందికి చూడాలి గురువు వైపు. ఇటువంటి చిన్న విషయాలకు కూడ మనం ప్రాధాన్యత ఇస్తాము.

విద్య అంటే సరస్వతీదేవి. పూజ్యభావన, పవిత్రభావన. గురువును ఒక సాధారణ వ్యక్తిలాగా భావించరు మన సాంప్రదాయంలో. గురువు అంటే జ్ఞానప్రదాత. జ్ఞానమును గౌరవిస్తాం. నేను ఎంతో పూజ్యభావంతో, జ్ఞానమును గ్రహిస్తాము. పూజ్యభావము, గౌరవభావము.

సత్కర్మాణి, సద్గుణాః, సద్భావనాః – ఈ మూడూ కలిపి కర్మయోగ అంటారు. Religious life – మనం ఆచరించాలి. కొన్ని గంటలు, కొన్ని రోజులు, కొన్ని నెలలు కాదు, కొన్ని సంవత్సరాలు ఆచరించాలి. **మన ఆధ్యాత్మిక ప్రయాణంలో ప్రథమభాగం కర్మయోగతోనే మొదలవుతుంది.**

ఒకసారి మనం వేదములను పరిశీలిస్తే – వేదపూర్వభాగంలో (75% of వేదం) కర్మయోగం ఉంది. ఎందుకు? అర్హత పొందటానికి. Qualification కోసం. 2nd part of వేద – వేదఅంతభాగం. రిలే రేస్‌లాగా. అర్హత పొందిన మనిషికి ఆత్మజ్ఞానాన్ని అందిస్తుంది.

వేదపూర్వం + వేదాంతం = మోక్షం . ఇది మన వేదిక్ కల్చర్.

**ఇక్కడ తత్త్వబోధ రచయిత, రెండవ భాగమైన వేదాంతమునే చెబుతున్నాడు.** రచయిత – మనకు వేదపూర్వభాగం క్షుణ్ణంగా తెలుసని, మనమందరం అర్హత పొందామని అనుకుంటున్నాడు. జ్ఞానయోగ్యులమని భావిస్తున్నాడు.

**తతః; తత్త్వవివేకస్య, అధికారిణః భవంతి – ఇది తత్త్వబోధ ప్రథమభాగం.**

**తత్త్వబోధ రెండవభాగం చూద్దాము.**

తత్త్వవివేకః కః? ఆత్మాసత్యం; తదన్యత్ సర్వం; మిథ్యేతి.

**శిష్య ఉవాచ** – శిష్యుడు ప్రశ్న అడిగాడు. తత్త్వవివేకః కః?

గురువుగారూ, నేను కర్మయోగ జీవితం జీవించాను. నేను సాధన చతుష్టయ సంపత్తిని సాధించాను. నేను self knowledge. తత్త్వబోధ పొందటానికి అర్హుడిని. దయచేసి ఆత్మజ్ఞానమును నాకు బోధించండి.

**తత్త్వవివేకః అనగా తత్త్వబోధః అనగా ఏమిటి?**

గురువుగారు – ఇప్పుడు self knowledge కి నిర్వచనం చెబుతున్నాడు. చిన్నగా నిర్వచనం చెప్పి, తరువాత వివరంగా, విస్తృతంగా, విస్తారంగా చెబుతాడు. మన సాంప్రదాయంలో అది ఒక టెక్నిక్.

ముందర – సంగ్రహవాక్యం, సూత్రవాక్యం చెప్పి తరువాత విశదీకరిస్తారు. టీవీలో న్యూస్‌లాగా మొదట హెడ్‌లైన్స్ చెబుతారు.

మొదట సూత్రవాక్యం – హెడ్‌లైన్స్.

వేదాంతంలో కూడ, సంగ్రహ లేక సూత్రవాక్యం ముందర చెప్పి తరువాత విస్తారంగా చెబుతారు.

ఇక్కడ సూత్రవాక్యం? – **ఆత్మాసత్యం; తదన్యత్ సర్వం మిథ్యేతి**

ఇది self knowledge. ఇది ఆత్మజ్ఞానము.

ఆత్మాసత్యం – తదన్యత్ సర్వం – మిథ్య.

ఇక్కడ – ఆచార్య మూడు పరిభాషా పదాలు చెప్పారు. Technical words. ముఖ్యమైన మాటలు. ఈ మాటలకు అనువాదం చాలా కష్టం, అసాధ్యం కూడ. శాస్త్రంలో చెప్పినట్లు ఆ మాటలను అలాగే అర్థం చేసుకోవాలి.

నేను ఆ మూడు మాటలు వివరిస్తాను. కాని సంస్కృత పదాల్ని అలాగే ఉంచుదాం. What is ఆత్మ? Ans – ఆత్మ. What is సత్యం? Ans – సత్యం. What is మిథ్య? Ans – మిథ్య.

**అనిత్యమైన, సవికారంగా ఉన్న, వ్యక్తరూపంలో ఉన్న ప్రతి మనిషిలోనూ, ప్రతి జీవిలోనూ, నిత్యమైన నిర్వికారంగా ఉన్న అవ్యక్తరూపంలో ఉన్న చైతన్యతత్త్వమును ఆత్మా అంటారు.**

ప్రయాణీకుల ప్రాంగణం అనేకంటే Bus stand అని అనటం సులభం. Railway station అలాగే అనాలి. తెలుగులో కూడ ఆ మాటలు అలాగే పలకాలి. అదే సులభం. Fanను తెలుగులో ఫేన్, switchకి స్విచ్, busకి బస్. అలాగే ఆత్మను తెలుగులో ఆత్మ అంటాము. సత్యంకు తెలుగు సత్యం, మిథ్యకు తెలుగు మిథ్య.

ఆత్మ, సత్యం, మిథ్య – ఈ మూడు మాటలు మీరు మర్చిపోవద్దు.

**Q. What is ఆత్మ? ఆత్మ అనగానేమి?**

**స్థూలసూక్ష్మకారణ శరీరాతి వ్యతిరిక్తః, పంచకోశవిలక్షణః, అవస్థాత్రయసాక్షి, సచ్చిదానందస్వరూపః సన్, యత్ తిష్ఠతి, సః ఆత్మ.**

ప్రతి మనిషిలోనూ, ప్రతి జీవిలోనూ, లోపల, ఆధారంగా, నిత్యమైన, నిర్వికారమైన, అవ్యక్తంగా, సారభూతంగా ఉన్నదానిని ఆత్మ అంటారు.

ప్రతి మనిషికి లోపల తనకు కన్పించని "అంతర్గత సారం" ఉంది. Inner essence, inner core. మరణం ఉన్న, నశించిపోయే శరీరం లోపల – మరణంలేని, నాశనం లేని సారం ఒకటి దాగివుంది. Imperishable, inner, invisible essence of every mortal being is called ఆత్మ. మాంసనేత్రాలకు ఆత్మ కన్పించదు. కళ్ళకు చాలా కన్పించవు. కొన్నింటిని చూడటానికి spectacles కావాలి.

మూడు I లు – Inner, Invisible, Immortal (or imperishable) essence, core of every perishable individual is called ఆత్మ.

నశించిపోయే ప్రతి మనిషి శరీరంలో – నశించని, కళ్ళకు కనిపించని, లోపల ఉండే సారభూతమైన ఒక వస్తువు ఉంది. అదే ఆత్మ.

ఇకనుండి ఆత్మగానే – **అనిత్యమైన, సవికారంగా ఉన్న, వ్యక్తరూపంలో ఉన్న ప్రతి మనిషిలోనూ, ప్రతి జీవిలోనూ, నిత్యమైన నిర్వికారంగా ఉన్న అవ్యక్తరూపంలో ఉన్న చైతన్యతత్త్వమును ఆత్మా అంటారు** అని గుర్తు తెచ్చుకోవాలి.

**ఆ తరువాత సత్యం, మిథ్య అనే పదాలు చూద్దాము.**

ఇవి జంట పదాలు. అవి పరస్పరం ఒకదానితో మరొకటి మిళితమై, మమేకమై ఉండే పదాలు. ఆ రెండు పదాలు సమాంతరంగా parellel చూద్దాము.

ఇక్కడ నాకు ఎదురుగా ఒక wooden desk. చెక్కతో చేసిన ఒక డెస్క్ ఉంది. మీరందరూ ఆ డెస్క్‌ను చూస్తున్నారు. ఈ డెస్క్‌ను స్పష్టంగా, మనం కళ్ళతో చూస్తున్నాము. డెస్క్‌కి బరువు ఉంది. అందుకే దానిమీద నేను వస్తువులు పెట్టుకోగలుగుతున్నాను. నా లాప్‌టాప్, బుక్, పెన్, వగైరా పెట్టుకుంటున్నాను.

వేదాంతం ఏమి చెబుతుందంటే, డెస్క్ – సహజస్వభావము కాదు. మనకు ఒక్కసారిగా ఆశ్చర్యం కలిగిస్తుంది. There is no substance called desk at all. అసలు డెస్క్ అనే పదార్థం లేనేలేదు. డెస్క్‌కు బరువు లేదు, సారం లేదు, పదార్థం లేదు. డెస్క్ నా లాప్‌టాప్‌ని సపోర్ట్ చేయటం లేదు. అందుకనే మీరు ఆశ్చర్యపోతారు అంటున్నాను. అయితే **నీ ముందు ఉన్నది డెస్క్ కాకపోతే మరేమిటి? Very simple.**

నీ ముందున్నది డెస్క్ కాదు. ఒక చెక్కముక్క, చెక్క మాత్రమే – substance – పదార్థము. చెక్కను మాత్రమే నీవు touch చేస్తున్నావు. బరువు కూడా చెక్కది మాత్రమే. కాబట్టి చెక్క – substance, tangible, weighty, wood alone supports the book. చెక్కకు మించి, డెస్క్ అనే పదార్థం లేనేలేదు అని వేదాంతం (శాస్త్రం) చెబుతుంది.

అసలు డెస్క్ అనే substance లేదని చెబుతుంటే – డెస్క్‌కి బరువు అనేది ఎలా ఉంటుంది?

ఆమె, 'నాకు పిల్లలు లేరు' అంది. ఓ.కె. నీ పిల్లకు ఎంత వయస్సు అని అడిగితే ఎంత తమాషాగా ఉంటుంది? పిల్లలే లేరు అంటే – వయస్సు అడిగితే మూర్ఖత్వం కదా!

వేదాంత – డెస్క్ అనే పదార్థం లేదు. కాబట్టి డెస్క్‌కు బరువు లేదు అంటుంది. అది నా లాప్‌టాప్‌ని మోస్తుంది అని ఎలా అంటావు? ఇవన్నీ మిథ్య, myth, misconceptions, అపోహలు. ఎందుకంటే మనం ఆ కోణంలో ఆలోచించము.

**మరి డెస్క్ అంటే ఏమిటి?**

డెస్క్ అనేది చెక్కముక్కకు నేను ఇచ్చే పేరు, అంతే.పదార్థం ఏమిటి? చెక్క; పేరు మాత్రమే డెస్క్. నామ్‌కే వాస్తే. Existence. Only a nominal existence.

**Q. చెక్కముక్కకు కొత్తపేరు డెస్క్ అని నీవు ఎందుకు ఇస్తున్నావు? చెక్కముక్క అని పిలవవచ్చుగదా! అయోమయం లేకుండా వుంటుంది.**

వేదాంత ఏమి చెబుతుందంటే, చెక్కముక్కకు ఒక కొత్త ఆకారంతో చేశాము. చెక్కముక్కకు కొత్త form, కొత్త shape వచ్చింది. ఆ కొత్త నామరూపాలకు – desk అని కొత్త పేరు పెట్టాము. కాబట్టి డెస్క్ అనే పదార్థం లేదు. కేవలం – నామ, రూప, ప్రయోజనం మాత్రమే.

చెక్కముక్కకు కార్పెంటర్ ఇచ్చిన కొత్తపేరు డెస్క్. కార్పెంటర్ ఆ పేరు ఇవ్వకముందు, ఆ డిజైన్‌లో చేయకముందు డెస్క్ లేదు. డెస్క్ అనే పేరు ఒక formకి ఇచ్చినది. ఒక రూపానికి ఇచ్చినది. వేదాంతంలో డెస్క్ – నామ, రూప, principle అంటారు.

డెస్క్ నామరూపం మాత్రమే; substance కాదు. వేదిక నామరూపం మాత్రమే, substance కాదు. substance ఏమిటి – wood.

అల్మారా నామరూపాలు మాత్రమే. మంచాలు, డైనింగ్ టేబిల్ నామరూపాలు మాత్రమే. substance ఏమిటి – wood.

Podium, chair – నామరూపాలు మాత్రమే. Wood is the substance. Non substantial నామరూపాలు చాలా ఉన్నాయి కాని పదార్థము ఒకటే.

ఒకే ఒక పదార్థము అయిన చెక్కతో అనేక వస్తువులు – నామరూపాలు తయారవుతున్నాయి. పదార్థము లేని నామరూపాలు ఎన్నో ఉన్నాయి. పదార్థము మాత్రమే ఒక్కటే ఉన్నది.

Next imp. principle: నామరూపాలకు విడిగా ఉనికి లేదు. వాటికి ఉనికి చెక్క మాత్రమే. డెస్క్-నామరూపం, అల్మారా-నామరూపం, కుర్చీ-నామరూపం, మంచం-నామరూపం, డైనింగ్ టేబిల్-నామరూపం, ఇవి అన్నీ పదార్థం లేని నామరూపాలు. ఈ నామరూపాల వస్తువులకు separate existence లేదు. వాటి అన్నింటికి ఉనికి ఒక్కటే పదార్థం - wood.

All the non substantial నామరూపం have got only dependent existence. They borrow their existence from the substance called wood.

Whereas – the substane wood does not depend on నామరూప, for its existence. చెక్కవస్తువులు అన్నీ చెక్కమీద ఆధారపడి మనుగడ సాగిస్తున్నాయి. కాని చెక్క మాత్రము - ఆ వస్తువులమీద ఆధారపడిలేదు. డెస్క్‌ను ముక్కలు ముక్కలు చేసినా, destroy చేసినా చెక్క అలాగే ఉంటుంది. దయాస్-నామరూపాలు. destroy చేసినా చెక్కకు ఏమీకాదు. wood ఉనికికి భంగం కలగదు. పదార్థం అయిన చెక్కకు స్వతంత్రమైన ఉనికి ఉన్నది. Independent existence.

Non substancial నామరూప, పదార్థం లేని నామరూపాలకు స్వతంత్రమైన ఉనికిలేదు. They have dependent existence.

వేదాంత - నామకరణం చేయాలి ఇప్పుడు. **పదార్థం లేని స్వంత ఉనికి లేని, నామరూపం, ప్రయోజనాలు మాత్రమే ఉన్న వస్తువులను మిథ్య అని వేదాంతం నామకరణం చేసింది.**

మిథ్య అనగా, అన్ని నామరూపములు dependent existence ఆధారపడిన ఉనికి ఉన్న నామరూపములను మిథ్య అంటారు.

**సంస్కృతంలో పరతంత్ర సత్తా అంటారు మిథ్యను.** పరతంత్ర (dependent) అంటే ఆధారపడినది అని అర్థం. సత్తా అంటే ఉనికి - existence.

పరతంత్ర సత్తా అంటే - anything having dependent existence. మిథ్య అనగా - స్వంతంగా ఉనికి లేని, సత్తా లేని నామరూపములు అని అర్థం.

బంగారు ఆభరణములు అన్నీ మిథ్య. మీకు భయమేస్తుందా? మాకు చాలా ఆభరణాలున్నాయి. అవి అన్నీ మిథ్యా ఉనికి లేనివా?

అవును, true – నిజం. గాజులు, గొలుసు, ఉంగరం, వడ్డాణము - అన్నీ మిథ్య. అవి పదార్థం లేని నామరూపములు; ఉనికి లేనివి. having only dependent existence.

ఆ మిథ్యా ఆభరణాలన్నీ ఒకే ఒక పదార్థంమీద ఆధారపడివున్నాయి వాటి ఉనికి కోసం. ఆ ఒకే ఒక పదార్థం ఏమిటి? బంగారం.

Substance is సత్యం - నామరూపములు మిథ్య.

Substance is one - ఒకటే, నామరూపములు అనేకం.

**పదార్థం ఏకం - నామరూపములు అనేకం.**
**సత్యం (ఒకటే) ఏకం - మిథ్యా వస్తువులు అనేకం.**

వేదాంత చెబుతుంది – నీకు ఈ విషయం తెలిస్తే, జీవితంలో అన్ని సమస్యలకూ పరిష్కారం దొరికినట్లే. సమస్యలన్నీ solve అవ్వవు, dissolve అయిపోతాయి. **It is unbelievable, It is truth.**

స్వప్నంలోని సమస్యలు నిద్ర లేస్తే solve అవ్వవు, dissolve అవుతాయి. కలలో నీకు లాటరీలో కోటి రూపాయలు వచ్చాయి. ఆ లాటరీ కంపెనీవాడు money counting machine మీద లెక్కపెట్టి, నీకు డబ్బు ఇస్తున్నాడు. 50 లక్షలు ఇచ్చాడు. ఇంకా 50 లక్షలు ఇవ్వాలి. నిద్ర మెలకువ వచ్చింది. ఇప్పుడు నీ సమస్య ఏమిటి? మిగిలిన 50 లక్షలు ఎలా వస్తాయి? ఈ సమస్యకు పరిష్కారం - ఆ కోటి రూపాయలు మిథ్య అని తెలుసుకోవటమే.

ఇది నమ్మశక్యం కాదు. కాని ఇది నిజం. Truth. శ్రీకృష్ణపరమాత్మ ఒకే ఒక శ్లోకంలో చెబుతాడు భగవద్గీతలో.

**నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః ।**
**ఉభయోరపి దృష్టోఽంతః త్వనయోస్తత్త్వదర్శిభిః ॥** 2.16

అర్జునా! సృష్టి అంతా తయారు చేయబడింది ఒకే ఒక పదార్థంతో. అది సత్యం & innumerable మిథ్యావస్తువులు. అనేకమైన మిథ్యావస్తువులు ఉన్నాయి.

ఏకం నిత్యం సారం సత్యం – సత్యం; అనేకం, అనిత్యం అసారం అసత్యం – మిథ్య.

అజ్ఞాని ఏంచేస్తాడు? సత్యమును వదిలి, మిథ్యావస్తువులను నిజం అనుకుంటాడు. That is all the problems of life. జీవితంలోని సమస్యలకు మూలకారణం ఇదే.

జీవిత సమస్యలు – సంసార సమస్యలు అన్నీ ఈ ఒక్క మిథ్యలోనే ఉన్నాయి. మిథ్యను సత్యం అనుకోవటంలోనే ఉన్నాయి.

శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీతలో, రెండవ అధ్యాయంలో చెప్పిన 16వ శ్లోకాన్ని మనం తర్వాత చెప్పుకుందాం.

ఆత్మ సత్యం – means – the invisible, immortal, inner essence is the only substance existing independently.

తదన్యత్ సర్వం, everything else, other than ఆత్మ – we will name it as అనాత్మ.

అనాత్మ అంటే, ఆత్మ కానిది. న+ఆత్మ.

అనాత్మలన్నీ మిథ్య. Everything else in the creation is మిథ్య. Non substancial, నామరూపం having no independent existence. ∴ They are called మిథ్య.

ఆత్మ సత్యం, అనాత్మ మిథ్య. ఇది ఆత్మజ్ఞానము self knowledge. ఇది విస్తారంగా ముందుముందు తత్త్వబోధలో రచయిత వివరంగా చెబుతాడు.

మిథ్య అనగానేమి? ఉన్నట్లుగా చాలా స్పష్టంగా కనబడుతుంది కాని నిజంగా అది లేదు. రజ్జువులో పాము స్పష్టంగా కనబడుతుంది – మసక చీకటిలో. కాని నిజానికి పాము లేదు. ఉన్నది తాడు మాత్రమే.

ఉదా: నీకు స్వప్నంలో ఒక బ్యాంకు వారు కోటిరూపాయలు మెషిన్‌లో లెక్కపెట్టి ఇచ్చారు. నీవు తీసుకుని భద్రంగా బ్యాగ్‌లో దాచుకున్నావు. నీకు మెలకువ వచ్చింది. ఆ కోటిరూపాయలు నీకు ఉపయోగపడుతుందా? ప్రయోజనం ఉంటుందా? ఉండదు. ఇదే మిథ్య అంటే.

# తత్త్వబోధ - లెక్చరు 7

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽభిధీయతే॥**

**తాత్పర్యం** - జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

తత్త్వబోధ మొదటిభాగంలో ఆత్మజ్ఞానమునకు అర్హత అనగా జ్ఞానయోగ్యతాప్రాప్తి గురించి చెప్పారు. రెండవ భాగంలో తత్త్వబోధ గురించి చెప్పారు. తత్వ అనగా నా అసలు స్వరూపం Real nature. బోధః అంటే జ్ఞానము. ఆత్మజ్ఞానము.

4 క్వాలిఫికేషన్స్ కావాలి ఆత్మజ్ఞానం పొందటానికి అని చూశాము.

**Q. తత్త్వబోధః అనగా నేమి? ఆత్మజ్ఞానము అనగా నేమి?**

క్లుప్తంగా నిర్వచనం చెప్పారు.

| | |
|---|---|
| ఆత్మాసత్యం | - తదన్యత్ సర్వం మిథ్య. |
| ఆత్మ మాత్రమే సత్యం | - మిగిలినదంతా మిథ్య. |
| ఆత్మ సత్యం | - అనాత్మ మిథ్య. |

ఆత్మ-సత్యం-అనాత్మ-మిథ్య - ఈ నాలుగు మాటలూ పరిభాషా పదాలు. Technical words.

**క్లుప్తంగా ఆత్మ నిర్వచనం చూశాము.**

**అనిత్యమైన, సవికారంగా ఉన్న, వ్యక్తరూపంలో ఉన్న ప్రతి మనిషిలోనూ, ప్రతి జీవిలోనూ, నిత్యమైన నిర్వికారంగా ఉన్న అవ్యక్తరూపంలో ఉన్న చైతన్యతత్త్వమును ఆత్మా అంటారు.**

ప్రతిజీవిలో, నాశనం లేని, కంటికి కనిపించని, లోపల ఉండే, ముఖ్యమైన, మూలాధారమైన, సారభూతమైన వస్తువుని ఆత్మ అంటాము.

మూడు I లు గుర్తు పెట్టుకోండి. I, I, I – Immortal, Invisible, Inner essence. వివరాలు తర్వాత చూద్దాము.

**అనాత్మ నిర్వచనం**

ప్రతిజీవిలో ఆత్మ కాకుండా మిగిలినదంతా, కంటికి కనిపించే భాగమంతా, దేహము, మనస్సు, ఇంద్రియాలు, వగైరా అనాత్మ అంటారు. The visible outer shell is అనాత్మ (essence అనకూడదు). Shell అంటే డొప్ప, తాలు, తప్పు. వడ్లగింజ లోపల బియ్యపుగింజ - essence; outer ఊక. Huskని shell అంటాము. Shell ఉండాలి కాని, బియ్యపుగింజ ముఖ్యమైనది అంటున్నాం.

ప్రతి మనిషిలోను - ఆత్మ ముఖ్యమైన, సారమైన లోపలిభాగం మరియు అనాత్మ బయట ఉండే నిస్సారమైన భాగం. ఆత్మ కనిపించదు, అనాత్మ కనిపిస్తుంది. ఆత్మ ఇంద్రియ అగోచరం, అనాత్మ ఇంద్రియగోచరం.

సత్యము అనగా substancial part of anything. వస్తువులోని లేక జీవిలోని సారవంతమైన భాగాన్ని సత్యం అంటారు. సత్యం అనగా independent existence ఉన్నది. స్వంతసత్తా, స్వతంత్ర సత్తా ఉన్నది అని అర్థం.

ఉదా: 1) ఫర్నిచర్‌లోని చెక్క సత్యము.
2) ఆభరణములలోని బంగారము సత్యము.
3) అలలలోని నీరు సత్యము.
4) మట్టిపాత్రలలోని మట్టి సత్యము.

చెక్క, బంగారం, నీరు, మట్టి సారవంతమైన భాగములు. స్వంతంగా ఉనికి కలిగివున్నవి. అందుకని వాటిని సత్యం అన్నారు.

ఫర్నిచర్‌లో డెస్క్, ఆభరణములలో గాజులు, అలలు, కుండలు మొదలగునవి సారములేనివి; కేవలం నామరూపములు. substance లేనివి.

డెస్క్‌కి పదార్థం – చెక్క; గాజులకి పదార్థం – బంగారం; అలలకు పదార్థం – నీరు; కుండలకు పదార్థం – మట్టి.

నామరూపాలకు స్వంత సత్తా లేదు. స్వతంత్రంగా ఉనికి లేదు. కాబట్టి ఆభరణములు కేవలం నామరూపాలు మాత్రమే. పదార్థము లేనివి.

మీ అందరి వద్ద చాలా బంగారు ఆభరణాలున్నాయి. substance ఏమిటి gold. బంగారం లేనిదే ఆభరణాలకు మనుగడ లేదు. ఫర్నిచర్‌కి చెక్క లేనిదే మనుగడ లేదు. మనం వేసుకునే బట్టలకు దారము లేనిదే మనుగడ లేదు. పదార్థం లేని, కేవలం నామరూపాలకే పరిమితమైన, స్వంత సత్తా లేనివాటిని "మిథ్య" అంటారు.

**లెహర్ ఢూండే పానీకో, కపడే ఢూండే ధాగాకో, జీవాత్మ ఢూండే పరమాత్మ కో. ఎంత విచిత్రమో చూడండి. అల నీటిని వెతుకుతుంది, వస్త్రము దారమును వెతుకుతుంది, జీవాత్మ పరమాత్మను వెతుకుతుంది.**

మిథ్య అనగా సత్తా లేని నామ, రూపములు మాత్రమే. only name & form.

**NNF – Non substancial Name & Form is మిథ్య.**

ఈ ఉదాహరణలు దృష్టిలో ఉంచుకుని, ఇపుడు మీరు ఆత్మ సత్యం, అనాత్మ మిథ్యను అర్థం చేసుకోవచ్చు.

ఆత్మ alone exists independently. ఆత్మ మాత్రమే పదార్థం. అనాత్మ పదార్థం లేని నామరూపములు – మిథ్య మాత్రమే. ప్రతి మనిషి ఒక మిశ్రమము (1) ఆత్మ అనే పదార్థము (2) అనాత్మ అనే shell. ఆత్మ అనే సారవంతమైన పదార్థం, essential content; అనాత్మ అనే నిస్సారమైన శరీరం. ఇది మిశ్రమం.

**ఇకముందు తత్త్వబోధలోని ఆత్మ-అనాత్మ, సత్యం-మిథ్య మాటలను రచయిత వివరిస్తారు.**

**Next Q. What is the inner essence? ఆత్మ?**

Invisible, immortal, inner essence.

**What is outer shell? అనాత్మ?**

Visible, mortal, perishable, outer, non substancial.

**ఆత్మా కః – స్థూలసూక్ష్మకారణశరీరాద్ వ్యతిరిక్తః; పంచకోశాతీతసన్; అవస్థాత్రయసాక్షి; సచ్చిదానంద స్వరూపసన్; యః తిష్ఠతి; సః –ఆత్మా.**

శిష్య ఉవాచ: శిష్యుడు, గురువుని ఈ ప్రశ్న అడిగాడు అనుకోవాలి.

ఆత్మా కః? What is ఆత్మ? పరోక్షంగా దీనిలో మరొక ప్రశ్న దాగివుంది. What is అనాత్మ?

2 ప్రశ్నలున్నాయి: (1) ఆత్మా కః (2) అనాత్మ కః

ఇక్కడ రచయిత అనాత్మను కొన్ని అంశాల సముదాయంగా చెబుతున్నారు. Several layers. ఎందుకు?

అనాత్మను స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు అనే ఉద్దేశ్యంతో.

సైంటిస్ట్ మన body లో various parts చూపించి, explain చేసినట్లు.

(1) Skin (Dermatologist) – concentrates only on skin. (2) epidermis (3) dermis (4) endo dermis (5) Flesh (6) Bone specialist.

Dermotologist కి skin deep knowledge మాత్రమే ఉంది. First defence system; Very imp. organ – Skin.

ఒకే బాడీని అన్ని లేయర్స్‌గా ఎందుకు విభజించారు?

ఒక్కొక్క అంగాన్నీ స్పష్టంగా అధ్యయనం చేయటానికి అనుకూలంగా. అలాగే అనాత్మను మన అధ్యయనానికి వీలుగా 3 భాగాలుగా విభజించారు.

అనాత్మలో మొదటి గ్రూపు – శరీరత్రయం – 3 fold body
అనాత్మలో రెండవ గ్రూపు – కోశపంచకం – 5 fold layers of human (5-strata or layers) personality.

అనాత్మలో మూడవ గ్రూపు – అవస్త్రాత్రయం. 3 fold అవస్థలు or 3 states of experience.

**3 + 5 + 3 = 11 components or ingredients.**

**ఈ 11 అనాత్మలో భాగాలు. List of అనాత్మ.**

**రచయిత** – ఈ 11 అంశాలు వివరిస్తారు. ఇది అనాత్మ. తర్వాత ఈ 11 అంశాలు కాకుండా మిగిలివున్నది – ఆత్మా అని చెబుతారు. న ఇతి, న ఇతి – పద్ధతి అన్నమాట.

ఈ 11 external shells; ఆత్మ వీటికి భిన్నంగా ఉంది అని అర్థం.

వ్యతిరిక్తః – అనేమాట చూడండి. ఆత్మ అనాత్మకు భిన్నంగా ఉంది.

**Q. What is అనాత్మా?**
**స్థూలసూక్ష్మకారణశరీరాత్ శరీరత్రయం.**

త్రయం అంటే మూడు. స్థూలశరీరం, సూక్ష్మశరీరం మరియు కారణశరీరం.

**Next Q. What is** స్థూలశరీరం? సూక్ష్మశరీరం, కారణశరీరం – ఈ శరీరత్రయం గురించి రచయిత ఇక్కడ చెప్పడు. తరువాత వివరిస్తాడు.

శరీరత్రయం వ్యతిరిక్తః – ఆత్మా. శరీరత్రయానికి భిన్నంగా ఆత్మ ఉన్నది. పంచకోశవ్యతిరిక్తః. Beyond కోశపంచకం – is ఆత్మ. 5 strata or layers of human personality. Personality layers. అవి వరుసగా – అన్నమయకోశః, ప్రాణమయకోశః, మనోమయకోశః, విజ్ఞానమయకోశః, ఆనందమయకోశః. ఈ అయిదూ కలిసి కోశపంచకం. ఇది అనాత్మ.

What is ఆత్మా? అతీతః – వీటికి భిన్నంగా ఉన్నది.

Next Q. అవస్త్రాత్రయసాక్షి? మూడవ గ్రూపు – అవస్త్రాత్రయం.

The three states of experience –

| | |
|---|---|
| 1) జాగ్రద్ అవస్థ | the waking state of experience. |
| 2) స్వప్న అవస్థ | the dream state of experience. |
| 3) సుషుప్తి అవస్థ | the dreamless, sleep state of experience. OR Deep sleep state. |

Deep sleep అంటే భూమి లోపల గుంట తవ్వి నిద్రపోవటం అని అర్థంకాదు. Deep అంటే physical గా అర్థం తీసుకోకూడదు. స్వప్నరహితనిద్ర అని అర్థం.

అవస్థాత్రయం కూడ అనాత్మ. ఆత్మ ఎవరు? అవస్థాత్రయసాక్షి సాక్షి అంటే witness, the observer, different గా ఉన్నది అని అర్థం. ఈ మూడింటికి భిన్నంగా ఉన్నది ఆత్మ అని అర్థం. సాక్షి అంటే different from అని అర్థం. అవస్థాత్రయ విలక్షణః, అవస్థాత్రయ అతీతః. 3 గ్రూపులు, 11 అంశములు అనాత్మలుగా చెప్పారు.

ఆత్మ ఈ 11 అంశములకు భిన్నంగా ఉన్నది.

**What is the nature of that ఆత్మ?**

ఆత్మ స్వరూపం ఏమిటి?

రచయిత చెబుతున్నాడు – సత్, చిత్, ఆనందస్వరూపః.

స్వరూపః అంటే – the nature, the real nature.

స్వరూపం ఏమిటి? సత్, చిత్, ఆనందం

యః తిష్ఠతి; సత్, చిత్, ఆనంద – స్వభావం గలదానిని ఆత్మ అంటారు. 11 అనాత్మలకు భిన్నంగా ఉన్నది. సచ్చిదానంద స్వభావం గలది.

శిష్యుడి ప్రశ్నకు సమాధానం చెప్పాడు గురువు. ఆ క్రమంలో ఇంకా ఎన్నో కొత్త ప్రశ్నలు ఉత్పన్నమైనాయి. ఆ ప్రశ్నలేమిటి?

ప్ర. శరీరత్రయం అనగానేమి? 3 fold body
ప్ర. కోశపంచకం అనగానేమి? 5 fold layer
ప్ర. అవస్థాత్రయం అనగానేమి? 3 states of experience

ఇప్పుడు మనం 11 అనాత్మలను ఒక్కొక్కటిగా వివరించాలి.

**(ఆత్మ సంగతి మనం తదుపరి చూద్దాము)**

**(3 + 5 + 3) 11 అనాత్మలు వివరించి, ఆ తర్వాత** సచ్చిదానంద ఆత్మను గురించి వివరిస్తాడు.

ఇప్పుడు శిష్యుడు ఒక ప్రశ్న అడుగుతాడు.

**ప్ర. స్థూలశరీరం కిమ్? పంచీకృత పంచ మహాభూతైః కృతం సత్కర్మజన్యం సుఖదుఃఖాది భోగాయతనం, శరీరం అస్తి, జాయతే వర్ధతే, విపరిణమతే అపక్షీయతే వినశ్యతి, ఇతి షడ్వికారవత్ – ఏతత్ స్థూలశరీరమ్;**

11 అనాత్మలలో, అవి సత్యం లేక మిథ్యా? 11 అనాత్మలు మిథ్య.

శిష్యుడు మొదటి అనాత్మ – స్థూలశరీరం గురించి అడుగుతున్నాడు. ఫస్ట్ గ్రూప్ ఆఫ్ అనాత్మ? శరీరత్రయం; శరీరత్రయంలో మొదటి అంశం – స్థూలశరీరం గురించి అడిగాడు.

**ప్ర. గురువుగారూ! స్థూలశరీరం అనగానేమి? (the gross body)**

ఇపుడు గురువు, స్థూలశరీరం గురించి విస్తృతంగా, కూలంకషంగా వివరిస్తారు.

(1) cause (కారణం) (2) function (ధర్మము) (3) nature (స్వభావము) (4) condition (పరిస్థితి)

1) **Condition – నిబంధన:–** The gross body or the physical body; స్థూల అంటే దాని కండిషన్ చెబుతుంది? గ్రాస్ అనగా ఇంద్రియగోచరం.

ఇంద్రియముల ద్వారా తెలుసుకొనగలిగేది – వినవచ్చు, టచ్ చేయవచ్చు, చూడవచ్చు, వాసన చూడవచ్చు, నా బాడీ నాకే కాదు, అందరికీ ఇంద్రియ గోచరం.

బాడీని స్థూలశరీరం అంటారు.

2) **Cause 2 రకాల కారణములు.**

ఎ) సామాన్య కారణం – ప్రతి స్థూలశరీరానికి ఇది సమానంగా, సాధారణంగా ఉంటుంది.
బి) విశేష కారణం – మనిషి మనిషికి మారుతుంది.

సామాన్య కారణం – స్థూలశరీరం – 5 పంచమహాభూతాలతో తయారుచేయబడినది. కెమిస్ట్రీలో చాలా ఎలిమెంట్స్ ఉంటాయి. ఎలిమెంట్స్ సంయోగం చెంది, compounds – form అవుతాయి. 110 – elements ఉన్నాయి. ఇంకా పెరుగుతూ ఉంటాయి.

Elements-combination-universe. కాని శాస్త్రంలో elements 5 మాత్రమే. (1) ఆకాశః, the space; vacuum కాదు. ఆకాశ అంటే అది. Material. ఆకాశభూతం. (2) వాయుః Air (3) అగ్నిః the fire (4) జలం water (5) పృథ్వి the earth.

Space, Air, Fire, Water & Earth

**ఇవి గ్రాస్ ఎలిమెంట్స్ అని ఎందుకన్నారు?**

భౌతికంగా మనం experience చేయగలం. పృథ్వి, జలం చూస్తాం; వాయువును ఫీల్ అవుతాం; అగ్నిని చూస్తాం; ఆకాశాన్ని ఇంద్రియాలతో గుర్తించగలము. Peculiar గా experience చేస్తాం.

ఉదా. – కుర్చీలో కూర్చునేముందు ఏం చేస్తాం? కుర్చీ ఖాళీగా ఉందా అని చూస్తాం. ఖాళీగా ఉంటే కూర్చుంటాం. Emptyగా ఉంది కుర్చీ అంటే ఆకాశం space ఉందని అర్థం. ఇదే ఇంద్రియ గోచరత్వం. ఆకాశ, అగ్ని, వాయువు, ఆప, పృథ్వి – స్థూలపంచభూతములు gross elements అంటారు.

స్థూలభూతాని. Raw material for the production of all the physical bodies. మనుషులు మాత్రమే కాదు. అన్ని జీవరాశులు, చెట్లు, దేవతలు, divine people – అన్నీ ఈ పంచభూతములతోనే తయారుచేయబడినాయి.

పృథ్వి నుండి కూరగాయలు వస్తాయి. ఆహారం వస్తుంది – vegetarian అనుకుంటే. Food నుండి body form అయ్యింది. Body అలా ఉండటానికి కారణం, పృథ్వి.

Next జలం – Water, shape of the body 70% of the water. అగ్నితత్వం. 98.4°F. Body temp. constant గా ఉంటుంది. బాగా చలి ప్రదేశమైన 'అలాస్కా' వెళ్ళినా కూడా, body temp. 98.4°F మాత్రమే ఉంటుంది. ఆర్టిక్ సర్కిల్‌కి వెళ్ళినా కూడా body temp. 98.4°F ఉంటుంది. Fire of life – అగ్నితత్వం.

వాయువు – breath ద్వారా lungsలోకి వెళ్ళి బయటకు వస్తుంది. ఆకాశ – the body లోపల space ఉంది. కొంతమందికి తలలో కూడా చాలా space ఉంటుంది. Stomach లో కూడా చాలా space ఉంటుంది. ప్లేట్లుకి ప్లేట్లు ఆహారం మాయమై పోతుంది. పొట్టలోకి వెళుతుంది. ఆకాశః. మన శరీరాన్ని పాంచభౌతిక శరీరం అని పిలుస్తాం.

ఇంతవరకు మనం సామాన్య కారణం చూశాం. The general cause of every body ఈ పంచభూతాలతోనే తయారుచేయబడింది.

**పంచీకృత – పంచమహాభూతైః**

పంచీకృతం అనగా తయారు చేయబడినది. ఎక్కడ? ఏ factory లో తయారు చేశారు? The mother's womb లో తయారైంది. తల్లి గర్భాశయంలో తయారుచేయబడింది. సృష్టిలో ఇది ఒక అద్భుతం. **పంచీకృత పంచమహాభూతైః.**

కృతం – created out of; పంచీకృత means – visible, elements తో తయారుచేయబడినదని అర్థం. **ఇది సామాన్య కారణం.**

2) ఇపుడు మనం విశేష కారణం చూద్దాం.

రచయిత చెబుతున్నాడు – **'సత్‌కర్మజన్యం'**

**రెండో కారణం – కర్మ.** 'పుణ్య మరియు పాపకర్మ'. గత జన్మలో మనం సంపాదించినది. పుణ్యపాప కర్మ. లేక పుణ్యపాప అదృష్టం. ముందు ముందు ఈ తత్త్వబోధలోనే విపులంగా 'కర్మసిద్ధాంతం' topic చూస్తాము. పుణ్యం, పాపం, కర్మ, కర్మ సిద్ధాంతం, గతజన్మల రహస్యం, భవిష్యత్ జన్మలు – అన్నీ స్పష్టంగా తెలుస్తాయి.

**ఇప్పుడే అంతా చెప్పేస్తే మీరు నా క్లాసులకి రారు. అందుకని జన్మరహస్యం – suspense లో పెడుతున్నాను.** ఈ body పుణ్యపాప కర్మల ఫలితంగా వచ్చింది. ఇంతవరకు తెలుసుకోండి.

**ప్ర. What is the role of కర్మ? కర్మయొక్క పాత్ర ఏమిటి?**

కర్మ మాత్రమే శరీరముయొక్క నాణ్యతని నిర్ణయిస్తుంది.

Type of the physical body. Animal phy. body లేక మనిషిగా పుట్టాలా! Divine phy. body, దేవతా శరీరం, ముడిసరుకు raw material ఒకటే.

All houses are made out of the same bricks & cement, plastic, iron only. But all houses are not the same. ఎందుకు?

ముడిసరుకు – సిమెంటు ఒకటే అయినా, ఇళ్ళు అన్నీ ఒకే రకంగా ఉండవు. ఎందుకని? ఒక్కొక్కరి ప్రణాళిక ఒక్కొక్క రకంగా ఉంటుంది. రూపకల్పన – design – లక్ష్యము, ఉద్దేశ్యము – వేరువేరుగా ఉంటాయి.

ముడిసరుకు + నీ plan కలిసి, నీ ఇల్లు తయారవుతుంది. ముడిసరుకు ఒకటే అయినా ప్లాన్ మారుతుంది. ఒక్కొక్క ఇల్లు – ఒక్కొక్క రకం. అన్ని శరీరాలకు ముడిసరుకు ఒకటే – పంచభూతాలు. చీమ కావచ్చు, ఏనుగు కావచ్చు, మానవుడు కావచ్చు, రావణుడు కావచ్చు – పంచభూతానితో ఎన్నో రపాలు తయారవుతాయి.

మనుష్యులలో కూడ ఎన్నో రకాలు – పురుషుడు, స్త్రీ.

ఒకటి పురుషుడు, మరొకటి స్త్రీ. ఎందుకు ఇలా? కర్మ. పుణ్యపాప కర్మ. ఏ body పుణ్యఫలం, ఏ body పాపఫలం – male, famele – నేను చెప్పను. మీరే నిర్ణయించుకోండి.

Male body లో కూడ, female body లో కూడ రకరకాలు. కొన్ని ఆరోగ్యంగా, కొన్ని అనారోగ్యంగా ఉంటాయి. కొన్నింటికి పుట్టుకతోనే ఎన్నో వ్యాధులు పుడతాయి. కొన్ని అల్పాయుష్, కొన్ని దీర్ఘాయుష్, కొంతమందికి నల్లజుట్టు, కొంతమందికి రాగిజుట్టు, మరికొంతమందికి బట్టతల. ఎవరు చేశారు? – కర్మ.

తల్లిదండ్రుల జీన్స్ అని మీరు అనవచ్చు. అటువంటి తల్లిదండ్రులకు నీవు పుట్టాలని ఎవరు నిర్ణయించారు – నీ కర్మ అంటుంది శాస్త్రం. రచయిత చెబుతాడు – **కర్మ జన్యం.**

కర్మ individual to individual మారుతుంది. కాబట్టి విశేషకారణం అంటారు. అన్ని శరీరాలలోకి మనుష్యశరీరం పొందటం విశేషం. Animals, plants, insects, centipedes, reptiles – animal planet చూడండి తెలుస్తుంది. నీవు ఎంత లక్కీగా మనిషిగా పుట్టావో, నీకు తెలుస్తుంది. ఆక్టోపస్ వచ్చి నీతోపాటు తత్త్వబోధ క్లాసులో కూర్చోదు. అది మన అదృష్టం.

అన్ని జీవరాశులలోకి మనుష్యశరీరం అతిపవిత్రమైనది. మనుష్య శరీరంతోనే మనం మోక్షం సాధించగలం. జన్మరాహిత్యం పొందగలం. గమ్యమును సునాయాసంగా చేరగలం. చతుర్విధ పురుషార్థాలను సాధించటానికి డిజైన్ చేయబడిన ఏకైక శరీరం – మానవ శరీరం.

Male body or female body ఏదైనా, మనుష్య శరీరం పుణ్యం. సత్‌కర్మ జన్యం. సత్‌కర్మ అనగా – పుణ్యకర్మ అని అర్థం. **పుణ్యకర్మవలన పురుష శరీరం – అంటే మనుష్య శరీరం వచ్చింది అని అర్థం.**

1) Condition of the body చూశాం. What is the condition?
It is perceptible, tangible, visible. స్పష్టంగా కళ్ళకు కనిపిస్తుంది.

2) Cause చూశాం. సామాన్య కారణం, విశేష కారణం.

3) Function of the body. ధర్మము. Body చేసే పని?

అది ఒక టెంపరరీ రెసిడెన్స్ లాగా, abode లాగ, ఒక ఇల్లులాగ, జీవుడికి ఉపయోగపడుతుంది. ఒక గూడులాగా – tenament.

ఈ ఇంట్లో ఉండి జీవుడు జగత్తుతో వ్యవహారం కొనసాగిస్తాడు. ఒక ఉద్యోగికి ట్రాన్స్‌ఫర్ అయితే, వేరే ఊరికి – Mumbaiకి. ఏం చేస్తాడు? మొదట అద్దెకు ఒక ఇల్లు తీసుకుంటారు. తర్వాత – మిగిలిన వ్యవహారాలు, పాలు, పండ్లు, గ్రోసరీ – వగైరా చూసుకుంటారు. గ్యాస్ కనెక్షన్, స్కూలు, బ్యాంక్; ముందు temporary abode. Temporary అని ఎందుకంటున్నాం. మరల transfer అవుతుంది.

జీవుడు bodyలో కొంతకాలం ఉండి, మరల మరొక bodyలోకి వెళతాడు. పునర్జన్మ. మరల మరొక body, మరొక body. ఇలా ఎన్ని రోజులైనా చెప్పుకోవచ్చు. ఇది ఎపుడు ప్రారంభం అయింది?

Beginningless time. అనాది. ఇది ఒక తాత్కాలికమైన వసతి Temporary residence. **Don't too much fall in love with this body.** House మంచిగా maintain చేయాలి. నివాసయోగ్యంగా ఉండాలి. ఇది అద్దె ఇల్లు. ఒకరోజు వెకేట్ చెయ్యాలి.

నీకు ఇష్టం లేకపోతే, బలవంతంగా ఇంటి యజమాని 'ఖాళీ' చేయిస్తాడు. వివరంగా భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెబుతాడు.

> **వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోఽపరాణి ।**
> **తథా శరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతి నవాని దేహీ ॥** – 2.22

అర్జునా, నీ physical bodyతో ఎక్కువగా బంధం పెంచుకోకు అంటాడు. ఎంత importance ఇవ్వాలో అంత ఇవ్వు. ఎక్కువ importance ఇవ్వకు.

**ఆయతనం – అంటే Abode అంటే Residence.**

ఇల్లు ఎందుకు? భోగః భోగః అంటే అనుభవాలు. Pleasurable; painful & mixed experiences.

సుఖ, దుఃఖ, మిశ్రమ అనుభవాలు పొందటానికి జీవుడు ఈ శరీరాన్ని వాడుకుంటాడు. సుఖ, దుఃఖ, మిశ్రమ అనుభవాలు. Partially happy – ఒక కొడుకు ఫస్ట్‌క్లాస్‌లో పాస్ అయ్యాడు. మరొక కొడుకు ఫెయిల్ అయ్యాడు. సుఖ దుఃఖ ఆది – భోగ ఆయతనం. ఆది అంటే మిశ్రమ అనుభవాలు. ఇది function of the physical body.

**4th & Final, body nature** స్వభావం చూడాలి.

వికారవత్ ఏతత్ స్థూలశరీరం. This body is subject to constant change – సవికారం. Every second modification. Bodyలో వేల లక్షల సెల్స్ చనిపోతున్నాయి. వేల లక్షల సంఖ్యలో కొత్త సెల్స్ పుట్టుకొస్తున్నాయి. జుట్టు పెరుగుతుంది. గోళ్ళు పెరుగుతాయి. ఆహారం అరిగిపోతుంది. ఆకలి వేస్తుంది. Modifications 6గా చెప్పాడు రచయిత.

**షడ్వికారవత్ – 6 types of changes.**

1) **అస్తి** – Potential existence in the womb of the mother. Invisible existence. గర్భాశయంలో మన కళ్ళకు కనపడకుండా పిండం ఉంటుంది. Foetus, feotal existence (Not fatal existence).

2) **జాయతే** – **comes out of the womb.** Birth.

3) **వర్ధతే** – the body grows upto 16, 17, 18 years maximum height. Adult body.

4) **విపరిణమతే** – After 20 upto 50, 55, the body undergoes change. Neither growth nor decay; శరీరంలో మార్పులు జరుగుతాయి. Travel in the same plane.

5) అపక్షీయతే – decay, desintegration. క్షయం అవటం మొదలవుతుంది.

6) వినశ్యతి – perishes, dies రాలిపోతుంది. చనిపోతుంది.

ఇవి 6 వికారాలు. Modifications of body, ఏతత్ స్థూలశరీరం. This is called the physical body.

**అనాత్మ number One.**

# తత్త్వబోధ - లెక్చరు 8

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽభిధీయతే॥**

**తాత్పర్యం** – జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

శిష్యుడు తత్త్వబోధ అంటే ఏమిటని తెలుసుకోదలచి గురువును ప్రశ్నిస్తాడు. తత్త్వబోధ = ఆత్మజ్ఞానము అనే విషయం ఈ ప్రకరణ గ్రంథముయొక్క ముఖ్యమైన అంశము.

గురువు నిర్వచిస్తాడు. ఏమని? తత్త్వబోధ అనగా ఆత్మజ్ఞానము. ఆత్మజ్ఞానము అనగా, ఆత్మ మాత్రమే సత్యం; అనాత్మ మిథ్య. ఆత్మకు స్వతంత్ర సత్తా ఉన్నది. Independently existent. అనాత్మకు స్వతంత్ర సత్తా లేదు. ఆత్మ మీద ఆధారపడివుండాలి. ఆత్మ లేనిదే అనాత్మకు మనుగడ లేదు. కాని అనాత్మ లేకుండా, ఆత్మకు స్వతంత్ర సత్తా ఉన్నది.

**Q. ఆత్మ అనగా నేమి? అనాత్మ అనగా నేమి?**

**స్థూలసూక్ష్మకారణశరీరాత్ వ్యతిరిక్తః, పంచకోశవిలక్షణః, అవస్థాత్రయసాక్షి, సచ్చిదానంద స్వరూపః సన్, యత్ తిష్ఠతి, సః ఆత్మా.**
**The inner, invisible, immortal essence of the individual is ఆత్మా.**

ప్రతి మనిషిలోనూ ఇంద్రియ అగోచరం, నిత్యము, అంతర్యామి, సారభూతమైనది అయినది ఏమి ఉంటుందో, అదే ఆత్మ అంటారు. ఆత్మ కానిది అంతా దేహము, మనస్సు, ఇంద్రియములు, జగత్తు – అనాత్మ అని అంటారు. కాబట్టి ఆత్మ సత్యం, అనాత్మ మిథ్య.

ఇపుడు రచయిత ఆత్మ, అనాత్మ గురించి వివరంగా చెబుతున్నాడు. మనకు స్పష్టంగా వివరించటానికి అనాత్మను 11 భాగాలుగా చెబుతున్నాడు. ఆ 11 భాగాలు ఏమిటి?

(1) శరీరత్రయం - 3 (2) కోశపంచకం - 5 (3) అవస్థాత్రయం - 3. 3 + 5 + 3 = 11.

Three fold body + five layers; five states of body personality; & 3 states of experience.

ఆత్మ ఈ 11 భాగాలకు భిన్నంగా ఉంది. ఆత్మస్వభావం - సత్, చిత్, ఆనందం.

తత్త్వబోధలోని ప్రతి అంశమూ ముఖ్యమైనదే. కాబట్టి తత్త్వబోధ అంతా కంఠస్థం చేస్తే మంచిది.

మొదట ఆత్మ నిర్వచనం ఒకసారి కంఠస్థం చేయండి.

**ఆత్మ - స్థూల సూక్ష్మ కారణ శరీరాత్ వ్యతిరిక్తః పంచకోశ విలక్షణః అవస్థాత్రయ సాక్షి సచ్చిదానంద స్వరూపంః సన్, యత్ తిష్ఠతి సః ఆత్మా.**

ఈ నిర్వచనంలో 11 అనాత్మలు చెప్పి, వాటికి భిన్నంగా ఆత్మ ఉన్నది అని రచయిత చెప్పాడు. ఇపుడు రచయిత 11 అనాత్మలు ఒక్కొక్కటిగా క్షుణ్ణంగా వివరిస్తున్నాడు.

మొదటి అనాత్మ శరీరత్రయం - మూడు శరీరములు.

మొదటి శరీరం - physical body, gross body, స్థూల శరీరం. స్థూల శరీరము నిర్వచనం క్రిందటి క్లాసులో చూశాము. **పంచీకృత పంచమహాభూతైకృతం సత్కర్మ జన్యం సుఖదుఃఖాది భోగ ఆయతనం శరీరం; అస్తి, జాయతే, వర్ధతే, విపరిణమతే, అపక్షీయతే, వినశ్యతి, ఇతి షడ్వికారవత్ ఏతత్ స్థూలశరీరం.**

ఇక్కడ స్థూలశరీరంయొక్క 4 అంశములను వివరించారు. (1) the condition of the body, (2) the cause of the body, (3) the function of the body, (4) the nature of the body.

1) Condition - స్థూలశరీరం - నాకు, ఇతరులకు కూడ స్పష్టంగా కనిపిస్తుంది. ఇంద్రియ గోచరము. స్థూలశరీరము అనగా ఇంద్రియగోచర శరీరము.

2) Cause of the body - 2 కారణాలు. సామాన్య కారణం, విశేష కారణం. పంచభూత నిర్మితం - space, air, fire, water & earth. ఆకాశం, వాయువు, అగ్ని, నీరు, పృథ్వి - అన్ని జీవులయొక్క స్థూలశరీరములు ఈ పంచమహాభూతములతోనే తయారుచేయబడినది. అందుకే స్థూలశరీరాన్ని పాంచభౌతిక శరీరం అంటారు.

Modern science ప్రకారం చెప్పినా, స్థూలశరీరంలో Ca, Fe, K, Na, 2n, Mg, C,H,O - ఇలా అన్ని ఎలిమెంట్స్ సమపాళ్ళలో ఉంటాయి. Matter అని అర్థం.

విశేషకారణం మనిషి మనిషికీ మారుతుంది. పూర్వజన్మ కర్మ. పుణ్యపాప కర్మ. మనం గతజన్మలలో చేసినది - దానివలన ఇపుడు స్థూలశరీరం - ఏ వైపులో ఉండాలో నిర్ణయించబడుతుంది. జంతు శరీరమా, మానవ శరీరమా, మనిషి శరీరం అయితే - పురుష శరీరమా, స్త్రీ శరీరమా. ఆరోగ్యవంతమైన శరీరమా, రోగగ్రస్తమైనదా! ఇవి అన్నీ యాదృచ్ఛికం కాదు. ఒక ప్రణాళిక ప్రకారమే స్థూలశరీరం తయారవుతుంది.

Accidental గా ఏదీ జరగదు అంటుంది మన శాస్త్రం. రోడ్డుమీద ఏదైనా ఏక్సిడెంట్ జరిగినా, దాని వెనుక కర్మసిద్ధాంతం ఉంది. అది మనకు తెలియదు. గత జన్మ పుణ్య, పాపకర్మలు మానవమేధస్సుకు అందవు.

మన పుట్టుక accident కాదు. యాదృచ్ఛికం కాదు. ఒక బిడ్డ దీర్ఘకాలిక రోగాలతో మంచానికే పరిమితమైపోయే విధంగా జన్మించింది. అంటే అది యాదృచ్ఛికం కాదు. Result of పూర్వకర్మ. పంచభూతములు + పూర్వకర్మ = స్థూలశరీర కారణము.

3) Function of the body - జీవుడికి తాత్కాలిక నివాసస్థానంగా ఈ స్థూలశరీరం పనికివస్తుంది. జగత్తుతో వ్యవహారం నడపటానికి.

ముఖ్య గమనిక:-. నేను స్థూలశరీరం కాదు అంటుంది మన శాస్త్రం. నేను ఈ స్థూలశరీరంలో తాత్కాలికంగా నివసిస్తాను. 'జీవుడి తాత్కాలిక నివాసము' - ఇది function of the body.

4) Nature of the body - సవికారం. నిరంతరం మార్పు చెందుతూ ఉంటుంది. ఒక్క క్షణం కూడా స్థిరంగా ఉండదు. పుట్టుకకు ముందు - తల్లిగర్భంలో ఉంది. బీజరూపంలో, పిండరూపంలో ఉంది. 10 నెలల తర్వాత బయటకు వచ్చింది. అంటే జన్మించింది, పెరిగింది - 20 ఏళ్ళ వరకు.

ఆ తరువాత పెరగటం ఆగింది. 20-50 వరకు పెరగదు. మార్పులు చెందుతుంది. మోకాళ్ళ నొప్పి, కంట్లో శుక్లాలు, తెల్లజుట్టు, పండ్లు రాలిపోతాయి. ఇలా 50 నుండి క్షీణిస్తుంది decay. Finalగా ఒకరోజు మరణిస్తుంది. Death destruction కాదు, స్థూలశరీరం పంచభూతాలలో కలిసిపోతుంది.

కుండ పగిలింది. ఏమి జరిగింది? మట్టిగా మిగిలింది. పగిలిన కుండ మట్టిగా మారింది. Matter is not destroyed. It is transformed. పదార్థం విషయంలో నాశనం కూడ ఒక రకమైన మార్పు అనుకోవాలి. Destruction is also a kind of transformation. ఇలా నిరంతరం మార్పులు చెందటం - పదార్థంయొక్క స్వభావం. మనం షడ్వికారః అంటాము.

Life duration ఎంత? జీవినిబట్టి ఉంటుంది. జంతువా, మనిషా, వగైరా. చీమ, ఏనుగు, కుక్క, మొసలి - ఇలా రకరకాల ఆయుష్ పరిమితులున్నాయి. మనిషి అయితే 100-120 ఏళ్ళ వరకు బతకవచ్చు.

మరొక అంశం కూడా ఉంది. Constituents of the body. Head, Trunk, Hands, Legs – Internal organs.

**స్థూలశరీరంలోని భాగాలు.** సాధారణంగా మనం 4 భాగాలుగా చెపుతాం. Head, Trunk, Hands & Legs.

ఇది స్థూలశరీరంయొక్క నిర్వచనం.

**అనాత్మ నెం. 2 - సూక్ష్మశరీరం**

సూక్ష్మశరీరం కిమ్? అపంచీకృత పంచమహాభూతైః కృతం సత్కర్మ జన్యం; సుఖదుఃఖాది భోగసాధనం పంచజ్ఞానేంద్రియాణి పంచకర్మేంద్రియాణి పంచప్రాణాదయః మనశ్చైకం, బుద్ధిశ్చైక ఏవం సప్తదశాకళాది సః యత్ తిష్ఠతి సూక్ష్మశరీరం.

శిష్యుడు ఈ ప్రశ్న అడిగాడు. సూక్ష్మశరీరం అనగానేమి?

Ans: The subtle body, the astral body; What is that?

విస్తృతమైన నిర్వచనం చెప్పారు.

(1) the condition of the body (2) the cause of the body (3) the function of the body (4) the nature of the body (5) the constitution of the body.

సూక్ష్మశరీరంలోని ఈ అయిదు విషయాలు మనం చూద్దాము.

1) Condition – subtle body అంటారు; సూక్ష్మశరీరం అంటారు. సూక్ష్మశరీరం కంటికి కనపడదు. నా సూక్ష్మశరీరం నీకు కనపడదు. నీ సూక్ష్మశరీరం నాకు కనపడదు. నా స్థూలశరీరం నీకు కనపడుతుంది. నీ స్థూలశరీరం నాకు కనపడుతుంది. సూక్ష్మశరీరం ఎందుకు కనబడదు?

ఎందుకంటే, అది సూక్ష్మశరీరం కనుక. Simple. ఇంద్రియ అగోచరం. Mind - నా Mind నీకు, నీ Mind నాకు తెలియదు. నేను ప్రసంగం చేస్తున్నాను, మీరు వింటున్నారు. కాని మీ Mind నా లెక్చర్ వింటున్నదా! లేక క్రికెట్ మ్యాచ్‌లో ఉందా? బయట ఎక్కడ పచార్లు కొడుతుందో నాకు తెలియదు.

నేను, మీ అందరూ నేను చెప్పే గంట లెక్చర్ శ్రద్ధగా వింటున్నారని నమ్ముతున్నాను. Thank God. నేను, నీ మనస్సు చూడలేను. Very optimistic hope కావాలి teacher కి. నీవు క్లాసుని ఎంజాయ్ చేస్తున్నావా! నీకు బాగా బోర్ కొడుతుందా! నాకు తెలియదు. God is great. మనస్సు సూక్ష్మం. Not perceptible to me.

నాకు మీ మైండ్ తెలియదు కాని, మీ మైండ్ మీకు తెలుసు. నా మైండ్ నాకు తెలుసు. నా మనస్సు నాకు స్పష్టంగా తెలుసు. Calm mind or restless mind, disturbed mind, wandering mind, going two feet above the head, or understanding the lecture; happy or unhappy. అందుకే సంస్కృతంలో సూక్ష్మశరీరం కంటికి కనపడనిది అంటారు. ఇదీ **condition of సూక్ష్మశరీరం.**

2) **The cause of సూక్ష్మశరీరం** - అపంచీకృత, పంచమహాభూతైః కృతం; సూక్ష్మశరీరం కూడ పంచమహాభూతములతో తయారుచేయబడినది. ఆకాశం, వాయువు, అగ్ని, జలము, పృథ్వి. అపంచీకృత పంచమహాభూతములు.

అపంచీకృతం అనగా సూక్ష్మం subtle అని అర్థం. స్థూలశరీరం - స్థూల పంచమహాభూతములచేత నిర్మింపబడినది. సూక్ష్మ శరీరం - సూక్ష్మ పంచమహాభూతములచేత నిర్మింపబడినది.

As the effect is so the cause will be; physical body is born out of physical matter, visible matter. Subtle myst be made out of subtle matter - మనం శక్తి అంటాం. శక్తి కూడ ఒక రకమైన పదార్థమే. Scientific గా కూడ, (energy) శక్తి, an invisible form of matter, అవ్యక్తంగా ఉన్న పదార్థం అంటారు సైంటిస్ట్‌లు. **ఇది సామాన్య కారణం.**

**ఇపుడు విశేష కారణం చూద్దాం.** అది ఏమిటి? కర్మజన్యం - అనగా పూర్వజన్మ కర్మ.

పంచభూతాలు + కర్మ = సూక్ష్మశరీరం. the cause of subtle body.

3) **Function of subtle body:** సుఖదుఃఖాది భోగసాధనం. అది ఒక Instrument. A tool box to contact the external world; ప్రపంచంతో వ్యవహారం నడపటానికి సూక్ష్మశరీరం ఒక సాధనం.

ఆఫీసులో మనం చాలామందితో వ్యవహారం నడుపుతాం. కొంతమందికి ఫోన్లు, మరికొంతమందితో ఉత్తరాలు. ఇప్పుడు cell phone, e-mail; e-mail ID లేకపోతే, ఆ వ్యక్తిని వింతగా చూస్తుంది ఈ లోకం. Cell phone నీ body లో ఒక భాగం అయిపోయింది. ప్రపంచంతో వ్యవహారం నడపాలి. జీవితం అంటే - ప్రపంచంతో వ్యవహారమే.

నిద్రలో వ్యవహారం లేదు. అనుభవాలు లేవు. జాగ్రత్ అవస్థలో అనుభవాలున్నాయి. సూక్ష్మశరీరం అనగా, ప్రపంచంతో వ్యవహారం నడపటానికి ఎన్నో ఉపకరణాలున్న ఒక అంశము. మనకు email, phone, letter ఉన్నట్లుగా సూక్ష్మశరీరానికి అనేక ఉపకరణాలున్నాయి. ఇక్కడ 17 ఉపకరణములు చెప్పారు.

భోగ సాధనం - సాధనం అంటే instrument; Tool for భోగ. భోగం అనగా experience of the world. ఏమి అనుభవాలు? సుఖదుఃఖాలు. కొన్ని అనుభవాలు సుఖ అనుభవాల్ని ఇస్తాయి. కొన్ని అనుభవాలు దుఃఖ అనుభవాల్ని ఇస్తాయి. కొన్ని అనుభవాలు మిశ్రమ ఆనందాన్ని ఇస్తాయి. Partial pain & partial pleasure.

హిందీలో కట్టా, మీటా అంటారు - మన తెలుగు ఉగాది పచ్చడిలో ఆరు రుచులు కలిసివుంటాయి. తీపి, కారం, ఉప్పు, పులుపు, వగరు, చేదు. మిశ్రమభోగః. సుఖ దుఃఖ మిశ్రభోగ సాధనం.

4) **The nature of the సూక్ష్మశరీరం** - తత్త్వబోధలో చెప్పలేదు కాని మనం ఊహించగలము. సూక్ష్మశరీరం నిరంతరం స్థూల శరీరంవలే మార్పుకు లోనవుతుంది. స్థూలంలో మోకాలి నొప్పి వచ్చినట్లు, సూక్ష్మంలో మతిమరుపు వస్తుంది. జ్ఞానేంద్రియాల శక్తి క్షీణిస్తుంది. **అది సవికారం. Mind, change అవుతుందా? లేదా?**

The most changing - ఈ క్షణంలో ఉన్న ఆలోచన మరొక క్షణంలో ఉండదు. ఇంద్రియాలు నిరంతరం మార్పు చెందుతాయి. సూక్ష్మశరీరం కూడ subject to destruction, నాశనమవుతుంది. స్థూలశరీరంకంటే, సూక్ష్మశరీరానికి చాలా ఎక్కువ కాలపరిమితి ఉంటుంది. అనగా ఆయుష్ చాల ఎక్కువ ఉంటుంది.

మరణం సంభవించినపుడు, స్థూలశరీరం మాత్రమే మరణానికి గురి అవుతుంది. సూక్ష్మశరీరం మరణించదు. Only physical body is dead. సూక్ష్మశరీరం బ్రతికే ఉంటుంది. అది ప్రయాణిస్తుంది. మరొక స్థూలశరీరాన్ని వెతుక్కుంటుంది.

ఒక ఫోన్ పాడయితే మరొక ఫోన్ కొనుక్కుని మాట్లాడుతున్నాం కదా! అలాగే సూక్ష్మశరీరం మరొక స్థూలశరీరాన్ని వెతుక్కుని వ్యవహారం నడుపుతుంది. ఒక పరికరం పోయింది లేదా చెడిపోయింది. నీవు ఏంచేస్తావు? మరొక వస్తువును కొనుక్కుంటావు.

సూక్ష్మశరీరం మరొక స్థూలశరీరాన్ని ఎందుకు వెతుక్కుంటుంది? ఎందుకంటే - స్థూలశరీరం సూక్ష్మశరీరానికి ఇల్లులాంటిది. అందులో ఉండి వ్యవహారాలు నడిపిస్తుంది. కాబట్టి సూక్ష్మశరీరం చాలాకాలం ఉంటుంది. సూక్ష్మశరీరం ట్రావెల్ చేసి, మరొక స్థూలశరీరంలోకి ప్రవేశించటం, నేను ఎందుకు చూడలేకపోతున్నాను. **ఎందుకంటే, అది సూక్ష్మశరీరం కనుక. Simple reason.**

నేను సూక్ష్మశరీరాన్ని చూడలేకపోతున్నాను కాబట్టి సూక్ష్మశరీరం అనేది లేదని నీవు వాదించవచ్చు. అది ఒక సిల్లీ ఆర్గ్యుమెంట్. Rationalism. I don't believe. నాకు మోకాలినొప్పి ఉంది. తలనొప్పి ఉంది. నాకు కనిపించవు కాబట్టి, నేను నొప్పి ఉందని నమ్మను అంటే మూర్ఖత్వం కదా!

**నీకు కళ్ళకు కనపడదు. అంతమాత్రాన దానికి ఉనికి లేదని చెప్పటం అవివేకం.** అది proof కాదు. నీ మైండ్ నాకు కనపడదు. అంతమాత్రాన నీకు మైండ్ లేదని అర్థంకాదు. నీ మైండ్, నీ ఆలోచనా విధానం, నాకు అంతబట్టదు. అంతే. నీ భావోద్వేగాలు, నాకు తెలియవు. అంతమాత్రాన నీకు మనసులో ఉద్వేగాలు లేవని కాదు. కాబట్టి శాస్త్రం ఏమి చెబుతుందంటే, సూక్ష్మశరీరం ప్రయాణం చేస్తుంది. మరొక స్థూలశరీరం పొందుతుంది.

ఆ స్థూలశరీరం పతనం చెందాక, ప్రయాణం చేసి మరొక స్థూలశరీరాన్ని పొందుతుంది. ఇలా ఎన్నో కోట్ల కోట్ల జన్మలు ఎత్తుతుంది. సూక్ష్మశరీరం ప్రళయం టైమ్‌లో మాత్రమే నశిస్తుంది. The cosmic dissolution, until the destruction of the world. కాబట్టి, సూక్ష్మశరీరంతో పోలిస్తే, సూక్ష్మశరీరానికి చాలా long life ఉంటుంది. **ఇది Nature of the సూక్ష్మశరీరం.**

5) **The constituents of the subtle body** – సూక్ష్మశరీరంలోని ముఖ్యభాగాలు చూద్దాము.

Condition, Cause, Function, Nature చూశాము ఇంతవరకు. ఇపుడు ముఖ్యమైన భాగములు చూడాలి. 17 భాగాలున్నాయని తత్త్వబోధలో ఆచార్యులు చెప్పారు. **సప్తదశకళాభిః; కళ అంటే parts, ingrediants, instruments.**

**ఆ పదిహేడు పరికరాలు ఏవి?**

**జవాబు:** పంచజ్ఞానేంద్రియాణి; the five instruments of knowledge. Five organs of knowledge. పంచకర్మేంద్రియాణి, the five organs of action;

జ్ఞానేంద్రియాలు అనగా లోపలికి గ్రహిస్తాయి. ప్రపంచంనుండి సమాచారం సేకరించి, నీ మనస్సుకు అందిస్తాయి. Entrance gate లో నుండి లోపలికి వస్తాయి. ఇపుడు respond అయ్యేవి. ప్రతిచర్యగా స్పందించి, కర్మలు చేసేవి – కర్మేంద్రియాలు. కర్మేంద్రియాలు output organs. మనకు entrance gates కావాలి, exit gates కూడ కావాలి.

**పంచ ప్రాణాదయః – 5 forms of energy.**

ప్రాణ అంటే power. Power centres – energy centres; నీకు పనిచేయటానికి శక్తి లభిస్తుంది. పంచప్రాణాలు నీకు శక్తికేంద్రాలు.

కారును బయటకు తీసి నడిపిస్తావు. ఎలా? Energy, petrol రూపంలో ఉంటేనే, నీవు నడిపించగలవు. పెట్రోల్ శక్తిగా మారుతుంది. ఆ శక్తితోనే కారు కదులుతుంది. అలాగే ఈ స్థూలశరీరం కదులుతుంది. కాని slow. మొత్తానికి కదులుతుంది – 'చల్‌తీ కా నామ్ గాడీ'.

స్థూలశరీరానికి శక్తి ఎక్కడినుండి వస్తుంది. Fuel tank కావాలి. మన fuel tank పొట్ట. Capacity కి మించి ఎక్కువే నింపుతాము. మన పొట్టలో వేసిన చపాతీ, సాంబార్, దోశె, ఇడ్లీ, ప్రాణశక్తిగా మార్పు చెందుతుంది. చపాతి – carbohydrates, proteins, fat గా మారుతుంది.

**5 Fold ప్రాణశక్తి – Five fold physiological functions.**

ఎ) Mind మనః – Internal energy
బి) బుద్ధిః – the intellect

Mind. The emotional faculty. సంశయాత్మకం, భావోద్వేగాల సమ్మేళనం.
Intellect – rational faculty. నిశ్చయాత్మకం.

కొంతమందిలో భావోద్వేగాలు ఎక్కువ, నిశ్చయాత్మకం తక్కువ. మరికొంతమందిలో I.Q. ఎక్కువ ఉండి, E.Q. తక్కువ వుంటుంది. కొంతమందికి సమానంగా ఉంటాయి. మనుష్యులు అందరిలో ఈ రెండూ ఉంటాయి. Both I.Q. & E.Q. మనః & బుద్ధిః.

ఇవి 17 పరికరాలు. సూక్ష్మశరీరపరికరాలు.

యత్ తిష్ఠతి.

**సూక్ష్మశరీరం అనాత్మ నెం. 2.**

**మనం అనాత్మ నెం. 3కి వెళ్ళేముందు తత్త్వబోధలో మరొక విషయం చెప్పారు. అదేమిటి? – 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు, 5 పంచప్రాణాలు, 2 మనస్సు & బుద్ధి.**

ఈ 17 పరికరాలు గురించి వివరించారు.

శ్రోత్రం చక్, చక్షుః రసనాత్, ఘ్రాణమితి, పంచజ్ఞానేంద్రియాణి, శ్రోత్రస్యదిగ్దేవతా, త్వచోవాయుః, చక్షుషసూర్యః, రసనాయావరుణః, ఘ్రాణస్య అశ్వినౌ; ఇతి జ్ఞానేంద్రియ దేవతాః; శ్రోత్రస్య విషయః; శబ్దగ్రహణం; త్వచోవిషయః; స్పర్శగ్రహణం; చక్షుషో విషయః; రూపగ్రహణం; రసనాయా విషయః; రసగ్రహణం; ఘ్రాణస్యవిషయః; గంధగ్రహణం; ఇతి;

5 జ్ఞానేంద్రియాలు వివరించారు. The 5 sense organs of knowledge are –

1) శ్రోత్రం – the ears, the organ of hearing
2) త్వక్ – the skin, the organ of touch
3) చక్షుః – the eyes, the organ of seeing
4) రసనాః – the tongue, the organ of taste.
5) ఘ్రాణం – the nose, the organ of smell.

**ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, చెవి, చర్మం, కన్ను, నాలుక, ముక్కు అని పంచజ్ఞానేంద్రియాల గురించి మనం చెప్పుకుంటున్నాం.** అవి మన శరీరంలో మన కళ్ళకు కనిపించే జ్ఞానేంద్రియాలు కాదు. నిజానికి అవి గోళకాలు. అవి జ్ఞానేంద్రియాలు కాదు. Physical body లో ఉన్న physical part కాదు. Physical part, గోళకాలు, dead body లో కూడా ఉంటాయి.

శవంలో చర్మం – టచ్ చేస్తే ఏమీ ప్రతిచర్య ఉండదు. శవంయొక్క కన్నులు చూడలేవు. కాబట్టి, కళ్ళకు చూసేశక్తి physical body ది కాదు, గోళకానిది కాదు. చూసే శక్తి సూక్ష్మశరీరంలో ఉన్నది. invisible శక్తి. శ్రవణశక్తి – శ్రోత్ర ఇంద్రియం; దర్శనశక్తి – చక్షుర్ ఇంద్రియం; ఇంద్రియం physical part కాదు. సూక్ష్మశరీరంయొక్క సూక్ష్మశక్తి.

కాబట్టి ఇంద్రియం స్థూలశరీరానికి సంబంధించినది కాదు. సూక్ష్మశరీరానికి సంబంధించినది. శవంలో కళ్ళు, చెవులు – మనం చూస్తాం. కాని అవి పనిచేయవు. వాటిని గోళకములు అంటారు. శవంలో కూడ గోళకములు ఉంటాయి. ఇంద్రియం – సూక్ష్మశరీరానికి సంబంధించినది. కాబట్టి, శవంలో ఇంద్రియాలు ఉండవు. ఇక్కడ మనం ఇంద్రియాల గురించి చెప్పుకుంటున్నాం. కాని గోళకాల గురించి కాదు.

ఒక చెవిటివ్యక్తిలో గోళకం ఉంటుంది. ఒక గుడ్డివ్యక్తిలో గోళకం ఉంటుంది కాని, ఇంద్రియం ఉండదు. ఇవి పంచజ్ఞానేంద్రియాలు.

ఇప్పుడు దేవతల గురించి చెప్పుకుందాం. ప్రతి జ్ఞానేంద్రియం వెనుక ఒక శక్తి ఉంది. చూసేశక్తి, వినేశక్తి, etc. ప్రతిశక్తి కొంత పరిమితులకు లోబడి ఉంటుంది. కళ్ళు చూస్తాయి – కొన్ని పరిమితులున్నాయి. కుక్కలు మనకంటే ఎక్కువగా చూడగలవు. గుడ్లగూబ మనకంటే ఎక్కువగా చూడగలదు. జ్ఞానేంద్రియ శక్తి మనకు చాలా పరిమితంగా ఉన్నది. పరిమితంగా ఉన్న ఇంద్రియశక్తి వెనుక అపరిమితంగా ఉన్న ఒక దేవతాశక్తి ఉంటుంది.

మనిషిలో ఉన్న పరిమిత ఇంద్రియశక్తి, అపరిమితంగా ఉన్న దేవతాశక్తి నుండి వస్తుంది. దేవతాశక్తి నుండి మనకు కొంత శక్తి వస్తుంది. Macro level నుండి micro level కి వస్తుంది. C.M. రాష్ట్రానికి Head; Full powers ఉంటాయి. మామూలు మినిష్టర్స్‌కి కొంత power ఇస్తాడు. తనకున్న total power నుండి కొంత Finance minister కి, కొంత Education ministerకి పంచుతాడు. అలాగే ప్రైమ్ మినిష్టర్, కొంతమంది మినిష్టర్స్‌కి తన శక్తిని పంచుతాడు.

అలాగే సృష్టిలో చాలా శక్తులున్నాయి. అన్ని దేవతల శక్తి కలిసి ఈశ్వరః అంటారు. God is a conglameration of all the seeing power, hearing power, smelling power, thinking power, emotional power. Each power ని దేవత అంటారు. ఆ మొత్తం శక్తినుండి కంటికి – కొంత దేవతాశక్తి, చెవికి – కొంత దేవతాశక్తి వస్తుంది.

శ్రోత్రస్య – దిక్‌దేవతా, మొత్తం Absolute power, దిగ్ దేవతా. త్వక్, వాయుః – వాయుదేవతా, చర్మశక్తి – power of touch. చక్షుషః – సూర్యదేవతా, కన్నులకి సూర్యుడు.

అందుకే eye problems కి సూర్యనమస్కారాలు చేయమంటారు. ఆదిత్యహృదయం చదవమంటారు.
రసనాయాః – వరుణ దేవతా, total power of taste.
ఘ్రాణస్య – అశ్వినౌ – వాసనకు అశ్విన్ దేవతలు. Nose. power of smell.

ఇవి 5 దేవతలు.

**What is the object of the knowledge of sense organs?**

శ్రోత్రస్య విషయః శబ్ద గ్రహణం; విషయః అంటే function. గ్రహణం అంటే వినే శక్తి. Perceiving, experiencing the sound.

త్వక్ విషయం – స్పర్శగ్రహణం, soft, hard, etc.

చక్షుః విషయం – రూపగ్రహణం. రూపం అంటే colours, form, etc.

రసనాయా విషయః రసగ్రహణం, రసనం means tongue.

విషయః; grasping the రస; రస అంటే taste.

ఘ్రాణస్య విషయః, Nose, organ of smell గంధ గ్రహణం.

అందుకే శాస్త్రంలో ప్రపంచం అంతా 5 భాగాలుగా విభజించారు. Sound, Smell, Taste, Form & Touch. ఏ వస్తువుకైనా, ఈ అయిదే ఉంటాయి. మన జ్ఞానేంద్రియాలు, ఏ వస్తువుకైనా ఈ అయిదు ధర్మాలనే చూస్తాయి. 5 properties – శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ. Substance మనకు తెలియదు. 5 ధర్మాలు మాత్రమే తెలుస్తాయి.

నీవు ఇక్కడ కూర్చున్నావు. నేను నీ కలర్ చూస్తాను. నీవు మాట్లాడితే వింటాను. నీవు సెంట్ పూసుకుంటే వాసన చూస్తాను. The world is the five fold properties of శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ.

**ఇంతటితో జ్ఞానేంద్రియాలు అయినాయి.**

Next class లో కర్మేంద్రియాలు చూద్దాము.

# తత్త్వబోధ – లెక్చరు 9

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽభిధీయతే॥**

**తాత్పర్యం** – జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

**స్థూలసూక్ష్మకారణశరీరాత్ వ్యతిరిక్తః పంచకోశవిలక్షణః అవస్థాత్రయసాక్షి సచ్చిదానంద స్వరూపః సన్, యత్ తిష్ఠతి, సః ఆత్మా.**

తత్త్వబోధ నిర్వచనము గురువు చెప్పారు. ఆత్మజ్ఞానము. ఆత్మా సత్యం, అనాత్మ మిథ్య.

**అనిత్యమైన, సవికారంగా ఉన్న, వ్యక్తరూపంలో ఉన్న ప్రతి మనిషిలోనూ, ప్రతి జీవిలోనూ, నిత్యమైన నిర్వికారంగా ఉన్న అవ్యక్తరూపంలో ఉన్న చైతన్యతత్త్వమును ఆత్మా అంటారు.**

**ఆత్మ మినహా తక్కినదంతా అనాత్మ అంటారు. అనాత్మను మిథ్య అంటారు. మిథ్య అంటే స్వతంత్ర సత్తా లేనిది.** Dependent సత్తా ఉన్నది.

మట్టి సత్యం, కుండ మిథ్య. కుండకు స్వంత ఉనికి లేదు. మట్టికి స్వంత ఉనికి ఉన్నది.

ఆత్మా సత్యం, అనాత్మ మిథ్య అని నిర్వచించిన తర్వాత, ఆత్మా–అనాత్మ నిర్వచనములను విస్తారంగా వివరించారు. అనాత్మను 11 భాగాలుగా విభజించారు.

శరీరత్రయం, కోశపంచకం మరియు అవస్థాత్రయం. మూడు భాగాల శరీరం, 5 భాగాల పంచకోశం, మూడు అవస్థలు. ఈ 11 అనాత్మలు కాక మిగిలినది అంతా – ఆత్మ.

సత్, చిత్, ఆనందస్వరూపః

**ఇపుడు మనం అనాత్మ అంశాన్ని చూస్తున్నాము. ఆత్మను తర్వాత చూద్దాం.**

ఇంతవరకు మనము శరీరత్రయం చూస్తున్నాం. 3 fold body. స్థూల, సూక్ష్మ శరీరాలు పరిశీలించాం. (1) Condition of the body (2) the cause (3) the function (4) the nature.

1) The condition of సూక్ష్మశరీరం – నాకు అనుభవంలో ఉంటుంది. కాని ఇతరులకు అర్థం కాదు. అందుకే సూక్ష్మశరీరం అంటున్నాం.

2) Cause సూక్ష్మశరీరం – సూక్ష్మ పంచభూతాలతో తయారుచేయబడినది.

3) Function – Subject సూక్ష్మశరీరం – objective world తో, ప్రపంచంతో వ్యవహారం నడుపుతుంది. Subject, object ఉన్నంత మాత్రాన ప్రయోజనం లేదు. Subject, object ఒకదానితో మరొకటి కలవాలి. ఆ కలిపేదానిని instrument పరికరము లేక ఉపకరణము అంటారు. సూక్ష్మశరీరంలో అటువంటి ఉపకరణములు 17 ఉన్నాయి. బయటి ప్రపంచంతో వ్యవహారం నడుపుతాయి.

4) Nature సూక్ష్మశరీరం, స్థూలశరీరం వలెనే నిరంతర మార్పునకు గురి అవుతుంది. Existence birth, growth, change, decay, death. ఒకే ఒక్క తేడా – సూక్ష్మశరీరానికి చాలా ఎక్కువ ఆయుష్ ఉంటుంది. స్థూల శరీరానికి 100–120 సం॥లు మాత్రమే ఆయుష్ ఉంది.

ఒక జన్మకు, మరొక జన్మకు స్థూలశరీరం మారుతుంది. కాని సూక్ష్మశరీరం ఒకటే ఉంటుంది. నా క్రిందటి జన్మలో, నా స్థూలశరీరం వేరేవుంది. నాకు తెలియదు. గుర్తులేదు. Thank God. కాని, సూక్ష్మశరీరం నా క్రిందటి జన్మలో ఇదే ఉంది. ఇప్పటి జన్మలో అదే ఉంది. Next జన్మలో కూడ సూక్ష్మశరీరం ఇదే ఉంటుంది. ఆ తర్వాతి జన్మలో కూడా ఇదే సూక్ష్మశరీరం ఉంటుంది.

∴ The nature is రెండూ సవికారమే. కాని ఒకదాని ఆయుష్ తక్కువ, మరొకదాని ఆయుష్ బాగా ఎక్కువ. Longer life condition, function, cause & nature చూశాం. ఆ తర్వాత body లోని ముఖ్యభాగాలు చూశాం. Constituents of subtle body, the ingredients of the subtle body.

స్థూలశరీరం యొక్క భాగములు చెప్పలేదు. Anatomical parts. సహజంగా అందరికీ తెలుసు అని చెప్పలేదు. Heart, kidney, lungs, pancreas, etc.

**సూక్ష్మశరీరంలోని భాగాలు ఏమిటి?**

17 అంగాలు ఉన్నాయి. ప్రపంచంతో వ్యవహారం చేయటానికి. (1) పంచజ్ఞానేంద్రియాణి, (2) పంచకర్మేంద్రియాణి, (3) పంచప్రాణాదయః, (4) మనః the mind, (5) బుద్ధిః the intellect.

ఆ తర్వాత వరుసగా ఆచార్య ఒక్కొక్కటిగా వివరిస్తున్నారు. పంచజ్ఞానేంద్రియాలు చెప్పారు. 5 sense organs of knowledge. చెవి, చర్మం, కన్ను, నాలుక, ముక్కు.

ప్రపంచంలోని 5 అంశాలలో, ఒక్కొక్క అంశాన్ని, ఒక్కొక్క జ్ఞానేంద్రియం గ్రహిస్తుంది. Sound, form, smell, taste & touch.

ప్రపంచంలోని 5 అంశాల్ని విషయః అంటారు. సూక్ష్మశరీరంలోని అంశాల్ని ఇంద్రియం అంటారు. అన్ని ఇంద్రియాలు అన్ని విషయాలను గ్రహించలేవు. నీకు choice లేదు.

చెవికి వినేశక్తి మాత్రమే ఉంది. చూసేశక్తి లేదు. అలాగే కంటికి చూసేశక్తి మాత్రమే ఉంది. వినేశక్తి లేదు. ప్రతి ఇంద్రియానికి పరిమితి ఉంది. మరొక ఇంద్రియశక్తిలోనికి అది ప్రవేశించలేదు.

Ship నీటిలోనే ప్రయాణిస్తుంది. Car రోడ్డు మీదనే ప్రయాణిస్తుంది. Aeroplane ఆకాశంలోనే ప్రయాణిస్తుంది. అలాగే ప్రతి జ్ఞానేంద్రియం, దాని క్షేత్రంలోనే, తన పరిమితికి లోబడి అది పనిచేస్తుంది. ప్రతి జ్ఞానేంద్రియానికి పరిమితి, ఒక range ఉంది.

వినికిడిశక్తి – కొన్ని descibles కి లోబడి ఉంటుంది. అంతకంటే తక్కువకాని లేక ఎక్కువకాని descibles ఉంటే – చెవి వినలేదు. కుక్కకి మనిషికంటే వినికిడి ఎక్కువ రేంజ్ ఉంది. Even among, human beings వినికిడిశక్తి మారుతుంది. శాస్త్రంలో ఈ పరిమితమైన ఇంద్రియశక్తి, ఒక అపరిమితమైన ఇంద్రియశక్తిలోని ఒకభాగం అని అంటారు.

ఈ అపరిమితమైన ఇంద్రియశక్తినే శాస్త్రం దేవత అంటుంది. అయిదు జ్ఞానేంద్రియాలకు అయిదు దేవతలున్నారు. శ్రోత్ర దేవత, చక్షుర్ దేవత, రసనా దేవత, వగైరా ఉంటారు.

దేవతలవలన ఉపయోగం ఏమిటి? – ఇంద్రియశక్తిని అడగవచ్చు. ఇంద్రియాల్ని, ఆయా దేవతలు bless చేస్తారు. ఇంద్రియశక్తిని పెంచుకోవటానికి దేవతలు ఉపయోగపడతారు. ఇంద్రియ+విషయ+దేవత.

Sense organs + sense objects & తత్ సంబంధిత దేవతలు.
ఆధ్యాత్మం + అధిభూతం + అధిదైవం.
organ + object + presiding diety.

జ్ఞానేంద్రియాలకు ఈ మూడు ముఖ్య విషయములు అయివున్నాయి.

**Next topic – కర్మేంద్రియాణి. The sense organs of output.**

The sense organs of action కర్మేంద్రియాలు ఇస్తాయి. Meant for giving. జ్ఞానేంద్రియాలు for input. Receive the stimuli from the world. ఒక వ్యవహారం జరగాలంటే give & take రెండూ ఉండాలి. జ్ఞానేంద్రియాలు for take, కర్మేంద్రియాలు for give.

నేను ఒక లెక్చర్ చెబుతున్నాను – ఇస్తున్నానా! తీసుకుంటున్నానా?

నేను కర్మేంద్రియం – వాక్కును ఉపయోగిస్తున్నాను కాబట్టి ఇస్తున్నాను. మీరు జ్ఞానేంద్రియం – చెవితో వింటున్నారు కాబట్టి తీసుకుంటున్నారు.

**వాక్, పాణి, పాద; పాయు, ఉపస్థాని, ఇతి; పంచకర్మేంద్రియాణి వాచోదేవతా వహ్నిః హస్తయోరింద్రః పాదయోః విష్ణుః పాయోః మృత్యుః ఉపస్థస్య ప్రజాపతిః ఇతి కర్మేంద్రియ దేవతాః వాచో విషయః భాషణం; పాణ్యోః విషయః వస్తుగ్రహణం; పాదయోర్ విషయః గమనం; పాయోః విషయః మలత్యాగః; ఉపస్థస్య విషయః ఆనంద ఇతి;**

కర్మేంద్రియాలకు కూడ మూడు అంశాలు చూస్తాం. (1) The organs, (2) Their field of activity, (3) the corresponding దేవతా, which correspond total potential. కర్మేంద్రియం వద్ద పరిమితమైన శక్తి ఉంది. దేవత వద్ద full 100% అపరిమితమైన శక్తి ఉంది.

1) **వాక్,** the organ of speech; (physical part గాదు) అవ్యక్త part గురించి మాట్లాడుతున్నాం. ఈ అవ్యక్తమైన శక్తిని వాక్‌శక్తి అంటారు. వాక్ ఇంద్రియం.

2) పాణి
3) పాదః
4) పాయుః
5) ఉపస్థః

2) **పాణిః** – the hands; ప్రపంచంలోని వస్తువుల్ని పట్టుకుంటుంది. Hand అంటే భౌతికంగా మన కళ్ళకు కనిపించే చేయి కాదు. అది ఇంద్రియం – పాణిః, the organ for handling things. Handle అనే మాటలోనుండి hand అనే మాట వచ్చింది అనుకుందాం.

3) **పాదః** or the foot or the leg; & two legs; పాదౌ movement, గమనశక్తి mobility; నీకు సైకిలు ఉంది. సైకిలు నడపటానికి పాదములకు శక్తి కావాలి కదా! నాకు కారు ఉంది అంటే పాదముల అవసరం ఉంటుంది. The power of movement. Locomotion.

4) **పాయుః,** గుదము – అశుద్ధమును అనగా మలమూత్రములను తొలగిస్తుంది. మన శరీరం ఒక పెద్ద కర్మాగారం. ముడిసరుకు food. ఉదయం 5 గం॥ నుంచి bed coffee, tea మొదలు, రాత్రి పడుకునేవరకు మనం ఏమి తీసుకున్నా అదంతా ముడిసరుకు raw material.

ఆహారము శక్తిగా మారుతుంది. ఈ process లో వ్యర్థపదార్థములు బయటకు వస్తాయి. Waste is evacuated. లేకపోతే అనారోగ్యం వస్తుంది. Waste removing organ. Both solid waste, as well as liquid waste. రెండు వ్యర్థపదార్థములను తొలగించాలి.

5) **ఉపస్థః** – the organ of reproduction. జననేంద్రియము. మనుష్యపరంపర.

ఇక్కడ కూడా మన కళ్ళకు కనిపించే గోళకములు కాదు. ఇంద్రియములు లోపల అదృశ్యంగా ఉండి, అవ్యక్తంగా ఉండి, పనిచేస్తాయి.

ఇప్పుడు పంచకర్మేంద్రియాణియొక్క దేవతలను చూద్దాము.

**ఇంద్రియములను అధ్యాత్మం అంటారు. దేవతలను అధిదైవం అంటారు.**

**వాచోదేవతా వహ్నిః**

అగ్నిదేవత – వాక్కుకి దేవత. పరిమితమైనది వాక్కు – ఇంద్రియం. అందుకే communication gap చెప్పాలనుకున్నది చెప్పలేము. మొత్తం శక్తిని అగ్నిదేవత ఇస్తుంది. సరస్వతీమాత అని కూడా అంటాం. వాగ్దేవి. మరొకపేరు బృహస్పతి.

∴ అగ్నిదేవతా; సరస్వతిదేవతా, బృహస్పతిదేవతా, total power of speech. వాక్‌శక్తికి సంకేతంగా చెబుతారు.

**హస్తయోః ఇంద్రః; Hand కి limited power, handling power ఇంద్రుడు.**

మన body బరువే మనం మోసుకోలేకుండా ఉన్నాం.

**What is middle age అని అడిగారు ఎవరో?**

Middle age అంటే – నీవు నీ body wt. ని మాత్రమే మోయగలవు. నీ అంతట నీవు నిలబడటమే ఒక పెద్ద ప్రహసనం. Old age అనగా నీ body ని, నీవు మోసుకోలేవు. నిన్ను నడిపించటానికి మరొక మనిషి కావాలి.

**పాదయోః విష్ణుః – Lord Narayana విష్ణుదేవతా.**

ముఖ్యంగా – త్రివిక్రమ అవతారంలోని విష్ణుమూర్తి (వామనుడు) అని అర్థం. త్రివిక్రమ అవతారంలో సర్వవ్యాపకత్వం చూపించాడు. The power of movement. ఒక అడుగుతో భూమండలం కొలిచాడు. రెండవ పాదంతో ఆకాశాన్ని కొలిచాడు.

**పాయోః మృత్యుః** – యమధర్మరాజా. The presiding దేవతా for cleansing. మలమూత్రాలు the residue, the ruminant; ప్రపంచంనుండి మనుష్యులను తనతో తీసుకువెళుతుంది మృత్యుదేవత – యమధర్మరాజు. మనుష్యులు వారి duties వారు పూర్తిచేసుకుని, ముసలివారు అయి, మృత్యువుకోసం ఎదురుచూస్తూ కూర్చుంటారు. అటువంటివారిని waste లాగా, యముడు తీసుకువెళతాడు.

If the old is removed, there is place, for fresh people. Old people – earthకి burden. భూమికి భారం. వారు తప్పుకుని young generation కి చోటివ్వాలి. The power of evacuation, యమధర్మరాజు Removing the unwanted, viging way for fresh creation. Any destruction in the universe is a stepping stone, for the next construction. So destruction is always constructive destruction.

యముడిని మన శత్రువుగా చూడగూడదు. పాతను తీసివేసి, కొత్తకు నాంది పలుకుతాడు. మృత్యుదేవత మనకు మంచే చేస్తున్నాడు అంటుంది శాస్త్రం. అందుకే దేవత అంటున్నాం.

పాయోః మృత్యుః – మృత్యుః అనగా మరణం. కాని ఈ సందర్భంలో, యమధర్మరాజు ధర్మమే చేస్తాడు, అధర్మం చేయడు యముడు. మనం ఇతరులు మరణిస్తే ప్రారబ్ధం అంటాం. కాని మనకు, మన కుటుంబసభ్యులకు మరణం రాకూడదు అనుకుంటాం. Very unfair attitude we have ఇది – మన ప్రార్థన.

యమధర్మరాజు మన ప్రార్థనను ఎన్నడూ అంగీకరించడు. అందరి మరణమూ ఆయనకు సమానమే. ఆయన ధర్మమూర్తి, ధర్మదేవతా.

**ఉపస్థస్య ప్రజాపతిః** – The organ of generation or creation; or reproduction. సంతానోత్పత్తి చేసే దేవత – ప్రజాపతిః అనగా బ్రహ్మ – చతుర్ముఖ బ్రహ్మ. నాలుగు ముఖముల బ్రహ్మను ప్రార్థిస్తాము. సృష్టికర్తగా.

జీవరాశులన్నింటిని సృష్టించగలడు బ్రహ్మ. మనుష్యులను మాత్రమే మనిషి సృష్టించగలడు. నీవు కోతిని సృష్టించలేవు. దున్నపోతును సృష్టించలేవు. కోతిలాంటి, దున్నపోతులాంటి మనిషిని పుట్టించగలవు. మనకు పరిమితమైన సంతానోత్పత్తి శక్తి – మన సంతతిని మాత్రమే పుట్టించేశక్తి ఉంది.

4 తలలు – 4 వేదాలకు సంకేతం. Total knowledge. Omniscience. సృష్టించటానికి జ్ఞానం కావాలి. అధ్యాత్మం చెప్పుకున్నాం. అధిదేవతా చెప్పుకున్నాం. ఇంక ఏం మిగిలింది? The field of each దేవతా. ఇతి కర్మేంద్రియ దేవతాః.

**Function, వాచః విషయః** – విషయః అనగా function; వాచః అనగా భాషణం – speech; is the function.

**పాణ్యోః విషయః వస్తుగ్రహణం.** – The function of the two hands is handling of objects. వస్తుః అంటే వస్తువులు. గ్రహణం అంటే పట్టుకోవటం.

**పాదయోర్విషయః గమనం**; the function of the two feet, legs is movement, locomotion,

**పాయోర్విషయః మలత్యాగః.** త్యాగః అనగా the evacuation, the elimination or the discharge of మలం. Waste చెమట ద్వారా, మూత్రం ద్వారా, మలం ద్వారా.

**ఉపస్థస్య విషయః ఆనందః** – The function of the organ of reproduction is begetting children. సంతానోత్పత్తి. తల్లిదండ్రులుగా మార్పుచెందటం. Parent గా మారటం. శాస్త్రం చెప్పే విషయం – తల్లిదండ్రులుగా మార్పుచెందటం ఆనందదాయకం.

ఎందుకు ఆనందం? నా పిల్లలలో నన్ను నేను చూసుకుంటున్నాను. నేను చనిపోయినా కూడా, నా పిల్లల ద్వారా నేను కొనసాగుతున్నాను. పిల్లల ద్వారా బతికేవున్నట్లుగా నేను భావిస్తున్నాను. అందుకే obituary column లో పిల్లల పేర్లు వేసుకుంటారు. సంతానం – తల్లిదండ్రులు జీవించేవున్నారు అనటానికి సంకేతం. పిల్లలు, వారి పిల్లలు, వారి పిల్లలు, మరల వారి పిల్లలు – ఆనందః అనగా immortality శాశ్వతత్వం, నిత్యత్వంకి చిహ్నం.

కర్మేంద్రియాలు, కర్మేంద్రియాల దేవతలు, కర్మేంద్రియ విషయాలు చూశాం. 17 అంగాలలో 10 చూశాం. ఇంక ఎన్ని మిగిలాయి. 7 అంగాలు.

ఎందుకనో తత్త్వబోధలో ఈ మిగిలిన 7 అంగాల గురించి రచయిత చెప్పలేదు. కాలగతిలో కలిసిపోయి ఉండవచ్చు. లేదా మర్చిపోయి ఉండవచ్చు. 5 పూర్తిగా చెప్పలేదు. 2 చివర్లో చెప్పారు. ఆ ఏడు ఏమిటి?

**పంచప్రాణాః** the five fold pranic system; **& మనః, బుద్ధిః**

Five fold పంచప్రాణములు, శక్తి కేంద్రములు. physiological system ఇంద్రియ విజ్ఞానశాస్త్రం, శరీర ధర్మశాస్త్రం. స్థూలశరీరం Anatomy; పంచప్రాణములు physiology.

Modern medical science ప్రకారం circulatory system, respiratory system, reproductive system అంటారు. శాస్త్రం ప్రకారం ప్రాణములు 5గా విభజించారు. అవి – ప్రాణః, అపానః, వ్యానః, సమానః, ఉదానః.

1) **ప్రాణః** – Respiratory system; the external air is breathed in, గాలి పీల్చుకోవటం ద్వారా – Oxygen, ప్రాణవాయువు ద్వారా శక్తిని గ్రహిస్తున్నాం. తర్వాత wastageని $CO_2$ని బయటకు పంపిస్తున్నాం. ఈ Respiratory sytem ని ప్రాణః అంటాము.

2) **అపానః** – అనగా excretory system, evacuatory system. ప్రాణశక్తి వలన removal of waste జరుగుతుంది.

3) **వ్యానః** – the circulatory system. Food ద్వారా వచ్చిన శక్తి, ఆ శక్తిని body లోని ప్రతికణానికి పంపిస్తుంది. Manufacturing of energy takes place in the stomach factory. The energy is distributed by వ్యానః. The distributory system or circulatory system. అందుకనే నీవు food తినకపోతే, నీకు energy ఉండదు.

4) **సమానః** – Digestive system. Raw material food ని, అవ్యక్తమైన శక్తిగా మారుస్తుంది. నేను మీతో ఒక గంట మాట్లాడుతున్నాను అంటే నేను శక్తిని ఖర్చు పెడుతున్నాను. ఎక్కడనుండి శక్తి వస్తుంది? Food నుండి. నేను శక్తిని direct గా తినను. ఇడ్లీ, చపాతి, నాన్, సాంబార్-వడ, డోక్‌లా తింటాను, energy converted. Converting power ని సమానః అంటారు.

5) **ఉదానః** – ఇది ఒక స్పెషల్ వ్యవస్థ. చాలా అరుదుగా పనిచేస్తుంది. Reverse system. Emergency exit లాంటిది. విష్ణు గుడిలో వైకుంఠద్వారంలాగా, స్వర్గద్వారం అంటారు. Flight లో, bus లో, train లో emergency exit లు ఉంటాయి.

**Fire extinguishers ఎప్పుడు వాడతారు?** Fire accident అయితే వాడతారు. Save చేసుకోవటానికి. అదొక వ్యవస్థ. భగవాన్ – సర్వజ్ఞుడైన, ఒక emergency exit పెట్టాడు. to save our body & health. ఎప్పుడైనా విషపూరితమైన పదార్థం, మన ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థం మన లోపలికి ప్రవేశించాలని ప్రయత్నించినపుడు, ఒక ప్రత్యేక ద్వారంద్వారా, దానిని బయటకు పంపిస్తుంది.

తుమ్మటం ద్వారా కొన్ని, దగ్గటం ద్వారా, వాంతులు చేసుకోవటం, మోషన్స్ ద్వారా బయటకు పంపేస్తుంది. ఆ poison ని బయటకు పంపేవరకు reverse system పనిచేస్తుంది. Dust పడితే, కంట్లోనుండి నీరువచ్చి, ఆ dust ని బయటకు పంపుతుంది. భావోద్వేగాలు కూడ – ఏడవటం ద్వారా నివారిస్తుంది.

ఉదానః – reversing function, emergency function; మరణం సమయంలో కూడా ఈ system పనిచేస్తుంది. At the time of death. అన్ని organs పనిచేయటం మానివేస్తాయి. ఉదానః active అవుతుంది. మరణం సమయంలో food లోపలకి వెళ్ళదు. గాలి లోపలకు వెళ్ళదు. Only emergency exit ద్వారా సూక్ష్మశరీరం నిష్క్రమిస్తుంది. Death అంటే స్థూల, సూక్ష్మ శరీరవియోగం.

ఇంకా రెండు మిగిలాయి – మనః & బుద్ధిః.

మనః – doubting faculty, సంశయాత్మకం. doubting thomas అంటారు. ఏదీ నమ్మరు, అన్నీ అనుమానాలే. సంకల్ప వికల్పాత్మకం – మనః oscilating faculty. Simple pendulam of the clock లాగా, వెళ్ళాలా, వద్దా అని సంశయం.

తత్త్వబోధ క్లాసుకి వెళ్ళాలా, వద్దా Pendulam ఒక పక్కకు వెళ్ళటం – సంకల్ప. Opposite direction – వికల్ప. సంకల్ప, వికల్ప oscilation, vascilation faculty is మనః. దీనినే the emotinal faculty అంటారు. మనస్సు అంటే doubt & emotion.

బుద్ధిః – the intellect, rational faculty, నిశ్చయాత్మకం, సంశయాలకు – సంకల్ప, వికల్పాలకు full stop పెడుతుంది. O.K. I will go. వెళ్ళాలా, వద్దా. this decissive faculty ని బుద్ధిః అంటారు. Rational, intellectual faculty.

3x5=15 + emotional, rational. Ration shopలో బియ్యం కాదు ఇక్కడ rational అంటే reasoning faculty. 15+2=17 అంగాల్ని సూక్ష్మశరీరం అంటాము.

మిగిలినది next class లో చూద్దాం.

# తత్త్వబోధ - లెక్చరు 10

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**

**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽభిధీయతే॥**

**తాత్పర్యం** - జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

తత్త్వబోధ నిర్వచనము - ఆత్మ-అనాత్మ వివేకజ్ఞానం అన్నారు. ఆత్మా సత్యం - అనాత్మ మిథ్య.

ఆత్మజ్ఞానం - సత్యం; అనాత్మజ్ఞానం మిథ్య; ఈ జ్ఞానమును తత్త్వబోధ అంటారు.

అనాత్మను తత్త్వబోధలో 11 భాగాలుగా వర్ణించారు. అవి శరీరత్రయం, కోశపంచకం & అవస్థాత్రయం.

స్థూలశరీరం - సూక్ష్మశరీరం విపులంగా వివరించారు. స్థూలశరీరం అనగా physical body, సూక్ష్మశరీరం అనగా subtle body. వాటియొక్క condition, cause, function, nature చెప్పారు. సూక్ష్మశరీరంయొక్క 17 అంగములను కూడ వివరంగా చెప్పారు. ప్రపంచంతో 17 అంగాలు వ్యవహారం నడిపిస్తాయి.

5 జ్ఞానేంద్రియాలు (sense organs of knowledge), 5 కర్మేంద్రియాలు (sense organs of action), 5 పంచప్రాణాలు (physiological system), మనః (the mind) & బుద్ధిః (the intellect).

10 అంగములు తత్త్వబోధలో రచయిత చెప్పారు. 7 అంగములు వదిలేశారు. మనం చూశాము.

| | |
|---|---|
| ప్రాణః | as respiratory sytem |
| అపానః | as the excretory system |
| వ్యానః | as the circulatory sytem |
| సమానః | as the digestive system |
| ఉదానః | as the reversing system |

ఇవి పంచప్రాణః five fold physiological system

Then Mind మనస్సు & intellect బుద్ధిః.

మనస్సు అంటే సంకల్పవికల్పాత్మకం, భావోద్రేకాలు - doubting & emotional faculty - మనః.
Judging, rational faculty నిశ్చయాత్మకం - బుద్ధిః.

మనస్సు, బుద్ధి గురించి రచయిత తర్వాత చివర్లో వివరిస్తారు. తత్త్వబోధలో - కొన్ని పుస్తకాల్లో 17 అంగాలు కాకుండా, 19 అని రాస్తారు. అవి

18. చిత్తం - Memory faculty. very imp. నా తత్త్వబోధ క్లాసు మీరు శ్రద్ధగా గుర్తు పెట్టుకుని, ఆచరణలో పెట్టుకుంటున్నారంటే, చిత్తమే కారణం.

19. అహంకారం - the ego faculty, దేహాభిమానం, స్థూలశరీర అభిమానం, సూక్ష్మశరీర అభిమానం.

ఈ 19 అంగాల సమ్మేళనమే సూక్ష్మశరీరం. ఇపుడు మనం మూడవ శరీరం - కారణశరీరం చూద్దాం.

**కారణశరీరం కిమ్? అనిర్వాచ్య అనాద్య విద్యారూపం శరీరద్వయస్య కారణమాత్రం సత్స్వరూపాజ్ఞానం నిర్వికల్పకరూపం య దస్తి తత్ కారణశరీరమ్**

మూడవ అనాత్మ కారణ శరీరం నిర్వచించారు.

శిష్యుడు కారణశరీరం - కిమ్? అని అడుగుతున్నాడు. Causal body. కారణం అంటే cause; causal. Casual body కాదు. ఇక్కడ కూడా మనం 4 factors చూడాలి. the condition; the cause; the function & the nature.

అందరికీ అర్థమవ్వాలని ముందర function చూద్దాం.

**Function of కారణశరీరం.** ఇది అర్థం చేసుకునేముందు, మనం సృష్టిరహస్యం తెలుసుకోవాలి. సృష్టి అనేది శాస్త్రంలో చాలా ముఖ్యమైనది. Modern science లో కూడ చాలా ముఖ్యం. సృష్టి రహస్యం అనగానేమి?

ఈ సృష్టిలో నిజానికి ఏదీ సృష్టించబడలేదు. ఏదీ నాశనమవదు. Science లో Law of conservatin of mass ప్రకారం, law of conservation of matter & energy. పదార్థమును సృష్టించలేం, పదార్థమును నాశనం చేయలేము.

ఈ డెస్క్ సృష్టి గురించి మాట్లాడదాము. వడ్రంగి డెస్క్‌ను సృష్టించలేదు. డెస్క్ ఇంతకుముందే చెక్కరూపంలో ఉంది. కార్పెంటర్, డెస్క్‌ను తయారుచేయటానికి చెక్కను మాత్రమే వాడాడు. చెక్క కాకుండా, ఒక్క గ్రాము కూడా ఇతర పదార్థం వాడలేదు. కార్పెంటర్, తన తెలివితో, ప్రజ్ఞతో చెక్కను డెస్క్‌గా మలిచాడు. పదార్థం రూపాంతరం చెందింది. ఈ రూపాంతరాన్నే మనం పొరబాటుగా సృష్టి అంటున్నాము.

అలాగే కంసాలి – ఆభరణాలు తయారుచేసేటపుడు బంగారానికి ఒక కొత్తరూపం ఇచ్చాడు. ఉంగరం, గొలుసు, గాజు, వడ్డాణం వగైరా. కంసాలి మనం ఇచ్చిన బంగారాన్ని తగ్గిస్తాడు కాని పెంచడు. బంగారంలో తరుగు చూపిస్తాడు కాని ఎక్కువ చూపించడు. బంగారాన్ని ఒక form నుండి మరొక form కి transformation చేస్తున్నాడు. ఇదే మనం సృష్టి అని తప్పుడు అంటున్నాము.

అలాగే ఒక చెట్టు వచ్చింది అంటే, అది సృష్టించబడలేదు. ఆ చెట్టు వి త్తనం రూపంలో ముందే ఉంది. చెట్టు అవ్యక్తంగా, అవ్యక్తరూపంలో, ఆ విత్తనంలో ఉందని అర్థం. ఏమి జరిగింది? అవ్యక్తరూపంగా ఉన్న చెట్టు, వ్యక్తరూపంలోకి వచ్చింది. అది రూపాంతరం. transformation జరిగింది; creation జరగలేదు; production జరగలేదు.

అలాగే మన శరీరములు అన్నీ కొత్తగా సృష్టించబడలేదు. అంతకుముందు బీజరూపంలో ఉన్నాయి. తల్లిగర్భంలో, అవ్యక్తరూపంలో ఈ శరీరం ఉంది. బీజరూపంలో ఉంది. మన శరీరం – అవ్యక్తంగా ఉండి, వ్యక్తరూపంలోకి వచ్చింది. మన శరీరం లేని కాలం లేదు. అవ్యక్తం లేక వ్యక్తము. జగత్తు అంతా, అన్ని కాలములలోనూ ఉంది. వ్యక్తరూపంలో లేక అవ్యక్త రూపంలో. భగవంతుడు ఒక చిన్న మిల్లీగ్రాము పదార్థము కూడ సృష్టించలేదు.

కాబట్టి సృష్టి జరగలేదు. ఈ సృష్టి జరగకపోతే, జగత్తు సృష్టించబడలేదు. ఓ.కే. అయితే మనం సృష్టి అనే మాటను ఎందుకు వాడుతున్నాం. ప్రళయః dissolution of the world. ప్రపంచం లయించింది అని ఎందుకు అంటున్నాం? శాస్త్రం ఏమి చెబుతుంది అంటే – జగత్ సృష్టి నిజానికి జగత్ సృష్టి కాదు. జగత్ ఇంతకుముందు అవ్యక్తంగా ఉంది – బీజరూపంలో ఉంది.

చెట్టు బీజరూపంలో ఉన్నట్టు, సృష్టి బీజరూపంలో ఉన్నది. మన శరీరం కూడ బీజరూపంలో ఉన్నది. సైంటిస్టులు Big Bang Theory చెబుతారు సృష్టి గురించి. బిగ్‌బ్యాంగ్ సిద్ధాంతం ప్రకారం – ఈ సృష్టి అంతా బీజరూపంలో ఘనీభవించిన స్థితిలో ఇంతకముందు – అనగా వ్యక్తస్థితిలోకి వచ్చేముందు ఉన్నది. Science లో singularity అంటారు. వేదాంతంలో అవ్యక్త ప్రపంచము అంటారు.

కాబట్టి సృష్టి అనగా – అవ్యక్త జగత్తు, వ్యక్త జగత్తుగా మార్పు చెందటం. అంతే. విత్తనం మొలకెత్తి మొక్కగా మారుతుంది. మొక్క చెట్టుగా మారుతుంది. జగత్తు కూడ అలాగే వచ్చింది.

మరి ప్రళయంలో జగత్తు ఎలా లయిస్తుంది? జగత్తు నాశనమవదు. destruction జరగదు. Law of conservation of mass & energy ప్రకారం నాశనం అనేది ఉండదు. పదార్థమునకు సృష్టిలేదు. లయం లేదని అర్థం. మరి ప్రళయంలో ఏం జరుగుతుంది? వ్యక్తప్రపంచం అవ్యక్తప్రపంచంగా మారిపోతుంది.

అవ్యక్తం నుంచి వ్యక్తం – సృష్టి
వ్యక్తంనుంచి అవ్యక్తం – ప్రళయం.

ఈ జగత్తు వ్యక్తరూపంలో లేక అవ్యక్తరూపంలో ఎప్పుడూ ఉంటుంది. జగత్తు లేని కాలం అంటూ లేదు. **ఇదే సిద్ధాంతం అన్ని వస్తువులకూ వర్తిస్తుంది.**

నీవు ఈ డెస్క్‌ను ముక్కలుగా చేశావు, అగ్నిలో కాల్చివేశావు, బూడిదగా మారింది. బూడిద మట్టిలో కలిసి, మట్టిగా మారింది. రూపం మారుతుంది కాని నాశనం జరగదు. రూపంతరం జరుగుతుంది, అంతే.

Atom bomb explostion ఇదే సిద్ధాంతం. పదార్థం శక్తిగా మారింది. explosion జరిగింది. $E=MC^2$; Matter - energyగా మారింది. మరల తిరిగి energy, matter గా మారింది. ఏ వస్తువైనా ఈ సృష్టిలో లేనికాలం అంటూ లేదు. కాకపోతే, అవ్యక్త

రూపంలో ఉంది. ఈ ఫ్యాన్, మైక్, కార్పెట్, నీ శరీరము - ఏది అయినా, సృష్టికి ముందు, అనగా వ్యక్తం అవటానికి ముందు అవ్యక్తరూపంలో ఉన్నాయి.

స్థూల, సూక్ష్మ శరీరములు కూడ అవి సృష్టించబడకముందు అనగా వ్యక్తం అవటానికి ముందు, అవ్యక్తరూపములో ఉన్నాయి అని అర్థం. Seed form, బీజరూపంలో, causal form లో ఉన్నాయి. ఆ causal form బీజరూపమే. Seed form నే 'కారణ శరీరము' అని అంటారు.

The causal form of మైక్‌ని కారణమైక్ అంటారు.

The causal form of desk ని కారణడెస్క్ అంటారు.

The causal form of the Earth ని కారణభూమి (పృథ్వి) అంటారు. కారణ అగ్ని, కారణ జలం.

కారణశరీరము బీజరూపంలో ఉన్న స్థూల, సూక్ష్మ శరీరములు. అనగా స్థూల, సూక్ష్మ శరీరములు వ్యక్తం కాకముందు అవ్యక్తంగా బీజరూపంలో causal form లో - కారణశరీరంలో ఉన్నాయి.

**Function ఏమిటి కారణ శరీరమునకు?**

విత్తనంరూపంలో, బీజరూపంలో, స్థూల, సూక్ష్మశరీరములు ఉద్భవించకముందు ఉన్నాయి. అది కారణశరీరముయొక్క ఫంక్షన్. జగత్తు అంతా నాశనం అయిపోతే - స్థూల, సూక్ష్మశరీరాలు ఏమవుతాయి? కారణశరీరం ఏమవుతుంది? స్థూల, సూక్ష్మ - నాశనం అవవు. కారణశరీరరూపంలో అవ్యక్తంగా ఉంటాయి.

తర్వాత సృష్టి వస్తే, మరల కారణశరీరం - స్థూల, సూక్ష్మ శరీరములుగా వ్యక్తం అవుతుంది. తర్వాత ప్రళయంలో ఏమి జరుగుతుంది? స్థూల, సూక్ష్మశరీరములు అవ్యక్తరూపంలో కారణశరీరంగా ఉండిపోతాయి.

Then in the next సృష్టి - next ప్రళయం, ఇదే కథ, ఇదే కథ. ఇది ఒక eternal process; endless process. నిత్యమైన, శాశ్వతమైన ప్రక్రియ. Unmanifest అవ్యక్తం becomes manifest. వ్యక్తంగా ప్రకటితమవుతుంది.

Manifest again goes back. వ్యక్తం becomes unmanifest అవ్యక్తంగా అదృశ్యమవుతుంది. నీరు ఆవిరిగా మారుతుంది. ఆవిరి మరల నీరుగా మారుతుంది. భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్మ చెబుతాడు -

**అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత ।**
**అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా ॥** - 2.28

అంతా అవ్యక్తంలో ఉంది. వ్యక్తంలోనికి ప్రకటితమైంది. మరల అవ్యక్తంలోకి, Expansion - contraction process; నిత్యమూ జరుగుతూనే ఉంటుంది.

Expansion is falsely called creation.

Contraction is falsely called destruction.

వ్యక్తం అయ్యే ప్రక్రియను పొరబాటుగా సృష్టి అని పిలుస్తున్నాం. అవ్యక్తం అయ్యే ప్రక్రియను పొరబాటుగా ప్రళయం అని పిలుస్తున్నాం. కాబట్టి అర్జునా! ఎవరూ మరణించరు, ఎవరూ జన్మించరు. నీవు ఎవరికోసం దుఃఖిస్తున్నావు? మరణం అనేది లేదు. మరణం అనే ప్రక్రియ లేనేలేదు. నీవు దుఃఖించకు అర్జునా! రూపంలో మార్పు, అంతే.

Shape change only. మన shapes already మారిపోతున్నాయి. జన్మ ఎక్కడ? మరణం ఎక్కడ? జనన మరణాలు లేనేలేవు. జనన మరణాలు ఉన్నాయని, నీవు అమాయకంగా, అజ్ఞానంతో అనుకుంటున్నావు.

**Nothing is born; nothing is gone.**

**కారణశరీరంయొక్క function ఏమిటి? ఇప్పుడు చెప్పండి?**

కారణశరీరం ఒక విత్తనంలాగా స్థూల, సూక్ష్మశరీరములను తనలో ఇముడ్చుకుంటుంది. అది resolution & dissolution ground లాగా పనిచేస్తుంది, ఈ రెండు శరీరములకు.

శరీరద్వయస్య కారణ మాత్రం. కారణ శరీరం ఒక seed మాత్రమే. దానికి function అంటూ ఏదీలేదు. 'మాత్రం అంటే only that is the function అని అర్థం. No other function.

The cause of two bodies, శరీరద్వయస్య కారణ మాత్రం. ఆ రెండు శరీరాలు ఏమిటి? స్థూలశరీరము & సూక్ష్మశరీరము.

2) **Condition of కారణశరీరం ఏమిటి?**

నిర్వికల్పకరూపం. ఏదైనా ఒకటి విత్తనం రూపంలో, బీజరూపంలో ఉన్నప్పుడు ఒక రూపం అంటూ ఉండదు. భేదాలు లేని రూపం. చెట్టు రూపంలో అన్నీ స్పష్టంగా చూడవచ్చు. ఆకులు, కాయలు, పూలు, చెట్టుకొమ్మలు – seed form అదే చెట్టును గుర్తించలేము. Seed లో కొమ్మలు, ఆకులు, పూలు, కాయలు – అన్నీ ఉన్నాయి. కాని ఒక చిన్న ముద్దగా అన్నీ కలిసిపోయి ఉంటాయి. పిండంలో – baby లో ఉండే కాళ్ళు, చేతులు, కన్ను, ముక్కు అన్నీ ఉన్నాయి. కాని ఒక మాంసం ముద్దలాగా అన్నీ కలిసిపోయి ఉండి, మనం ఏదీ గుర్తించలేం.

Genetics ప్రకారం DNA of the baby చూస్తే – code form, potential form లో అవ్యక్తరూపంలో, పిండంలో పిండ రూపంలో ఉన్న womb లో గర్భాశయంలో ఉన్నాయి.

15 సం॥ల తర్వాత – ఆ baby ఎలా ఉంటుంది? దీర్ఘకాలిక వ్యాధులుంటాయా? ఆరోగ్యంగా ఉంటుందా? ఒత్తుగా, నల్లటి జుట్టు ఉంటుందా! బట్టతల, రాగిజుట్టు, పలుచటి జుట్టు, పళ్ళవరుస ఎలా ఉంటుంది? ఎత్తుపళ్ళు, మానసిక వ్యాధులున్నాయా – hyperactive child, normal child – ఉండవలసిన దానికంటే అతితెలివి, తెలివితక్కువతనం – అన్నీ DNA లో already ఉన్నాయి. seed రూపంలో. కాని మనకు తెలియదు.

అందుకే పిల్లల గురించి తల్లిదండ్రులకు anxiety, stress ఉంటుంది. Potential form లో అవ్యక్తంగా ఉన్న పిల్లల గుణములను మనం గుర్తించలేము. Kidney problem, knee problem, BP, diabetic వగైరా. కొన్ని సం॥ల తర్వాతే బయటపడతాయి. మన ఊహకు అందవు. ఆ జబ్బులు కొత్తగా సృష్టించినవి కావు. Already DNA లో, జీన్స్‌లో బీజరూపంలో ఉన్నాయి. ఇప్పుడు ఫ్రెష్‌గా బయటపడుతున్నాయి.

కొత్తగా scientist ల research ప్రకారం కొన్ని జబ్బులు పార్కిన్‌సన్స్, అల్జీమర్స్, డిమెన్షియా, మతిమరుపు – DNA లో ఉండటం గుర్తించారు. కాని మనకు తెలియదు. ఏ బేబికి ఏ ఆరోగ్యసమస్యలు ఉన్నాయి; అవి బయటపడేవరకు. అవి absent అనికాదు, seed form లో మనం గుర్తించలేము.

∴ కారణ శరీరంలో ఉన్న స్థూల, సూక్ష్మశరీరాలను కూడ వ్యక్తం కాకముందు, మనం గుర్తించలేము. అటువంటి గుర్తించలేని స్థితిని నిర్వికల్పక రూపం అంటాము. స్థూలశరీరంలో మార్పులు, స్పష్టంగా కనిపిస్తాయి. Head, hand, leg, trunk – అన్నీ గుర్తించగలం.

సూక్ష్మశరీరంలోని భాగాలు మనకు స్పష్టంగా తెలియవు. నా emotion, intellect, నా మైండ్ నాకు తెలుసు. నా మెమరీ, నా జ్ఞానేంద్రియం; కర్మేంద్రియం తేడాలు నాకు తెలుసు. కాని కారణశరీరంలో ఏ భాగాలూ మనం గుర్తించలేం.

What is the condition? – Undifferentiated condition – ఏ అవయవమూ స్పష్టంగా తెలియని స్థితి – అవ్యక్తస్థితి. సంస్కృతంలో నిర్వికల్పకరూపం అంటారు.

Function, condition చూశాం. ఇప్పుడు nature చూద్దాం.

**What is the nature of కారణశరీరం?**

**సత్ స్వరూప అజ్ఞానం.** కారణశరీరం ఎపుడు వచ్చింది? ఉంది, before creation; after dissolution, కారణశరీరం ఉంటుంది. సృష్టికి ముందు అంటే, స్థూల, సూక్ష్మ శరీరాలు పుట్టకముందు, ప్రళయం తర్వాత కారణశరీరం ఉంటుంది.

Subject, object తేడాలు కూడ కారణ అవస్థలో తెలియవు. ప్రమాత–ప్రమేయం తేడాలు లేవు కాబట్టి, జ్ఞానము గురించి చెప్పలేము. కారణ అవస్థలో జ్ఞానము ఉండదు. Divisions ఉంటేనే జ్ఞానం ఉంటుంది.

తత్త్వబోధ వింటున్నారు. మీకు జ్ఞానము కలుగుతుంది. గురువు చెబుతున్నాడు–శిష్యులు వింటున్నారు. Mind use చేస్తున్నారు. ఇంద్రియాలైన చెవుల్ని ఉపయోగిస్తున్నారు. Subject, mind, sense organs – ఇవన్నీ పనిచేస్తున్నాయి కాబట్టి knowledge ఉందని చెప్పగలం.

Subject, object, mind, sense organs, intellect ఈ division లేకపోతే, జ్ఞానము గురించి ఏమీ చెప్పలేము. The nature of that state; ఆ స్థితి – state of అజ్ఞానం; Total ignorance. The infrastructure for knowledge is absent.

కారణశరీరం అనగా అజ్ఞానం. ఏమి అజ్ఞానం? ఆత్మ అజ్ఞానం. సత్‌స్వరూప అజ్ఞానం. స్వస్వరూప అజ్ఞానం. The ignorance of the real nature of everything. ఎందుకంటే, అన్నీ dissolve అయిపోయాయి – ఘనీభవించిన స్థితిలో వున్నాయి. It is of the nature of total blankness, ignorance. **This is the Nature of కారణ శరీరం.**

Recent cosmology research చూస్తే, What was the condition before Big Bang? What caused the Big Bang?

Scientists – వారికి అర్థంకాలేదు. Singularity ని state of no information అన్నారు. వారు singularity అంటారు. మనం కారణశరీరం అంటాం. వారు state of no information అంటారు. మనం అజ్ఞానస్థితి అంటాం. Scientistsకు తెలియదు, future లో కూడ తెలుసుకోలేరని తేల్చేశారు.

కారణశరీరం ఒక అజ్ఞానస్థితి. ఇప్పటివరకు మనం ఏమి చూశాం? Function; condition & Nature.

**What is the cause of కారణ శరీరం?**

ఆ ప్రశ్న తప్పు అంటున్నారు తత్త్వబోధ ఆచార్యులు. ఎందుకంటే, నిర్వచనం ప్రకారం కారణ శరీరం (root cause of everything) అన్నింటికీ మూలకారణం. అన్నీ కారణశరీరం నుండే వచ్చాయి; ఉద్భవించాయి. కాని కారణశరీరానికి పుట్టుక లేదు – అనాది. అనాది అనగా beginningless cause. అనాది కారణం శరీరం.

Why is it beginningless; because it is not a product. Why is it not a product? Because it is the cause of everything. అనాది కారణశరీరానికి ఒక technical word ఉంది. పరభాషాపదం – 'మూలఅవిద్య'. మూలావిద్య. అవిద్య ఒక technical word.

కారణ శరీరమునకు మరోపేరు అవిద్య లేక మూలావిద్య. Since it is root cause – it is called మూల అవిద్య. ఇంకా కొన్ని పేర్లు ఉన్నాయి. మూలావిద్య, మాయ, ప్రకృతి, అవ్యక్తం, శక్తిః

'అనాది అవిద్యారూపం' అని రచయిత పిలిచాడు.

It has no cause. It is causeless, cause of the శరీరములు, or the universe. ఈ విషయాలన్నీ చాలా తేలికగా భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్మ చెప్పాడు 13వ అధ్యాయంలో.

ప్రకృతిం పురుషం చైవ.

'అనిర్వాచ్య' అనగా మిథ్య; మిథ్యకు మరొక technical word. What is మిథ్య. ఆత్మా సత్యం – అనాత్మ మిథ్య.

సత్యం అనగా స్వంత సత్తా ఉన్నది. మిథ్య అనగా స్వతంత్రసత్తా లేనిది. Clay కి independent existence ఉన్నది. Pot destroy అయినా కూడా clay ఉంటుంది. Remove the clay, pot can't exist. అనాత్మ మిథ్య అని చూశాము.

అనిర్వాచ్యాం – అనే కొత్త మాటను రచయిత చెప్పారు. అనిర్వాచ్యాం అనగా మిథ్య. మిథ్య అనగా all the 11 items are అనాత్మ. అవి అన్నీ మిథ్య. శరీరత్రయం, కోశపంచకం & అవస్థాత్రయం.

అనిర్వాచ్య అనే పదం 11 అనాత్మలకు వాడాలి.

**కారణశరీరం ఎప్పుడు ఉంటుంది?**

Only before creation or after dissolution. Being the seed సృష్టికి ముందు, లయ తర్వాత. కాబట్టి కారణశరీరాన్ని చూడటం కాని, experience చేయటం కాని ఉండదు. చూడాలంటే సృష్టికి ముందుకు వెళ్ళాలి. లేదా ప్రళయం తర్వాతకి వెళ్ళాలి.

శాస్త్రం చెబుతుంది – నీవు కారణశరీరాన్ని తెలుసుకోవాలంటే, ఒక model కావాలి. ఒక బిల్డింగ్ కట్టేముందు – మినీయేచర్ లేక మోడల్ తయారుచేసి చూస్తారు. Bed room, bathroom, etc. ఆ మోడల్ ఏమిటి?

నిద్రలో నీకు కారణశరీరం ద్యోతకమవుతుంది. Sleep is a miniature model of శరీరం. సుషుప్తిలో నీకు అనుభవాలుండవు. Physical body experience ఉండదు. సూక్ష్మశరీరం కూడ dissolve అయినట్లు అనిపిస్తుంది. ఎందుకంటే ఆ టైమ్‌లో ఏమీ పనిచేయవు. Eyes function చేయవు. Ears & జ్ఞానేంద్రియాణి, కర్మేంద్రియాణి, భావోద్వేగాలు – అన్నీ నిజంగా dissolve అవ్వవు. Dissolve అయినట్లు అనిపిస్తాయి.

As good as dissolved. Ego, అహంకారం, your knowledge - as good as dissolved. You can never say - I am asleep during sleep. I am asleep అంటే కాదని అర్థం. బుద్ధి is dissolved. This individual sleep is miniature version of కారణశరీరం అని శాస్త్రం అంటుంది "లయః". Sleep is called లయః.

Miniature version of ప్రళయః is లయః, Remove ప్ర – then లయః.

At that time world is not there, body is not there. సూక్ష్మశరీరం not there, subject, object, duality not there; even all the knowledge dissolved – only సత్‌స్వరూప అజ్ఞానం ఉంటుంది.

నిర్వికల్పకరూపం – నిద్రలో నీవు ఏదీ సరిగా గుర్తించలేవు. ఒకతను untouchability పాటిస్తాడు. అతను రైలులో ప్రయాణిస్తున్నాడు. Don't touch me - O.K. ప్రయాణంలో అతను, తోటి ప్రయాణీకుని ఒడిలో నిద్రపోయాడు. No untouchability rule. మెలకువ వచ్చిన తర్వాత don't touch me అన్నాడు. All the division are only in జాగ్రదావస్థ. సుషుప్తిలో ఇవేమీ ఉండవు. Sleep is given as an example, for recognising కారణ శరీరం.

కాని నిజమైన కారణశరీరం – ప్రళయ అవస్థలోనే లభిస్తుంది. These are the 3 శరీరాలు. అవి – స్థూలశరీరం, సూక్ష్మ శరీరం, కారణశరీరాలు.

# తత్త్వబోధ – లెక్చరు 11

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽభిధీయతే॥**

**తాత్పర్యం** – జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

రచయిత తత్త్వబోధ నిర్వచనము చెప్పారు. ఆత్మ–అనాత్మ వివేకజ్ఞానం. ఆత్మా సత్యం – అనాత్మ మిథ్య.

ఆత్మ మాత్రమే సత్యం; స్వతంత్ర సత్తా గలది. అనాత్మ మిథ్య; స్వతంత్ర సత్తా లేనిది.

ఇంతవరకు చెప్పి, అనాత్మను అధ్యయనం చేశాము. అనాత్మ స్పష్టంగా తెలిస్తే, ఆత్మ కూడా తెలుస్తుంది. అనాత్మను 11 భాగాలుగా విభజించాం. శరీరత్రయం, కోశపంచకం & అవస్థాత్రయం. 3 + 5 + 3 = 11 అంశాలు. శరీరత్రయం చూశాము.

the physical body – స్థూలశరీరం gross/easy to understand
the subtle body – సూక్ష్మశరీరం subtle/difficult to understand
the causal body – కారణశరీరం subtlest/very very difficult to understand

చాలామందికి కారణ శరీరం ఒక పట్టాన అర్థంకాదు. 100% above head వెళ్ళిపోతుంది. ఖంగారు పడవద్దు. మెల్లగా అర్థమవుతుంది.

కారణ శరీరం – ఒక విత్తనం. అవ్యక్తరూపంలో ఉన్న స్థూల, సూక్ష్మ శరీరాలు అని అర్థం; సృష్టికి ముందు. సుషుప్తి అవస్థలో జాగ్రద్ అవస్థ, స్వప్న అవస్థ అవ్యక్తంలోకి వెళ్ళిపోతాయి. ఆ స్థితినే కారణశరీరం లేక కారణ అవస్థ అంటారు. Dormant state, ఏమీ అనుభవాలు ఉండవు.

స్థూలశరీరమునకు ఆయుష్షు తక్కువగా ఉంటుంది - 100 - 120 సం॥లు.

సూక్ష్మశరీరమునకు ఆయుష్షు ఎక్కువగా ఉంటుంది. ఎన్నో జన్మలనుండి మన మైండ్ క్రిందటి జన్మలో కూడ ఉంది. కాని మనకు గుర్తుండదు. క్రిందటి తత్త్వబోధ క్లాసులో ఏమి చెప్పారో మనకు గుర్తుండదు. ఇంకా జన్మజన్మల విషయాలు ఎలా గుర్తుంటాయి? సూక్ష్మశరీరం ప్రళయంవరకూ ఉంటుంది. One సృష్టి duration; దాని లైఫ్ ఒక సృష్టి. స్థూలశరీరం ఒక birth duration.

కారణశరీరం విషయానికి వస్తే - ప్రళయంలో కూడ, ప్రళయం తర్వాత కూడ, కంటిన్యూ అవుతుంది. బీజరూపంలో, విత్తనరూపంలో అవ్యక్తరూపంలో ఉండి, కొత్త సృష్టి సమయంలో బయటకు వస్తాయి.

రైతు కూడ పంట పండిన తర్వాత కొన్ని విత్తనాలను తరువాత పంటకోసం దాచిపెడతాడు. భగవాన్ కూడ ఒక రైతులాగా - కారణశరీరాలను దాచిపెట్టి, తరువాత సృష్టి చేస్తాడు. ఇలా సృష్టి తర్వాత సృష్టి - ఇలా ఎన్నో సృష్టిలు జరుగుతాయి.

**కారణశరీరం ఒకే ఒక్క condition తోనే నాశనమవుతుంది.** Gross body goes at the time of death. స్థూలశరీరం మరణంతో పోతుంది. సూక్ష్మశరీరం ప్రళయంలో పోతుంది. కారణశరీరం మనిషి lifetime లో ఒక్కసారే పోతుంది. **At the time of liberation or మోక్షం.**

నీకు మోక్షం ఎన్నిసార్లు వస్తుంది? ఒకే ఒక్కసారి. పరాంతకాలం అంటారు శాస్త్రంలో. స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు మూడూ dissolve అవుతాయి. కారణ శరీరానికి longest life ఉంటుంది. ఆత్మ ఎప్పుడు లయమవుతుంది? ఆత్మకు ఎంత లైఫ్ ఉంది? స్థూలశరీరం ఆయుష్షు తెలుసు, సూక్ష్మ శరీరం ఆయుష్షు, కారణశరీరం ఆయుష్షు తెలుసు. మరి ఆత్మకు ఎంత లైఫ్ ఉంది? ఎప్పుడు లయం అవుతుంది?

**ఆత్మకు చావులేదు.** Invisible, immortal, inner essence of each individual is ఆత్మ. Immortal అంటే నిత్యం; No death, No life. చావు లేనిది. చావుపుట్టుకలు లేని నిత్యమైనది ఆత్మ.

**Next topic మన list లో కోశపంచకం ఉంది. కాని రచయితే కొంచెం మార్పుచేసి, అవస్థాత్రయం చెప్పారు.**

**అవస్థాత్రయం కిమ్? జాగ్రత్, స్వప్న, సుషుప్తి అవస్థా.**

శిష్యుడు అడుగుతాడు - నాకు శరీరత్రయం అర్థమైంది. అవస్థాత్రయం చెప్పండని. **What is the 3 fold state of experience?**

శిష్యః ఉవాచ, అవస్థాత్రయం కిమ్? - జాగ్రత్, స్వప్న, సుషుప్తి, అవస్థా.

| | | |
|---|---|---|
| జాగ్రత్ | - the waking state of experience | - జాగ్రత్ అవస్థ |
| స్వప్న | - the dream state of experience | - స్వప్న అవస్థ |
| సుషుప్తి | - the sleep state of experience (dreamless, sleepless experience) | - సుషుప్తి అవస్థ |

**శాస్త్రంలో అన్నింటికి నిర్వచనములున్నాయి. మొదట జాగ్రద్ అవస్థ చూద్దాం.**

**జాగ్రత్ అవస్థా కా? శ్రోత్రాది జ్ఞానేంద్రియైః శబ్దాది విషయైశ్చ జ్ఞాయతే ఇతి।**
**యా సా జాగ్రదవస్థా స్థూల శరీరాభిమాని ఆత్మా విశ్వ ఇత్యుచ్యతే॥**

జవాబు: శ్రోత్రాది జ్ఞాన ఇంద్రియైః the 5 sense organs of knowledge - చెవి, చర్మం, కన్ను, నాలుక, ముక్కు ఇంద్రియం. తగిన ఇంద్రియ విషయాలుంటేనే, ఇంద్రియాలు సుఖించగలవు.

శబ్దాది విషయైశ్చ అంటే - ఇంద్రియములకు తగిన విషయములు connect అయితేనే, అవి సుఖించగలవు. **విషయః అంటే - sense objects. అవి కూడ అయిదు విషయములు. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ.**

శబ్ద విషయం చెవికి; స్పర్శ - చర్మానికి; రూప - కంటికి; రస - నాలుకకి; గంధ - ముక్కుకి.

సృష్టి ఎంత విచిత్రం! God is great. ఇంద్రియములు ఐదు; ఇంద్రియ విషయములు ఐదు; ఇంద్రియ సముదాయము, ఇంద్రియ విషయ సముదాయము పరస్పరం కలుసుకుని సుఖాన్ని పొందుతాయి.

సుషుప్తి అవస్థలో - జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములు పనిచేయవు. Withdrawn or resolved; ఉపసంహరించుకుంటాయి. జగత్తులో మార్పు లేదు. బయట ప్రపంచం ఉంది. ఇంద్రియవిషయాలు అలాగే ఉన్నాయి. కాని ఇంద్రియాల ఉపసంహారమువలన ఏమీ అనుభవాలు ఉండవు.

నువ్వు ఒక సంగీత కచేరీకి వెళ్ళి నిద్రపోయావు అనుకుందాం. Music programme మంచిగా, రసవత్తరంగా జరుగుతూనే ఉంది నిరంతరాయంగా. కాని నీ చెవులు, మనసు మూసుకుపోయాయి. నీవు సుషుప్తిలోకి వెళ్ళిపోయావు కాబట్టి, సంగీతాన్ని నీవు ఆస్వాదించలేవు.

శ్రోత్రాది జ్ఞానేంద్రియైః. బయట ఉన్న ఇంద్రియవిషయములు. స్వప్నావస్థలో ఇంద్రియములు, ఇంద్రియవిషయములు లోపలే ఉంటాయి. ఇది జాగ్రదావస్థా. External to our physical body. Pleasurable or painful experiences – ఇంద్రియవిషయముల పరస్పర కలయిక లేకపోతే సుఖం లేదు, దుఃఖం లేదు, భావోద్వేగాలు లేవు.

కాబట్టి పరస్పర కలయిక మరియు పరస్పర కలయిక ఫలితంగా కలిగిన చర్యలు – ఇవన్నీ జాగ్రదావస్థలో జరుగుతాయి.

శబ్దాది విషయైశ్చ – జ్ఞాయతే ఇతి – జాగ్రదావస్థ.

అయితే, ఇంద్రియములు – ఇంద్రియ విషయములు పరస్పరం కలవాలంటే, నా అనుమతి కావాలి. నా అనుమతి లేకుండా, ఇంద్రియములు ఇంద్రియ విషయాలవైపుకి ఆకర్షించబడవు. చెవులవలన ఏదైనా వినికిడి జరగాలంటే, చెవుల వెనుక నా అనుమతి ఉండాలి. అంటే music programme కి వెళ్ళాలి. నీవు ఏదైనా శ్రద్ధగా వినాలంటే – ప్రయత్న పూర్వకంగా ఏకాగ్రత పాటిస్తావు.

ఒకవేళ నీవు నీ చెవుల వెనుక లేవు అనుకుందాం. ఈ తత్త్వబోధ క్లాసులోనే మనసు ఎటో వెళ్ళిపోయింది. నేను ఇంటికి తాళం వేశానా, లేదా? గ్యాస్ స్టవ్ బంద్ చేశానా, లేదా? కారు డ్రైవర్ కారులోనే కూర్చుని ఎ.సి. వేసుకుంటున్నాడా! ఇలా మనసు పరిపరి విధాల ఆలోచిస్తున్నది అనుకుందాం. You are here, but you don't hear. నీవు తత్త్వబోధ క్లాసులోనే వున్నావు కాని నీ చెవులు పనిచేయవు. నీవు ఏమీ వినలేవు.

చెవికి వినే శక్తి – ఇంద్రియశక్తి – సూక్ష్మశరీరంలో ఉంది. గోళకం – స్థూలశరీరంలో ఉంది. ఇంద్రియం – గోళకంలో వుంది. ఇంద్రియ అభిమానం, గోళకం అభిమానం రెండూ కలవాలి. అందుకే సంగీతంలో శ్రుతి ఉంటుంది. పాట పాడేవారు ముందర తమ గోళకంతో శ్రుతి వింటూనే జాగ్రత్తగా పాట పాడతారు.

అభిమానం అంటే identification. గోళకం స్థూలశరీరంలో ఒక భాగం. గోళక అభిమానం అంటే శరీర అభిమానం. శరీర అభిమానం లేకుండా, ఇంద్రియ గోళక అభిమానం కుదరదు. గోళక అభిమానంతో ఇంద్రియ అభిమానం వస్తుంది. ఇలా జరగకపోతే బయట ప్రపంచంతో వ్యవహారం నడపటం సాధ్యంకాదు.

అందుకే – స్వప్నంలోకాని, సుషుప్తిలో కాని, నీ శరీరం ఉంది. చెవులున్నాయి. Open గా ఉన్నాయి. కాని నీవు ఏమీ వినలేవు. ఎందుకు?

ఎందుకంటే, నాకు శరీర అభిమానం లేదు. నిద్రలోనూ, స్వప్నంలోనూ. దోమలు స్వైరవిహారం చేస్తున్నా నా శరీరం చుట్టూ, నేను లెక్కచేయను. జీవన్ముక్త స్థితిలో ఉన్నట్లుగా నా ప్రతిచర్య (నిజం జీవన్ముక్త స్థితి కాదు) ఉండదు. ముక్కురంధ్రాలు open గా ఉన్నాయి. కాని వాసన తెలియదు.

కొంతమంది కళ్ళు తెరుచుకుని నిద్రపోతారు. సోమ్నాంబిలిజమ్ అనే వ్యాధి ఉన్నవారు – నిద్రలోనే కారు నడుపుకుని ఎటో వెళ్ళిపోతారు. ఎటో నడిచి వెళ్ళిపోతారు. వారికి బాహ్యస్పృహ ఉండదు. మరుసటిరోజు వారిని అడిగితే, నాకు ఏమీ తెలియదు – నిద్రలో నడిచినట్లు, కారు నడిపినట్లు అంటారు వారు.

దేహ అభిమానం లేదు కాబట్టి అలా జరిగింది. జాగ్రదావస్థకు – స్థూలశరీర అభిమానం కావాలి అంటుంది శాస్త్రం. నేను జాగ్రదావస్థలో స్థూలశరీర అభిమానంతో ఉంటే, **నన్ను విశ్వః అంటారు**. The waker.

నేను స్థూల శరీరంతో జాగ్రత్ అవస్థలో, ప్రపంచంతో వ్యవహారం నడిపితే నన్ను విశ్వః అంటారు. జాగ్రత్ పురుషుడు అంటారు. నేను సూక్ష్మశరీరంతో స్వప్న అవస్థలో, స్వప్నప్రపంచంతో వ్యవహారం నడిపితే నన్ను తైజస అంటారు. స్వప్నపురుషుడు అంటారు.

(బయట ప్రపంచంతో నాకు సంబంధం లేదు) స్థూలశరీరం మరియు స్థూలప్రపంచం మాయమైపోతాయి. నేను స్వప్నంలోనే మునిగిపోతాను. జగత్ మాయమవదు. నేను స్వప్నంలో వున్నంతసేపూ జగత్‌తో వ్యవహారాలు ఉండవని అర్థం.

**స్వప్నావస్థా కేలిచేత్, జాగ్రద్ అవస్థాయాం యత్‌దృష్టం యత్ శ్రుతం, తత్ జనితవాసనయా నిద్రాసమయే, యః ప్రపంచ ప్రతీయతే; సా స్వప్నావస్థా సూక్ష్మ శరీరాభిమాని ఆత్మా. తైజస ఇతి ఉచ్యతే.**

**శిష్యః ఉవాచ. స్వప్నావస్థాకా! ఇతిచేత్. ప్రశ్న అడిగాడు.**

**రచయిత – మొదట స్వప్న అవస్థను explain చేస్తాడు.** జాగ్రత్ అవస్థలో బయటి ప్రపంచంతో వ్యవహారం నడపటమే కాకుండా మరొక పని చేస్తాం. అది ఏమిటి?

మనసు ఆ బాహ్యప్రపంచ అనుభవాలను రికార్డ్ చేస్తుంది. వ్యవహారం, రికార్డింగ్ ఒకేసారి జరుగుతాయి. Audio tape recorder లాగ మనసు పనిచేస్తుంది. Video recorder అయితే సౌండ్‌ను, రూపాలను రెండింటినీ రికార్డ్ చేస్తుంది.

రచయిత ఏమంటాడు – మనసు ఆడియో, వీడియో రికార్డ్ చేయటమే కాదు. అయిదు విషయాలను రికార్డ్ చేస్తుంది. ఆ అయిదు ఏమిటి? శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ – ఈ అయిదు ఒకేసారి రికార్డ్ చేస్తుంది. అంత శక్తి ఉంది మనసుకి. ఇంతేకాదు, ఎమోషన్స్‌ని కూడ అంటే భావోద్వేగాలను కూడ రికార్డ్ చేస్తుంది.

Anger, happiness, jealousy, anxiety, worry, జాగ్రదావస్థలో ఏమి అనుభవిస్తే అది మొత్తం రికార్డ్ చేస్తుంది. మామూలు టేప్‌రికార్డర్ సరిగా పనిచేస్తుందో లేదో తెలియదు కానీ, భగవంతుడిచ్చిన మనస్సు అనే టేప్‌రికార్డర్ ఎప్పుడూ జాగ్రదావస్థలో జాగ్రత్తగా, ఏకాగ్రతగా పనిచేస్తూనే ఉంటుంది. అది కొన్ని గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, దశకాలు, శతకాలు, even కొన్ని జన్మలు రికార్డ్ చేస్తుంది.

మనస్సు అలసిపోదు. ఆ రికార్డ్ చేసిన మానసిక అనుభవాన్ని 'వాసన' అంటారు. వాసనకు మరొకమాట 'సంస్కార', మనం ఎన్నో వాసనలతో, సంస్కారాలతో జన్మించాము. ఆ వాసనలు ఇప్పటివి కావు. గత జన్మజన్మల సంస్కారాలతో జన్మించాం. అందుకే mathematical genius, musical genius, memory genius, spiritual genius – ఇలా ఎంతోమంది స్పెషల్ మనుష్యులు మనకు నిజజీవితంలో తారసపడతారు.

రామానుజం – maths genius ఆ కోవకు చెందినవాడే. క్రిందటి జన్మలలో ఉన్న బ్యాంక్ బ్యాలన్స్ ఈ సంస్కారాలు అని చెప్పవచ్చు. ఉపనిషత్తు ఏమి చెబుతుందంటే, స్థూలశరీరం మరణిస్తుంది కాని, మనసులోని వాసనలు మరణించవు. మనసు ప్రయాణం చేసి వేరొక స్థూలశరీరాన్ని స్వీకరిస్తుంది. కాబట్టి మనస్సు జాగ్రదావస్థలో ఒక వీడియో రికార్డర్‌గా పనిచేస్తుంది.

తర్వాత ఏమి జరుగుతుంది? జాగ్రత్ అవస్థనుండి బాగా అలసిపోయి, నిద్రిస్తావు. మనస్సు ఏంచేస్తుంది? వ్యవహారం లేదు కాబట్టి, రికార్డింగ్ లేదు. క్రికెట్‌మ్యాచ్‌లో action replay లాగా స్వప్నంలో, తను జాగ్రత్ అవస్థలో రికార్డ్ చేసిన విషయాలన్నీ బయటకు తీస్తుంది మనస్సు. వాసనల మనస్సే – స్వప్నప్రపంచం.

జాగ్రత్ అవస్థాయాం యత్ శ్రుతం అంటారు ఆచార్యులు. జాగ్రత్ అవస్థలో విన్న విషయాలన్నీ, చూసినవి, టచ్ చేసినవి, రుచి చూసినవి, శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ – అన్ని విషయాలూ (తత్ జనితవాసనయా) తత్‌జనితం – అంటే అనుభవజనితం. తత్ అంటే అనుభవం అని అర్థం. జాగ్రదావస్థలో వాసనలు బయటకు రావు. only recording మాత్రమే. display జరగదు. రెండూ ఒక్కసారే జరగవు. నిద్రలో మాత్రమే రికార్డ్ చేసిన విషయాలు బయటకు వస్తాయి.

యఃప్రపంచః ప్రతీయతే. Inner world, private world, mentally projected world; పక్కా స్వంతం నీ కల. నీ స్వప్న విషయాలు నీకే అనుభవంలోకి వస్తాయి. మరొకరికి నీ స్వప్నంతో సంబంధంలో లేదు. వేంకటేశ్వరస్వామి దర్శనం జరిగింది నీకు స్వప్నంలో. అంటే, నీవు నీ పక్కనే నిద్రిస్తున్న నీ భార్యకు కూడ, వేంకటేశ్వరుని చూపించలేవు. ఎందుకంటే, అది –

| | |
|---|---|
| ఆంతర ప్రపంచం | – Inner world. It is subjective. |
| జాగ్రత్ అవస్థ | – Objective world. External world. |
| స్వప్న అవస్థ | – Subjective, Internal world. |

స్వప్నంలో కూడ పిల్లలుంటారు. పిల్లలు నీ మాట వినరు. నీవు పిల్లలమీద అరుస్తావు. వారు నిన్ను అవమానిస్తారు. ఆస్తి పంచమంటారు. భావోద్వేగాలుంటాయి. యః ప్రపంచః ప్రపంచః అంటే ప్రపంచం; ప్రతీయతే అంటే అనుభవాలు. ఆ అనుభవాలే స్వప్నము అంటాము.

స్వప్నంలో నీకు కొత్త అనుభవాలు ఉండవు. కొత్త అనుభవాలు జాగ్రదావస్థలోనే ఉంటాయి. స్వప్నంలో జాగ్రత్ అనుభవాల రీప్లే మాత్రమే జరుగుతుంది. **ఒకవేళ కొత్త అనుభవాలు స్వప్నంలో వచ్చాయని నీవు అనుకుంటే** – శాస్త్రం ఏం అంటుందంటే – అవి కొత్తవి కావు; జాగ్రత్ అవస్థలోని అనుభవాలు కలగాపులగం మిశ్రమ అనుభవాలు అంటుంది.

ఒకరి తల, మరొకరి కాళ్ళు పెట్టి ఒక వింతమనిషిని నీ మనస్సు కొత్తగా project చేస్తుంది. New arrangement of old memories. మద్రాస్‌లో విషయాలు, హైదరాబాద్‌లో విషయాలు, అమెరికా విషయాలు – అన్నీ కలిపేసి, కొత్త అనుభవాలను మనసు ఫ్రెష్‌గా తయారుచేస్తుంది. కొత్త ముఖాలు కనిపిస్తాయి.

నేను ఇంతకుముందు చూడలేదు అంటే, శాస్త్రం ఏమి చెబుతుందంటే, నీవు మర్చిపోయావు అంటుంది. నాకు అస్సలు ఆ అనుభవాలు బొత్తిగా గుర్తులేవు. మరీ వింతగా ఉన్నాయని అంటే – శాస్త్రం ఏమి అంటుందంటే, నీ పూర్వజన్మలోని వాసనలు ఇప్పుడు నీ స్వప్నంలోకి వచ్చాయి అంటుంది. స్వప్నవిషయాలు పూర్వజన్మలవి కూడ ఉంటాయి.

కల్పనాశక్తి – జాగ్రదావస్థలో రికార్డ్ అయింది. నిన్ను కొంతమంది మందలించారు. వారు నీ అత్తమామలు, తల్లిదండ్రులు. వారిని నీవు తిరిగి మందలించలేవు. వారి ముక్కు పగలగొట్టాలని ఉంటుంది నీకు. కాని నీవు ఆ పని చేయలేవు. ఆ సంఘటనలన్నీ నీకు స్వప్నంలో వస్తాయి. నీ కల్పనలు స్వప్నంలో నిజమవుతాయి. భవిష్యత్తులో జరిగే సంఘటనలు స్వప్నంలో తెలుస్తాయి అంటారు కొందరు. అది నిజంగా స్వప్నం కాదు.

అది ESP. Extra Sensory Perception. స్వప్నంలో భవిష్యత్తు తెలియదు. స్వప్నం అంటే Re-play అని అర్థం. Re-play of the waking. ముఖ్యమైన విషయం ఏమిటంటే, నీవు స్వప్నంలో ఉన్నంతసేపూ – నీవు స్వప్నంలో ఉన్నట్లు నీకు తెలియదు. స్వప్నం నిజానికి జాగ్రదావస్థ అనిపిస్తుంది. కల కంటున్నంతసేపూ స్వప్నం అని మన నిద్ర లేచిన తర్వాత మాత్రమే తెలుస్తుంది.

**అందుకే వేదాంత చెబుతుంది – జాగ్రత్ అవస్థ కూడ మరొక స్వప్నం అంటుంది. స్వప్న–2 అంటుంది.** జాగ్రత్ అవస్థను స్వప్నం అంటే మనం నమ్మలేము. Dream is not dream in dream. స్వప్నంలో కూడ మనషులుంటారు. స్పష్టమైన అనుభవాలుంటాయి. వస్తువులు, ప్రతీకార చర్యలు ఉంటాయి. సుఖదుఃఖాలుంటాయి. సూర్యోదయం, సూర్యాస్తమయం – అన్నీ జాగ్రత్ అవస్థలో వలెనే ఉంటాయి. అది స్వప్నావస్థ. అది వాసనల ప్రపంచం.

నిద్రలోనే వాసనలు బయటకు వస్తాయి. జాగ్రద్ అవస్థ నుండి **స్వప్నానికి వాసన అభిమాన ఉండాలి.** వాసనలు మైండ్‌కి సంబంధించినవి. మనస్సు – సూక్ష్మశరీరానికి సంబంధించినది. నేను సూక్ష్మ శరీర అభిమాని నయితేనే నాకు స్వప్నం వస్తుంది. స్వప్నంలో నేను సూక్ష్మశరీర అభిమానిని.

జాగ్రదావస్థలో నేను స్థూలశరీర అభిమానిని. స్వప్నంలో సూక్ష్మశరీర అభిమానిని. నేను, చైతన్యస్వరూపాన్ని. సూక్ష్మశరీరం అనుకుని సూక్ష్మశరీర అభిమానంతో తైజసః అని పిలుస్తారు టెక్నికల్‌గా. ఇంగ్లీషులో డ్రీమర్.

జాగ్రత్ అవస్థలో waker. విశ్వ is waker. తైజస is dreamer. Next state – sleep state.

**అథ – సుషుప్త్య అవస్థా కా; అహం కిమపి న జానామి; సుఖేనమయా నిద్రానుభూయత ఇతి సుషుప్తి అవస్థా; కారణ శరీరాభిమాని ఆత్మా ప్రాజ్ఞ ఇతి ఉచ్యతే.**

శిష్యుడు అథ. ఆ తర్వాత; సుషుప్తి అవస్థా కా! What is the sleep state of experience.

**శిష్యః ఉవాచ** – సుషుప్తి అనుభవము గురించి చెప్పుము.

**గురువు** – సుషుప్తి అవస్థలో బాహ్యప్రపంచం, బాహ్యప్రపంచ అనుభవాలు ఉండవు. ఎందుకంటే, జ్ఞానేంద్రియాలు విశ్రాంతి తీసుకుంటున్నాయి గనుక. లోపల స్వప్నప్రపంచం లేక వాసనమయ ప్రపంచం, వాటి అనుభవాలుండవు. ఎందుకంటే – మనస్సు పూర్తిగా విశ్రాంతి తీసుకుంటుంది కాబట్టి.

Two in one instrument లో selector అని ఒక స్విచ్ నొక్కితే రేడియో వస్తుంది. జాగ్రదావస్థ అని అర్థం. Live programmes వస్తాయి. ఆ తర్వాత రికార్డ్ ప్లేయర్ స్విచ్ నొక్కితే, లోపల సి.డి. ఏమి ఉంటే – అది వినిపిస్తుంది. రికార్డ్ క్యాసెట్ ప్లే అవుతుంది. అది స్వప్నావస్థ అని అర్థం. రేడియో స్విచ్ మరియు రికార్డర్ స్విచ్ రెండూ ఆపేస్తే, మరొక స్విచ్ కనబడతుంది. దాని మీద sleep అని రాసి వుంటుంది. అది సుషుప్తి అవస్థ.

సుషుప్తిలో live programme radio లేదు. Recorded programme లేదు. Sleep instrument – సుషుప్తి అవస్థలో ఉందని అర్థం. ఇక్కడ మన విషయంలో కూడ అంతే. సుషుప్తిలో జాగ్రత్ అవస్థ లేదు, స్వప్న అవస్థ లేదు, సుషుప్తి అవస్థ మాత్రమే ఉంది. మొత్తంగా ఏ అనుభవమూ లేదు. Non experiencial form of experience. **ఆ స్థితిని మనం ఎలా అనుభవిస్తున్నాం?**

**"అహం కిమపి న జానామి"** అన్నారు. నాకు ఏ అనుభవాలూ లేవు. బాహ్యప్రపంచ అనుభవాలు లేవు; లోపల ప్రపంచ అనుభవాలు లేవు. Worries లేవు, anxieties లేవు. అవి జాగ్రత్ మరియు స్వప్న అవస్థలకి సంబంధించినవి. **"మయా నిద్రా అనుభూయతే".** భావోద్వేగాలు లేవు; సుఖదుఃఖాలు లేవు. పూర్తి విశ్రాంతితో నిద్రను అనుభవిస్తున్నాను.

**సుఖ అజ్ఞాన అనుభవః.** నేను ఈ అనుభవాన్ని ఏక్టివ్ మైండ్‌తో పొందటం లేదు. వాసనామయమైన మైండ్ కూడ కరిగిపోయింది. జ్ఞాపకాలు అంటే చిత్తం పనిచేయదు. మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం – ఈ నాలుగు అంశాలూ పూర్తిగా ఆగిపోయాయి. ఈ అనుభవం dormant mind లో రిజిస్టర్ అవుతుంది.

స్తబ్ధంగా ఉన్న మైండ్‌లో the resolved mind ని ఏమంటారు. కారణశరీరం అంటారు. **The seed form is కారణశరీరం.**

తత్త్వబోధ జ్ఞానం కూడ తాత్కాలికంగా మరుగునపడి పోతుంది. I am experiencing sleep అని ఆ టైమ్‌లో నీవు చెప్పలేవు. నాకు నిద్ర అనుభవం కలుగుతుందని చెప్పటానికి నీవు మేలుకోవాలి. మేలుకొని – నేను హాయిగా నిద్రపోయాను అని past tense లో చెబుతావు.

నిద్ర అనుభూయత ఇతి సుషుప్తి అవస్థా. Dreamless sleep.

నాకు స్థూలశరీర అభిమానం లేదు. సూక్ష్మశరీర అభిమానం లేదు. కారణశరీరం మాత్రమే ఉంది. బీజస్థితి, విత్తనం. అన్ని అనుభవాలు ఘనీభవించిన స్థితి.

∴ నేను కారణ శరీర అభిమాని. ప్రాజ్ఞః అంటారు technical గా.

| | | | |
|---|---|---|---|
| స్థూలశరీర అభిమాని | – waker | – విశ్వ | – జాగ్రత్ అవస్థ |
| సూక్ష్మశరీర అభిమాని | – dreamer | – తైజస | – స్వప్న అవస్థ |
| కారణశరీర అభిమాని | – sleeper | – ప్రాజ్ఞ | – సుషుప్తి అవస్థ. |

# తత్త్వబోధ - లెక్చరు 12 - కోశపంచకం

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽభిధీయతే॥**

**తాత్పర్యం** – జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

రచయిత తత్త్వబోధ నిర్వచనము చెప్పారు. ఆత్మ–అనాత్మ వివేకజ్ఞానం.

**ఆత్మకు, అనాత్మకు మధ్య తేడా ఏమిటి?**

ఆత్మకు నిర్వచనం చెప్పారు. ఆత్మ సత్యం; అనాత్మ మిథ్య.

సత్యం అనగా స్వతంత్రంగా ఉనికి గలది. స్వంత సత్తా గలది. మిథ్య అనగా స్వంత సత్తా లేనిది. మిథ్యకు మరొక మాట చెప్పారు – అనిర్వచనీయం. అనాత్మ అనిర్వచనీయం లేక మిథ్య.

అనాత్మను 11 భాగాలుగా విభజించాడు. శరీరత్రయం, పంచకోశం మరియు అవస్థాత్రయం – 3+5+3=11 విషయాలు. ఈ 11 విషయములలో 6 విషయములు రచయిత వివరించారు.

శరీరత్రయం & అవస్థాత్రయం మనం చూశాము. శరీరత్రయం అనగా స్థూలశరీరము, సూక్ష్మశరీరము మరియు కారణశరీరము.

అవస్థాత్రయం చూశాం. జాగ్రత్ అవస్థ, స్వప్న అవస్థ, సుషుప్తి అవస్థ. Waking state; Dream state; Deep sleep state. Deep అనగా నేలక్రింద ఒక బొరియలో నిద్రపోతున్నావు అని అర్థం కాదు. Deep అంటే Dreamless state – స్వప్నరహిత నిద్ర స్థితి అని అర్థం.

మూడు శరీరాలు, మూడు అవస్థలు మనం చూశాము.

| | | |
|---|---|---|
| జాగ్రత్ అవస్థను స్థూలశరీరంతో అనుభవిస్తాం | – విశ్వ | – Waker |
| స్వప్న అవస్థను సూక్ష్మశరీరంతో అనుభవిస్తాం | – తైజస | – Dreamer |
| సుషుప్తి అవస్థను కారణశరీరంతో అనుభవిస్తాం | – ప్రాజ్ఞ | – Sleeper |

నేను విశ్వ, నేను తైజస, నేను ప్రాజ్ఞ. నేను సర్వవ్యాపకమైన చైతన్యాన్ని. భిన్న పరిస్థితులలో – నేను భిన్నంగా ఉంటాను. విశ్వ, తైజస, ప్రాజ్ఞ.

ఒకే వ్యక్తి – పిల్లల దృష్టిలో తండ్రిగా ఉంటాడు. అదే వ్యక్తి – తన తండ్రి దృష్టిలో కొడుకుగా ఉంటాడు. అదే వ్యక్తి – భార్య దృష్టిలో భర్తగా ఉంటాడు.

తండ్రి, కొడుకు, భర్త – భిన్నమైన పేర్లు, కండిషనల్ పేర్లు. నిజానికి ఆ వ్యక్తి తండ్రి కాదు, కొడుకు కాదు, భర్త కాదు. మరి అతను ఎవరు? అతను ఒక మనిషి.

| | | |
|---|---|---|
| అలాగే నేను విశ్వ అని పిలవబడతాను | – జాగ్రత్ అవస్థలో | – Waker |
| తైజస అని పిలవబడతాను | – స్వప్న అవస్థలో | – Dreamer |
| ప్రాజ్ఞ అని పిలవబడతాను | – సుషుప్తి అవస్థలో | – Sleeper |

నిజానికి నేను విశ్వ, తైజస, ప్రాజ్ఞ ఏదీ కాదు. శుద్ధ చైతన్యాన్ని. ఆరు అనాత్మలు చూశాం ఇంతవరకు. ఇపుడు కోశపంచకం – ఐదు అనాత్మలు చూడబోతున్నాం. The five sheaths, the five encasements, 5 layers of personality.

**ప్రశ్న – పంచకోశా కే; అన్నమయః ప్రాణమయః మనోమయః విజ్ఞానమయః ఆనందమయః చేతి;**

శిష్య ఉవాచ – హే గురో, కే – పంచకోశాః; పంచ అనగా అయిదు. కోశ అనగా కవర్లు, లేయర్లు; A cage. కత్తి ఒర లాంటిది. That cage is called కోశః. కేశః కాదు. కేశః అంటే వెంట్రుకలు. మనం కేశః అనటం లేదు. కోశః అంటున్నాం.

**ప్రశ్న – ఆ పంచకోశములు అనగానేమి?**

గురువు ఆ పంచకోశముల పేర్లు చెబుతున్నాడు.

1) అన్నమయకోశః – Food modified sheath, A cage or personality.
2) ప్రాణమయకోశః – Pranic energy; the energy sheath, invisible. Pranic healers, రేకీ, మాట్లాడేది వీటి గురించే.
3) మనోమయకోశః – Mental sheath or psychological layer of personality, the emotional layer of personality.
4) విజ్ఞానమయకోశః – Intellectual sheath, rational personality.
5) ఆనందమయకోశః – The deepest personality, source of ఆనంద. Source of relaxation, source of rejuvenation, source of revitalisation. చేతి అనేది ఒక conjunction; చ, ఇతి – And అని అర్థం. 6th sheath కాదు.

**ఈ అయిదు కోశాలు పైనుంచి కిందికి వస్తే – ఒకదానికంటే మరొకటి సూక్ష్మాతి సూక్ష్మంగా ఉంటాయి.** అన్నమయకోశం – స్థూలంగా ఉంటుంది. నాకు కనపడుతుంది, అందరికీ కనబడుతుంది. ప్రాణమయ – శక్తికోశం – కనబడదు. నీ శక్తి నీకు కనబడదు, నాకూ కనబడదు. ఒక్కసారి లేచి నిలబడు అంటే నీకు శక్తి ఉందో లేదో తెలుస్తుంది. ప్రాణమయశక్తి ఉంటే వెంటనే సునాయాసంగా లేచినిలబడతావు. బలహీనంగా ఉంటే లేచినిలబడలేవు. అదొక పెద్ద ప్రాజెక్ట్.

అలాగే మనోమయకోశం కూడా ఎవ్వరికీ కనబడదు. అలాగే విజ్ఞానమయకోశ – నీ తెలివితేటలు కూడా కనబడవు. అన్నింటికంటే స్థూలమైనది, స్పష్టంగా కనబడేదీ అన్నమయకోశం.

**అన్నమయః కః? అన్నరసేనైవ భూత్వా; అన్నరసేనైవ వృద్ధిం ప్రాప్య; అన్నరూప పృథివ్యాం; యద్ విలీయతే; తదన్నమయః కోశః; స్థూలశరీరం.**

ఈ అయిదు కోశాలు కొత్త అనాత్మ కాదు. శరీరత్రయానికి, పంచకోశములు అని కొత్తపేరు పెడుతున్నాము. శరీరత్రయమే పంచకోశములుగా, అయిదుగా వేరే కోణంలో విభజించబడినవి.

మన దేశానికి భిన్నకోణాలలో భిన్నభాగాలున్నట్లు Administrative divisions – కొన్ని రాష్ట్రాలున్నాయి. భాషాపరంగా కొన్ని భాగాలుంటాయి. రైల్వే విభాగాలు కొన్ని ఉంటాయి. South central railway. దేశం ఒక్కటే – భిన్నకోణాలలో, భిన్నభాగాలుంటాయి. వాతావరణ శాఖల ప్రకారం కొన్ని భాగాలుంటాయి.

మూడు శరీరాలను అవి పనిచేసే తీరునుబట్టి 5 భాగాలుగా విభజించారు. ఇది ఒక ఫంక్షనల్ క్లాసిఫికేషన్. ఫంక్షనల్ – అవి పనిచేసే పద్ధతినిబట్టి విభజించారు అని అర్థం.

స్థూలశరీరాన్ని, భౌతిక శరీరాన్ని అన్నమయకోశం అన్నారు. స్థూలశరీరానికి ఒక కొత్త పేరు అన్నమయకోశం. అలాగే కారణ శరీరానికి ఒక కొత్త పేరు – ఆనందమయకోశం. కాబట్టి రెండూ ఒకటే. స్థూలశరీరము లేక అన్నమయకోశం.

ఇంట్లో భర్త అంటాము; అదే వ్యక్తిని ఆఫీసులో ఎం.డి. అంటాము. వ్యక్తి ఒక్కడే – భిన్నకోణాలలో వేర్వేరు పేర్లు పెట్టాం.

అలాగే కారణశరీరం, ఆనందమయకోశం రెండూ ఒకటే.

కాని సూక్ష్మశరీరం మాత్రం మూడు భాగాలుగా అంటే మూడు కోశాలుగా విభజించారు. అవి – ప్రాణమయ, మనోమయ మరియు విజ్ఞానమయ – ఈ మూడు భాగాలు. వాటివాటి పనితీరునుబట్టి ఈ మూడు భాగాలుగా చేశారు.

**1) అన్నమయకోశం లేక స్థూలశరీరం.**

స్థూలశరీరాన్ని ఎందుకు అన్నమయకోశం అని పిలుస్తున్నారు? భౌతిక శరీరాన్ని అసలు స్థూలశరీరం అని ఎందుకు అన్నారు? అది స్థూలంగా కంటికి కనిపిస్తుంది కాబట్టి స్థూలశరీరం అన్నారు. నాకు ఇంద్రియగోచరం, అందరికీ ఇంద్రియగోచరం కాబట్టి స్థూలశరీరం అన్నారు. కళ్ళకు కనబడుతుంది స్పష్టంగా.

ఇది ప్రత్యక్షంగా, స్పష్టంగా, నిజంగా, బరువైన శరీరం. అది అన్నం తినటంవల్ల ఏర్పడినది కాబట్టి అది అన్నమయకోశ అన్నారు (అన్నంవలన ఉత్పత్తి చెందినది). అన్నం అంటే ఆహారం అని అర్థం. అన్నమయకోశ ఆహారంవల్లనే ఏర్పడినది. తిన్న అన్నం గర్భాశయంలో పిండంలా ఏర్పడింది.

తల్లిదండ్రులు ఆహారం తీసుకోవటంవల్ల గర్భంలో పిండం వచ్చింది. తండ్రి తీసుకున్న ఆహారం, తండ్రి శరీరంలో ఒక శుక్రముగా మారుతుంది. దానినే 'స్పెర్మ్' అంటారు. తల్లి తీసుకున్న ఆహారం, తల్లి శరీరంలో ఒక అండంలాగా మారుతుంది. దానినే మనం egg లేక Ovum అంటాం.

Sperm తండ్రి శరీరంలో, ovum తల్లి శరీరంలో. Seed తండ్రి శరీరంలో, తల్లి శరీరంలో egg. Sperm, egg రెండూ కలిసి అన్నరసః అంటాము. Sperm, egg ఆహారంవలననే ఏర్పడినాయి. గర్భధారణ సమయంలో sperm & egg కలసి సంయోగం చెంది, అన్నరసం Sperm; అన్నరసం egg; తల్లి గర్భాశయంలో సంయోగంవలన స్థూలశరీరం ఏర్పడుతుంది.

అందుకే రచయిత అంటారు – అన్నరసేనైవ భూత్వా – శుక్రశోణితరూప అన్నరసేనైవ, భూత్వా.

శుక్ర అంటే seed; శోణిత అంటే గుడ్డు. అన్నరస సృష్టికారణం. శరీరసృష్టి కారణం అన్నరసం. స్థూలశరీరం పిండరూపంలో ఏర్పడిన పిదప, Foetus form అయ్యింది. అది ఎలా పెరుగుతుంది? అది ఎలా బతికివుంటుంది? బతకటానికి, పెరగటానికి – 10 నెలలు పెరిగి, ఒక బేబి రూపం రావటానికి అన్నరసమే కారణం.

తల్లి ఆహారం తనకోసం తీసుకోవాలి. కడుపులోని బిడ్డకోసం, ప్రత్యేకమైన ఆహారం తీసుకుంటుంది. తల్లి సరిగ్గా పోషక ఆహారం తీసుకోకపోతే కడుపులోని బిడ్డకు సరైన ఎదుగుదల ఉండదు. దీనినిబట్టి పుట్టబోయే బిడ్డకు తల్లి తీసుకునే అన్నరసమే ఆధారం అని స్పష్టంగా తెలుస్తున్నది. Umbilical cord ద్వారా తల్లి ఆహారం బిడ్డకు చేరుతుంది. నాభిగొట్టం ద్వారా బిడ్డ ఆహారం తీసుకుంటుంది.

అన్నరసేనైవ వృద్ధిం ప్రాప్య. **స్థూలశరీరం అన్నంవలన పెరుగుతుంది.** అన్నరసం సృష్టికారణం మాత్రమే కాదు, స్థితికారణం కూడ. 10 నెలలవరకు శరీరం కడుపులో అంటే గర్భాశయంలో పెరుగుతుంది, తల్లి ఆహారం ద్వారా. 10 నెలల తర్వాత ఒక బిడ్డ జన్మిస్తుంది, గర్భంనుండి బయటకు వస్తుంది. ఎలా పెరుగుతుఇది? ఎవరు అన్నం తినాలి? తల్లి కాదు, జన్మించిన పిదప బిడ్డ స్వయంగా తినాలి.

అన్నం స్థితికారణం. అన్నం అంటే అన్నరసం. అన్నం – carbohydrates, proteins, fats గా మారుతుంది. Salts, minerals, K, ca, ఇది అన్నరసం. రసం అంటే nutrition అని అర్థం. Nutrition అంటే పోషక ఆహారం అని అర్థం.

అప్పుడు ఏం జరుగుతుంది? శరీరం పెరుగుతుంది. పెరిగి, పెరిగి, పెరిగి – ఒక దశవరకు, 20 సం॥ వరకు పెరిగి ఆగి పోతుంది. 20 నుండి 50 సం॥ వరకు పెరగదు. మార్పులు చెందుతుంది. 50 సం॥ వయస్సునుండి పెరగకపోగా, శరీరం తగ్గుతుంది. అంటే శుష్కిస్తుంది. తీసుకునే ఆహారం కూడ మెల్లమెల్లగా తగ్గిపోతుంది. తుదకు శరీరం చనిపోతుంది. అప్పుడు ఏం జరుగుతుంది?

స్థూలశరీరం భూమిలో కలిసిపోతుంది. ఎటువంటి భూమి? అన్నానికి మూలమైన భూమి. తరువాతి సృష్టికి అన్నంగా మారుతుంది. స్థూలశరీరం చనిపోయి, పుట్టబోయేవారికి అన్నంగా మారుతుంది.

మనం చనిపోయి మొక్కలకు ఎరువుగా మారతాము. మొక్కలు పెరిగి దోశ, చపాతి, రోటీగా మారిపోతుంది. నా ఆహారం, నీ ఆహారం అవుతుంది

అన్నరూపపృథివ్యాం – విలీయతే. విలీయతే అనగా the body పృథివిలో కలిసిపోతుంది. ఎటువంటి పృథ్వి? అన్నరూపం. అన్నరూపం అంటే the source of food for the next generation.

**దీనివలన మనకు ఏం అర్థమవుతుంది? అన్నం సృష్టి కారణమే కాదు, స్థితికారణమే కాదు, లయకారణం అనికూడ.**

అన్నం – సృష్టి, స్థితి, లయకారణం. కాబట్టి ఈ శరీరాన్ని అన్నమయకోశ అంటాము. మయం అంటే ప్రొడక్ట్. ప్రొడక్ట్ అనగా తయారైనది అని అర్థం. అన్నంతో తయారైనది.

అన్నం – సృష్టి, స్థితి, లయ కారణం కాబట్టి, అన్నకార్యం కాబట్టి, లేక అన్నవికారం కాబట్టి లేదా అన్నమయః. అందుకని స్థూలశరీరానికి మరొకపేరు – అన్నమయకోశము.

**ఇప్పుడు ప్రాణమయ నిర్వచనం చూద్దాము.**

**ప్రాణమయః కః? ప్రాణాద్యాః పంచవాయవః; వాగాది ఇంద్రియ పంచకమ్;** శక్తికేంద్రము అనగానేమి?

The energy personality; the pranic personality; **Pranic healers** – ఈ ప్రాణమయకోశం గురించి ముఖ్యంగా తెలుసుకోవాలి. ఆరోగ్యసమస్యల్ని సరిచేసుకోవచ్చు, సరిదిద్దుకోవచ్చు. కంటికి కనబడని 'ఆరా' 'కిర్లియన్ ఫోటోగ్రాఫ్' అంటారు.

నీ చేతివేలుని ఒక పారదర్శకమైన గ్లాసుమీద పెడితే (అద్దం కాదు), నీ చేతిమీదగా తేలికపాటి విద్యుత్తును పంపిస్తారు. నీకు హాని కలగించదు. నీవు నీ వేలిని గ్లాసుమీద వత్తిపుంచాలి (ప్రెస్ చేయాలి).

చేతివేలు చుట్టూ రకరకాల రంగులు ఏర్పడతాయి. మనిషి, మనిషికి రంగులు మారతాయి. pranic layers of personality తెలుస్తుంది. నీ pranic health ని సూచిస్తుంది. ఆ రంగులనిబట్టి నీ ఆరోగ్యం వివరాలు చెబుతారు.

**ప్రాణాద్యాః పంచవాయవః.** ప్రానిక్ లేయర్‌లో 5 fold physiological system ఉంటుంది – శారీరక వ్యవస్థ.

1) ప్రాణ, the respiratory system – శ్వాసకోశ వ్యవస్థ
2) అపాన, the excretory system – విసర్జన వ్యవస్థ
3) వ్యాన, the circulatory system – ప్రసరణ వ్యవస్థ
4) సమాన, the digestive system – జీర్ణ వ్యవస్థ
5) ఉదాన, the reversing system – తిప్పికొట్టే వ్యవస్థ.

**శ్వాసకోశ వ్యవస్థ** – శక్తి ఉత్పాదక కేంద్రం. శక్తి జనిస్తుంది. నీవు తీసుకున్న ఆహారం – చపాతి, దోశె, మొదలైనవి శక్తిగా మారుతుంది. నీకు నడవటానికి శక్తి కావాలి. నీకు శక్తి ఎక్కడనుంచి వస్తుంది? నీవు తీసుకున్న ఆహారం నుండి వస్తుంది. కారులో పెట్రోలు లాగా.

శక్తి ఉన్నట్లు బయటకు ఎలా తెలుస్తుంది? కారులో అయితే చక్రాలు ముందుకు కదులుతాయి, దాన్నిబట్టి కారుకు శక్తి ఉన్నట్లు తెలుస్తుంది. మనుష్య శరీరంలో క్రియాశక్తిరూపంలో తెలుస్తుంది. Power of action; పంచకర్మేంద్రియాల రూపంలో తెలుస్తుంది.

ప్రతి కర్మేంద్రియానికి శక్తి కావాలి – పనిచేయటానికి. కాలినడక ఒక ఇంద్రియం. చేతులతో చేసే పని, మాట్లాడటానికి కూడ శక్తి కావాలి. పంచకర్మేంద్రియాలు ప్రాణమయకోశం క్రిందికే వస్తాయి.

ప్రాణాద్యాః పంచవాయవః. అయిదు అంచెల శారీరక వ్యవస్థ. వాగాది ఇంద్రియ పంచకం. కర్మేంద్రియ పంచకం. The five fold sense organs of action; వాక్ అనగా మాట్లాడే ఇంద్రియం. ఆది అనగా etc. Etc అంటే, మిగిలిన నాలుగు కర్మేంద్రియాలు అని అర్థం. వాక్, పాణి, పాద, పాయు, ఉపస్థ.

ఇది మనం ఎక్కడ చూశాము? – తత్త్వబోధలో. తత్త్వబోధలో ఎక్కడ చూశాము? – సూక్ష్మశరీర నిర్వచనంలో చూశాము. సూక్ష్మశరీరానికి 17 భాగాలున్నాయని చెప్పుకున్నాం. ఈ 17లో 10 అంగములు క్రియాశక్తిని సూచిస్తాయి. ఈ 10 అంగములను కలిపి ప్రాణమయకోశః అంటాము.

**అన్నమయకోశము – the anatomical part of the body; ప్రాణమయకోశ – the physiological aspect.** Anatomy అనగా శరీరనిర్మాణశాస్త్రం. Physiology అనగా శరీర ధర్మశాస్త్రము. Anatomy అన్నమయ, physiology ప్రాణమయ. ఒక శవంలో ఏం ఉంటుంది? ఏం ఉండదు?

శవంలో అన్నమయ ఉంటుంది; ప్రాణమయ ఉండదు. అనగా సూక్ష్మశరీరం వెళ్ళిపోతుంది. అన్నమయం అలాగే ఉంటుంది; స్థూలశరీరం అలాగే ఉంటుంది. **ప్రాణం పోయింది అంటాము.** పిల్లలు ఎక్కువ అల్లరి చేస్తుంటే, నా ప్రాణం తీయకురా అంటాం.

3. **మనోమయకోశః** కః? మనశ్చ; జ్ఞానేంద్రియ పంచకం మిలిత్వా యోభవతి; స-మనోమయః కోశః.

**శిష్య ఉవాచ** – మనోమయ కోశము అనగానేమి అని అడుగుతున్నాడు? భావోద్వేగకోశం (the emotional sheath), మానసికకోశం (the psychological sheath).

రచయిత – భావోద్వేగకోశంలో ముఖ్యంగా 'మైండ్' ఉంటుంది. మైండ్ ఒక సీడ్ భావోద్వేగాలకు. మనోమయంలో ఇచ్ఛాశక్తి వుంటుంది. ప్రాణమయంలో క్రియాశక్తి; మనోమయంలో ఇచ్ఛాశక్తి ఉంది. ఏది ముందు వస్తుంది. ఇచ్ఛనా? క్రియనా? ఇచ్ఛ ముందు – కోరిక ముందు; తర్వాత క్రియ వస్తుంది.

నీకు తత్త్వబోధ వినాలనివుంటే, మొదట ఇచ్ఛ – మనోమయం; తర్వాత ప్రాణమయం – తన శక్తితో నిన్ను క్లాసుకి తీసుకు వస్తుంది. ఒక గంట క్లాసులో నీవు కూర్చున్నావు అంటే, అది శక్తి – ప్రాణమయం; మనః, భావోద్వేగాల మనస్సు, కోరికల మనస్సు, ఊహల మనస్సు, పేకమేడల మనస్సు; కోరికలు, కోరికలు కదులుతూనే ఉంటాయి.

శరీరానికి శక్తి ఉంటుందో ఉండదో గాని, మనస్సుతో ఎన్నైనా కోరికలు కోరవచ్చు. నీవు ఏది కోరినా, తెలిసిందే కోరతావు. నీకు తెలియనిది కోరలేవు. ఇదే సూత్రంలో టీ.వి.లో చాలా ప్రకటనలు వస్తాయి. టూత్ పేస్ట్. 10 టూత్ పేస్టులు కొంటే ఒక చీర ఫ్రీగా ఇస్తాం. సమాచారాన్ని సేకరిస్తావు ప్రకటనల ద్వారా; జ్ఞానేంద్రియం ద్వారా ఇన్ఫర్మేషన్ కావాలి.

ఒక కోరిక కావాలంటే, ఇచ్ఛాశక్తికి కావాలి జ్ఞానేంద్రియం సపోర్ట్. క్రియాశక్తికి కావాలి కర్మేంద్రియం సపోర్ట్. మనశ్చ, జ్ఞానేంద్రియ పంచకం – అనగా 5 sense organs of knowledge (చెవి, చర్మం, కన్ను, నాలుక, ముక్కు). ప్రతి జ్ఞానేంద్రియం ఒక కోరికను కోరుతుంది. హోటల్ వెళ్ళి ఇటాలియన్ ఆహారం తినాలని ఒక కోరిక వస్తుంది. ఇది ఇచ్ఛాశక్తి. వెంటనే క్రియాశక్తి – OK వెళ్ళి, taste చేద్దాం అంటుంది.

యో భవతి సః మనోమయకోశః

మిలిత్వా అంటే combining. Combining what & what.

**మనోమయః** – the mind & 5 sense organs of knowledge = Total 6 organs.
**ప్రాణమయః** – is a combination of 10 sense organs.

4. **విజ్ఞానమయకోశం అంటే ఏమిటి?**

**విజ్ఞానమయః కః? బుద్ధి – జ్ఞానేంద్రియ పంచకం మిలిత్వా యో భవతి స విజ్ఞానమయః కోశః**

the intellectual, the rational, or the knowledge layer of personality. What is విజ్ఞానమయః కోశః. విజ్ఞానమయ కోశ – జ్ఞానశక్తికి సంకేతం.

క్రియాశక్తికి ఇచ్ఛ కావాలి. ఇచ్ఛకి జ్ఞానం కావాలి. జ్ఞానం లేనిదే, నీకు ఇచ్ఛ కలగదు. 100 సం॥ క్రితం మనుషులకు కంప్యూటర్ గేమ్స్ విషయాలు తెలియవు. ఎందుకు తెలియవు? వారు అటువంటి కంప్యూటర్ ఒకటి ఉంటుంది అని ఊహించలేదు.

కాబట్టి, క్రియకు కోరిక కావాలి; కోరికకు జ్ఞానం కావాలి. విజ్ఞానమయకోశ – జ్ఞానము గురించి చెబుతుంది.

మిలిత్వా – మిశ్రమము (the combination of బుద్ధిః, the intelligence; the rational faculty, the descriminative power) – నీకు ఏమి కోరికలున్నాయో నీకు తెలుసు. కాని నీకు తెలిసినదంతా, నీవు కోరలేవు. నీకు చాలా విషయాలు తెలుసు, నీవు విచక్షణాశక్తిని ఉపయోగించి కొన్ని కోరికలు మాత్రమే నీవు కోరతావు.

మనకు మనస్సు నిండా కొన్ని వేల కోరికలుంటాయి. కాని అనేక కారణాలవలన చాలా కోరికలను మనం వదులుకుంటాం. ఒక మంచి షాంపూ ఉంది – కాని అతనికి బట్టతల ఉంది. ఆ షాంపూ వలన అతనికి ఏం ఉపయోగం?

కారప్పూస, చెగోడీలు, మురుకుల ప్రకటనలు. అవి చాలా రుచిగా ఉంటాయి. కరకరలాడుతూ ఫ్రెష్‌గా ఉంటాయి. కాని అతనికి పళ్ళు లేవు. ఏంలాభం? పళ్ళు లేవు కాబట్టి అతనికి వాటిమీద కోరిక ఉండదు.

మార్కెట్‌లోకి ఒక కొత్త కారు వచ్చింది. దాని విలువ 5 కోట్లు ఉంది. నా వద్ద 10వేలు మాత్రమే డబ్బు ఉంది. 10వేలు – 5 కోట్లు. చాలా తేడా ఉంది. కాని ఆ కారుమీద కోరిక ఉండదు. ఎక్కడయితే కోరిక ఉంటుందో, అక్కడ జ్ఞానము ఉంటుంది. ఎక్కడయితే జ్ఞానం ఉంటుందో, అక్కడ కోరిక ఉండాలని నియమం లేదు.

Knows, desires & acts.

బుద్ధి – జ్ఞానేంద్రియ పంచకం మిలిత్వా – యహోభవతి.

After knowing & descriminating, judging, weighing the pros & cons, the బుద్ధి decides.

**ఇపుడు చెప్పండి – విజ్ఞానమయకోశలో ఎన్ని అంగాలుంటాయి?** బుద్ధి, పంచజ్ఞానేంద్రియాణి. జ్ఞానేంద్రియాలు మనోమయకోశంలో ఉంటాయి. విజ్ఞానమయకోశలో కూడా ఉంటాయి.

ఒక సూక్ష్మశరీరం 3 భాగాలుగా విభజించబడింది. (1) ఇచ్ఛాశక్తి, (2) క్రియాశక్తి, (3) జ్ఞానశక్తి.

స విజ్ఞానమయః కోశః

ఈ మూడు శక్తులూ కలిసి సూక్ష్మశరీరం అంటారు.

**ఇపుడు ఒకే ఒక కోశము మిగిలింది. ఆ కోశము పేరు ఏమిటి? 'ఆనందమయకోశము'.**

ఆనందమయః కః?; ఏవమేవ కారణశరీర భూత అవిద్యాస్థ మలినసత్వం ప్రియాదివృత్తి సహితం సత్ ఆనందమయః కోశః, ఏతత్ కోశ పంచకం.

**ఆనందమయ కోశః కః?**

గురువు – **కారణ శరీర భూతః.** ఆనందమయకోశము – కారణశరీరం రెండూ ఒక్కటే అని గురువు చెబుతున్నాడు.

కారణశరీరమునకు నిర్వచనము ఏమి చూశాం? అన్నీ seed form లోనికి వెళ్ళినపుడు ఘనీభవించిన స్థితికి వెళ్ళినపుడు, ప్రళయం సమయంలో – ఆ seed condition ని కారణశరీరం అంటాం. స్వప్నరహిత నిద్ర – deep sleep state లో మనకు ప్రళయంలో ఉన్న పరిస్థితి వస్తుంది. నిజంగా జగత్తు లయించలేదు. సుషుప్తిలో, నిద్రలో, ప్రపంచం లయమైనట్లుగా – అటువంటి పరిస్థితి వస్తుంది నాకు.

ఇతరులకు జగత్తు ఉంది. నాకు మాత్రమే నిద్రలో లయం అయింది. బాహ్యజగత్తు నాకు లేదు. నా స్థూలశరీర అనుభవాలు నాకు లేవు. నాకు భావోద్వేగాలు లేవు. నాకు జ్ఞానం తెలియదు. నాకు individuality కూడా తెలియదు. అంటే ego. Faculty కూడ ఉండదు.

సుషుప్తి అవస్థలో I am so & so is also resolved in seed condition. మనం బీజరూపంలో ఉంటాము. It is called కారణశరీరం.

**ఆనందమయకోశ – కారణశరీర భూతం.** భూతం అనగా of the nature of కారణశరీరం. కారణశరీరంలాగా ఉంటుందని అర్థం. ఈ కారణశరీరమునకు ఒక పరిభాషాపదం ఇచ్చారు – అవిద్య. ఇది సాధారణ సంస్కృత పదం కాదు. సాధారణంగా అవిద్య అంటే ignorance. ఇక్కడ technical word మూల అవిద్య.

అవిద్యాస్థ. **నేను కారణశరీరంలో ఉన్నప్పుడు అంటే నిద్ర అవస్థలో – స్వప్నరహితనిద్ర అవస్థలో** ఉన్నప్పుడు నాకు రెండురకాల అనుభవాలుంటాయి. (1) Ignorance. అజ్ఞానము – అవిద్య, మూలావిద్య. Total ignorance, I don't know anything. నాకు ఏమీ తెలియదు, నేను నిద్ర పోతున్నానని కూడా నాకు తెలియదు. మేలుకున్న తర్వాత – నేను బాగా నిద్ర పోయానని నేను అంటాను.

భూతకాలంలో అంటాను – present tense ఉండదు నిద్రకు. నేను బాగా నిద్రపోతున్నాను అని వర్తమానంలో ఎవరూ చెప్పలేరు. అతను నిద్రపోతున్నాడు అని చెప్పవచ్చు. నేను నిద్రపోతున్నాను అని నీవు చెప్పలేవు. ఒకవేళ నీవు, నేను నిద్ర పోతున్నానని చెబితే – నీవు నిజంగా నిద్రపోవటం లేదని అర్థం.

నా రెండవ అనుభవం – Total relief from stress. ఒత్తిడి, ఆందోళన లేని స్థితి. No tension, no worry, ఆనందః. కారణ శరీరంలో – నిద్రలో మనకున్న రెండు అనుభవాలు – (1) అజ్ఞానం, (2) ఆనందః.

ఇక్కడ అజ్ఞానమును 'మలినసత్వము' అంటున్నాము. Obstructed knowledge. అది ఒక సాంకేతిక పదం. ఈ పదం మనకు భగవద్గీత 14వ అధ్యాయంలో వస్తుంది. గుణత్రయ విభాగయోగః. మలినసత్వము అనగా Ignorance. ప్రస్తుతానికి ఇంతవరకు తెలిస్తే చాలు.

నిద్రను ఎవరు వద్దంటారు? అందరూ నిద్ర పోవాలని, ఆనందం అనుభవించాలనే అనుకుంటారు. Everybody loves sleep. ఎందుకు? ఆనందంకోసం.

నిద్రపోయేవాడికి మాత్రమే ఆనందం కాదు, ఇతరులకు కూడా. ఈ character నిద్రపోతే – అమ్మయ్య, హాయిగా ఉందని ఆనందిస్తారు. ముఖ్యంగా బాగా అల్లరి చేసే పిల్లలు నిద్రపోయినపుడు, తల్లికి ఎంతో హాయిని కలిగిస్తుంది. All young mothers కి ఈ విషయం తెలుసు.

రెండో విషయం – ఆనందం – ప్రియాదివృత్తి సహితం.

Degrees of happiness = ప్రియాది వృత్తి.

శాస్త్రంలో ఆనందాన్ని మూడు దశలలో వ్యక్తపరుస్తారు. ప్రియ (happy), మోద (happier), ప్రమోద (happiest). శాస్త్రం compare చేస్తుంది. నీవు ఒక వస్తువును చూశావు – seeing is happiness.

**You see** – (1) షాప్‌లో ఒక వస్తువును చూశావు. నీకు ఇష్టమైన వస్తువు. చూడగానే ఆనందం. **Happy.**

**You buy –** (2) నీవు ఏంచేస్తావు. కొంటావు. ఆ వస్తువు నీ స్వంతం అయింది. ఇప్పుడు నీవు ఎక్కువ ఆనందిస్తావు. **Happier.** (లేకపోతే ఎవరో ఒకరు నీకు దొరక్కుండా కొనుక్కు వెళతారు.)

**You use –** (3) నీవు ఆ వస్తువును ఉపయోగిస్తున్నావు. ఇంకా ఇంకా ఎక్కువ ఆనందిస్తావు. **Happiest.**

ఆ వస్తువు తినేది అయితే – నీవు నోట్లో వేసుకుంటావు. అదే ఒక డ్రస్ అయితే నీవు ధరించినపుడు ఆనందిస్తావు. (1) దర్శన సుఖం (2) గ్రహణ సుఖం (3) అనుభవ సుఖం.

Seeing pleasure, owning pleasure, enjoying pleasure. సంస్కృతంలో ప్రియ, మోద, ప్రమోద. ఈ మూడు డిగ్రీలు నిద్రలో కూడ ఉంటాయి. గాఢనిద్రావస్థనుబట్టి ప్రియ, మోద, ప్రమోద – మూడు స్థితులుంటాయి. deep sleep, deeper sleep, deepest sleep.

| | |
|---|---|
| Deep sleep | – అంటే నీ అంతట నీవే లేస్తావు. |
| Deeper sleep | – అంటే నీ అంతట నీవు నిద్రనుండి లేవవు. నిన్ను ఎవరో నిద్ర లేపాలి. |
| Deepest sleep | – అంటే నీ అంతట నీవు లేవవు. ఎవరైనా నిద్ర లేపినా లేవవు. |

**ఆనందమయంలో మలినసత్వం మరియు ప్రియాదివృత్తి. అటువంటి కారణ శరీరం నిద్రలో వస్తుంది. ఆ స్థితిని ఆనందమయకోశ అంటారు.**

ప్రియ, ఆది – ఆది అంటే వగైరా అని అర్థం. వగైరా అంటే మోద మరియు ప్రమోద.

ఏతత్ కోశ పంచకం. **These five put together is called పంచకోశ.** Essentially they are 3 శరీరాలు మాత్రమే.

నిజం చెప్పాలంటే అనాత్మ అంటే 11 కాదు, 6 మాత్రమే. విడిగా పంచకోశ లెక్కిస్తే 11 అవుతాయి. ఇంతటితో రచయిత 11 అనాత్మలు వివరించాడు.

**Now we have to go to ఆత్మా.**

**"ఆత్మ"ను మనం తరువాతి క్లాసులో చూద్దాం.**

# తత్త్వబోధ - లెక్చరు 13

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోऽభిధీయతే॥**

**తాత్పర్యం** - జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

తత్త్వబోధలో ఆచార్య ఇంతవరకు 11 అనాత్మలు వివరించారు. 3 శరీరాలు, 3 అవస్థలు, 5 కోశములు.

మనం శరీరత్రయం, కోశపంచకం వేరువేరుగా చూశాము. నిజానికి ఆ రెండూ ఒకటే. స్థూలశరీరము, అన్నమయకోశం రెండూ ఒకటే. సూక్ష్మశరీరం - ప్రాణ, మనో, విజ్ఞానమయకోశం. కారణశరీరం ఆనందమయకోశం.

కాబట్టి నిజానికి విడిగా కాకపోయినా, ఆచార్య వేరువేరుగా విపులంగా వివరించారు. అవస్థాత్రయం - 3 అవస్థలు. 3 states of experiences చూసినపుడు, నిజం చెప్పాలంటే - అవి విడి అనాత్మలు కాదు. అవి స్థూల, సూక్ష్మ, కారణశరీరాలతో విడిగా అనుభవించిన అవస్థలు. అవి 3 అనాత్మలయొక్క ధర్మములు అని చెప్పవచ్చు.

ఆచార్య చెప్పారు - ఏతత్ కోశపంచకం అని. 11 అనాత్మలు వివరించిన తర్వాత, ఆచార్య - ఆత్మ గురించి చెప్పబోతున్నారు. ఇది తత్త్వబోధలో ఎంతో కీలకమైన అంశం. ఏది? - ఆత్మ.

ఆత్మకు సాధారణ నిర్వచనం చెప్పుకున్నాము. ఇంద్రియ అగోచరమైన, ప్రతి మనిషి (జీవి)లోనూ, అంతర్యామిగా వున్న, నిత్యమైన, సారమైన అంశమునే ఆత్మ అని పిలుస్తారు. The invisible, immortal, inner essence of every individual is ఆత్మ. ఇది ఒక రఫ్ డెఫినిషన్.

మరొక నిర్వచనం - ఆత్మ - సత్ చిత్ ఆనందస్వరూపః అన్నారు. అనాత్మకు ఆచార్య 11 ఐటమ్స్ చెప్పారు. అనగా ఆ 11 అంశాలు ఆత్మ కాదని అర్థం. అనాత్మ అంటే ఆత్మ కానిది అని అర్థం. అనాత్మ అనగా నేను కాదు. నేను. ఆత్మస్వరూపమును. నేను అనాత్మను కాదు అంటుంది శాస్త్రం.

ఆత్మ మాత్రమే నిజమైన నేను. 11 అనాత్మలు నిజం కాదు. 11 అనాత్మలు నిజానికి మిథ్య. కాని నేను నిజమైన నేను అని భ్రమపడుతున్నాను. ఈ విషయం ముందు చెప్పి, తదుపరి ఆత్మ నిర్వచనం చెప్పారు రచయిత.

**మదీయం శరీరం; మదీయా ప్రాణాః; మదీయం మనశ్చ, మదీయా బుద్ధిః; మదీయం అజ్ఞానమితి; స్వేనైవ జ్ఞాయతే; తద్ యథా; మదీయత్వేన జ్ఞాతం; కటక కుండల గృహాదికం; స్వస్మాత్ భిన్నం; తథా పంచకోశాదికం; స్వస్మాత్భిన్నం; మదీయత్వేన జ్ఞాతం; ఆత్మా న భవతి**

రచయిత చెబుతున్నాడు - మూడు శరీరములు లేక పంచకోశములు నిజమైన నేను కాదు. అవి తాత్కాలిక ఉపాధులు మాత్రమే. ఆ ఉపాధుల ద్వారా నేను (ఆత్మగా చైతన్య స్వరూపముగా) ప్రపంచంతో వ్యవహారం నడుపుతున్నాను. కాని అవి నేను కాదు.

ఇక్కడ ఆచార్య ఒక విశేష కారణం చెబుతున్నారు. ఇక్కడ తర్కం ఏమిటి?

1) మనం - మనది అనుకుని ఉపయోగించేది ఏదయినా, మనది అని అంటున్నాం. ఆ వస్తువులు నాకు చెందుతాయి. అవి నావి. ఆ వస్తువులు నావి. కాని నేను అవి కాదు. నేను వేరు-అవి వేరు. ఇది నా స్కూటరు, నేను స్కూటరు కాదు; ఇది నా పుస్తకం, నేను పుస్తకం కాదు; ఇది నా ఇల్లు, నేను ఇల్లు కాదు. అవి అన్నీ నా స్వంత వస్తువులే కానీ, నేను ఆ వస్తువులు కాదు.

రచయిత చెప్పారు - నాది అనుకునేది ఏదీ నేను కాదు. పంచకోశములను పరిశీలిస్తే, అవి నా స్వంత అంశములు. అవి నావి. కాని నేను పంచకోశములు కాదు. ఉదా: ఇల్లు, పెన్ను, కటక, కుండల, గ్రహాదికం - అని రచయిత అన్నాడు.

కటక అంటే బంగారుగాజు లేక రత్నాలగాజు. ఆ గాజు నాది అంటాను. కాని నేను గాజుని కాదు. ఆ రత్నాలగాజు నాది. నేను గాజుని కాదు.

కుండల అంటే చెవిపోగు. ఆ చెవిదుద్దులు నావి. నేను ఆ చెవిదుద్దులు కాదు. లంకంత ఇల్లు నాది. నేను ఇల్లుని కాదు. కటక కుండల గృహాదికం; గాజు, చెవిదుద్దులు, ఇల్లు - వగైరా. వగైరా అంటే కుక్క మొదలగునవి.

మదీయ, త్వేన జ్ఞాతం – అవి అన్నీ నావి అంటున్నాను. మదీయం అంటే నాది అని అర్థం. స్వస్మాత్ భిన్నం. అవి అన్నీ నావి. కాని నేను వాటికి భిన్నంగా ఉన్నాను.

ఈ సూత్రాన్ని పంచకోశములకు వర్తింపజేస్తే, తథా– అదే విధంగా – గాజు, చెవిదుద్దులు, ఇల్లు మాదిరిగానే; పంచకోశాదికం – మదీయత్వేన జ్ఞాతం; పంచకోశములు కూడ నావి. నేను మాత్రము పంచకోశములు కాదు. స్వస్మాత్ భిన్నం. అవి నాచేత పొందబడినవి. కాని నాకు అవి భిన్నంగా ఉన్నాయి. అవి నావి అని నేను ఎలా అనగలను?

**మదీయం శరీరం**. నా శరీరానికి జ్వరం వచ్చింది. నాకు తలనొప్పి వచ్చిందని మనం తరచుగా అంటాము. నా పొట్ట బరువుగా ఉన్నది, నేను లావు అవుతున్నాను. నా శరీరం, నా శరీరం అని చెబుతున్నాను. నా శరీరం అంటున్నాను కాని, నేను శరీరం అని అనటం లేదు. గమనించండి – Body is mine. It is not me.

కాబట్టి ఈ శరీరం నాది – నేను శరీరం కాదు. శరీరమును మనం అన్నమయకోశము అంటున్నాం. అలాగే **మదీయాః ప్రాణాః**. నా ప్రాణములు బాగున్నాయి లేక నా ప్రాణములు బాగాలేవు, ఆయాసంగా ఉంది. నా జీర్ణక్రియ సరిగా లేదు, నా రక్తప్రసరణ సరిగా లేదు, వగైరా. ఆ క్రియలు అన్నీ నావి అని చెబుతున్నాను. కాబట్టి అవి నాకు భిన్నంగా ఉన్నాయని స్పష్టంగా తెలుస్తోంది కదా!

ప్రాణాః అంటే ప్రాణమయకోశః అని అర్థం. అలాగే 'మదీయం మనశ్చ'. మన మనస్సు గురించి కూడ అలాగే చెబుతాం. ఈరోజు నా మనస్సు బాగాలేదు. ఎందుకో నా మనస్సు ఆందోళనగా ఉంది. ప్రార్థన చేసిన తర్వాత – నా మనస్సు ప్రశాంతంగా ఉంది. నా మనస్సు, నా మనస్సు అంటే మనస్సు నాది కాని, నేను మనస్సును కాదని తెలుస్తుంది. అది నా ఆబ్జెక్ట్. నేను మనస్సుకి భిన్నంగా ఉన్నాను.

మనః – మనోమయకోశాన్ని సూచిస్తుంది. అలాగే 'మదీయాబుద్ధిః' – నా బుద్ధి, నా తెలివితేటల వల్లే ఇంత గొప్ప ఇల్లు కట్టగలిగాను అంటాము. ఈరోజు నా బుద్ధి సరిగా పనిచేయటం లేదని అంటుంటాము. బుద్ధి అనేది ఒక ఆబ్జెక్ట్‌గా నాది అని నేను చెబుతున్నాను. నేను సబ్జెక్టుగా, బుద్ధి అనే ఆబ్జెక్టుకు భిన్నంగా ఉన్నాను.

సూత్రం ఏమిటంటే – The possessor is different from the possessed. Owner వేరు, owned objects వేరు అనేది ముఖ్యసూత్రం.

ఇక్కడ బుద్ధిః అంటే విజ్ఞానమయకోశం అని అర్థం. అలాగే **మదీయం అజ్ఞానం** (మదీయం జ్ఞానం కాదు). నేను అజ్ఞానిని అంటాము. My ignorance. నేను అజ్ఞానానికి భిన్నంగా ఉన్నాను. అజ్ఞానం అంటే ఆనందమయకోశః అని అర్థం.

**సారాంశము** ఏమిటంటే పంచకోశములు నావి, కాని నేను పంచకోశములకు భిన్నంగా, అతీతంగా ఉన్నాను.

| | |
|---|---|
| మూడు శరీరములు నావి | – నేను శరీరత్రయం కాదు. |
| మూడు అవస్థలు నావి | – నేను అవస్థలు కాదు. |
| 11 అనాత్మలు నావి | – నేను 11 అనాత్మలు కాదు. |

నేను 11 అనాత్మలకు భిన్నంగా ఉన్న సబ్జెక్టును. అవి అన్నీ ఆత్మ కాదు, అంటే నేను కాదు – అనాత్మలు. అప్పుడు నేనెవరిని? అనాత్మలకు భిన్నంగా ఉన్న ఆత్మను.

11 అనాత్మలకు నేను భిన్నంగా ఉన్నాను. మరి నేను ఎవర్ని? – Basic question. Author తర్వాత చెబుతాడు.

తరువాత ఈ వాక్యం చూడండి –

మదీయం శరీరం; మదీయం ప్రాణాః, మదీయం మనశ్చ, మదీయా బుద్ధిః, మదీయం అజ్ఞానమితి. ఇవన్నీ పంచకోశములను సూచిస్తాయి. స్వేనైవ జ్ఞానతే – అవి నాకు చెందిన అంగములు అని స్పష్టంగా తెలుస్తుంది. కాని అవి నేను కాదు.

ఉదా: **కటక కుండల గృహాదికం – స్వస్మాత్ భిన్నం.**

ఈ వస్తువులే కాదు, నీ శరీరం, నీ మనస్సు కూడ నీకు చెందినవి కాని నీవు శరీరము కాదు; నీవు మనస్సు కాదు. **అవి నీ possessions**.

∴ పంచకోశాదికం – స్వస్మాత్ భిన్నం, మదీయత్వేన జ్ఞాతం, ఆత్మా–న భవతి. అంటే ఇప్పుడు ఆచార్య ఆత్మా అనే విషయానికి వస్తున్నాడు.

**ఆత్మా తర్హికః; సచ్చిదానంద స్వరూపః; సత్ కిమ్?; కాలత్రయేపి; తిష్ఠతి ఇతి సత్; చిత్ కిమ్?; జ్ఞానస్వరూపః; ఆనందః కః; సుఖస్వరూపః ఏవం సచ్చిదానంద స్వరూపం స్వాత్మానం విజానీయాత్**

ఇది చాలా ముఖ్యమైన అంశం. ఆత్మ గురించి రచయిత చెబుతున్నాడు. మనం ఇంతవరకు చెప్పుకున్నదంతా ఈ ఆత్మ అనే విషయానికి తయారీ అని అర్థం. ఆత్మ అనే అంశాన్ని మనం బాగా అర్థం చేసుకోవటానికి సహకరించే అంశాల్ని మనం ఇప్పటి వరకు చెప్పుకున్నాం.

**శిష్య ఉవాచ** – హే గురో; తర్హి – తర్హి అంటే అప్పుడు; అంటే నేను శరీరం కాదు, నేను మనస్సు కాదు, నేను జ్ఞాని కాదు. నేను శరీరనిర్మాణం కాదు, నేను శరీరధర్మం కాదు. నేను జాగ్రత్ పురుషుడిని కాదు, నేను స్వప్నపురుషుడిని కాదు. నేను కారణ పురుషుడిని కాదు. మరి నేను ఇవేవీ కాదు అంటే ఇవేవీ కాదు అంటే అప్పుడు ఆత్మా కః? What is ఆత్మ?

గురువు – సచ్చిదానంద స్వరూపః

స్వరూపః అంటే సత్ చిత్ ఆనంద. సత్ చిత్ ఆనంద – ఇది ఒక మాటకాదు. మూడు మాటల సముదాయం. సత్, చిత్, ఆనందం. ఇప్పుడు స్టూడెంట్‌కి ఏమీ అర్థం కాలేదు. ఆత్మా అంటే తెలియదు. అలాగే సత్, చిత్, ఆనంద కూడా తెలియదు.

శిష్యుడు అడిగాడు – సత్ కిమ్?
గురువు – కాలత్రయే అపి తిష్ఠతి, ఇతి సత్.

శిష్యుడు – చిత్ కిమ్?
గురువు – జ్ఞానస్వరూపః

శిష్యుడు – ఆనందః కిమ్?
గురువు – సుఖస్వరూపం

ఆత్మా అనగా సత్, చిత్, ఆనంద. ఈ మూడు మాటలు విడివిడిగా అర్థం చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని తత్త్వబోధ text కు అన్వయించుకోవాలి.

**మొదట మనం చిత్ అనే మాటను చూద్దాం.**

చిత్ అంటే consciousness (చైతన్యం), (జ్ఞానం), (విజ్ఞానం). ఈ మాటలు అన్నీ ఒకే అర్థాన్నిస్తాయి – consciousness. తత్త్వబోధ ప్రకారం – వేదాంతం ప్రకారం – శాస్త్ర ప్రకారం – ఆత్మా is the real I, is of the nature of consciousness; which makes the body sentient.

ఆత్మవలననే, ఈ శరీరానికి జీవం వస్తుంది, ప్రకాశం వస్తుంది. ఆత్మ అంటే ఏమిటి? శరీరానికి ప్రకాశం వస్తుంది, జీవం ఇస్తుంది. నాకు అన్ని విషయాలు తెలుస్తున్నాయి, ప్రపంచం తెలుస్తుంది, నా అంగాలు అన్నీ పనిచేస్తున్నాయి. శరీరాన్ని జడమైన కుర్చీ కంటే, జడమైన టేబుల్ కంటే భిన్నంగా చేతనతత్త్వంగా పనిచేసేట్లు చేసేది చైతన్యం.

బయట గాంధీజీ విగ్రహం కెమికల్స్‌తో తయారుచేయబడింది. చేతిలో కర్ర ఉంది. కాని గాంధీతాత తన మీద వాలిన కాకిని తోలుకోలేదు. ఎందుకంటే అది జడం కాబట్టి. కాని నా శరీరం అలాకాదు – conscious of everything. నిజానికి నా శరీరం కూడా కెమికల్ బండిల్ మాత్రమే. అది కెమిస్ట్రీ, ఇది బయోకెమిస్ట్రీ. అది కెమికల్స్, ఇది బయోకెమికల్స్.

బయోకెమిస్ట్రీ అని ఎందుకు అంటున్నావు? ఎందుకంటే – ఈ శరీరం bundle, alive & sentient. ఈ శరీరానికి జీవం ఉంది, చేతనతత్త్వం ఉంది. ఈ శరీరానికి చేతనతత్త్వం, జీవత్వం ఇచ్చేదానినే consciousness లేక చేతనతత్త్వం అంటాము. వేదాంత ఈ చైతన్యాన్ని విశ్లేషణ చేసి, మనకు వివరిస్తుంది. ప్రాథమిక సూత్రాలు చెబుతుంది.

1) చైతన్యం – శరీరంయొక్క ధర్మం కాదు. like ఎత్తు, బరువు – అలా ఏమీ ఉండవు; complexion ఉండదు.

2) చైతన్యం – శరీరంలో ఒక భాగం కూడా కాదు. like the hair, nail, skin. అవి శరీరంలో భాగాలు. కాని చైతన్యం కాదు.

3) చైతన్యం – శరీరంలోనుండి ఉత్పత్తి చెందినది కూడా కాదు. ఎంజైమ్స్ శరీరం నుండి ఉద్భవిస్తాయి. రక్తాన్ని శరీరం తయారుచేస్తుంది. కణాలు శరీరంనుండి ఉద్భవిస్తాయి. చైతన్యం శరీరంయొక్క పదార్థజనితమైన brainనుండి పుట్టలేదు. శరీరం కాని, మైండ్ కాని, జీవమును అనగా చైతన్యమును సృష్టించలేవు.

In short, life is not a product of matter. పదార్థము జీవత్వాన్ని ఇవ్వలేదు.

**Lesson No. 1: Consciousness is not a part, property or product of the body. చైతన్యం శరీరంలోని ఒక భాగం కాదు, శరీరంయొక్క ధర్మం కాదు, శరీరంనుండి ఉత్పత్తి చెందినది కూడా కాదు.**

Lesson No. 2: consciousness is invisible, independent entity. చైతన్యం అదృశ్యంగా, స్వతంత్రంగా ఉండే అంశం.

**consciousness pervades the body & makes the body alive. చైతన్యం స్వతంత్రమైనది. చైతన్యం శరీరం అంతటా వ్యాపించి, శరీరానికి జీవాన్నిస్తుంది.**

శరీరం అంతటా వ్యాపించి, కెమిస్ట్రీని బయోకెమిస్ట్రీగా మారుస్తుంది. మీకు బాగా అర్థమయ్యే ఉదాహరణ చెబుతాను.

The electricity makes the fan active. There is an invisible electricity, behind the visible fan. **విద్యుచ్ఛక్తి అదృశ్యంగా ఫ్యాన్ వెనకవుండి, ఫ్యాను తిరిగేటట్టు చేస్తుంది.** మన కంటికి కనబడే ఫ్యాను తిరుగుతుందంటే, దానికి కారణం – మన కంటికి కనబడని, అదృశ్యంగా ఉండే విద్యుచ్ఛక్తి ఫ్యాను వెనుక ఉంది.

అదృశ్యంగా ఉన్న విద్యుచ్ఛక్తి ఫ్యానుయొక్క ధర్మం కాదు; ఫ్యానులో ఒక భాగం కాదు; ఫ్యానులోనుండి ఉత్పన్నం అయినది కాదు. విద్యుచ్ఛక్తి భిన్నమైనది. ఫ్యాను తయారుచేయక ముందునుండే ఉన్నది. కాబట్టి, స్వతంత్రంగా, భిన్నంగా ఉన్న, అదృశ్యంగా ఉన్న విద్యుచ్ఛక్తి ఫ్యాను అంతటా వ్యాపించి, ఫ్యానును తిరిగేటట్లు చేస్తుంది.

మన శరీరాలన్నీ ఫ్యానులాంటివి. శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీతలో చెబుతాడు –

> **ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి ।**
> **భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా ॥** – 18.61

విద్యుచ్ఛక్తి ఎలా అయితే ఫ్యానుని తిరిగేటట్లు చేస్తుందో, ఎలా అయితే అదృశ్యంగా కంటికి కనబడని విద్యుచ్ఛక్తి బల్బ్‌ని కాంతివంతంగా వెలిగేటట్లు చేస్తుందో, అలాగే ఈ జడశరీరానికి జీవాన్నిస్తుంది చైతన్యం అదృశ్యంగా. **ఇది రెండో సూత్రము.**

చైతన్యం స్వతంత్రమైనది. శరీరం అంతటా వ్యాపించి, శరీరానికి జీవాన్నిచ్చి పనిచేసేట్లు చేస్తుంది.

**Lesson No. 3: This invisible, independent consciousness is not limited by the boundaries of the body.** అదృశ్యంగా, స్వతంత్రంగా ఉన్న ఈ చైతన్యం, శరీరంయొక్క సరిహద్దులకు మాత్రమే పరిమితమవలేదు. అది సర్వవ్యాపి. శరీరం బయట కూడా వ్యాపించివుంది.

విద్యుచ్ఛక్తి బల్బ్‌కి మాత్రమే పరిమితమవలేదు. ఫ్యానుకి మాత్రమే పరిమితమవలేదు. అలాగే వేదాంతం ప్రకారం చైతన్యం హద్దులేని, పరిమితి లేని అంశం; పరిమాణం లేని అంశం. ఎత్తు లేదు, బరువు లేదు, పొడవు లేదు, వెడల్పు లేదు – beyond - it is not bound by time & space & dimension. పొడవు, వెడల్పు, ఎత్తు, బరువు – ఈ కొలతలు జన్మ, మృత్యువు. ఇవన్నీ శరీరానికి ఉంటాయి.

ఫ్యానుకి పొడవు ఉంటుంది. విద్యుచ్ఛక్తికి పొడవు ఉండదు. ఇది మూడవ పాఠం. ఏమిటి? **చైతన్యం శరీరంయొక్క సరిహద్దులకు మాత్రమే పరిమితమవలేదు. అది సర్వగతం, సర్వవ్యాపి.**

ఇక నాలుగవ సూత్రం చూద్దాం.

This is invisible, independent consciousness will continue to survive, even when the body medium dies. Perishes or is destroyed. **స్వతంత్రమైన చైతన్యం శరీరం పతనం చెందాక కూడా అంటే మరణించిన పిదప కూడా ఉంటుంది.**

ఎలా అంటే – బల్బ్ మాడిపోయిన తర్వాత కూడా, బల్బ్ నుండి ఇక కాంతి రాదు. అయినా కూడా – ఫ్యాను నాశనమైనా కూడా, ఎవరో వంచేశారు; అది తిరగకపోయినా కూడా విద్యుచ్ఛక్తి అలాగే ఉంటుంది. మీకు అనుమానం ఉంటే మీరు ఆ ప్లగ్ పాయింట్‌లో వేలుపెట్టి చూడండి. డైరక్ట్‌గా మోక్షం వస్తుంది. నీకు విద్యుచ్ఛక్తి ఉన్నట్లు తెలియదు. ఎందుకంటే అది కనబడదు.

**అలాగే ఈ శరీరం చనిపోయిన తర్వాత కూడా, చైతన్యం అలాగే కొనసాగుతుంది. శరీరం మరణిస్తుంది కాని చైతన్యం మరణించదు. చైతన్యం నిత్యం; మరణం లేదు.**

**Lesson 3 – It is spacially limitless.**

**Lesson 4 – It is timewise limitless. – Consciousness is eternal.**

**న జాయతే మ్రియతే వా కదాచిత్ నాయం భూత్వా భవితా వా న భూయః ।**
**అజో నిత్యః శాశ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే ॥** – 2.20

భగవద్గీతలో మనం ఈ శ్లోకం అధ్యయనం చేసినప్పుడు తత్త్వబోధ గుర్తుకువస్తుంది.

5వసూత్రం – The surviving consciousness cannot be contacted by us, or recognised by us, not because it is not there; but because the medium of body is not there. **చైతన్యము ఉన్నట్లు మనకు తెలియదు, మనం గుర్తించలేము. చైతన్యమును ప్రతిబింబింపజేసే శరీర మాధ్యమం లేదు. కాబట్టి చైతన్యం మన అనుభవంలోకి రాదు.** మాధ్యమం లేదు అంతే.

నీవు విద్యుచ్ఛక్తి ఉందా, లేదా అని తెలుసుకోవాలంటే ఏమి చేస్తావు? లైటు వెలుగుతుందో లేదో, ఫ్యాను తిరుగుతుందో లేదో అని స్విచ్ వేసి చూస్తావు. విద్యుచ్ఛక్తి ఉందని తెలుసుకోవటానికి లైటు, ఫ్యానులు మాధ్యమాలు.

మరణం తర్వాత కూడా ఆత్మ నిత్యమై ఉంటుంది. ఆత్మను చిద్రూపః అంటాము. చైతన్యమును ఆత్మ అని నామకరణం చేశాడు నేనుగా స్వీకరించమని అర్థం.

నేను ఆత్మస్వరూపాన్ని. నేను చైతన్యస్వరూపాన్ని.

**ఆత్మ అభిమాన నిష్ఠః. అనాత్మ అభిమాన త్యాగః. మనం ఇంతవరకు శరీరం నేను అని పొరబడుతున్నాం.**

మనస్సు నేను అనుకుంటున్నాను. ప్రాణము నేను అనుకుంటున్నాను. బుద్ధి నేను, అజ్ఞానము నేను అని అనుకుంటున్నాను. ఇది తప్పుడు అభిప్రాయం.

నేను శరీరం, మనస్సు అనవద్దు; నేను ఆత్మను అనటం నేర్చుకోండి. నేను ఆత్మను; నేను శరీరం కాదు అని నీవు కొత్త ట్రైనింగ్ పొందాలి. ప్రాక్టీస్ చేయాలి.

ఆత్మ బయోడేటాని మానసికంగా నీ బయోడేటాగా ఊహించుకోవాలి. శరీర బయోడేటాను వ్యావహారికంలో వాడుకున్నా, అంతర్యంలో ఆత్మ బయోడేటాలో స్థిరంగా నిలవాలి. ఆత్మనిష్ఠ నుండి పక్కకు జరగకూడదు.

Wrong conditioning ఏమిటి? – నేను శరీరాన్ని, మనస్సుని, బుద్ధిని, అజ్ఞానాన్ని, ఇంద్రియాల్ని – నేనే సుఖదుఃఖాల్ని, సమస్యలు నావే. ఈ Misconceptions నుండి బయటపడాలి.

Right conditioning ఏమిటి? – నేను సర్వవ్యాపక చైతన్యాన్ని, నేను సర్వాంతర్యామిని, నిత్యము, సత్యము, ఏకము, స్వతంత్రము, సారము. ప్రతిజీవిలోనూ నేనే ఆత్మగా, చైతన్యంగా ఉంటాను.

ఇది ఆత్మకు నిర్వచనం. నేనే ఆత్మను. **నేను ఆత్మను – తాత్కాలికంగా ఈ శరీరంలో ఉన్నాను. ఈ శరీరం పతనం తర్వాత నేను శుద్ధచైతన్యంగా ఉంటాను.**

స్థూలశరీరం పోయినా, నేను ఉంటాను. సూక్ష్మశరీరం పోయినా, నేను ఉంటాను. నిద్రలో mind dissolve అయిపోతుంది. మనస్సు ఉండదు. అయినా నేను చైతన్యంగా ఉంటాను.

'కోమా'లో నా బుద్ధికి చెదలు పట్టవచ్చు; తెలివితేటలు లేకుండాపోవచ్చు; ఆలోచించటం మానివేయవచ్చు. మనుషులలో చాలామంది అసలు వికసించిన బుద్ధిని ఉపయోగించరు. అది వేరే సంగతి. అయినా నేను చైతన్యస్వరూపంగా ఉంటాను. సూక్ష్మశరీరంలోని ముఖ్య అంగాలు 17, అన్నీ పోయినా, నేను చైతన్యంగా ఉంటాను. నేను నిత్యం, సత్యం. నేను జ్ఞానస్వరూపః.

**ఈ చైతన్యము నేను. నేను చైతన్యాన్ని అని స్వంతం చేసుకోవటానికి** శ్రీకృష్ణపరమాత్మ ఒక మంచి ఉపాయం చెప్పారు. ఆ పద్ధతిని **దృక్‌దృశ్య వివేకః** అంటారు. ఆ టెక్నిక్ ఏమిటి?

**I am different from whatever I experience.** నేను నా ఇంద్రియాలతో అనుభవించే వస్తువులకు భిన్నంగా ఉన్నాను. నేను ఈ క్లిప్‌ను చూస్తున్నాను. క్లిప్ ఆబ్జెక్ట్‌గా నా అనుభవంలో ఉన్నది. నేను సబ్జెక్ట్ – ఆబ్జెక్టుకు భిన్నంగా ఉన్నాను. The experienced clip కి భిన్నంగా ఉన్నాను.

నేను ఈ గోడను చూస్తున్నాను. నేను ఏది చూసినా, నేను ఏది రుచిచూసినా, నేను దేన్ని పట్టుకున్నా, నేను ఏది విన్నా – నాకు వ్యవహారంలో ఏది వచ్చినా, అది నాకు భిన్నంగా, ఆబ్జెక్టుగా ఉన్నది. నేను సబ్జెక్ట్, చైతన్యాన్ని.

న ఇతి న ఇతి న ఇతి – I am not this, I am not this – అని అన్నింటిని తిరస్కరించాలి. **నేతి నేతి పద్ధతి** అంటారు.

నేతి నేతి పద్ధతి అనగా – నేను ఇది కాదు, ఇది కాదు అంటూ ఇంద్రియ గోచర విషయాలు అన్నీ తిరస్కరిస్తూ పోవటం అని అర్థం.

మొదట జగత్తును, ఈ సమస్త ప్రపంచాన్ని తిరస్కరిస్తాం. ఎందుకు? నేను ఈ ప్రపంచాన్ని ఎక్స్‌పీరియన్స్ చేస్తున్నాను. కాబట్టి తిరస్కరిస్తున్నాను. అది నా object of experience; I negate the world. I am the subject. **నేను – సర్వవ్యాపక నిత్యచైతన్యాన్ని, సబ్జెక్టుని.**

ఇప్పుడు శరీరం నేను అనుకునే భావాన్ని తిరస్కరిస్తున్నాను. ఎందుకు? ఎందుకంటే శరీరాన్ని నేను స్పష్టంగా experience చేస్తున్నాను గనుక. శరీరాన్ని ఒక ఆబ్జెక్టుగా, నేను సబ్జెక్టుగా అనుభవిస్తున్నాను.

**ఈ శరీరాన్ని జాగ్రత్ అవస్థలో experience చేస్తున్నాను. మరొక శరీరాన్ని స్వప్నావస్థలో experience చేస్తున్నాను. సుషుప్తి అవస్థలో నేను ఏ శరీరాన్నీ experience చేయటం లేదు.**

శరీరం అనేది నేను అనుభవం పొందే ఒక వస్తువు, ఆబ్జెక్ట్. నేను శరీరాన్ని కాదు, నేను సబ్జెక్టు.

I am ever the experiencer; but never the experienced.
I am ever the seer; but never the seen.
I am ever the observer; but never the observed. ఇలా ఎన్ని అయినా చెప్పుకోవచ్చు.

**జ్ఞానము – నాకు ఏది తెలుసో, నాకు తెలుసు. ఏది తెలియదో నాకు తెలియదు. కాబట్టి జ్ఞానం నేను కాదు.** అజ్ఞానం కూడా నేను కాదు.

జ్ఞానం, అజ్ఞానం – రెండూ కూడా నేను experience చేస్తున్నాను. అన్ని అంశాలూ – నీ శరీరం, మైండ్, ప్రపంచం – అంతా న ఇతి న ఇతి అని తిరస్కరించిన తర్వాత ఇక ఏమి మిగిలింది? ఏమీ మిగలలేదు. Subject I – మిగిలింది.

నీవు అన్నీ తిరస్కరించి శూన్యానికి వస్తావు. శూన్యం. శూన్యం నీవు అనుభవిస్తున్నావా, లేదా? అది శూన్యం కాదు. నీవు అనుభవిస్తున్నావు – **సర్వ అభావసాక్షి.**

The witness - consciousness, thoughtlessness ని కూడా అనుభవించే సబ్జెక్ట్ – ఆత్మను నేను. ఇది చిద్రూపః; **అహం ఆత్మా అస్మి.**

రచయిత చెబుతాడు – జ్ఞాన స్వరూపః ఆత్మ. చిత్ అనగా జ్ఞానం.

**ఇపుడు సత్–ఆనంద – ఈ రెండు మాటలు చూద్దాం.**

శరీరం పతనం చెందినా కూడా ఈ చైతన్యం చావదు. అలాగే మిగిలివుంటుంది అని చెప్పుకున్నాం కదా! చైతన్యం నిత్యము, గతంలో ఉంది. వర్తమానంలో ఉంది, భవిష్యత్తులో ఉంటుంది. దేహాలు వస్తాయి, దేహాలు పోతాయి. కాని చైతన్యం నిత్యం. సంస్కృతంలో ఏది eternal గా **మూడు కాలాలలోనూ ఉంటుందో – దాన్ని సత్ అంటారు. లేక సత్యం.**

త్రికాలే అపి తిష్ఠతి ఇతి సత్ అని ఆచార్య చెబుతారు. త్రికాల అంటే భూత, భవిష్యత్, వర్తమాన కాలాలు. మూడు కాలాలలో ఏది ఉంటుంది? Not the body, not the mind. Indivisible, independent consciousness, which blesses the body, that remains. ఆత్మా చిద్రూపః మరియు సద్రూపః

**ఇపుడు 'ఆనంద' అనే మాటను చూదాలి.**

3వ పాయింట్ – చైతన్యం శరీరంయొక్క సరిహద్దులకు మాత్రమే పరిమితమవలేదు. అనగా సర్వగతం, సర్వవ్యాపి. సంస్కృతంలో all pervading principle ని 'అనంతః' అంటారు.

అనంతః అనగా బౌండ్‌లెస్, లిమిట్‌లెస్ – పూర్ణం. చిత్ మాత్రమే కాదు, సత్ మాత్రమే కాదు – అనంతః కూడా లేక పూర్ణః.

పూర్ణః అనగా పూర్ణత్వం లేక limitlessness ఎలా experience చేస్తాం. 'ఆనందః' రూపంలో experience చేస్తాం. అనంత is always experienced as ఆనంద. Whenever your mind is full, whenever you don't lack anything, you have a sense of completeness. Whenever you lack something in life, it is expressed as sorrow.

**పరమాత్మను విశ్వసించినవారికి కొరత లేదు. వెలితి రాదు. పరమాత్మ దృష్టి పడినచో, సర్వసంపదలు, నారికేళములో నీరు నిండినట్లు సమృద్ధిగా లభించును. పరమాత్మ దృష్టిలేనిదే సర్వసంపదలు** కరి మింగిన వెలగపండు వలె క్షణములో అదృశ్యములగును.

దుఃఖం, కొరత, వెలితి, పరిమితులు, పరిమితత్వం అదృశ్యమౌతాయి. ఆనందం అపరిమితత్వం. I don't miss anything in life, I don't lack anything in life. అహం పూర్ణః అస్మి; పూర్ణం – అంటే sweetness కాదు. అనంత అంటే ఆనందః. I don't miss anything in life. I don't lack anything in life. Which I?

శరీరం నేనా, చైతన్యం నేనా. ఏ నేను? చైతన్యం నేను. దేహము కాదు, దేహమునకు చాలా వెలితిలు, కొరతలు, సమస్యలు ఉన్నాయి. Beauty parlours బతకాలి కదా! దేహమునకు అనంత సమస్యలున్నాయి. మనస్సుకి ఉండేవి అన్నీ కొరతలే, ఆందోళనలే.

నా కొడుకు నన్ను ప్రేమించటం లేదు; కోడలు నన్ను గౌరవించటం లేదు. అల్లుడు నాతో సరిగ్గా మాట్లాడడు. తెలివితేటలున్న బుద్ధికి అన్నీ కొరతలే.

కాని ఆత్మనైన నాకు కొరతలు, వెలితి లేవు. అన్ని దేహాలూ, అన్ని మనసులూ, ఈ ప్రపంచంలో అన్నీ ఆత్మలోనే ఉన్నాయి. అనంతం అనగా పూర్ణం. పూర్ణం అనగా ఆనందః. ఆనందః సుఖస్వరూపః.

ఎవరైనా నీతో – What do you want? అంటే ఏమి చెబుతావు?
జవాబు – I don't need anything. I am full and complete as I am.

శ్రీకృష్ణపరమాత్మ ఈ విషయం భగవద్గీతలో చెబుతాడు.

**ప్రజహాతి యదాకామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్**
The sense of incompleteness expresses as desires.

నాకు పిల్లలు లేరు, నాకు మనువలు లేరు. ఇవన్నీ పరిమితత్వంతో మిళితమైన శరీరం కోరుకునే కోరికలు.

Freedom from limitation is called పూర్ణత్వం.

నేను శరీరంగా పరిమితతత్వంనుండి అపరిమితత్వమునకు ఎదగలేను. నేను చైతన్యంగా ప్రయాణించాలి.

| | | |
|---|---|---|
| I want nothing | I miss nothing | I lack nothing |
| నాకు ఏ కోరికా లేదు | నాకు కొరత లేదు | నాకు వెలితి లేదు |

**What is ఆత్మా?**

ఆత్మా అనగా సత్, చిత్, ఆనందస్వరూపః.

రచయిత చెబుతాడు – ఏవం in this manner -
స్వాత్మానం విజానీయాత్.

May you recognize, the ఆత్మా as yourself as సచ్చిదానంద స్వరూపం. The eternal, all pervading, invisible, inner essence; I.

You have to think a lot about this.

**With this the ఆత్మ definition is over.**

**ఆత్మకు నిర్వచనం ఇంత ఉంది. ఆత్మ అంటే ఎవరు అంటే గుండెమీద చేయి వేసుకుని అందరూ ముక్తకంఠంతో నేనే, నేనే అని నిబ్బరంగా, తలెత్తుకుని ధీమాగా అనగలాలి.**

# తత్త్వబోధ - లెక్చరు 14

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽభిధీయతే॥**

**తాత్పర్యం** - జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

మనము తత్త్వబోధలో రెండు ముఖ్యమైన అంశాలు అధ్యయనం చేశాము. తత్త్వబోధలో మొత్తము 5 ముఖ్యమైన అంశాలున్నాయి. ఆ అయిదులో రెండు చూశాము.

**మొదటి టాపిక్** - తత్త్వబోధను అర్థం చేసుకోవటానికి అర్హత; జ్ఞానయోగ్యతా విచారః; సాధన చతుష్టయ విచారః. Analysis of the eligibility for self knowledge.

**రెండవ టాపిక్ - Analysis of the individual. జీవవిచారః.** విచారః అంటే అధ్యయనం చేయటం. జీవస్వరూపము అనగానేమి? అది చూశాము. ఇంకా మూడు ముఖ్యమైన అంశాలు చూడవలసి ఉంది తత్త్వబోధలో.

**మూడవ టాపిక్ - సృష్టివిచారః. The study of the creation.**

ఈ జగత్తు, ప్రపంచం, సృష్టి ఎలా జరిగింది? The study of the cosmology. The study of the macrocosm, the totality, సంస్కృతంలో సమష్టి విచారః అంటారు. వ్యష్టి అంటే microcosm, **సమష్టి అంటే macrocosm**. వ్యష్టి అంటే జీవః, సమష్టి అంటే ఈశ్వరః. జగత్ ఈశ్వరః ప్రపంచం.

**నాల్గవ టాపిక్ - జీవ ఈశ్వర ఐక్యం.** Revalation of the fact that the truth of the microcosm, the individual & the truth of the macrocosm, the total. రెండింటి సారం ఒక్కటే.

అలయొక్క సారం - నీరు; సముద్రంయొక్క సారం - నీరు. అల microcosm; సముద్రం macrocosm; అల, సముద్రం - రెండింటి వెనక ఉన్న సత్యం ఒక్కటే. అది - నీరు.

జీవ - అలతో పోల్చవచ్చు; ఈశ్వర - సముద్రంతో పోల్చవచ్చు. సారం ఒక్కటే - ఐక్యం. అవి రెండు కాకులు (crows) కాదు. Micro & Macro. Microcosm & Macrocosm. నాలుగవ టాపిక్ - జీవ-ఈశ్వర ఐక్యం.

(1) సాధన చతుష్టయం (2) వ్యష్టి విచారః (3) సమష్టి విచారః (4) ఐక్య విచారః. The essential oneness of Micro & macro. (5) ఐక్య జ్ఞానఫలం.

ఈ జ్ఞానం పొందితే నాకేమి లాభం వస్తుంది? నా వాటర్ ప్రాబ్లమ్ తీరుతుందా! మా అబ్బాయికి వివాహం అవుతుందా! నీళ్ళు రోజు విడిచి రోజు వస్తాయి. ఐక్యజ్ఞానం వింటే, నీరు ప్రతిరోజూ వస్తుందా! నా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా! ఐక్యజ్ఞానఫలం అనేది ఐదవ టాపిక్.

ఈ అయిదు అంశాలలో మొదటి రెండూ పూర్తిచేసుకున్నాం. అర్హత చూశాము. జీవస్వరూపము చూశాము - జీవుడు ఆత్మ, అనాత్మల మిశ్రమం. ఆత్మ సత్యం, అనాత్మ మిథ్య అని చూశాము.

**మూడవ టాపిక్ - సమష్టి విచారః, సృష్టి విచారః. What is the composition of the creation** ?

శిష్య ఉవాచ - అథ; చతుర్వింశతి; తత్త్వోత్పత్తి ప్రకారం; వక్ష్యామః.

అథ అనగా ఆ తర్వాత, అటు పిమ్మట, hereafter. అంటే రెండు ముఖ్యమైన అంశాలు - సాధన చతుష్టయం, వ్యష్టి విచారః పూర్తిచేసుకున్న పిదప అని అర్థం.

మూడవ టాపిక్ పేరు - ఉత్పత్తి ప్రకారం. Creation of origination; the method of the creation; అంటే ఉత్పత్తి. ప్రకార అనగా the method; the mechanism, the mode; Modern science ప్రకారం cosmology అంటారు. వేదాంతంలో సృష్టి అంటారు.

సృష్టి విచారః; ఉత్పత్తి ప్రకారం – అనగా the cosmology of what? **చతుర్వింశతి తత్త్వం** (technical word). **అనగా the whole universe, the entire cosmos. సృష్టిని 24 ప్రాథమిక అంశాలుగా శాస్త్రం విభజించింది.**

ఎలా అయితే సైంటిస్టులు జగత్తును elements గా విభజించారో – carbon, aluminium, iron, potassium, sodium, etc. అలాగే వేదాంత – జగత్తును 24 అంశాలుగా విభజించింది. ఆ 24 అంశాలు తర్వాత చూద్దాం. ఇపుడు మనం చతుర్ వింశతి తత్త్వంను ప్రపంచః లేక జగత్. జగత్ ఉత్పత్తి చూద్దాము.

వక్ష్యామః, we shall teach you. మేము teach చేస్తాం. రచయిత **మేము** అని ఎందుకు అన్నాడు? ఈ బోధ నా స్వంతం కాదు. నాకు నా గురువు, నా గురువుకి ఆయన గురువు, ఆ గురువుకి ఆయన గురువు – అలా గురుపరంపరగా ఈ టీచింగ్ వచ్చింది. అందుకని **మేము** అని అన్నాడు గురువు.

**ఇంతవరకు introduction చూశాము. ఇపుడు details చూద్దాము.**

బ్రహ్మాశ్రయా; సత్వరజస్ తమోగుణాత్మికా; మాయా అస్తి. ఈ సృష్టి ఏర్పడకముందు, రెండు ముఖ్యమైన, ప్రాథమిక అంశాలున్నాయి. ఆ రెండు అంశాలే సృష్టికి కారణం. ఎలా అయితే ప్రతి కుటుంబంలోనూ పిల్లలు పుట్టటానికి ముఖ్యకారణం రెండు అంశాలు – తల్లి మరియు తండ్రి.

జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ; పిల్లలకు తల్లిదండ్రులు ఎలా ఉన్నారో, ఈ సృష్టికి కూడ తల్లిదండ్రులున్నారు. మొదటి అంశం బ్రహ్మ. బ్రహ్మ అనగా ఆత్మ మాత్రమే. ఆత్మకు మరోపేరు బ్రహ్మ. మనం చూసిన ఆత్మ ఏమిటి?

**The invisible immortal inner essence of every individual is called ఆత్మ. ఇది త్రికాలే అపి తిష్ఠతి.** కాబట్టి సృష్టికి ముందు కూడా ఆత్మ ఉంది. నిత్యం అంటే అదే అర్థం – the eternal ఆత్మ, originless ఆత్మ. సృష్టికి ముందు ఉన్నది. ఇలా మూడు కాలాలలోనూ నిత్యంగా ఉన్న ఆత్మను **బ్రహ్మ** అంటారు.

మనం ఆత్మకు నిర్వచనం – సత్, చిత్, ఆనందంగా చూశాం. చిత్ అంటే చైతన్యం, ఎరుక. సత్ అంటే శాశ్వతమైన ఉనికి. ఆనందం అంటే అనంతం = ఆనందం.

సచ్చిదానంద అనగా the eternal, all pervading, consciousness existed, even before the origination;

**సత్, సృష్టికి ముందు ఎందుకున్నది? అది నిత్యం గనుక.** నిత్యం గనుక అది లేని కాలము అంటూ ఉండదు. ఈ ఆత్మ తత్త్వమునే బ్రహ్మ అంటారు.

ఒకే చైతన్యమునకు నీవు రెండు పేర్లు – (1) **ఆత్మ** (2) **బ్రహ్మ** అని ఎందుకు వాడుతున్నావు? శరీరంలో ఉన్న చైతన్యమును ఆత్మ (వ్యష్టి) అంటారు. ప్రపంచంలో ఉన్న చైతన్యమును (సమష్టి) బ్రహ్మ అంటారు.

ఒక వ్యక్తిని head of the family అంటారు. Head of the Indian Government అయితే ప్రధానమంత్రి అని పిలుస్తారు. ఒకే వ్యక్తిని కుటుంబం కోణంలో – head of the family; అదే వ్యక్తిని భారతదేశం కోణంలో – totality ని దృష్టిలో పెట్టుకుని ప్రధానమంత్రి అంటారు.

**Consciousness, enclosed in the body is called ఆత్మ.**
**Consciousness, pervading every where is called బ్రహ్మ.**

హాలులో ఉన్న ఆకాశాన్ని లోపలి ఆకాశం అంటాం. గోడలు పగలగొడితే – ఆ ఆకాశాన్ని మొత్తం ఆకాశం అంటాము. అలాగే చైతన్యం శరీరగోడల లోపల ఉంటే ఆత్మ అంటాము. అలాగే చైతన్యం శరీరాలు లేకముందు లోపలి చైతన్యం అనలేము. శరీరాల సృష్టికి ముందు శరీరగోడలు లేవు గనుక, అంతటా ఒకే చైతన్యం ఉంటుంది. ఆ సర్వవ్యాపక చైతన్యాన్ని బ్రహ్మ అంటాము.

**Enclosed – it is called ఆత్మ. Unenclosed – it is called బ్రహ్మ.**

సృష్టికి ముందు మరొక అంశం ఉంది. ఈ భౌతిక ప్రపంచం material universe అంతా కూడా ఉంది. ఎలా ఉంది? **ఒక బీజరూపంలో ఉంది. అవ్యక్తంగా శక్తిరూపంలో ఉంది.**

ఎలా అయితే ప్రతి చెట్టూ తను పుట్టక ముందు ఒక విత్తనం రూపంలో ఉంటుందో అలా ఉంది. ఎంత పెద్ద వృక్షం అయినా కూడా ఒక విత్తనంలోనుండి మాత్రమే వస్తుంది. విత్తనం లేకుండా చెట్టురాదు. నీకు విత్తనం కనపడకపోవచ్చు, చెట్టు మాత్రమే

కనపడవచ్చు. అంతమాత్రాన విత్తనం లేదని అనగూడదు. మీకు కొన్ని రాతిగోడలమీద, కొన్ని బిల్డింగ్స్‌మీద చిన్నచిన్న మర్రివృక్షాలు పెరుగుతూ కనిపిస్తాయి. అక్కడ – పాడుబడిన గోడలమీద ఎవరు విత్తనాలు నాటారు, మొక్కలు పెంచారు?

కాకులు మర్రి విత్తనాలను రెట్ట వేయటంవలన, అవి వానలకు అలా, అలా పెరిగాయి. కాబట్టి విత్తనం లేనిదే చెట్టు లేదు, రాదు. అలాగే పదార్థం అలా ఊరికే సృష్టించబడలేదు.

Material can not be created out of nothing. Law of conservation of matter & energy ప్రకారం – ప్రపంచం, matter ప్రపంచం రావటానికి కారణం ఉండాలి. ఏమిటి ఆ కారణం?

ప్రపంచం అవ్యక్తంగా potential form లో, seed form లో సృష్టికి ముందు ఉన్నది. ఈ అవ్యక్త బీజరూప ప్రపంచాన్ని **'మాయ'** అంటారు. మాయ, జడం – inert in nature, material in nature. పదార్థరూపంలో, జడరూపంలో ఉంటుంది.

బ్రహ్మది చేతనతత్త్వము – consciousness, principle. Non material in nature
మాయది అచేతన, జడతత్త్వము – Material in nature; matter principle.
Consciousness – non material, పదార్థము కానిది. మాయ material (పదార్థము).

ఈ మాయ కూడా ఎక్కడినుండో సడన్‌గా వచ్చి ఊడిపడలేదు. ఈ మాయ అనాదిగా ఉంది beginningless time నుండి ఉంది.

బ్రహ్మ అనాది – beginningless;
మాయ అనాది – beginningless; – **రెండూ కూడా అనాది.**
Consciousness – beginningless;
Matter – beginningless;

ఈ మాయను ఒక చిహ్నంగా, ఒక ప్రతీకగా, **universal mother** గా చెబుతాము. బ్రహ్మను ఒక చిహ్నంగా, ఒక ప్రతీకగా, **universal father** గా చెబుతాము.

రచయిత ఏమంటాడు – మాయా అస్తి, బ్రహ్మ అస్తి. సృష్టికి ముందు రెండూ కూడా అనాది. **ఇక్కడ బ్రహ్మ అనే పదాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి.** శాస్త్రంలో రెండు బ్రహ్మలు, ఇద్దరు బ్రహ్మలు ఉన్నారు. ఒకటి పొట్టి బ్రహ్మ, రెండోది బ్రహ్మా – దీర్ఘము ఉంది. దీర్ఘం ఇస్తే – త్రిమూర్తులలో బ్రహ్మా. బ్రహ్మా, విష్ణు, మహేశ్వరులు. ఇక్కడ చతుర్ముఖ బ్రహ్మ దేహముతో ఉండే ఒక దేవత.

కాని **ఇక్కడ బ్రహ్మ – హ్ర హ్రస్వము.** అరూపంలో ఉన్న చైతన్యము అని అర్థం. The formless, consciousness principle.

బ్రహ్మ & బ్రహ్మా – ఈ రెండు మాటలకు కన్ఫ్యూజ్ అవగూడదు. జనరల్‌గా కన్ఫ్యూజన్ లేకుండా చైతన్యమును 'బ్రహ్మ' అంటాము. Formless, eternal consciousness. చతుర్ముఖబ్రహ్మని మనం బ్రహ్మా అని అంటాము. బ్రహ్మా అనగానే – కమలంలో కూర్చున్న చతుర్ముఖ బ్రహ్మను ఊహించుకోవచ్చు. దగ్గరలోనే సరస్వతి కూర్చుని ఉంటుంది.

Personal God – బ్రహ్మాజీ.
Impersonal truth – బ్రహ్మ.
ఇక్కడ మనం మాట్లాడుకునేది బ్రహ్మ & మాయ.

**What is the relationship between these two?**

బ్రహ్మకు స్వంత సత్తా, స్వంత ఉనికి ఉన్నది. అందుకే 'సత్యం' అన్నారు.

**ఆత్మా సత్యం – అనాత్మ మిథ్య.** ఇక్కడ గుర్తు పెట్టుకోవాలి. మాయా (the matter principle) పదార్థమునకు dependent existence ఉంది. స్వంత సత్తా, ఉనికి లేదు. **మాయా has to depend on బ్రహ్మ.** మాయాకు స్వంత ఉనికి లేదు కాబట్టి బ్రహ్మమీద ఆధారపడాలి. అందుకే 'మాయ'ను మిథ్య అంటారు.

ఆత్మా & **బ్రహ్మ – సత్యం** – Consciousness principle.
**అనాత్మా** & మాయా – మిథ్య – Inert principle.
**చేతనతత్త్వము – ఆత్మా & బ్రహ్మ**
**అచేతనతత్త్వము** – అనాత్మా & మాయా. – Inert is మిథ్య; sentient is సత్యం.

బ్రహ్మ ఆశ్రయా మాయా అస్తి.

మాయా is dependent on బ్రహ్మ, for its very existence. మాయకు స్వంత ఉనికి లేదు – బ్రహ్మమీద ఆధారపడాలి. అందుకే మాయను మిథ్య అంటారు.

అందుకేనేమో మన కుటుంబాలలో తల్లి, తండ్రిమీద ఆధారపడి బ్రతుకుతుంది. ఈ రోజుల్లో అది నడవదు. బ్రహ్మమీద మాయ ఆధారపడింది అది O.K. అంతే – ఈ రోజుల్లో చాలా కుటుంబాలు ఇందుకు భిన్నంగా ఉంటున్నాయి. తల్లిమీద తండ్రి ఆధారపడి బ్రతుకుతున్నాడు. **It is only symbolic representation.** మనం అర్థం చేసుకోవటానికి ఒక గుర్తుగా చెప్పుకుంటున్నాం. నిజం అనుకోవద్దు.

నిరాకారమైన చైతన్యానికి – మగ, ఆడ, లింగభేదాలు ఏముంటాయి? అలాగే మాయ అంటే **నిరాకార శక్తికి ఆడలింగం ఎలా వస్తుంది.** రాదు.

NOTE: It is only symbolic. You should not take it literally. Symbolic – అంటే మాటవరుసకి చెప్పుకున్నాం అని అర్థం.

**What is the difference between బ్రహ్మ & మాయా?**

సత్వ, రజస్, తమో గుణాత్మికా మాయా. మాయకు మూడు గుణాలున్నాయి. మూడు faculties ఉన్నాయి. మూడు powers ఉన్నాయి. **మూడు అంశాలున్నాయి.**

**ఇక్కడ గుణః అంటే శక్తిః. Faculty, power, aspect, facets – ఏ పదం అయినా వాడుకోవచ్చు.**

సత్వ అనగా జ్ఞానానికి సంకేతము – జ్ఞానశక్తి (the power of knowing knowledge)
రజస్ అనగా పనికి సంకేతము – క్రియాశక్తి (the power of action)

**శక్తికి సంకేతం – activity faculty**

తమస్ అనగా (తమోగుణము) **ఇచ్ఛాశక్తి అనకూడదు,** ద్రవ్యశక్తి (the power of inertia).

That power which will supress, the other two powers. అనగా ఏం అర్థమయ్యింది? **అణిచివేసే గుణం. జ్ఞానశక్తిని, క్రియాశక్తిని పూర్తిగా తొక్కివేసే గుణం – తమోగుణం.**

తమోగుణం ఆధిపత్యం చలాయిస్తే, ఆటోమేటిక్‌గా తెలివితేటలు శూన్యం అవుతాయి. పని పాటా లేకుండా, ఖాళీగా కూర్చుంటాడు. జడవస్తువు – ఈ క్లిప్ లాగా. ఈ క్లిప్‌కి జ్ఞానశక్తి లేదు, క్రియాశక్తి లేదు. అలా జడంగా పడివుంటుంది. క్లిప్‌కి తత్త్వబోధ అర్థం కాదు. అది కదలదు. క్లిప్‌కి ద్రవ్యశక్తి ఎక్కువ.

నీ కారు బయట పార్క్ చేశావు. కారుకి జ్ఞానశక్తి లేదు. క్రియాశక్తి లేదు. ద్రవ్యశక్తి మాత్రమే ఉంది. అందుకే అలా పడివుంది. కారుకే క్రియాశక్తి ఉండివుంటే, అది పార్కింగ్ చేసినచోట ఉండదు. ఎటో వెళ్ళిపోతుంది.

ప్రపంచానికి, ఈ జగత్తుకు – ద్రవ్యశక్తి కావాలి. నీ దేహానికి జ్ఞానశక్తి, క్రియాశక్తి కావాలి. వివరంగా తర్వాత చూద్దాం.

∴ **మాయా – త్రిగుణ మాయా;**

**బ్రహ్మకి ఈ మూడు శక్తులలో** – జ్ఞానశక్తి, క్రియాశక్తి, ద్రవ్యశక్తి – ఏ శక్తి ఉంటుంది?

జవాబు: poor బ్రహ్మ does not have any శక్తి of its own. బ్రహ్మకు ఏ శక్తీ ఉండదు. అందుకే నిర్గుణం బ్రహ్మ అంటాం.

మాయా త్రిగుణం – బ్రహ్మ నిర్గుణం. **బ్రహ్మకు ఏ శక్తీ లేదు.**

**శివః శక్త్యాయుక్తః యది భవతి శక్తః ప్రభవితుం**

శంకరాచార్య, సౌందర్యలహరి ఈ శ్లోకంతో ప్రారంభిస్తారు. శివుడు – బ్రహ్మ ఏ పని చేయలేదు. బ్రహ్మ లేక శివుడు మాయతో కలిసి శరీరం తొడుక్కుని ఏదైనా పని చేస్తాడు.

**న చేదేవం దేవః న ఖలు కుశలః స్పందితుమపి**

సృష్టికి ముందు నిర్గుణం బ్రహ్మ; & త్రిగుణమాయ ఉన్నాయి. చేతనం బ్రహ్మ, అచేతన మాయా ఉన్నాయి. చైతన్యం eternal, శాశ్వతం, నిత్యం కాబట్టి – అది మార్పు చెందదు. Eternal గా ఉండేది మారదు. చైతన్యం నిర్వికారం; మాయా సవికారం – మారుతుంది. నిరంతరం మార్పుకి గురి అవుతుంది. Matter శక్తిగా మారుతుంది. శక్తి matter గా మారుతుంది.

ఈ మిశ్రమమునుండి చైతన్యము + మాయ; బ్రహ్మ + మాయనుండి సృష్టి ఏర్పడింది.

**తతః ఆకాశ సంభూతః ఆకాశాత్ వాయుః వాయోః తేజః తేజస ఆపః అభ్యః పృథ్వీ.**

చేతన నిర్గుణ నిర్వికారం బ్రహ్మ – చేతనం అంటే ఏమిటి? Consciousness. నిర్గుణ అంటే without any attribute or faculty. నిర్వకార అంటే changeless.

చేతన నిర్గుణ నిర్వికారం బ్రహ్మ & అచేతన త్రిగుణ సవికార మాయా – ఈ రెండూ అర్థనారీశ్వర రూపంనుంచి ఈ సృష్టి వచ్చింది. సృష్టి – చైతన్యంవలన మాత్రమే రాలేదు. Because evolution is a form of modification. **పరిణామక్రమం – సృష్టి** సృష్టి అంటే మార్పు. కాబట్టి మాయ మాత్రమే మార్పుకు లోనవుతుంది. బ్రహ్మ సమక్షంలో మాత్రమే మాయ పరిణామం చెందుతుంది. బ్రహ్మ bless చేస్తుంది.

ఈ హాలులో బల్బ్ వెలుగుతుంది. బల్బ్ వెనక విద్యుచ్ఛక్తి ఉంది. విద్యుచ్ఛక్తి సమక్షంలోనే బల్బు వెలుగుతుంది. వెలిగేది బల్బే. విద్యుచ్ఛక్తి ఏ పనీ చేయదు. లైట్ మాత్రమే మనం పనులు చేసుకునేట్లు చేస్తుంది. విద్యుచ్ఛక్తి మనకు కనబడదు. ఏపనీ చేయదు. లైట్ నీతో మాట్లాడదు. లైట్ లేనిదే మనం ఏపనీ చేసుకోలేము. లైట్ నోట్స్ రాసుకోదు. తత్త్వబోధ క్లాసు వినదు. లైటు గురువు కాదు, శిష్యుడు కాదు. లైట్ సమక్షంలో గురువు, శిష్యుడు వారి పాత్రలు పోషిస్తారు.

అలాగే బ్రహ్మ సమక్షంలో మాయ – తన పనులు తాను చేసుకుంటుంది. మార్పులకు లోనవుతుంది. పరిణామక్రమం జరుగుతుంది. ఈ పరిణామక్రమాన్ని అనగా సృష్టి – 4 దశలుగా జరుగుతుంది.

మొదటి దశ – **పంచభూత సృష్టి. మొదట పంచభూతముల సృష్టి జరుగుతుంది.** అది కూడా invisible పంచభూతాని, అంటే సూక్ష్మపంచభూతాలు ముందర సృష్టించబడ్డాయి. Subtle 5 elements.

రెండవ దశ – ఈ సూక్ష్మపంచభూతములు సూక్ష్మశరీరాలను సృష్టిస్తుంది. రకరకాల సూక్ష్మశరీరాలను సృష్టిస్తుంది.

స్థూల, సూక్ష్మ, కారణశరీరములు మనం చూశాము.

**సూక్ష్మశరీరం అంటే మనసు, ఇంద్రియములు, ప్రాణశక్తి** – ఇలా అన్ని జీవుల సూక్ష్మశరీరాలు, సూక్ష్మపంచభూతములనుండే వచ్చాయి. అందుకని సూక్ష్మశరీరములను, సూక్ష్మభౌతికశరీరములు అంటాము. సూక్ష్మపంచభూతములు మొదట వచ్చాయి సృష్టిలో. సూక్ష్మ భౌతికశరీరములు తర్వాత వచ్చాయి.

భూతములు & భౌతికములు – తేడా ఏమిటి?

భూతము అంటే the elements. భౌతికము అంటే which are the combination of the elements. Matter modified becomes material. భూతం modified produces భౌతికం.

మన కంటికి కనిపించని అన్ని లోకములు స్వర్గాది లోకములు. భువర్లోక, సువర్లోలోక, మహర్లోక, జనలోక, తపోలోక, సత్యలోక – 6 స్వర్గలోకాలు – ఊర్ధ్వలోకాలు; అతల, వితల, సుతల, తలాతల, మహాతల, రసాతల, పాతాళ – 7 లోకాలు – అధోలోకాలు. ఈ లోకాలన్నీ సూక్ష్మపంచభూతముల సృష్టే అంటుంది శాస్త్రం. అనగా సూక్ష్మ భౌతిక సృష్టి.

**ఇది రెండవ స్టేజి.**

ఇపుడు మూడవ స్టేజి చూద్దాము.

స్థూలభూత సృష్టి. visible concrete పంచభూతం. gross body, physical body; the evolution of the gross elemetns.

సంస్కృతంలో స్థూలభూతాని; ఇంగ్లీషులో physical or gross elements.

స్థూలభూత సృష్టి – ఇది మూడవ స్టేజి.

**ఇపుడు 4వ మరియు చివరి స్టేజి చూద్దాం.**

ఈ పంచ, స్థూలభూతములు different ratio తో సంయోగం చెంది, స్థూలభౌతిక సృష్టి ఏర్పడింది. స్థూలభౌతిక సృష్టి కంటికి కనిపించే స్థూలసృష్టి. ఈ స్థూల పాంచభౌతిక శరీరములు అన్ని జీవుల స్థూలశరీరములు, స్థూలసృష్టి క్రిందికే వస్తాయి.

మన physical body భూతమా, భౌతికమా?

**మన physical body ఆకాశం మాత్రమే కాదు, వాయువు మాత్రమే కాదు, అగ్ని మాత్రమే కాదు, జలం మాత్రమే కాదు, పృథివి మాత్రమే కాదు.** స్థూల శరీరం – mixture of పంచభూతములు.

మన స్థూలశరీరమునకు పృథివీ తత్త్వం – earth part
జలతత్త్వం – water ఉంది – Body కి shape వస్తుంది.
అగ్నితత్త్వం 98.4°F body temp. ఉంటుంది. Warmth of life అంటాం గదా – అదే అగ్నితత్త్వము.
Air in the lungs వాయుతత్త్వము – మనం ప్రాణతత్త్వము అంటాము.
Final గా శరీరంలో ఆకాశతత్త్వము (body occupies space) ఉంది. అందుకే అన్నం తినగలుగుతున్నాం.

మన physical body భూతం కాదు; భౌతికం – స్థూల పాంచభౌతికం. Because it is tangible. స్పష్టంగా కళ్ళకు కనిపిస్తుంది గనుక.

**సూక్ష్మ భూత, సూక్ష్మ భౌతిక, స్థూల భూత, స్థూల భౌతిక** – ఈ 4 స్టేజీలలో సృష్టి జరుగుతుంది. The entire cosmos evolved.

ఇపుడు రచయిత ఒక్కొక్క స్టేజిని వివరంగా చెబుతాడు.

**తతః** అన్నారు. తతః అంటే ఆ తర్వాత. From that beginningless మాయా, which is is blessed by బ్రహ్మ. మాయవలన ఈ సృష్టి వచ్చింది. బ్రహ్మ సమక్షంలో అని అర్థం చేసుకోవాలి.

ఏది ముందు వచ్చింది?

**ఆకాశః సంభూతః.** అనగా సూక్ష్మ ఆకాశః. సూక్ష్మ పంచభూతాలు ముందు వచ్చాయి. సూక్ష్మ ఆకాశః అంటే సూక్ష్మ ఆకాశం. సంభూతః అంటే సృష్టించబడింది.

శాస్త్రప్రకారం – స్పేస్ అనగా ఆకాశం కూడా పంచభూతాలలో ఒక భూతంగా సృష్టించబడింది. Space is not eternal. ఆకాశం నిత్యం కాదు, శాశ్వతం కాదు. న్యూటోనియన్ ఫిజిక్స్ అనే థియరీ ద్వారా సైంటిస్టులు – ఆకాశం శాశ్వతం అనుకున్నారు ఇన్నిరోజులూ. ఇపుడు సైంటిస్టులు కూడా ఆకాశం అశాశ్వతం అని అంగీకరించారు.

సైంటిస్టులు – planets, stars eternal space లో సృష్టించబడినాయి అనుకున్నారు. ఐన్‌స్టీనియన్ ఫిజిక్స్ పాపులర్ అయిన తర్వాత బిగ్‌బ్యాంగ్ తర్వాతే – space create చేయబడింది అన్నారు. Space is also created.

Space is nothingness కాదు. Space is a positive material.Very very subtle. It is not emptiness, an elastic space, a bending space, a curving space, etc. అంటున్నారు సైంటిస్టులు. ఆకాశం కూడా ఒక సూక్ష్మపదార్థం.

**Space emptiness అయితే అది ఎలా bend అవుతుంది. Emptiness bend అవదు గదా!** Space is very very subtle elastic matter **అని ఇపుడు సైంటిస్టులు చెబుతున్నారు.**

కాని మన శాస్త్రం మిల్లినియా ముందు అనగా ఎన్నో వేల లక్షల సంవత్సరాల క్రితమే చెప్పింది – Space is created; it is the subtlest form of matter ఆకాశం పుట్టింది. The property of sound belongs to space.

శబ్దః అనేది ఆకాశంయొక్క గుణము. ఆకాశమునకు ఒకే ఒక ధర్మమున్నది – అదే శబ్దం. నీవు ఆకాశాన్ని ముట్టుకోలేవు. స్పర్శ లేదు, రూపం లేదు, వాసన లేదు, రుచి లేదు. No other property. ఆకాశమునకు ఒకే ఒక property – శబ్దం.

**ఆకాశంనుండి మనకు శబ్ద వినబడటం లేదు. ఎందుకని?**

Very very very subtle ears ఉంటే నీకు వినిపిస్తుంది. మన వినికిడి శక్తికి కొన్ని పరిమితులు ఉండటంవలన మనకు వినిపించటంలేదు. అంతమాత్రాన ఆకాశానికి శబ్దం లేదని అర్థం కాదు.

తెల్ల లైటుకు VIBGYOR అని ఏడు రంగులు ఉన్నట్లు (Violet, Indigo, Blue, Green, Yellow, Orange, Red). తెల్ల లైటులో ఏడురంగులుంటాయి. కాని మనకు డైరెక్ట్‌గా కనబడవు. కాని తెల్ల లైటును ఒక prism ద్వారా పంపిస్తే, మన కంటికి 7 రంగులు కనిపిస్తాయి.

యోగులు ఆకాశంనుండి ఓంకారనాదం వింటారు. అనహతశబ్దం అంటారు యోగులు. అనగా అవ్యక్తశబ్దం అని అర్థం. అది మన మామూలు మనుష్యుల చెవులకు వినబడదు. ఏకగుణక ఆకాశం సృష్టించబడింది.

**ఆకాశాత్ వాయుః (ఏకగుణక ఆకాశః)** (ఏకగుణక శబ్దః)

ఆకాశమునుండి వాయువు పుట్టింది. అనగా సూక్ష్మ ఆకాశంనుండి సూక్ష్మవాయువు వచ్చింది.

**సూక్ష్మవాయువుకు రెండు ధర్మాలున్నాయి – శబ్దం & స్పర్శ.**

**Touch; స్పర్శ గుణః – Felt by our skin.**

**శబ్దం, స్పర్శ – ద్విగుణకః వాయుః**

వాయోః తేజః. తేజః అంటే సూక్ష్మ అగ్నితత్త్వము. దీనికి మూడు ధర్మములున్నాయి – శబ్దం, స్పర్శ & రూపం.

వాయు cannot be seen. But అగ్ని can be seen also, can be touched. త్రిగుణకః అగ్నిః

**తేజసః ఆపః. ఆపః అంటే జలం – జలతత్త్వం. సూక్ష్మ జలతత్త్వం – 4 ధర్మాలున్నాయి.**

శబ్దం, స్పర్శ, రూపం & రసం. – **చతుర్గుణకం జలం.**

రసం అంటే జీరా రసం కాదు. రసం అంటే రుచి. నీరుకి రుచి లేదని చెప్పవద్దు. Other liquids కి, water కి తేడా – రుచినిబట్టి చెప్పవచ్చు. Unique taste. **ఆ రుచిని రసః అంటారు.**

**అద్భ్యః – పృథివి – భూమిః.** earth 5 గుణములు – శబ్దం, స్పర్శ, రూపం, రసం & గంధం.

వాన కురిస్తే మట్టికి వాసన ఉందని తెలుస్తుంది. No smell in water. **Pure water కి వాసన లేదు.**

Two sense organs – 2nd element
Three sense organs – 3rd element
Four sense organs – 4th element
Five sense organs – 5th element

ఎక్కువ sense organs తో గుర్తిస్తే Gross – more స్థూలం అని అర్థం.
తక్కువ sense organs తో గుర్తిస్తే Subtle.

ఆకాశం – సూక్ష్మం ఎక్కువ very subtle; పృథ్వీ the earth స్థూలం gross.

Thus in a graded manner the five elements are born. This is the 1st stage of పంచసూక్ష్మభూత సృష్టి ఇంతవరకు చూశాము. సూక్ష్మభౌతిక సృష్టి తర్వాతి క్లాసులో చూద్దాం.

# తత్త్వబోధ - లెక్చరు 15

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽభిధీయతే॥**

**తాత్పర్యం** - జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

వ్యష్టి స్వరూపము - the nature of microcosm చూసిన తర్వాత; Individual – Nature

Analysis of సమష్టి, the nature of macrocosm చూస్తున్నాం. Individual కి total కి చాలా similarities ఉన్నాయి.

Individual అనగా జీవ - a mixture of ఆత్మ & అనాత్మ మిశ్రమము. ఆత్మ అనగా చైతన్యస్వరూపము; అనాత్మ అనగా జడతత్త్వము matter principle.

ఆత్మా సత్యం - independently existent principle.
అనాత్మ the matter is మిథ్య - dependent matter principle.

సత్య-మిథ్యా - చేతన-అచేతన; జీవునియొక్క మిశ్రమము.

సమష్టిలో కూడ ఇదే మిశ్రమము ఉంటుందని చూస్తాము.

సృష్టిని ప్రారంభించాడు. (1) the consciousness principle – Independent & (2) Matter principle (dependent). The only difference is names are changed.

వ్యష్టిలో పేర్లు ఆత్మా-అనాత్మ అంటున్నాం. సమష్టిలో పేర్లు బ్రహ్మ-మాయ.

ఆత్మా - బ్రహ్మ మాటలు వేరయినా భావం ఒకటే. The immortal, invisible, inner, essence of each individual is called **Consciousness principle**.

నిర్వచనం ప్రకారం చూసినా ఆత్మా is all pervading. బ్రహ్మ limitless. All pervading is limitless; limitless is all pervading.

సృష్టి ప్రారంభించక మునుపు చైతన్యము - సత్యం ఉన్నది. సృష్టి ప్రారంభించక మునుపు matter principle అనగా పదార్థము కూడా ఉంది.

Matter principle ని వ్యష్టి లెవల్‌లో 'అనాత్మ' అంటాము.
Matter principle ని సమష్టి లెవల్‌లో 'మాయ' అంటాము.

ఆత్మా & బ్రహ్మ - పర్యాయపదాలు.
అనాత్మ & మాయ - పర్యాయపదాలు.

అనాత్మ అనగా పదార్థము, మాయా అనగా పదార్థము. అనాత్మ - మిథ్యా; అనగా dependently existent; మాయ కూడా dependently existent principle. స్వంత సత్తా లేనిది. అందుకనే మాయాశక్తి అంటారు.

Power or శక్తికి స్వంత సత్తా ఉండదు. శక్తి ఎప్పుడూ powerful being మీద ఆధారపడి ఉంటుంది. ఒక మనిషి లేక ఒక జీవి మీద ఆధారపడి ఉంటుంది.

నా మాట్లాడే శక్తికి స్వంత సత్తా లేదు. ఒకవేళ అలా ఉన్నట్లయితే నేను హాయిగా ఇంట్లో కూర్చుని, నా మాట్లాడే శక్తిని మాత్రమే క్లాసుకి పంపిస్తాను. నీవు కూడా వినేశక్తిని క్లాసుకి పంపించి, హాయిగా ఇంట్లో కూర్చునేవాడివి. Not possible.

Power has to rest in the powerful. శక్తి has to rest on the శక్తిమాన్ - మనిషి.

శక్తి Matter - శక్తిమాన్ చైతన్యస్వరూపము the consciousness. Sentient being - మనిషి.

**చేతనతత్త్వమును బ్రహ్మ అని, అచేతన జడపదార్థతత్త్వాన్ని మాయ అని అంటారు.**

మాయ – బ్రహ్మ సమక్షంలో సృష్టి చేస్తుంది. **మాయ evoled into పంచభూతాని.** backed by బ్రహ్మ. మాయకు మూడు శక్తులున్నాయి.

శక్తి మూడు రకాలు. అవి –

| | | | |
|---|---|---|---|
| 1) the knowing faculty | – తెలుసుకునే శక్తి | – జ్ఞానశక్తి | **– సత్త్వగుణం** |
| 2) the doing faculty | – పనిచేసే శక్తి | – క్రియాశక్తి | **– రజోగుణం** |
| 3) the inertia faculty | – జ్ఞాన, క్రియాశక్తుల్ని తొక్కిపట్టే శక్తి | – ద్రవ్యశక్తి | **– తమోగుణం** |

**సత్త్వగుణం, రజోగుణం & తమోగుణం అంటారు. గుణం అంటే ఇక్కడ శక్తి అని అర్థం.**

మాయ ఈ మూడు శక్తులతో పంచభూతాలను సృష్టించింది. ఆకాశ, వాయు, అగ్ని, ఆపః & పృథ్వి.

సూక్ష్మభూతములు మన కంటికి కనిపించవు. మాయనుండి సృష్టించబడ్డాయి. కాబట్టి, సూక్ష్మపంచభూతాలకు కూడా – సత్త్వ రజో, తమో గుణాలుంటాయి. మాయా త్రిగుణాత్మకం అయితే మాయాకార్యం కూడా త్రిగుణాత్మకమే. As the cause is so the product is.

తల్లిదండ్రులు మనుష్యులు అయితే, పిల్లలు ఏమవుతారు? పిల్లలు కూడా మనుష్యులే అవుతారు; కోతులు అవరు. కోతి చేష్టలుండవచ్చు, అదే వేరే విషయం.

కారణ గుణాః కార్యే అనువర్తంతే

కారణంనుండి కార్యం వస్తుంది. కారణంలో ఏది ఉంటే కార్యంలో కూడా అదే ఉంటుంది. తల్లిదండ్రుల జీన్స్ పిల్లలకు గుణాలుగా బయటపడతాయి. మనవడు పుట్టిన పిదప – తాత మళ్ళీ పుట్టాడు అంటారు కొంతమంది. కొంతమంది పిల్లాడి ముక్కు తల్లి ముక్కులాగా ఉన్నది; నుదురు & తెలివితేటలు తండ్రివి వచ్చాయి అంటారు.

సూక్ష్మ ఆకాశ, సూక్ష్మ వాయు, సూక్ష్మ అగ్ని, సూక్ష్మ జలం, సూక్ష్మ పృథ్వి – ఈ అయిదింటికి సాత్త్విక, రాజసిక & తామసిక అంశాలుంటాయి. ఈ అయిదు భూతాల సృష్టి సిస్టమేటిక్‌గా, గ్రేడెడ్‌గా జరిగింది.

| | | |
|---|---|---|
| ఆకాశం | – ఒకటే ధర్మం | – శబ్ద |
| వాయువు | – రెండు ధర్మాలు | – శబ్ద, స్పర్శ |
| అగ్ని | – మూడు ధర్మాలు | – శబ్ద, స్పర్శ, రూప |
| జలం | – నాలుగు ధర్మాలు | – శబ్ద, స్పర్శ, రూప, రస |
| పృథ్వి | – అయిదు ధర్మాలు | – శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ |

ఇంతవరకు క్రిందటి క్లాసులో చూశాము.

**యేతేషాం పంచతత్త్వానాం మధ్యే; ఆకాశ స్య సాత్త్వికాంశాత్; శ్రోత్రేంద్రియం సంభూతం; వాయోః సాత్త్వికాంశాత్; త్వగ్ ఇంద్రియం సంభూతం; అగ్నేః సాత్త్వికాంశాత్; చక్షుర్ ఇంద్రియం సంభూతం; జలస్య సాత్త్వికాంశాత్; రసనేంద్రియం సంభూతం; పృథివ్యాః సాత్త్వికాంశాత్; ఘ్రాణేంద్రియం సంభూతం;**

ఇపుడు అయిదు సూక్ష్మభూతాలున్నాయి. ఒక్కొక్క సూక్ష్మభూతంలో 3 గుణాలున్నాయి. గుణాలు అంటే శక్తులు అని అర్థం. 5 సూక్ష్మభూతాలనుండి వరుసగా – 5 జ్ఞానేంద్రియాలు వచ్చాయి. 5 sense organs of knowledge, 5 subtle elements నుండి వచ్చాయి. జ్ఞానేంద్రియాలు అయిదు కూడా సూక్ష్మశరీరానికి సంబంధించినవి.

ఇంద్రియం అంటే సూక్ష్మశరీరానికి సంబంధించినదని అర్థం. స్థూలశరీరానికి ఇంద్రియం ఉండదు; గోళకం ఉంటుంది. గోళకం వెనుక ఇంద్రియశక్తి ఉంటుంది.

సూక్ష్మభూతములు అయిదు – జ్ఞానేంద్రియాలు అయిదు వచ్చాయి సరిపోయింది. అయితే, జ్ఞానేంద్రియాలకు – సత్త్వ రజస్ తమోగుణాలలో ఏ గుణం వచ్చింది?

ప్రతి భూతంలో (element)లో మూడు గుణాలున్నాయి కదా! సత్త్వగుణం – జ్ఞానమునకు సంకేతం. కాబట్టి, అయిదు జ్ఞానేంద్రియాలు సూక్ష్మభూతముల సాత్త్విక అంశంనుండి వచ్చాయి. ఏ భూతం, ఏ జ్ఞానేంద్రియాన్ని సృష్టించింది అనేది ప్రశ్న.

**యే తేషాం పంచతత్త్వానాం మధ్యే.**

అంటే సూక్ష్మభూతానాం మధ్యే అని అర్థం.

ఆకాశముయొక్క సాత్విక అంశమునుండి చెవి ఇంద్రియం, అనగా శ్రోత్రింద్రియం వచ్చింది. ఎలా చెప్పగలరు? కళ్ళు, ముక్కు కాకుండా చెవులు అని. **ఎందుకంటే – ఆకాశానికి శబ్దము అనే ధర్మము ఉంది. చెవులు శబ్దానికి సంకేతం.** చెవులు మాత్రమే ఆకాశముయొక్క శబ్దాన్ని గుర్తించగలవు.

యః తు ఇంద్రియం యస్మాత్ భూతాత్ జాయతే; తత్ ఇంద్రియం, తస్య, భూతస్య, విశేషగుణం జానాతి.

Whichever organ is born out of whichever element, that organ, perceives the special property of that particular element.

చెవులు – parents ఆకాశం కాబట్టి, చెవులు శబ్దాన్ని గుర్తిస్తాయి.

వాయువుయొక్క సాత్వికాంశమునుండి త్వక్ ఇంద్రియం వచ్చింది. ఈ జ్ఞానేంద్రియం రెండు ధర్మాలను గుర్తిస్తుంది.

1) Sound & 2) Touch. Already sound is taken care of అంటే perceived by the ears. **Touch** is the special property of **వాయు**. Sound is the special property of ఆకాశ. Special additional property of చర్మం – తాకి తెలుసుకోవటం. వాయువుయొక్క పిల్ల – చర్మం.

అలాగే అగ్ని సాత్వికాంశమునుండి చక్షుర్ ఇంద్రియం, అనగా కళ్ళు పుట్టాయి. అగ్నికి మూడు ధర్మాలున్నాయి. Sound, Touch, Form. రెండు ధర్మాలు ఆకాశం & వాయువునుండి వచ్చాయి. స్పెషల్ ధర్మం ఏమిటి?

అగ్నికి form & colour – అగ్నియొక్క బిడ్డ – కన్నులు. అగ్నికార్యం, అగ్ని విశేషగుణం పశ్యతి, జానాతి. The eyes.

జలంయొక్క సాత్విక అంశమువలన రసనేంద్రియం, అనగా the tongue. పిబరే రామరసం – రసనే – జిహ్వేంద్రియం. అది గుర్తిస్తుంది. జలకార్యం విశేషగుణం – రుచి చూడటం.

పృథివియొక్క సాత్విక అంశమువలన ఘ్రాణేంద్రియరసం. సంభూతం – ముక్కు (గోళకం కాదు) వచ్చింది. ముక్కు స్పెషల్ ప్రాపర్టీ వాసన. వాసన చూడటం.

శబ్ద, స్పర్శ, రూప, రస – ఆకాశ, వాయువు, అగ్ని, జలంనుండి వచ్చాయి పృథివి విశేషగుణః – వాసన.

బ్రహ్మ + మాయ – సత్వ, రజస్, తమస్ నుండి subtle – సూక్ష్మపంచభూతములు వచ్చాయి.

| | | |
|---|---|---|
| సత్వగుణము – ఆకాశము | – చెవి | – శబ్ద |
| సత్వగుణము – వాయువు | – చర్మ | – స్పర్శ |
| సత్వగుణము – అగ్ని | – కన్ను | – రూప |
| సత్వగుణము – జలం | – నాలుక | – రస |
| సత్వగుణము – పృథివి | – ముక్కు | – గంధ |

**యే తేషాం పంచతత్వానాం; సమష్టి సాత్వికాంశాత్; మనోబుద్ధి అహంకార; చిత్తా, అంతఃకరణాని; సంభూతాని; సంకల్ప వికల్పాత్మకం మనః; నిశ్చయాత్మికా బుద్ధిః; అహంకర్తా – అహంకారః, చింత్యకర్తృ చిత్తం; మనసోదేవతో చంద్రమాః; బుద్ధేః బ్రహ్మా; అహంకారస్య రుద్రః; చిత్తస్య వాసుదేవః**

సమష్టి సత్వగుణము – ఆకాశము, వాయువు, అగ్ని, జలం, పృథివివలన మనసు లేక అంతఃకరణము పుట్టింది. మనస్సు అయిదు భూతములయొక్క సమష్టి సత్వగుణం కావాలి. ఎందుకు?

ఎందుకంటే – మనస్సు పంచజ్ఞానేంద్రియాలను అదుపులో ఉంచాలి. మనస్సు చెవి వెనక ఉండి పనిచేయాలి. చర్మం వెనక, కన్ను, నాలుక, ముక్కు – అన్నింటికి వెన్నంటి ఉండి, అవి సరిగ్గా పనిచేసేట్లు చూసుకోవాలి. అలా కాకపోతే ఏం జరుగుతుంది?

కళ్ళు ఏదో చూస్తాయి. చెవులకు ఆ విషయం తెలియదు. చెవులు వినేది కళ్ళకు తెలియదు. **సమన్వయం కుదరదు.** ఈ అయిదు ఇంద్రియాలకు సరియైన సమన్వయకర్త – మనస్సు కావాలి. అంతఃకరణం అంటారు. English లో Inner organ అంటారు.

అంతఃకరణం – మనస్సుకి నాలుగు ధర్మములున్నాయి. నాలుగు విశేషమైన పనులు చేస్తుంది.

One-in-one (రేడియో), two-in-one (రేడియో + టేప్ రికార్డర్), three-in-one (రేడియో + టేప్ రికార్డర్ + MP3 ప్లేయర్). భగవాన్ మనకు four-in-one organ ను ఇచ్చాడు. 4 functions చేస్తుంది. 4 functional పేర్లు ఉన్నాయి. Organ ఒక్కటే, అది చేసే పనులనుబట్టి నాలుగు పేర్లు వచ్చాయి.

ఒకే వ్యక్తి మేనేజర్ (కంపెనీకి), సెక్రటరీ (religious organisation), స్టూడెంట్ (తత్త్వబోధ క్లాసు), భర్త (ఇంట్లో భార్యకు).

**ఆ నాలుగు ఏమిటి?**

**మనోబుద్ధి అహంకార చిత్తః అంతఃకరణా**ని అనేది అయిదుగా లెక్కపెట్టకూడదు. అంతఃకరణం అనేది ఒక సాధారణ పేరు. ఈ మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం – ఈ నాలుగు పనులకు కలిపి మనస్సు – సంకల్ప – వికల్పాత్మకం – మనః.

Doubting or vacillation wavering function, oscillation – simple pendulum లాగా. కుడివైపు మళ్ళీ ఎడమవైపు. కుడి, ఎడమ వైపు తిరుగుతూ – వూగుతూ ఉంటుంది.

నేను ఇంట్లో ఉండాలా, ఫంక్షన్‌కి వెళ్ళాలా, తత్త్వబోధ క్లాసుకి వెళ్ళాలా, సినిమా చూడాలా? శాస్త్రం ఇపుడు వినాలా, రెండు సంవత్సరాల తర్వాత వినాలా? ఇపుడే పెళ్ళి చేసుకోవాలా, 5 సం॥ ఆగాలా? పిల్లల్ని ఇపుడే కనాలా, లేక ఇంకా 4 సం॥ జీవితాన్ని ఎంజాయ్ చేసి, ఆ తర్వాత పిల్లల్ని కనాలా? ఇలా అన్ని విషయాలకూ ఊగిసలాటే, అనుమానమే.

Pros & cons in english – సంకల్ప – pros thinking. వికల్ప means – cons thinking – pros & cons కలిపి doubting faculty; which includes భావోద్వేగాలు, emotions also. భావోద్వేగాలు మనసుకి సంబంధించినవి.

Then **నిశ్చయాత్మికా బుద్ధి**. కొంత ఊగిసలాడి పిదప ఒక నిశ్చయానికి వస్తావు. మంచిపని కావచ్చు, చెడ్డపని కావచ్చు. deciding faculty – బుద్ధిః అంటారు.

**అహంకర్తా – అహంకారః; అహంకర్తా** – ego faculty; the sense of individuality; I, notion; నేను, నేను. ఈ దేహం నాది; ఈ మనసు నాది – అనగా స్థూల, సూక్ష్మశరీరాలు నావి. మనసుకు వచ్చిన ఆలోచనలు – నా ఆలోచనా విధానం అనుకోవటం. Mind upset అయ్యింది అనడు. I am upset అంటాడు. అలా ఒక విషయం పట్ల గుర్తింపు పొందే faculty అహంకార. **"I" Notion.**

**చిత్తం.** చింతనకర్తృ చిత్తం.

The faculty of remembering. Memory faculty. చింతనం means అనుసంధానం. అనుసంధానం means recollection. Recollection అంటే జ్ఞాపకం తెచ్చుకోవటం.

ప్రతి అవయవము వెనకా ఒక దేవత ఉన్నది. శక్తికి సంకేతం. మీకు గుర్తుందా? జ్ఞానేంద్రియములను, కర్మేంద్రియములను అధ్యయనం చేసినపుడు – వాటికి సంబంధిత దేవతలను చూశాము.

Total power as the presiding diety. మనసో దేవతా చంద్రమా. The moon is the presiding diety of mind. మనసుకు అధిష్ఠానదేవత – చంద్రుడు.

అందుకే ఎవరికైనా మానసికవ్యాధులు ఉంటే, చంద్రుడ్ని ఆరాధిస్తారు. చంద్రుడి అనుగ్రహం లేనిదే, Lunatic అంటారు. Lunatic అంటే పిచ్చివాడు అని అర్థం. Lunartic is Lunatic.

Lunar అంటే చంద్రుడు. Lunatic అంటే చంద్రుడికి సంబంధించిన వ్యాధి అని అర్థం. Moon presides over the mind.

**బుద్ధే బ్రహ్మా.** బ్రహ్మ అంటే చతుర్ముఖ బ్రహ్మా – సతీమణి సరస్వతి – జ్ఞానానికి సంకేతం. చతుర్ముఖ బ్రహ్మా నాలుగు తలలు, నాలుగు వేదాలకు సంకేతం.

బుద్ధికి అధిష్ఠానదేవత బ్రహ్మా. తెలుసుకునేది, నిశ్చయించేది బుద్ధి అంటారు.

**అహంకారస్య రుద్రః; the ego the individuality.**

అహంకారంవలన విధ్వంసం జరుగుతుంది. నాశనం జరుగుతుంది. అహంకారమే అన్ని సమస్యలకూ మూలం. సుషుప్తిలో అహంకారం ఉండదు – అందరూ శ్రేష్ఠులే, యోగులే, జ్ఞానులే. Wonderful sleeping beauties. నిద్ర మెలకువ రాగానే, వెంటనే అహంకారం అనే తొడుగు వేసుకుని రాక్షసులం అయిపోతాం.

**చిత్తస్య - వాసుదేవః. చిత్తం అన్ని జ్ఞాపకాలను భద్రపరుస్తుంది.**

తత్త్వబోధను చిత్తం ద్వారానే గుర్తు పెట్టుకోవాలి. చిత్తమునకు అధిష్ఠానదేవత, స్థితికర్త, రక్షణ కర్త - విష్ణు, వాసుదేవః.

సమష్టి సత్వ, సూక్ష్మభూతములనుండి అంతఃకరణము - 4 అంశాలు.
వ్యష్టి సత్వ, సూక్ష్మ భూతములనుండి 5 జ్ఞానేంద్రియాలు.
Total – 9 organs are born.

ఇపుడు మనం రజోగుణ అంశం చూద్దాము.

యే తేషాం పంచతత్వానాం మధ్యే; ఆకాశస్య రాజస అంశాత్; వాగింద్రియం సంభూతం; వాయోః రాజస అంశాత్ - పాణి ఇంద్రియం సంభూతం; వహ్నేః రాజస అంశాత్, పాదేంద్రియం సంభూతం; జలస్య రాజస అంశాత్; ఉపస్థ ఇంద్రియం సంభూతం; పృథివ్యాః రాజస అంశాత్; గుదేంద్రియం సంభూతం. యే తేషాం సమష్టి రాజస అంశాత్ - పంచప్రాణా సంభూతాః.

**సూక్ష్మభూతములు - రాజసతత్వమువలన; రజోగుణమువలన - ఈ క్రింది ప్రకారంగా సృష్టి జరుగుతుంది. 5 కర్మేంద్రియాలు వస్తాయి.**

| | |
|---|---|
| రాజసిక ఆకాశము - వాక్కు | - the organ of speech |
| రాజసిక వాయు | - the hands |
| రాజసిక అగ్ని | - the legs |
| రాజసిక జలం | - anus |
| రాజసిక పృథివి | - genitals |

క్లుప్తంగా చెప్పాలంటే రజోగుణమువలన 5 కర్మేంద్రియాల సృష్టి జరుగుతుంది. రజోగుణ పనికి సంకేతం. Activity కి సంకేతం. **సమష్టి రజోగుణమువలన ప్రాణశక్తి - the energy for activity. ఎందుకు? శక్తి కావాలి 5 కర్మేంద్రియాలకు.**

ప్రాణశక్తి - వాక్కుకి, చేతులు, పాదాలు, జననేంద్రియం, గుదము - అన్నింటికి కావాలి.

నీవు రెండురోజులు ఆహారం తీసుకోకపోతే, నీకు వాక్కు రాదు. ఎందుకని? ప్రాణశక్తి లేదు.

ప్రాణశక్తి అయిదు కర్మేంద్రియములకు పుష్కలంగా కావాలి. సమష్టి రజోగుణమువలన ప్రాణశక్తి వస్తుంది.

**ఎలా అయితే, అంతఃకరణమునకు నాలుగు ఫంక్షన్స్ ఉన్నాయో - మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము.**
**అలాగే ప్రాణశక్తికి - 5 ఫంక్షన్స్ ఉన్నాయి.**

ప్రాణ is only one శక్తి. Names are five, but the organ is only one.

ప్రాణం ఐదు ఫంక్షన్స్ ఏమిటి? ఇంతకుముందు చూశాం.

1) ప్రాణం - the respiratory function
2) అపానం - the excretory function
3) వ్యానం - the circulatory function
4) ఉదానం - the reversing function
5) సమానం - the digestive function

సూక్ష్మశరీరం చూసేటపుడు మనం పంచప్రాణాలు చూశాం. సమష్టి రాజస అంశము వలన పంచప్రాణాలు; రజోగుణమువలన పంచప్రాణాలు+ పంచకర్మేంద్రియాలు. 5+5=10.

సత్వగుణంవలన పంచజ్ఞానేంద్రియాణి + చత్వారి అంతఃకరణాని. 5+4=9.

10+9=19 items are born out of సూక్ష్మపంచభూతాలు. ఈ 19 అంగాలు కలిపి సూక్ష్మశరీరం అంటాము.

ఇంతకుముందు మనం 17 అంగాలు అన్నాము. చిత్తము, అహంకారము చెప్పలేదు. మనః & బుద్ధిః మాత్రమే చెప్పుకున్నాం. చిత్తము, అహంకారముతో కలిపి మొత్తం 19 అవుతాయి.

మాయనుండి ఇంతవరకు ఎన్ని తత్త్వములు వచ్చాయి? 5 elements & 19 organs; 5+19 = 24 తత్త్వములు.
చతుర్వింశతి, తత్త్వోత్పత్తి ప్రకారం 5 elements +19 organs = 24 తత్త్వములు.

**ఇపుడు మనం తామసిక గుణము చూద్దాము.**

ఈ సూక్ష్మభూతములు తామసిక గుణమువలన స్థూలపంచ భూతములు స్థూలశరీరమును సృష్టి చేస్తాయి.

ఇంతవరకు సూక్ష్మశరీరమును చూశాం. సూక్ష్మశరీరం మనకు కనబడదు. తొడుగు కావాలి కదా! స్థూలశరీరం ఉంటేనే మనం మనుషుల్ని చూడగలం. ఒక పెట్టె కావాలి.

**యేతేషాం పంచతత్త్వానాం; తామస అంశాత్; పంచీకృత, పంచతత్త్వాని భవంతి; పంచీకరణం కథం ఇతిచేత్; యే తేషాం పంచమహా భూతానాం; తామస అంశ స్వరూపం ఏకమేకం భూతం ద్విధావిభజ్య ఏకమేకమర్థం, పృథక్ తూష్ణీం, వ్యవస్థాప్య; అపరమపరమర్థం; చతుర్థా విభజ్య స్వార్థమన్యేషు అర్థేషు; స్వభాగ చతుష్టయ సంయోజనం కార్యం; తథా పంచీకరణం భవతి; యేతేభ్యః; పంచీకృత పంచమహా భూతేభ్యః; స్థూలశరీరం భవతి; ఏవం; పిండ బ్రహ్మాండయోః; ఐక్యం సంభూతం**

Subtle elements సృష్టించబడ్డాయి. gross elements అంటే products of subtle elements అని అర్థం. Now gross elements సృష్టి చూద్దాం.

సూక్ష్మపంచభూతాల తామసిక అంశమువలన స్థూలపంచభూతాలు సృష్టి జరుగుతుంది.

యేతేషాం పంచతత్త్వానాం, తామస అంశాత్ – అంటే అర్థం ఇదే. పంచీకృత పంచతత్త్వాని the gross field, five elements are born. సూక్ష్మం స్థూలం ఎలా అవుతాయి అనేది ప్రశ్న?

**IMP:** How do the invisible elements become visible? The process of concretisation is grossification. సంస్కృతంలో పంచీకరణం అంటారు.

**పంచీకరణం కథం ఇతి చేత్?**

**ఏతేషామ్ పఞ్చమహాభూతానాం తామసాంశ స్వరూపమేకమేకం భూతం ద్విధావిభజ్య, ఏకమేకమర్థం పృథక్ తూష్ణీం వ్యవస్థాప్య, అపరమపరమర్థం చతుర్ధా విభజ్య స్వార్థ మన్యేష్వర్థేషు స్వభాగ చతుష్టయసంయోజనం కార్యమ్। తథా పఞ్చీకరణం భవతి ॥**

పంచీకరణము ఎలా జరుగుతున్నదో తెలియజేస్తున్నాము.

ఈ పంచమహాభూతములయొక్క తామసాంశ స్వరూపములను ఒక్కొక్క పంచమహాభూతమును తీసుకుని, దానిని రెండుగా విభజించి, ఒక్కొక్క మహాభూతములో ఉన్న ఒక సగభాగమును అలాగే ఉంచి, మిగిలిన సగభాగమును నాలుగు భాగాలుగా విభజించి ఆ నాలుగు భాగాలలో ఒక్కొక్క భాగాన్ని తక్కిన నాలుగు మహాభూతముల సగభాగములతో కలపాలి. అంటే ప్రతిమహాభూతములోని సగభాగము, తక్కిన నాలుగు భూతములలోని ఎనిమిదవవంతుతో కలిసి పంచీకృత పంచమహాభూతములు ఏర్పడుతున్నాయి. దీనినే పంచీకరణం అంటారు.

ఉదా: 1 యూనిట్ స్థూలపృథ్వీ = 1/2 యూనిట్ సూక్ష్మపృథ్వీ+ 1/8 యూనిట్ సూక్ష్మ ఆకాశం + 1/8 యూనిట్ సూక్ష్మవాయువు + 1/8 యూనిట్ సూక్ష్మ అగ్ని + 1/8 యూనిట్ సూక్ష్మజలం

ఏతేభ్యః పఞ్చీకృతపఞ్చమహాభూతేభ్యః స్థూలశరీరం భవతి।

ఈ విధముగా పంచీకరణము చెందిన పంచమహాభూతములవల్ల స్థూలశరీరము పుడుతోంది.

స్థూలశరీరమే కాదు – స్థూలప్రపంచము కూడా mixture of 5 gross elements.

**పంచస్థూలభూతాని; స్థూలభౌతికాని,** సూక్ష్మభూత, సూక్ష్మభౌతిక, స్థూలభూత, స్థూలభౌతిక – all the four stages are created.

సృష్టి అయ్యింది. ఏవం పిండ బ్రహ్మాండయోః ఐక్యం సంభూతం.

Thus the individual is also five elements; the cosmos is also five elements.

అందుకే ప్రపంచం అంటాము. ప్రపంచం అంటే అర్థం – made up of five.

ఇంతటితో సృష్టి అంశం ముగిసింది.

# తత్త్వబోధ - లెక్చరు 16

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽ భిధీయతే॥**

**తాత్పర్యం** – జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

మూడవ అంశం, ముఖ్యమైన అంశం – సమష్టి: అనగా సృష్టి ప్రకరణం తత్త్వబోధలో చూశాం.

మొదటి ముఖ్యమైన అంశం – అర్హత – సాధన చతుష్టయ సంపత్తి. The 4 fold qualifications required for a vedantic student.

రెండవ ముఖ్యమైన అంశం – వ్యష్టి విచారం లేక జీవస్వరూపము. The analysis of the individual personality.

మూడవ ముఖ్యమైన అంశం – ఈ మధ్యనే పూర్తిచేసుకున్నాం – సృష్టి. The creation.

సృష్టిలో మేజర్ పార్ట్ ఎవరు ప్లే చేశారు? మాయ. లఘువుగా నిర్వచించాలంటే – సూక్ష్మాతి సూక్ష్మమైన పదార్థము అనాది, beginningless timeనుండి ఉన్నది.

Beginningless, finest form of matter principle is called మాయ, లేక ప్రకృతి, లేక ప్రధానం, లేక శక్తి, లేక అవ్యక్తం. అవ్యాకృతం. మాయకు ఎన్నో పేర్లు ఉన్నాయి శాస్త్రంలో.

మాయ జడం, అచేతనం, insentient in nature, because it is matter. ఎందుకంటే, అది పదార్థం కాబట్టి. Matter does not have consciousness of its own. పదార్థానికి స్వతహాగా చైతన్యం ఉండదు. అందుకని జడం.

**పదార్థానికి – తన స్వంత చైతన్యం, ఉనికి, ఎరుక ఎందుకు ఉండదు?**

ఎందుకంటే – దేనికి స్వతహాగా చైతన్యం లేదో, ఉండదో, దానినే పదార్థం అంటారు. By definition – what does not have consciousness of its own is called matter. ఈ మాయ ప్రాథమిక పాత్ర పోషిస్తుంది ఈ సృష్టి విషయంలో. మాయ మాత్రమే పరిణామం చెందగలదు (సవికారః) కాబట్టి. నిరంతరం మార్పు చెందుతుంది. సృష్టి 4 దశలలో జరుగుతుంది.

మొదట 5 సూక్ష్మభూతాలు వస్తాయి – SAFWE – ఆ, వా, అ, జ, పృ.

గుర్తుంచుకోండి – సూక్ష్మ అనగా అదృశ్యం; కంటికి కనిపించవు; సూక్ష్మంగాబట్టి.

రెండవ స్టేజీలో సూక్ష్మసృష్టి వస్తుంది. సూక్ష్మప్రపంచం, సూక్ష్మ శరీరాలు వస్తాయి.

మొదటి సూక్ష్మభూతాలనుండి రెండవ స్టేజిలో సూక్ష్మ భౌతిక శరీరాలు వస్తాయి. మూడవ స్టేజిలో స్థూలపంచభూతాలు వస్తాయి, 5 gross elements. 4వ స్టేజిలో స్థూలపాంచభౌతికమైన శరీరాలు, స్థూలప్రపంచం వస్తాయి. **స్థూలశరీరములతో కలిసిన స్థూలప్రపంచం.**

1) Subtle elements, 2) subtle universe, 3) gross elements, 4) gross universe. ఈ నాలుగు దశలు కూడ 'మాయ'యొక్క పరిణామక్రమం ద్వారా వచ్చిన సృష్టిక్రమం అని చెప్పవచ్చు. కాబట్టి, మాయ సృష్టియొక్క విత్తనం అనాలి.

ఈ సృష్టి అంతా మాయరూపంలో, ఒక విత్తనం రూపంలో, బీజరూపంలో, అవ్యక్తరూపంలో, అనాదిగా ఉన్నది. మాయ is a seed of the universe. ఒక చిన్న విత్తనంలో నుండి ఒక పెద్ద మహావృక్షం వచ్చినట్లు, the seed of మాయ మాత్రమే ఈ సృష్టిగా విస్తరిస్తుంది.

ఈ సృష్టి మొత్తం పరిణామం జరగకముందు – ఒక చిన్న విత్తనం రూపంలో ఉండివుండాలి. ఇంతకుముందు అవ్యక్తరూపంలో సృష్టి ఉండివుండకపోతే, ఇపుడు వ్యక్తరూపంలో వచ్చే సమస్యే ఉండదు. మామిడిచెట్టు మామిడి విత్తనం నుండి వస్తుంది. ఎందుకు?

ఎందుకంటే మామిడిచెట్టు అంతా బీజరూపంలో, అవ్యక్తరూపంలో, మామిడిగింజలో దాగివుంది కాబట్టి. అంతేకాదు, మామిడిచెట్టు మాత్రమే మామిడిగింజలో ఉంది.

కొబ్బరికాయ నుండి మామిడిచెట్టు రాదు. ఎందుకని? ఎందుకంటే, కొబ్బరి విత్తనంలో మామిడిచెట్టు అవ్యక్తరూపంలో లేదుగనుక. Simple. మాయ – సృష్టియొక్క బీజస్వరూపం. ఈ సృష్టి మొత్తం మాయ అనే విత్తనంలో నిద్రాణంగా దాగివుంది.

మాయకు మరోపేరు – కారణప్రపంచం. The causal universe. Universe in causal form. Universe in see d form. అనగా అవ్యక్తప్రపంచం. అవ్యక్త కారణప్రపంచం. Universe in dormant form, potential form, seed form.

ఈ మాయ విత్తనంనుండి మొదట సూక్ష్మప్రపంచం వస్తుంది. ఆ తర్వాత స్థూలప్రపంచం వస్తుంది. సృష్టి పరిణామక్రమం మూడు దశలలో జరిగింది. ఎలా అయితే విత్తనంనుండి మొక్క మూడు దశల్లో బయటకు వస్తుందో, అలాగన్నమాట.

1) మొదట చెట్టు విత్తనం రూపంలో ఉన్నది.

2) తదుపరి ఒక మొక్కగా వస్తుంది. విత్తనంనుండి అకస్మాత్తుగా పెద్ద చెట్టు రాదు. ఇది Intermediary stage (plant form) మధ్య దశ.

3) ఆ తర్వాత మహావృక్షంగా వస్తుంది. Full fledged tree.

1) Seed 2) Plant 3) Tree. ఇవి మూడు దశలు. 1) Causal state 2) subtle state 3) gross state.

మనిషి సృష్టి కూడా ఇలాగే జరుగుతుంది.

1) **Foetal form (seed)**. తల్లి కడుపులో పిండరూపంలో బిడ్డ ఉంటుంది during pregnancy. Sudden గా 80K.G. adult గా బయటకు రాదు పిండం. ఏ తల్లి 80 కేజీల బిడ్డకు జన్మనివ్వదు. 2.5 కేజీ బిడ్డ మాత్రమే బయటకు వస్తుంది. దీనికే తల్లి ప్రసవవేదన తారాస్థాయిలో ఉంటుంది.

2) **Childhood (non adult):** Intermediary stage, బాల్యం

3) **Adult hood.** యుక్తవయస్సు. Full fledged human being.

1) Foetus 2) childhood 3) full fledged adult form.

చెట్టు విషయంలో – విత్తనం – మొక్క – చెట్టు.

అలాగే సృష్టి కూడ 3 దశలలో జరుగుతుంది. 1) కారణప్రపంచం (మాయ) (seed state) **(CU)** + సూక్ష్మప్రపంచం (Intermediary state) **(SU)** + స్థూలప్రపంచం (final state) **(GU)**.

మాయ పరిణామక్రమం – కారణ, సూక్ష్మ, స్థూల ప్రపంచములు. ఈ మూడు ప్రపంచములు జడము CU; SU & GU.

**వ్యష్టి – శరీరమునకు కూడ ఇంతకుముందు ఈ మూడుదశలు చూశాం.** At the micro level.

CB (Causal body) కారణశరీరం, SB (Subtle body) సూక్ష్మశరీరం, GB (Gross body) స్థూలశరీరం.

వ్యష్టిలో మూడు దశలు; సమష్టిలో మూడు దశలు. వ్యష్టిలో శరీరాలు అంటారు; సమష్టిలో ప్రపంచాలు అంటారు.

శరీరాలు – మూడు; ప్రపంచాలు – మూడు; ఈ మొత్తం ఆరు అంశాలు కూడ జడము, అచేతనము. ఎందుకంటే – అవి పదార్థాలు. Material in nature. Made up of matter, gross or subtle or causal matter.

Micro level – CB, SB, GB
Macro level – CU, SU, GU

Micro. వ్యష్టి దశల శరీరాలను పిండాండం అంటారు. – **3 fold micro**
Macro. సమష్టి దశల ప్రపంచాలను బ్రహ్మాండం అంటారు. – **3 fold macro**

Micro అంటే Microcosm; Macro అంటే Macrocosm.

**ముగింపు ఏమిటంటే,** పిండాండ బ్రహ్మాండయోః ఐక్యం.

**పిండాండం & బ్రహ్మాండం – వీటికి సారూప్యత, పోలిక ఏమిటి?**

1) కారణ, సూక్ష్మ, స్థూల – రెండింటిలోనూ ఈ మూడు దశలు ఉన్నాయి.

2) రెండూ పదార్థమే. రెండూ వ్యష్టి మరియు సమష్టి.

3) రెండూ పంచభూతాలతో చేసినవే.

4) రెండూ పరిణామం చెందుతాయి, రూపాంతరం చెందుతాయి.

అలా – పిండాండ, బ్రహ్మాండయోః ఐక్యం – సంభూతం.

**ఇంతటితో సృష్టి అనే అంశం ముగిసింది.**

**ఇపుడు మనం నాలుగవ ప్రధానమైన, చాలా చాలా చాలా ముఖ్యమైన అంశంలోనికి ప్రవేశిస్తున్నాం. ఆ అంశం పేరు జీవాత్మ–పరమాత్మ ఐక్యం.** The oneness of the essential nature of micro and also, the essential nature of macro; the identity is to be recognised.

**జీవాత్మ–పరమాత్మ ఐక్యం. Major topic; Major లో major topic.**

This is the central theme of తత్త్వబోధ

This is the central theme of భగవద్గీత

This is the central theme of all ఉపనిషత్తులు

This is the central theme of బ్రహ్మసూత్రాలు

This is the central theme of పురాణాలు, అన్ని ఇతిహాసాలు.

**This is the Only Topic. ఈ అంశం మన శాస్త్రంలో ఒక కీలకమైన అంశం.**

**స్థూలశరీర అభిమానీ; జీవనామకం బ్రహ్మప్రతిబింబం భవతి; సయేవ జీవః; ప్రకృత్యాస్వస్మాత్ ఈశ్వరం భిన్నత్వేన జానాతి; అవిద్యోపాధిః సన్; ఆత్మాజీవ ఇతి ఉచ్యతే; మాయోపాధిః సన్; ఈశ్వర ఇత్ ఉచ్యతే;**

**ఈ సృష్టి పరిణామక్రమం జరిగేటప్పుడు బ్రహ్మ పాత్ర ఏమిటి?**

బ్రహ్మ, చైతన్యస్వరూపం – ఏమి చేస్తుంది?

జవాబు: బ్రహ్మలో ఏ మార్పూ ఉండదు. బ్రహ్మ సమక్షంలో సృష్టి జరుగుతుంది అంతే.

ఉదాహరణ: మనము సూర్యుని కాంతిలో పగలు అన్ని పనులు చేసుకుంటాము, పోట్లాడుకుంటాము, పండుగ చేసుకుంటాము, లంచాలు ఇస్తాము, లంచాలు పుచ్చుకుంటాము, ట్రాఫిక్ రూల్స్ కావాలనే ఉల్లంఘిస్తాం. విలువలకు తిలోదకాలు ఇస్తాం. అన్ని పనులు – మంచి పనులూ, చెడ్డ పనులూ – సూర్యుని సమక్షంలోనే జరుగుతాయి. కాని సూర్యుడికి, మన పనులకి సంబంధం లేదు.

అలాగే మన పనులకూ, బ్రహ్మచైతన్యానికీ లేక ఆత్మచైతన్యానికీ సంబంధం లేదు. **మాయవలన జరిగే సృష్టికీ, బ్రహ్మకు సంబంధం లేదు. బ్రహ్మ లేనిదే మాయ సృష్టి చేయలేదు. బ్రహ్మ సమక్షంలో మాయ సృష్టి చేస్తుంది.**

ఆత్మ – నిర్వికారం, నిరాకారం, నిర్గుణం, నిత్యము. ఆత్మకు – శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ – ఇటువంటి ఇంద్రియ సంబంధమైన ధర్మములు లేవు.

అయితే ఒకసారి శరీరత్రయం, ప్రపంచత్రయం, పదార్థప్రపంచం సృష్టి జరిగిన తర్వాత ఏం జరుగుతుంది? చైతన్యం – శరీరం అంతటా వ్యాపించి, ప్రపంచం అంతటా వ్యాపించి, శరీరం – ప్రపంచంలో వ్యవహారం నడపటానికి సహకరిస్తుంది.

ఈ మూడు జంటలు – స్థూలశరీరము, స్థూలప్రపంచము; సూక్ష్మశరీరము, సూక్ష్మప్రపంచము; కారణశరీరము, కారణప్రపంచము; ఆత్మచైతన్యాన్ని తమద్వారా వ్యక్తం అయ్యేట్లు, రిఫ్లెక్ట్ అయ్యేట్లు, మానిఫెస్ట్ అయ్యేట్లు, ప్రతిబింబించేటట్లు చేస్తాయి.

ఒక అద్దం – సూర్యకాంతిని తన ద్వారా ప్రతిబింబించేటట్లు చేస్తుంది. అద్దం గది బయట ఉంచండి. అద్దంకు స్వయంగా కాంతి లేదు. కాని, పైన ఎక్కడో ఉన్న సూర్యకాంతిని తన ద్వారా ప్రతిబింబిస్తుంది. సూర్యకాంతిని తన ద్వారా పరివర్తనం చెందిస్తుంది. అద్దానికి ఆ స్పెషల్ ధర్మం ఉంది. సామాన్యమైన అద్దం, సూర్యకాంతి ప్రతిబింబించేటపుడు ఎంతో తేజస్సుతో ప్రకాశిస్తుంది.

సహజంగా కాంతి లేని అద్దం, సూర్యకాంతి ద్వారా – కొత్తగా తేజస్సును పొంది, ఒక చీకటిగదిని కూడ ప్రకాశింపజేస్తుంది. అద్దం అరువు తెచ్చుకున్న సూర్యకాంతితో చీకటిగదిని ప్రకాశింపజేస్తుంది.

అలాగే అద్దం, సూర్యకాంతిని ప్రతిబింబించినట్లు; ఆరు అంశాలు – అనగా 3 శరీరాలు, 3 ప్రపంచాలు – చైతన్యమును తమ తమ ఉపాధుల ద్వారా ప్రతిబింబింపజేస్తాయి. అందువలన నిజానికి అచేతనంగా, జడంగా, పదార్థరూపంలో ఉన్న ఈ ఆరు అంశాలు – చేతనంగా ఉన్నట్లు కనిపిస్తాయి. అరువు తెచ్చుకున్న చైతన్యంతో జీవిస్తాయి. వ్యవహారం నడుపుతాయి. జడశరీరం, అచేతన శరీరం, జీవం ఉన్న శరీరం అవుతుంది.

ఈ జడశరీరంలో ఉన్న చైతన్యము, మనము జీవించివున్నాము అని అనిపించే చైతన్యము, నిజానికి **అసలు చైతన్యం కాదు.** ప్రతిబింబచైతన్యం.

అద్దంలోని ప్రకాశము అసలు సూర్యుడు కాదు. ప్రతిబింబ సూర్యుడు. అసలు సూర్యుడు భద్రంగా ఆకాశంలో భూమికి 9 కోట్ల మైళ్ళ దూరంలో ఉన్నాడు. అలాగే అసలు చైతన్యం – సర్వగతం, సర్వవ్యాపి – అంతటా వ్యాపించివున్న చైతన్యం – నీ శరీరంలో ప్రతిబింబ చైతన్యంగా ఉంది. ప్రకాశంలేని అద్దానికి కొత్తగా సూర్యకాంతి ద్వారా ప్రకాశం వచ్చినట్లు.

నీ శరీరంలోని చైతన్యం – నీ శరీరంలోని జీవం; నీ శరీరంలోని ప్రాణం – అరువు తెచ్చుకున్న చైతన్యం. కాబట్టి ఆత్మ శరీరానికి చైతన్యాన్ని అప్పు ఇస్తుంది. చైతన్యం ఋణదాత. ఆత్మ ఋణదాత. శరీరం ఋణగ్రహీత. ఆత్మ అన్నా, చైతన్యం అన్నా ఒకటే. మనకు మూడు శరీరాలు ఉన్నాయి. కాబట్టి మనకు మూడు ప్రతిబింబచైతన్యాలు ఉన్నాయి. కారణ, సూక్ష్మ, స్థూల శరీరాలు.

1) మొదటి ప్రతిబింబం – కారణ శరీరంలో ప్రతిబింబిస్తుంది.

1) కారణ శరీర ఉపాధి – Reflecting medium No. 1 – Casual Body
2) సూక్ష్మశరీరం ఉపాధి – Reflecting medium No. 2 – Subtle Body
3) స్థూల శరీరం ఉపాధి – Reflecting medium No. 3 – Gross Body
R.M.-1; R.M.-2; R.M.-3
4) కారణ ప్రపంచ ఉపాధి – Reflecting medium No. 4 – Causal Universe.
5) సూక్ష్మ ప్రపంచ ఉపాధి – Reflecting medium No. 5 – Subtle Universe.
6) స్థూల ప్రపంచ ఉపాధి – Reflecting medium No. 6 – Gross Universe

R.M.1, R.M.2, R.M.3 వ్యష్టి స్థాయి – Microcosm

R.M.4, R.M.5, R.M.6 సమష్టి స్థాయి – Macrocosm

(అ.బం.) ప్రతిబింబ ఉపాధులు ఆరు ఉంటే, **ప్రతిబింబ చైతన్యం ఎన్ని ఉండాలి? అవి కూడా ఆరు ఉండాలి.** ఆరు అద్దాలు ఉంటే – ప్రతిబింబ సూర్యులు ఎంతమంది ఉంటారు? ఆరు ప్రతిబింబ సూర్యులు ఉంటారు.

**How many original SUNs will be there?**

అసలు సూర్యులు ఎంతమంది ఉంటారు? Sons (కొడుకులు) చాలామంది ఉంటారు. నేను చెప్పేది సూర్యుడు (Sun). Only one ఉంటుంది.

అయితే ఉపాధులు అనేకం ఉన్నాయి కాబట్టి ప్రతిబింబ చైతన్యాలు కూడా అనేకం ఉంటాయి. మనము ప్రతిబింబ చైతన్యానికి కూడా నెంబరు వేద్దాము.

R.C. in R.M. 1 – కారణశరీరము – R.C.1 – ప్రాజ్ఞ
R.C. in R.M. 2 – సూక్ష్మశరీరము – R.C.2 – తైజస
R.C. in R.M. 3 – స్థూలశరీరము – R.C.3 – విశ్వ
R.C. in R.M. 4 – కారణప్రపంచము – R.C.4 – ఈశ్వర లేక అంతర్యామి
R.C. in R.M. 5 – సూక్ష్మప్రపంచము – R.C.5 – హిరణ్యగర్భ
R.C. in R.M. 6 – స్థూలప్రపంచము – R.C.6 – విరాట్.

జడ–అచేతన పదార్థం – అరువు తెచ్చుకున్న ఆత్మచైతన్యము. చిదాభాస అనికూడా అంటారు. ప్రతిబింబ చైతన్యము – R.C.is reflected cosciousness.

R.C.4 – Causal universe. కారణ ప్రపంచములో వ్యక్తమయ్యే ప్రతిబింబ చైతన్యం. The cosmic intelligence విశ్వమేధస్సు విశ్వాన్ని ఒకేమాదిరిగా ఉండేలా చేస్తుంది.

R.C.5 – Subtle universe

R.C.6 – Gross universe

**శాస్త్రంలో ఈ ఆరు అంశాలకు పేర్లు ఉన్నాయి.** R.C.1 – ప్రాజ్ఞ; R.C.2 – తైజస; R.C.3 – విశ్వ; R.C.4 – అంతర్యామి; R.C.5 – హిరణ్యగర్భ; R.C.6 – విరాట్.

మొదటి మూడు – వ్యష్టి ఉపాధికి – విశ్వ, తైజస, ప్రాజ్ఞ – Microlevel

చివరి మూడు – సమష్టి ఉపాధికి – విరాట్, హిరణ్యగర్భ, అంతర్యామి – Macrolevel

ఈ ఆరు అంశాలకు, ప్రతిబింబాలకు కారణం – ఒకే ఒక ఆత్మ. **ప్రతిబింబాలు అనేకం కాని బింబం ఒకటే.**

Original consciousness (OC) బింబ చైతన్యం, Reflected consciousness (RC) ప్రతిబింబ చైతన్యం.

చిదాభాస – విశ్వ, తైజస & ప్రాజ్ఞ – వ్యష్టి ఉపాధి. **ఈ మూడూ కలిపి 'జీవాత్మ' అంటాము.**

వ్యష్టి చిదాభాస – శరీరత్రయం; సమష్టి చిదాభాస – ప్రపంచత్రయం.

విరాట్, హిరణ్యగర్భ, అంతర్యామి – **ఈ మూడూ కలిపి 'పరమాత్మ' లేక ఈశ్వర అంటాము.**

జీవాత్మ ఒక ప్రతిబింబ చైత్యనం – బింబ చైతన్యం కాదు.

పరమాత్మ కూడ ఒక ప్రతిబింబచైతన్యం – బింబచైతన్యం కాదు.

బింబ చైతన్యం – జీవాత్మ కాదు, పరమాత్మ కాదు. మరి ఏమిటి?

**బింబచైతన్యం ఆత్మ మాత్రమే.**

Micro medium – చిన్న ఉపాధిలో – జీవాత్మ. చిన్న ఆల్.

Macro medium – పెద్ద ఉపాధిలో – పరమ ఆత్మ. పెరుం ఆల్ – పెరుమాళ్.

జీవాత్మ reflected in Micro medium.

పరమాత్మ reflected in Macro medium

**ప్రతిబింబ చైతన్యం స్వభావం ఏమిటి? చిదాభాసయొక్క స్వభావం ఏమిటి?**

జీవాత్మలోనూ, పరమాత్మలోనూ, చిదాభాసయొక్క స్వరూపాన్ని విశ్లేషణ చేద్దాం.

చిదాభాసయొక్క స్వభావము, పరిమాణము – ఉపాధియొక్క స్వభావము, పరిమాణముమీద ఆధారపడి ఉంటుంది.

అద్దం చాలా చిన్నది అయితే, రాజస్థానీ స్పెషల్ డ్రెస్‌లలో కూడా చిన్న చిన్న అద్దాలుంటాయి. మలినంతో కూడిన చిన్న అద్దం ఉంటే, ప్రతిబింబం చాలా చిన్నదిగా ఉంటుంది. ఒరిజినల్ సూర్యుడిలో మార్పు ఉండదు. సూర్యుడు పైన చాలా ప్రకాశంతో ఉంటాడు. ఉపాధి డల్‌గా ఉంటే, ప్రతిబింబం కూడా డల్‌గా ఉంటుంది.

ఇపుడు చెప్పండి – మనము అందరం ఎందుకు డల్‌గా ఉంటున్నాము. మన ఉపాధి మందం గనుక.

ఉపాధియొక్క నాణ్యతనుబట్టి ప్రతిబింబ చైతన్యం లేక చిదాభాస ఉంటుంది. ఒకే విద్యుచ్ఛక్తి జీరో కాండిల్ బల్బ్‌లో మందకొడిగా, 100 కాండిల్ బల్బ్‌లో ఎంతో ప్రకాశవంతంగానూ ఉంటుంది. పెద్ద ఉపాధికి పెద్దగానూ, చిన్న ఉపాధికి చిన్నగానూ ప్రతిబింబ చైతన్యం ఉంటుంది. ఉపాధియొక్క నాణ్యత ప్రధానపాత్ర వహిస్తుంది.

జీవాత్మ ఉపాధి – చిన్న సైజ్, ఎన్నో సమస్యలతో కూడివుంటుంది. కాబట్టి ప్రతిబింబ చైతన్యం మందంగా ఉంటుంది. జీవాత్మలో limited qualities & negative attributes ఉంటాయి. అల్పజ్ఞత్వం – పరిమిత జ్ఞానం; పరిమిత తెలివితేటలు.

Limited power – పరిమిత శక్తి – ప్రతిదీ పరిమితిమే. Smaller attributes – అల్పగుణాలు ఉంటాయి జీవాత్మకు. అదే చైతన్యము. పెద్ద ఉపాధిలో ఉపాధిలో, సమష్టిలో, omniscient, omnipresent, omnipotent.

సర్వజ్ఞత్వం, సర్వశక్తివంతమత్వం, సర్వవ్యాపకత్వం ఉన్న పరమాత్మ ఉపాధిలో దైవసంపద, విశ్వమేధస్సు, విశ్వాన్ని, సామరస్యంగా ఉండేటట్లు చేస్తుంది. Cosmic harmony. సమతుల్యత - Laws of universe, గ్రహాల కదలికను, భూమి సూర్యుని చుట్టూ పరిభ్రమించటం అన్నీ నియంత్రిస్తుంది.

మనం, మన కదలికలను, ట్రాఫిక్ కదలికలను నియంత్రించుకోలేము. ట్రాఫిక్ రూల్స్ - సిగ్నల్స్ దగ్గర పోలీసు ఉంటే రూల్స్ పాటిస్తాం, లేకపోతే సిగ్నల్ జంప్ చేస్తాం.

Cosmic movements of the planets, విశ్వమేధస్సు - భూమి ఆకర్షణశక్తి వగైరా - solar systems, the galaxies, all moving. 2 గ్రహాలు ఢీకొంటే - Imagine, two planets collide – we cannot imagine. ఎప్పుడూ అలా జరగదు. విశ్వంలో చట్టాలు చాలా పకడ్బందీగా ఉంటాయి. Cosmic laws ని అన్ని వ్యవస్థలు చాలా తెలివితో, అవగాహనతో అనుసరిస్తాయి.

జీవుల యొక్క జనన మరణాలు, సుఖదుఃఖాలు, అన్నీ universal laws నిర్ణయిస్తాయి. శివుడి ఆజ్ఞ లేనిదే చీమయినా కుట్టదు అంటారు. ఒక దోమ నిన్ను కుట్టింది. అంటే దాని వెనుక విశ్వచట్టము ఉంది. విశ్వ చట్టమును అమలు చేసేది ఈశ్వరుడు. దోమకు పుణ్యం, నీకు కొంచెం పాపం - దోమకాటు వెనుకనున్న మర్మం.

Moral laws & cosmic laws are very well maintained by a Cosmic intelligence. పరమాత్మ అంటారు. R.C. at macro medium level. చిదాభాస - సమష్టి లెవల్‌లో. పరమాత్మకు ఉన్నత గుణాలుంటాయి, ఉన్నతమైన విలువలుంటాయి. ఎందుకని? ఉన్నతమైన ఉపాధి కాబట్టి.

జీవాత్మకు తక్కువ ఉపాధి ఉంటే, తక్కువ స్థాయిలో విలువలు ఉంటాయి కాబట్టి తక్కువ స్థాయి ఉపాధి కాబట్టి, ప్రతిబింబ చైతన్యం మందంగా ఉంటుంది.

ఆత్మకు inferior qualities or superior qualities ఉండవు. ఉపాధులకు inferior, superior ఉంటాయి. అయితే రెండు ఉపాధులకూ కూడ ప్రతిబింబ చైతన్యమే, చిదాభాసే ఉంటుంది.

బింబచైతన్యం సర్వవ్యాపకం - చెక్కు చెదరదు. O.C. కు మార్పులుండవు. R.C. కు, R.M. కు మార్పులు ఉంటాయి. రెండూ distorted version మాత్రమే. ప్రతిబింబాలు మాత్రమే. Inferior quality కూడ distortion; superior quality కూడ distortion. రెండూ వక్రీకరణలే. Reflections.

**ఉదాహరణ:** నా ముందు రెండు అద్దాలున్నాయి. 1) convex mirror, 2) concave mirror. నా image లో distortion ఉంటుంది. Convex mirror లో flat face వస్తుంది. Concave mirror లో పొడవు face వస్తుంది. రెండు అద్దాలను పక్కన పెడితే, నీ face కి ఏ distortion ఉండదు.

నీ face, flat కాదు; elongated face కాదు. నీ face గుండ్రంగా, అందంగా ఉంటుంది - convex లాగా. Concaveలాగా విచిత్రంగా, వింతగా ఉండదు.

జీవాత్మకు నికృష్ట గుణాలుంటాయి. పరమాత్మకు ఉత్కృష్ట గుణాలుంటాయి. ఆత్మకు ఏ గుణాలుండవు - నిర్గుణః.

జీవాత్మను తీసుకో - distorted medium ను తీసివేయి. పరమాత్మను తీసుకో - distorted medium ను తీసివేయి. జీవాత్మ - RM = ఆత్మ. పరమాత్మ - RM = ఆత్మ.

Wise person is one, who calls god & says – O god, you & I are one and the same. Eventhough, now I look miserable. The misery is not because of me, misery is because of the distorting medium.

From జీవాత్మ - remove the medium. Who am I - నిర్గుణ ఆత్మ.
From పరమాత్మ - remove the medium - నిర్గుణ ఆత్మ. **అహం బ్రహ్మ అస్మి.**

నాకు distorted look ఉంటే, నాకు ఇబ్బంది లేదు. Concave mirror లో నా face అందవిహీనంగా ఉంటే నాకు బాధలేదు. I am not worried.

The distortion does not belong to my face. Me the original ఆత్మ does not have distortion.

అహం బ్రహ్మ అస్మి - This knowledge is called జీవాత్మ, పరమాత్మ ఐక్యం.

ఆత్మ – O.C; R.M.1 – R.C.1 – ప్రాజ్ఞ
R.M.2 – R.C.2 – తైజస జీవాత్మ (distorted consciousness)
R.M.3 – R.C.3 – విశ్వ

Causal body = అవిద్య; Causal universe = మాయ.

ఆత్మ – R.M.4 – R.C.4 – అంతర్యామి
R.M.5 – R.C.5 – హిరణ్యగర్భః ఈశ్వర లేక పరమాత్మ (distorted consciousness)
R.M.6 – R.C.6 – విరాట్

పరమాత్మకు superior qualities ఉంటాయి – medium నుబట్టి
జీవాత్మకు inferior qualities ఉంటాయి – medium నుబట్టి

Two faces – (1) convex (2) concave

Original face మెడమీద అందంగా, భద్రంగా ఉంది.

Distorted face No. 1; Distorted face No. 2. ఈ రెండూ నిజంగా నా original face లే. అలా కనిపిస్తున్నాయి అంతే.

Without the ఉపాధి చూస్తే – జీవాత్మ కూడా ఆత్మ; పరమాత్మ కూడా ఆత్మ. Both of them do not have inferior qualities or superior qualities; there is only one ఆత్మ.

ఇది జీవాత్మ–పరమాత్మ ఐక్యం.

**స్థూలశరీరాభిమాని జీవనామకం బ్రహ్మ ప్రతిబింబం భవతి.**

జీవనామకం అంటే ఆత్మ – which is named జీవాత్మ.

బ్రహ్మ ప్రతిబింబం – the distorted reflection of the original ఆత్మ. Obtaining in స్థూలశరీర అభిమాని.

స్థూల శరీరం, సూక్ష్మ శరీరం, కారణ శరీరం – అభిమాని includes others also.

జీవాత్మ dull మాత్రమే కాదు. జీవాత్మకు తను O.C. అని తెలియదు. ఈ శరీర మాధ్యమంలో ఉన్నాను. శరీర మాధ్యమం అల్పం కాబట్టి అల్పంగా ఉన్నాను. నిజానికి నేను O.C. బింబ ఆత్మను అని జీవాత్మకు తెలియదు. అతను ప్రతిబింబచైతన్యాన్ని, ప్రతిబింబ మాధ్యమాన్ని తన original nature అని అనుకుంటాడు. ఎవరు? – జీవాత్మ.

తాత్కాలికంగా ఉన్నది, శరీరమాధ్యమం ఉన్నంతవరకే ఉంటుంది. జీవాత్మకు ఈ విషయం తెలియక, జీవితం బాధలమయం చేసుకుంటున్నాడు. సంసారంలో అసంతృప్తితో ఉన్నాడు. అజ్ఞానంవలన ఈ సమస్య వచ్చింది.

సయ్యేవ జీవః – distorted version ని ప్రతిబింబ చైతన్యమాధ్యమాన్ని తన original nature అనుకుంటున్నవాడే – **ఈ జీవాత్మ.** ఇది తెలియక జీవాత్మ, పరమాత్మ వైపు ఆశ్చర్యంగా చూస్తాడు.

పరమాత్మ కూడ distorted version అని, ఉన్నత ఉపాధి కాబట్టి; చిదాభాస ఉపాధి superior గా ఉంటుందని జీవాత్మకు తెలియదు. ఆ పరమాత్మ version – original nature అనుకుని భ్రమ పడతాడు. అది కూడా ప్రతిబింబచైతన్యమే అని ఎరుగడు.

ప్రతిబింబ చైతన్యాన్ని, ప్రతిబింబమాధ్యమాన్ని నిజం అనుకుంటున్నంతవరకు inferior, superior distortions తెలుస్తున్నంతవరకు ఐక్యం తెలియదు. జీవాత్మ–పరమాత్మ ఐక్యం తెలియదు.

Same face – convex లో ఒక రకంగా, concave లో మరొక రకంగా కనబడుతుందని తెలియకపోతే ఐక్యం ఎలా తెలుస్తుంది?

పొడవు ముఖం, వెడల్పు ముఖం – నిజం కావు. ఉపాధి ధర్మములు. distortionsవలన, reflectionsవలన ప్రతిబింబ చైతన్యంవలన, ప్రతిబింబ చైతన్యమును వ్యక్తపరిచే ప్రతిబింబ మాధ్యమంవలన ఈ తేడాలు వచ్చాయని తెలియనంతవరకు జీవాత్మ–పరమాత్మ ఐక్యం అర్థంకాదు.

జీవాత్మ–పరమాత్మ – different అనే అనుకుంటాడు. సహజ అజ్ఞానంవలన.

ఈశ్వరం భిన్నత్వేన జానాతి – distortion నిజం అనుకోవటంవలన – నేను వేరు, ఈశ్వరుడు వేరు అని జీవుడు అనుకుంటున్నాడు. దీనిని **జీవాత్మ-పరమాత్మ భేదః** అంటారు. ఇది ద్వైతా philosophy. Dualistic philosophy.

నేను దాస, పరమాత్మ స్వామి. నేను creature, పరమాత్మ creator. I am servant, He is master. **ఈ తేడాలు ఎందుకు వచ్చాయి** ?

ఎందుకంటే – నా distortion – inferior quality నిజం అనుకుని; పరమాత్మ superior distortion నిజం అనుకుని, జీవాత్మ-పరమాత్మ మధ్య పెద్ద అంతరాన్ని చూస్తాడు జీవుడు.

పరమాత్మ స్వామి కాదు, నేను దాసుడిని కాదు. ఈ రెండు భావనలు – ఉపాధిభేదంవలన వచ్చినవి. ఈ తేడాలు తెలియదు కాబట్టి, తత్త్వబోధ క్లాసుకి రావలసి వచ్చింది.

**ఈశ్వరం భిన్నత్వేన జానాతి; ఈశ్వరుడు great అని అనుకుంటున్నాను.**

**అవిద్యోపాధిః సన్** – అవిద్య అనగా కారణ శరీరం. ఇక్కడ స్థూల, సూక్ష్మ శరీరాలను కూడ కలుపుకోవాలి. ఇక్కడ అవిద్యను శరీరత్రయంగా తీసుకోవాలి. ఉపాధి అనగా మాధ్యమం.

అవిద్యోపాధిః సన్ ఆత్మా – అనగా, ఆత్మ appearing in the micromedium. వ్యష్టిలో కనిపించే ఆత్మ అని అర్థం. ఆత్మా reflection in అవిద్య ఉపాధిః.

అవిద్య ఉపాధిలో ప్రతిబింబించే ఆత్మ – Micro reflections medium. Zero watt night bulb. జీవ ఇతి ఉచ్యతే.

**Then what about పరమాత్మ?**

మాయోపాధిః సన్; reflected in మాయ; కారణ ప్రపంచ – స్థూల, సూక్ష్మ ప్రపంచాలను కలుపుకోవాలి. ప్రపంచత్రయం – the macro medium సమష్టిలో; సమష్టి ఉపాధిలో ప్రతిబింబిస్తుంది. బింబ ఆత్మ ఇక్కడ ఉన్నత వక్రీకరణ చెందుతుంది.

ఈశ్వరుడు లేక పరమాత్మ – సర్వజ్ఞః, సర్వేశ్వరః, సర్వకళ్యాణ గుణగణైక నిలయః, సర్వశక్తిమాన్; All love, all compassion. omniscient, omnipresent, omnipotent. All power, all beauty.

వ్యష్టి విషయంలో – మన విషయంలో పూర్తిగా భిన్నం.

తత్త్వబోధ ద్వారా ఆచార్యుడు చెప్పేదేమిటి? తేడాలు బయటకు ఉన్నట్లు అనిపిస్తాయి. తాత్కాలికంగా అనిపిస్తాయి. నిజానికి జీవాత్మ అయిన నేను, పరమాత్మ ఏకం. ఈ జ్ఞానం తెలుసుకోవటమే జీవాత్మ-పరమాత్మ ఐక్యజ్ఞానం అంటారు.

# తత్త్వబోధ - లెక్చరు 17

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోऽభిధీయతే॥**

**తాత్పర్యం** - జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

తత్త్వబోధలో మొదటి అంశం - అర్హతను చూశాము. తర్వాత రెండవ అంశం - వ్యష్టి, జీవస్వరూపము. మూడవ అంశం - సృష్టి లేక సమష్టి స్వరూపం.

ఇపుడు చాలాచాలా ముఖ్యమైన నాలుగవ అంశంలోకి వచ్చాదు. అదే జీవాత్మ-పరమాత్మ ఐక్యం.

ఒక మంచి ఉదాహరణ చూద్దాం. నా ముందు రెండు అద్దాలున్నాయి. 1) convex 2) concave. నా ముఖము ఈ రెండు భిన్న ఉపాధుల్లో భిన్నంగా కనబడుతుంది. నా ప్రతిబింబము convexలో అడ్డంగానూ, concaveలో నిలువుగానూ కనబడుతుంది. అందమైన చంద్రబింబం వంటి నా ముఖం ఎంతో అసహ్యంగా - ఈ రెండు ఉపాధుల్లో ప్రతిబింబాలుగా కనబడుతుంది. నేను దిగులు చెందను. నా బింబముఖము భద్రంగా నా మెడమీదే ఉందని నాకు తెలుసు. ఉపాధులు వేర్వేరుగా ఉండటంవలన ప్రతిబింబాలు వేరుగా ఉన్నాయి. అంతమాత్రాన నా original faceకి వచ్చిన నష్టం ఏమీలేదు.

Distorted version – 2 Undistorted version – original face – 1.

మొత్తం 5 అంశాలున్నాయి. 1) original face, 2) convex mirror medium, 3) concave mirror medium, 4) convex mirror ఇచ్చే అడ్డం వంకర ముఖం, 5) concave ఇచ్చే నిలువు వంకర ముఖం.

Original face – undistorted version. వంకర్లు లేని అందమైన ముఖం. ఉపాధుల భేదం వలన ముఖము - undistorted ముఖము - flat distorted; lengthy distortion లుగా అనిపిస్తుంది. నిజానికి బింబముఖమునకు ఏమీకాలేదు. ఏమీ మార్పులు జరగలేదు. వంకర ముఖాలుగా అనిపిస్తుంది కాని నిజంకాదు. కేవలం ప్రతిబింబాలు.

ఇక్కడ ముఖ్యంగా అర్థం చేసుకోవలసిన అంశం ఏమిటంటే - concave mirror లోనూ, convex mirror లోనూ వక్రీకరణ జరిగి, వింతవింత అసహ్యమైన ముఖాలు కనిపిస్తున్నాయి. ఉపాధులు తేడావలన ముఖంలో మార్పులు జరిగాయి. కాని నా ముఖానికి ఏ మార్పులూ జరగలేదు. నా original face ఏ వికారాలూ చెందకుండా అందంగా ఉందని అర్థమయితే చాలు.

వక్రీకరణ - convex ద్వారా చెందిన ముఖం, వక్రీకరణ - concave ద్వారా చెందిన ముఖం, original ముఖం - ఈ మూడూ ఒకటే. మధ్యలో ఈ అద్దం ఉపాధులు ఉండటంవలన ముఖం అలా కనిపించింది.

**ఈ ఉదాహరణ బాగా అర్థమయితే,** Original face బదులు ఆత్మచైతన్యం అనుకుందాం. Original consciousness, the undistorted consciousness; which does not have any attributes. Inferior attributes లేవు, superior attributes లేవు.

జీవాత్మయొక్క నికృష్ట గుణాలు లేవు. పరమాత్మయొక్క ఉత్కృష్ట గుణాలు లేవు. Original face ఆత్మ - రెండు ఉపాధుల ద్వారా వ్యకమవుతుంది.

మొదటి ఉపాధి - శరీరత్రయం. the micro matter medium. **పదార్థం.**
రెండవ ఉపాధి - ప్రపంచత్రయం. the macro matter medium. **పదార్థం.**

ఒకే ఆత్మ - శరీరత్రయం అవిద్యా ఉపాధి ద్వారా వ్యకమవుతుంది. **Micro medium.**
ప్రపంచత్రయం మాయా ఉపాధి ద్వారా వ్యక్తమవుతుంది. **Macro medium.**

రెండు ఉపాధులు ప్రతిబింబాలను ఇస్తాయి. ప్రతిబింబచైతన్యాన్ని స్వీకరిస్తాయి.

**జీవ ఆత్మ** - micro - తక్కువరకం వక్రీకరణ 1 - నికృష్టగుణం - inferior attributes.

**పరమ ఆత్మ** – macro – ఉన్నతమైన వక్రీకరణ 2 – ఉత్కృష్టగుణం – superior attributes.

Original ఆత్మ – distortion free. వక్రీకరణ లేదు.

జీవాత్మ మరియు పరమాత్మ పైకి చూడటానికి భిన్నంగా ఉన్నట్లు అనిపిస్తాయి కాని **బింబచైతన్యం/ఆత్మ ఏకం.** O.C. – ఒకటే.

Positive distortion, negetive distortion – రెండూ original nature కాదు. ఎందుకని? Because they are distortions.

జీవాత్మ – inferior attributes = ఆత్మ. పరమాత్మ – superior attributes = ఆత్మ. జీవ మరియు పరమ, విశేషణాలు పోతాయి. Attributeless, undistorted ఆత్మ మిగిలివుంటుంది.

**అవిద్యోపాధిఃసన్, ఆత్మా; జీవ, ఇతి ఉచ్యతే.** ఆత్మ వ్యష్టి ఉపాధిలో జీవ అంటారు.
**మాయోపాధిఃసన్, ఆత్మా; ఈశ్వర ఇతి ఉచ్యతే.** సమష్టి ఉపాధిలో ఈశ్వర అంటారు.

Superficial గా భిన్నంగా ఉన్నట్లు ఉంటాయి. కాని నిజానికి భిన్నం కాదు. కాబట్టి మనం జీవాత్మ-పరమాత్మ ఐక్యంను అర్థం చేసుకుని, ఆ నిజాన్ని జీర్ణించుకోవాలి.

Distorted version మీద ఫోకస్ పెడితే life tragedy. Distorted version – untruth, unreal. అబద్ధాన్ని నిజం అనుకునే జీవితం, సంతోషకరమైన జీవితం కాదు.

అందుకని, **అబద్ధం నుండి నిజానికి రావాలి. భిన్నత్వం నుండి ఏకత్వానికి రావాలి.**

ఇది అర్థం చేసుకోలేకపోతే, ఆచార్య ఒక చట్టబద్ధమైన హెచ్చరిక చేస్తున్నారు. ఏమిటి ఆ హెచ్చరిక?

వక్రీకరణను నిజమని నమ్మటమే **'సంసారం'** అంటున్నారు తత్త్వబోధ ఆచార్య.

**ఏవం ఉపాధి భేదాత్ జీవేశ్వర భేద దృష్టిః యావత్ పర్యంతం తిష్ఠతి; తావత్ పర్యంతం జన్మమరణాది రూప సంసారః న నివర్తతే; తస్మాత్ కారణాత్ న జీవేశ్వరయోః భేదబుద్ధి స్వీకార్యా;**

**Why are the human beings suffering in life?**

సంసారంవలన సమస్యలు రావటం లేదు. గ్రహాలవలన, శని ప్రభావం వలన కష్టాలు రావటం లేదు. కష్టాలు distortionని సరిగ్గా అర్థం చేసుకోలేకపోవటం వలన వస్తున్నాయి.

ఏవం ఉపాధి భేదాత్ – తేడాలు ఆత్మలో లేవు. ఉపాధులలో ఉన్నాయి. జీవ-ఈశ్వర ఉపాధులలో ఉన్నాయి. జీవాత్మ – distorted version-**one**; పరమాత్మ – distorted version-**two**. ఈ రెండింటి మధ్య తేడాలు అనుభూతి చెందటం వల్ల, experience చేయటంవల్ల; wrong versionని నిజమని నమ్మటంవలన, misunderstanding misconception.

**What is the misconception?**

జీవాత్మ-పరమాత్మ భేదః, జీవాత్మ-పరమాత్మ division is భ్రాంతి; అపోహ.

**యావత్ పర్యంతం తిష్ఠతి.** ఈ అబద్ధాన్ని నిజం అని నమ్మినంతవరకు.

The problem is inside not outside. నాకు cataract ఉంది. అది తెలుసుకోలేక, లైటుకాంతి మందంగా ఉందని అంటున్నాను. లైటు 1000 క్యాండిల్ పెట్టినా నాకు కనబడదు.

ఒక చెవిటివాడు అంటున్నాడు – ఈ రోజుల్లో ఎవరూ సరిగా తిండి తినటం లేదు. ఎందుకంటే బిగ్గరగా మాట్లాడలేకపోతున్నారు. తనకు చెవుడు అని తెలుసుకోలేకపోతున్నాడు. ఇలా అవివేకంగా మాట్లాడుతున్నాడు.

మనుష్యులు వారి కష్టాలకు కారణం తెలుసుకోలేకపోతున్నారు. ఏలిననాటి శని అని పూజలు, ప్రాయశ్చిత్తం చేస్తారు. కాని వేదాంతం problem నీలోనే ఉంది అంటుంది. ఇది తెలియక మనుష్యులు wrong knob ని adjust చేస్తున్నారు. జీవితాంతం suffer అవుతున్నారు.

తావత్ పర్యంతం సంసారః న నివర్తతే. తను తన తప్పు తెలుసుకుని, తనలోనే ఉన్న, తనతోనే ఉన్న knobని adjust చేసుకోనంతవరకు, ఆత్మజ్ఞానం పొందనంతవరకు – నేను బింబచైతన్యాన్ని, ప్రతిబింబ చైతన్యం కాదు. Inferior ఉపాధి – శరీరత్రయం కాదని గుర్తించేవరకు ఈ సంసారకష్టాలు తప్పవు.

జన్మమరణాది రూపః. ఎన్నో జన్మలు, ఎన్నో మరణాలు – అంటే జన్మ. జన్మలే కాదు – వృద్ధాప్యం, ఎవరో చనిపోయారని బెంగ, ఇలా ఎన్నో సమస్యలు జీవితాన్ని నరకం చేస్తాయి. దీనికి అంతం లేదు.

తస్మాత్ కారణాత్ – since the problem is your misconception, not with the world.

**జీవ ఈశ్వరయోః భేదబుద్ధిః న స్వీకార్యా.**

జీవాత్మ-పరమాత్మ మధ్య భిన్నత్వం వదిలిపెట్టాలి. నీకు, భగవంతునికి మధ్య భేదబుద్ధిని వదిలిపెట్టు.

Religious గా చెప్పాలంటే – నీకు, భగవంతునికి మధ్య దూరం పెరిగినకొద్దీ సంసారం పెరుగుతుంది. దూరం తగ్గితే, సంసారంలోని సమస్యలు తగ్గుతాయి.

దూరం zero అయితే – no distance అయితే ఐక్యం.

**ఎలా ఈ దురభిప్రాయాన్ని దూరం చేసుకోవాలి?**

**నను సాహంకారస్య కించిత్ అస్య జీవస్య నిరహంకారస్య సర్వజ్ఞస్య ఈశ్వరస్య తత్త్వమసి ఇతి మహావాక్యాత్ కథం అభేద బుద్ధి స్యాత్ ఉభయోః;విరుద్ధ ధర్మాక్రాంత త్వాత్;**

జీవాత్మ-పరమాత్మ భేదం పోవాలంటే శాస్త్రమే దిక్కు, శాస్త్ర అధ్యయనమే శరణ్యం. wrong knowledge - right knowledgeతోనే పోతుంది. Space లోకి పంపించిన రాకెట్ ఎందుకు ఫెయిల్ అయ్యిందని ఒక ఎంక్వైరీ కమీషన్ వేస్తారు. Misconception ఎలా పోతుంది?

Only by enquiry & confirmed knowledge. ఆ అపోహ, దానంతట అదే ఆటోమేటిక్‌గా పోదు. బుద్ధికి పదును పెట్టాలి. ఇది మేధ సమస్య. ఈ సమస్యకు సమాధానం – ఉపనిషత్తులలో ఉంటుంది. జీవాత్మ-పరమాత్మ మధ్య సంబంధం ఏమిటి అనేది. వేదాంతిక్ enquiry ఎలా జరగాలి?

వేదాంతం ఏమి చెబుతుందంటే – జీవాత్మ మరియు పరమాత్మ రెండూ ఒకటే, చైతన్యస్వరూపమే. బింబచైతన్యమే. Reflected consciousness కాదు, చిదాభాస కాదు. బయటకు కనిపించే తేడాలు – మనము కాదని అనలేము. బయటకు స్పష్టంగా భిన్నంగా కనిపిస్తాయి. Face – concave and convex mirrors లో కనిపించినట్లుగా.

అలా మనకు కనిపించే తేడాలు నిజంకావు. ఈ జీవాత్మ-పరమాత్మ తేడాలు లేవు. రెండూ ఒకటే అని చెప్పే ఉపనిషత్ వాక్యాన్ని **'మహావాక్యం'** అంటారు. మహావాక్యం అనగా ఒక వేదాంత వాక్యం – జీవాత్మ-పరమాత్మ రెండూ ఒకే ఆత్మ అని స్పష్టంగా నిరూపించే శాస్త్రవాక్యం.

భేదాన్ని తిరస్కరిస్తుంది. అభేదాన్ని ఆవిష్కరిస్తుంది. అదొక mathematic equation వంటిది. సమీకరణం వంటిది. 8=8 ఇదొక సమీకరణంగా రాయనవసరం లేదు. ఎందుకంటే అది స్పష్టంగా తెలుస్తుంది కాబట్టి, equation అవసరం లేదు. 8=9 అనేది ఒక సమీకరణం అనలేము. కాదని స్పష్టంగా తెలుస్తుంది.

స్పష్టంగా రెండు అంశాలు ఒకటే అని తెలిసినా, స్పష్టంగా రెండు అంశాలు ఒకటి కాదని తెలిసినా మనం సమీకరణం చేయలేం. సమీకరణంయొక్క అవసరం లేదని అర్థం.

5+3 = 9-1 ఇదొక సమీకరణం.

కళ్ళతో చూస్తే, 5 + 3 ఎడమచేతి వైపు 9 – 1 కుడిచేతి వైపు. అవి సమానం ఎలా అవుతాయి అనిపిస్తుంది. కళ్ళకు అన్నీ భిన్నంగా + – గుర్తులు, అంకెల్లో తేడాలు కనిపిస్తున్నాయి.

ఇపుడు మనకు లెక్కల మాస్టారు లెక్కచేసి, అలా కనిపిస్తున్నాయి కాని, రెండు పక్కలా సమానమే – 8 అని నిరూపిస్తారు.

అలాగే జీవాత్మ-పరమాత్మ **ఒకటే** అని బయటకు స్పష్టంగా తెలుస్తుంటే సమీకరణం అవసరంలేదు. జీవాత్మ-పరమాత్మ **ఒకటికాదు** అని బయటకు స్పష్టంగా తెలుస్తుంటే మనం సమీకరణం చేయలేము.

జీవాత్మ-పరమాత్మ ఉపాధి భేదాలవల్ల తేడా అనిపిస్తున్నాయి కాని ఉపాధులను పక్కన పెడితే రెండూ ఒకటే అని తెలిస్తే – ఇపుడు వేదాంతి లెక్కల మాస్టారు సమీకరణం చేస్తారు. జీవాత్మ = పరమాత్మ అని నిరూపిస్తారు. ఒకే చైతన్యస్వరూపం.

ఈ గొప్ప సమీకరణాన్ని మహావాక్యం అని పిలుస్తారు. వేదాంత మహావాక్యాలలో బాగా ముఖ్యమైన ఒక మహావాక్యం **తత్ త్వం అసి.**

మహావాక్యాలు ఉపనిషత్తులలో ఎన్నో వేలల్లో ఉన్నాయి. బాగా ప్రసిద్ధి చెందిన మహావాక్యం సామవేదంలో ఉన్నది – **తత్ త్వం అసి.** ఇది ఛాందోగ్యోపనిషత్‌లో ఉన్నది. సత్ విద్య అనే అధ్యాయంలో.

**తత్** – ఆ పరమాత్మ – విశ్వమేధస్సు ఉన్న పరమాత్మ, విశ్వమంతటినీ ఒక క్రమపద్ధతిలో, సక్రమంగా నిర్వహిస్తున్న పరమాత్మ, విశ్వక్రమం సవ్యంగా నడిపిస్తాడు. గ్రహకూటమి పరిభ్రమిస్తాయి. వాటివాటి స్థానాల్లో ఉంటూనే, ఒక్కొక్క గ్రహానికి ఒక విశేషమైన వేగం ఉంటుంది.

భూమి తన చుట్టూ తాను గంటకు 1000 మైళ్ళ వేగంతో తిరుగుతూ, సూర్యుని చుట్టూ గంటకు 67000 మైళ్ళ వేగంగా తిరుగుతూ, అలా పరిమితమైన వేగంతో తిరుగుతుంది. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయం ప్రకారం జరగటానికి భూమి అలా తిరగటమే కారణం. జగత్తు నియతి ప్రకారం నడుస్తోంది. దీన్ని నడిపించేది పరమాత్మ. అటువంటి గొప్ప మేధావి అయిన పరమాత్మ ఎవరు?

**త్వం** అంటే నీవే. నీవే అనగా జీవాత్మ అయిన నీవే.

జీవాత్మ ఏం చేస్తున్నాడు? ఒక చిన్న కుటుంబాన్ని పోషించుకోలేక సతమతమవుతున్నాడు. అష్టకష్టాలు పడుతూ సంసారం తెచ్చే ఆటుపోట్లకు గురవుతున్న జీవాత్మ, విశ్వమంతా ఒక పద్ధతిలో క్రమబద్ధంగా నడిచేటట్టు చూసే పరమాత్మ అని ఛాందోగ్యోపనిషత్ అంటే, ఎలా నమ్మగలం? అసాధ్యం అనిపిస్తుంది.

**అసి** – అంటే నీవు అయివున్నావు.

తత్ = ఆ పరమాత్మ; త్వం = నీవే; అసి = అయివున్నావు. ఇది మహావాక్యం.

జీవాత్మ అయిన నీవు, ఆ పరమాత్మే అయివున్నావు.

అభేదబోధక వాక్యం; లేక ఐక్యబోధక వాక్యం అంటారు. మహావాక్యాన్ని An equation which reveals the oneness of జీవాత్మ & పరమాత్మ. జీవాత్మ–పరమాత్మ ఒకటే అని నిరూపించే ప్రకటన.

**ఇపుడు శిష్యుడు ఒక ప్రశ్న అడుగుతాడు. ఈ ప్రశ్న మనందరికీ సబబే అనిపిస్తుంది.**

మొదటిసారిగా ఈ మహావాక్యం విన్న శిష్యుడు – నీవే పరమాత్మ, ఈ మాట విన్న వెంటనే శిష్యుడు మెదడులో ఆలోచనల పరంపర ఎలా ఉంటుంది?

శిష్యుడు అనుకుంటాడు – ఇది **ఒక పెద్ద జోక్** అని మనస్సులో దృఢంగా అనుకుంటాడు. బయటకి చెప్పడు. ఇది శిష్యునికి జీర్ణించుకోలేని సత్యం.

నేను–దైవము అనగానే మా ఇద్దరి మధ్య అసలు సయోధ్య ఎలా కుదురుతుంది?

పరిమితమైన నేనెక్కడ, అపరిమితమైన భగవంతుడెక్కడ. ఎంత తేడా? అనూహ్యం!

| | |
|---|---|
| 1) భగవంతుడు సృష్టికర్త | నేను సృష్టించబడిన అల్పజీవిని. |
| 2) భగవంతుడు సర్వవ్యాపి | నేను ఒక కుర్చీకి కూడ సరిపోను. |
| 3) భగవంతుడు సర్వశక్తివంతుడు | నేను అల్పశక్తివంతుడుని. |
| 4) భగవంతుడు దయ, ప్రేమ, ఆదరణకు సంకేతం | నేను రాగద్వేషాలు, ఈర్ష్య అసూయలు, కామక్రోధాలున్న పరిమితి కలిగిన అల్పజీవిని. |

ఇది ఎలా సాధ్యం? జీవాత్మ–పరమాత్మ సమానం; ఎలా, ఎలా, ఎలా, ఎలా ... అని తన ముందున్న పెద్ద అద్దాన్ని పేపర్ వెయిట్‌తో పగలగొడతాడు; గురువును ఏమీ అనలేక.

**నేను–భగవంతుడితో ఎన్నటికీ సమానం గాదు.** నేను భగవంతుణ్ణి పూజించటానికే పుట్టాను.
**నేను–దైవము ఒకటే అనుకోటము మహాపాపం.** ఇంతకంటే దారుణమైన, ఘోరమైన పాపం మరొకటి లేదు.

శిష్యుడు protest చేస్తాడు – నల్లజెండా చూపిస్తాడు.

**జీవస్య కించిజ్ఞః అస్య; కించిత్** అంటే పరిమిత మేధస్సు (limited knowledge).

నాకు knowledge అంతంత మాత్రం; కొంచెం కొంచెం తెలుసు – అది కూడా కొంత wrong knowledge కావచ్చు, కొంత right knowledge కావచ్చు.

అల్పమేధస్సు – భగవంతుడు సర్వజ్ఞుడు – ఆయనకు తెలియని విషయం లేదు.

సర్వజ్ఞః కి వ్యతిరేకపదం కించిజ్ఞః.

**మరొక పదం అల్పజ్ఞః.**

**అహంకారస్య** – endowed with strong individuality.

నేను – అనే అహంకారం, నాది అనే మమకారం – ఇది జీవాత్మకు భూషణాలు. సాహంకారః అంటే పరిమితత్వము. – ఇది జీవుడి కథ. ఇది నా కథ.

**What about** పరమాత్మ ?

ఈశ్వరస్య సర్వజ్ఞస్య – OMNISCIENT

నా పరిస్థితి ఏమిటి? – ఆమ్నిషియంట్ మాటకు స్పెల్లింగ్ రాదు. **స్పెల్లింగ్ రాని నేను సర్వజ్ఞత్వాన్ని ఎలా చేస్తాను? అసంభవం.**

ఈశ్వరః సర్వజ్ఞః,
కథం అభేద బుద్ధిః స్యాత్

ఏ తేడాలు ఇంత స్పష్టంగా తెలుస్తుంటే,

బుద్ధిః = దృష్టి. అభేద = సమబుద్ధి. సమానమే అనే దృష్టి.

ఎలా అంటే శిష్యుడు లెక్కల మాస్టారుని అడిగినట్లు – 5+3 = 9–1.

అంకెలు తేడా, సైన్‌లు తేడా. ఈ రెండూ సమానం ఎలా అంటాడు. అలా శిష్యుడు అడుగుతాడు.

+ & – తేడా, టీచర్ సమానం అని పెట్టాడు అని బుర్ర గోక్కుంటాడు (5+3 = 9–1)

అలాగే తత్ త్వం అసి అనే మహావాక్యం.

టీచర్ చెప్పగానే శిష్యుడు ఒప్పుకోడు.

**నేను ఈ పెన్‌ని చూపించి ఏనుగు అంటే మీరు నమ్ముతారా?** నామీద గౌరవం కొద్దీ అవును అనవచ్చు. కాని మీ బుద్ధిలో శంక మిగిలే ఉంటుంది. పెన్, ఏనుగు ఎలా అవుతుంది అని? మీ బుద్ధి ఒప్పుకోదు.

ఉభయోః విరుద్ధ ధర్మ ఆక్రంత్వాత్. Both జీవాత్మ & పరమాత్మ.

కథం = How can there be equality?

తత్ త్వం అసి – నేను వింటాను కాని నాకు ఆ మహావాక్యం జీర్ణం కాదని శిష్యుడు నిశ్చయం చేసుకుంటాడు. ఎందుకంటే అవి **విరుద్ధ ధర్మాలు కలిగివున్నాయి కనుక.**

ధర్మ అంటే attributes; విరుద్ధ అంటే వ్యతిరేకం – opposite or contradictory. Both are endowed with opposite attributes.

పరమాత్మ with superior attributes.

జీవాత్మ with inferior attributes.
**They are diagonally opposites. How am I to accept that?**

గురువు అంటాడు – నాకు నీమీద కోపం లేదు, నిన్ను అర్థం చేసుకుంటాను. తత్ త్వం అసి – ఎలా solve చేస్తానో చూడు. శ్రద్ధగా విను.

**ఇతి చేన్న స్థూలసూక్ష్మశరీర అభిమానీ త్వం పద వాచ్యార్థః ఉపాధి వినిర్ముక్తం సమాధి దశాసంపన్నం శుద్ధం చైతన్యం త్వం పద లక్ష్యార్థః ఏవం సర్వజ్ఞత్వాది విశిష్ట ఈశ్వరః తత్‌పద వాచ్యార్థః ఉపాధి శూన్యం శుద్ధచైతన్యం తత్‌పద లక్ష్యార్థః ఏవం చ జీవేశ్వరయోః చైతన్యరూపేణ అభేదే బాధకా భావః.**

**గురువు technical aspect తో explain చేస్తున్నాడు. సాంకేతిక కోణంలో వివరిస్తున్నాడు - మహావాక్యాన్ని.**

తత్ త్వం అసి - మహావాక్యం ఇక్కడ మనం చూస్తున్నాం.

గుర్తు పెట్టుకోండి: జీవాత్మ-పరమాత్మ ఐక్యాన్ని చెప్పే ఏ వాక్యమైనా మహావాక్యం అనే అంటారు ఉపనిషత్ భాషలో.

తత్ అనగా పరమాత్మ; త్వం అనగా జీవాత్మ; అసి అనగా సమానం.

నేను ఒక మాట చెప్పాను అంటే మీకు ఒక సమాచారం ఇచ్చాను అని అర్థం. Communication అన్నమాట. ఆ మాట మీ మనసులో ఒక ఆబ్జెక్టుగా ఒక భావాన్ని రేకెత్తిస్తుంది. ప్రతి పదం ఒక పదార్థాన్ని సూచిస్తుంది. ఏ మాట ఏ పదార్థాన్ని సూచిస్తుందో మనకు భాష చెబుతుంది.

What is literacy? Studying the language.

Table = బల్ల. నేను Table అనగానే మీకు బల్ల గుర్తుకు వస్తుంది. Bring the table అంటే table అనే soundని తీసుకురారు. Table అనే పదార్థాన్ని తీసుకువస్తారు. Table అనే ఆబ్జెక్టుని తెస్తారు.

కుర్చీని తీసుకురారు గదా! ప్రతిమాట ఒక ప్రత్యేకమైన ఆబ్జెక్టుని సూచిస్తుంది. ఆ మాటను వాచ్యార్థః అంటారు. ప్రాథమిక అర్థం లేక ప్రథమ అర్థం.

వాచ్యార్థః అంటే official meaning – primary meaning. original meaning, the dictionary meaning. etc.

ఒక్కొక్కసారి - పూర్తి మాట చెప్పకుండా సూచిస్తాము అదే మాటను. ఒక మాటలో కొంతభాగం చెబుతాము. పూర్తిగా మాటను చెప్పము.

ఉదాహరణకు నీవు ఒక మాట అన్నావు - 'నేను' అని. 'నేను' అర్థమైంది, కాని 'నేను' అంటే body నా, mind నా, sense organs నా - ఏమిటి నీ ఉద్దేశ్యం?

నీవు 'నేను' అనగానే నీ శరీరం మొత్తం 'నేను'లోకి వస్తుంది. సూక్ష్మశరీరం కూడా include అవుతుంది. All the sense organs, your intellect, your కారణశరీరం మరియు చైతన్యం, ఆత్మ కూడ include అవుతుంది. ఇవన్నీ 'నేను' అనే మాటలో include అయివున్నాయి.

I = శరీరత్రయం + consciousness అని అర్థం.

ఇపుడు ప్రస్తుతం - వక్రీకరించిన ఆత్మచైతన్యం అని నీవు అనుకుంటున్నావు.

'నేను' అనగా తక్కువరకం చైతన్యం. ప్రతిబింబచైతన్యం కూడా ఉందని అర్థం.

ఇపుడు మీరు ఒక మాట అన్నారు - నేను క్లాసులో తత్త్వబోధ నోట్సు రాసుకుంటున్నాను. ఇక్కడ నేను అనే మాటకు అర్థం ఏమిటి?

నా చేతిలో పెన్నుతో పుస్తకంలో రాస్తున్నాను అని అర్థం. నీవు చెప్పవు - చేతితో రాస్తున్నాను అని. కర్మేంద్రియం ఒక్కటే involve అయింది ఇక్కడ. శరీరత్రయం అంతా కాదు.

Hand backed by my mind అని నీవు చెప్పవు. ఎదుటివాడు అర్థం చేసుకుంటాడు. No confusion.

నీనుండి కాళ్ళు, నాలుక, వగైరా అన్ని అవయవాల్ని వదపోసి, చేతుల్ని మాత్రమే - కాదు కాదు, ఒకే చేతిని ఊహించుకుంటాడు.

I is understood as hand. I am over weight అని అంటే consciousness or mind కాదు. Physical body అని అర్థం.

I అనే మాట total object ని చెబితే primary meaning వాచ్యార్థం అంటాం.

I అనే మాట వాచ్యార్థం కాకుండా ఇంకా ఏమి అర్థం వచ్చినా secondary meaning అంటాము. Filtered meaning. depending on the context.

Bring banana అని అన్నారు. Banana includes the skin. When you say, I ate banana - నీవు తొక్కను తీసేసి తిన్నావని అర్థం చేసుకుంటావు. Normal.

90% ఇలాగే మాట్లాడతాం. బుద్ధికి ఆటోమేటిగా అర్థమవుతుంది. ఇక్కడ వైరుధ్యం ఏమీలేదు. అలాగే 'నేను' - జీవాత్మ-పరమాత్మ అంటే?

What do you mean? నీవు కనుక distorted consciousness, along with distorted medium – meaning తీసుకుంటే– నీకు తేడాలు మాత్రమే కనిపిస్తాయి.

**తాత్కాలికంగా distorted medium ని పక్కనపెట్టు. Physical గా కాదు.**

నీ మైండ్‌లో అలా అర్థం చేసుకో. ఎలా? Remove, body mind sense complex & take only the consciousness part, without the distortion.

ఎందుకంటే distortions are – only superficial, not factual. బయటకు కనిపిస్తాయి కాని నిజంకాదు. Remove the medium, remove the medium caused distortion & understand only the consciousness, part differentiating attributes.

ఇపుడు నీకు ఏం కనబడుతుంది? నీ దృష్టి ఎలా ఉంది?

జీవాత్మ is ఆత్మ. నీవు ఆత్మ part ని తీసుకున్నావు.
పరమాత్మ is ఆత్మ. ఇది నీవు తీసుకోలేదు - filter చేశావు.

**Now you see the oneness in both.**
ఇపుడు నీవు జీవాత్మ-పరమాత్మ ఐక్యం చూస్తావు. ఎప్పుడు?

Mental గా filter చేసిన తర్వాత.

# తత్త్వబోధ - లెక్చరు 18

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽ భిధీయతే॥**

**తాత్పర్యం** - జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

ఇపుడు మనం తత్త్వబోధలో ముఖ్యమైన అంశాన్ని చూస్తున్నాం. శాస్త్రాలన్నీ, వేదాలన్నీ, మన సనాతన ధర్మసారమంతా ఈ అంశంలోనే ఉంది. ఈ అంశం - జీవాత్మ-పరమాత్మ ఐక్యం. The essencial oneness of జీవాత్మ, the individual & పరమాత్మ the Lord. ఈ ఏకత్వాన్ని శాస్త్రము అనేక విధాలుగా మనకు అర్థమయ్యేరీతిలో వివరిస్తుంది.

ముఖ్యంగా ఏకత్వాన్ని సూచించే ఆ వాక్యాలను శాస్త్రంలో technicalగా మహావాక్యం అంటారు. English లో Spiritual equation. Dictionary meaning చూడవద్దు. డిక్షనరీలో మహా అంటే long లేక big అనివుంటుంది. వాక్యం అంటే sentence.

డిక్షనరీ ప్రకారం మహావాక్యం అంటే long sentence. కాని "తత్త్వమసి" చాలా చిన్నమాట. మహావాక్యమును ఇంగ్లీషులో the great spiritual equaion అని అందాము. Which equates జీవాత్మ with పరమాత్మ. మనకు ఉపనిషత్తులలో మహావాక్యాలు లెక్కలేనన్ని ఉన్నాయి. అత్యంత విలువైన ఒక మహావాక్యం, అందరికీ నాలుక మీద నానుతూ, చటుక్కున గుర్తు వచ్చేది - **తత్ త్వం అసి.**

ఈ మహావాక్యమును ఉపదేశవాక్యం అని అంటారు. ఎందుకంటే గురువు-శిష్యుడుకి ఉపదేశిస్తాడు కాబట్టి.
తత్ = ఆ పరమాత్మ; త్వం = నీవు; అసి = అయివున్నావు. నీవు జీవాత్మ, ఆ పరమాత్మతో సమానంగా ఉన్నావు.

శిష్యుడు, గురువు బోధించినపుడు ఈ మహావాక్యాన్ని సరిగ్గా అర్థం చేసుకోవాలి. ఆ వాక్యాన్ని సరిగా విశ్లేషించుకోవాలి. నీవు పరమాత్మతో సమానం అని గురువు అన్నపుడు, శిష్యుడు తిరిగి, నీవు పరమాత్మతో సమానం అని గురువుతో అనగూడదు శిష్యుడు. Second person ని first person కి మార్చుకోవాలి. నీవు శబ్దాన్ని 'నేను'గా మార్చుకోవాలి. You is replaced by I. నేను, జీవాత్మ-పరమాత్మకు భిన్నంగాదు; సమానమే అనగలగాలి.

సారాంశము ఏమిటంటే - నేనే దేముడ్ని, నేనే పరమాత్మను; నేనే ఈశ్వరుడిని, నేనే భగవంతుడిని; నేనే ఆ దైవాన్ని అని స్పష్టంగా అర్థం చేసుకోవాలి.

మొదటిసారిగా విన్నప్పుడు శిష్యుడికి ఈ వాక్యం మింగుడు పడదు. నేను, అల్పమేధస్సు గల తెలివితక్కువ మనిషిని, సర్వజ్ఞుడు, సర్వశక్తివంతుడు, సర్వవ్యాపి అయిన భగవంతుడితో ఎలా సమానం అవుతాను. గురువు నాకు butter రాస్తున్నాడు; నానుండి గురువు ఏమి ప్రయోజనం ఆశించి, ఇలా వింతగా పొగుడుతున్నాడు అనుకుంటాడు.

అల్పజీవి అయిన నాకు, విశ్వమంతా నిండియున్న ఆ విశ్వేశ్వరుడికీ అసలు పోలిక ఎక్కడ? ఇది అసాధ్యం, అసంభవం; నమ్మశక్యం కాదు. కాని మరి గురువు ఎందుకు అలా అంటున్నాడో అర్థం గావటంలేదు. గురుబోధను నేను ఎలా నమ్మాలి? అయోమయ అవస్థలో ఉంటాడు శిష్యుడు.

శిష్యుడు ఈ అయోమయ అవస్థ నుండి ఎలా బయటపడతాడు అనేది మనం చూస్తున్నాం.

**స్థూలసూక్ష్మశరీర అభిమానిత్వం పదవాచ్యార్థః; ఉపాధి వినిర్ముక్తం సమాది దశం సంపన్నం; శుద్ధం చైతన్యం త్వం పదలక్ష్యార్థః**

ఇదొక technical topic. నేను ఒక మాట చెప్పినపుడు, ఆ మాటకు పూర్తి అర్థం తీసుకోవటం లేదా కొంతభాగం మాత్రమే అర్థం తీసుకోవటం జరుగుతుంది. ఆ మాట పూర్తి అర్థాన్ని తీసుకుంటే, అది **వాచ్యార్థం** అంటారు. Direct meaning, primary meaning. అదే గనుక, ఆ మాట కొంతభాగాన్ని అర్థాన్ని మాత్రమే ఇస్తే **లక్ష్యార్థః** అంటారు. Indirect, implied, second meaning అని అర్థం.

ఒకే మాటకు వాచ్యార్థం, లక్ష్యార్థం - రెండూ ఉంటాయి. తెలివైన వ్యక్తి సందర్భాన్నిబట్టి వాచ్యార్థం లేక లక్ష్యార్థం ఏది సబబు అనిపిస్తే, ఆ అర్థాన్ని తీసుకుంటాడు.

ఒక ఉదాహరణ చూశాము. 'నేను' అనే మాట - శరీరము, మనస్సు, ఇంద్రియాలు & చైతన్యం - అన్ని అర్థాలూ కలిపి వస్తాయి. 'నేను' అనేమాటలో ఇవన్నీ వుంటాయి. నేను లావుగా ఉన్నాను అని ఒక మనిషి అంటే, ఇక్కడ సందర్భాన్నిబట్టి - నేను అనగా స్థూలశరీరం అని అర్థం తీసుకోవాలి. మనస్సు లావు అవదు, చైతన్యము లావుగా ఉండదు. 'నేను' స్థూలశరీరమునకు వర్తిస్తుంది. ఇక్కడ కొంత అర్థమే వచ్చింది కాబట్టి, **లక్ష్యార్థం** అని అంటాము.

'నేను' చాలా కోపిష్టి మనిషిని అని ఒక వ్యక్తి అంటే - ఇక్కడ సందర్భం, మనస్సుకి సంబంధించిన విషయం. ఇక్కడ స్థూల శరీరముకాదు. ఇది కూడా **లక్ష్యార్థం** అని అంటాము. ఇది ఆటోమేటిక్‌గా మనం అర్థం చేసుకోగలము. 'నేను' ఆ చెట్టును చూస్తున్నాను అని ఒక వ్యక్తి అంటే, ఇక్కడ సందర్భం - నేను కళ్ళతో చూస్తున్నాను. ఇది కూడా **లక్ష్యార్థం**.

ఇవన్నీ అర్థం చేసుకుంటున్నప్పుడు మరి I am God అనే మాటను అర్థం చేసుకోలేకపోతున్నాడు, అది ఆశ్చర్యం. ఇక్కడ ముఖ్యంగా సమస్య ఎక్కడ వస్తుందంటే, సందర్భానుచితంగా 'నేను' అనే మాటకు లక్ష్యార్థం తీసుకోలేకపోతున్నాడు మనిషి. ఇక్కడ 'నేను' అంటే ఏమి అర్థం తీసుకోవాలి?

తత్త్వబోధ ఆచార్య ఏం చెబుతారు? శరీరత్రయం తీసుకోగూడదు. ఎందుకంటే - శరీరపరంగా జీవాత్మ-పరమాత్మ పూర్తిగా భిన్నం. **జీవాత్మకు పరిమిత శరీరత్రయం; పరమాత్మ శరీరం ప్రపంచత్రయం. కాబట్టి ఇది పొసగదు.** సమీకరణం కుదరదు.

ఉపాధులు భిన్నంగా ఉన్నాయి. చైతన్యమును ప్రతిబింబింపచేసే పదార్థాన్ని ఉపాధి అని పిలుస్తారు. శరీరత్రయం micro mirror చిన్న ఉపాధి. ప్రపంచత్రయం అనంత ఉపాధి macro mirror.

ఒకే ఆత్మ, చైతన్యము - శరీరత్రయంలోనూ, ప్రపంచత్రయంలోనూ వ్యక్తం అవుతుంది. Micro matter లోనూ, macro matter లోనూ ఒకే చైతన్యం.

జీవాత్మ is the consciousness principle. పరమాత్మ is the consciousness principle. Consciousness, the ఆత్మ is common to both. ఉపాధులు వేరుగా ఉంటాయి. ఒకటి అతిచిన్న ఉపాధి, ఒకటి అతిపెద్ద ఉపాధి. ఆత్మ ఒకటే common.

I am God అంటే అర్థం ఏమిటంటే - నేను, పరమాత్మ ఒకటే. O.C. – original consciousness. నేను, పరమాత్మ రెండు భిన్నమైన ఉపాధుల ద్వారా వ్యక్తమవుతున్నాం.

**Example:** Convex and concave mirrors లో నా face భిన్నంగా కనబడుతుంది. ఒకటి అడ్డంగా, మరొకటి పొడవుగా.

చైతన్యమును జీవాత్మ-పరమాత్మలో common గా తీసుకుంటే, మహావాక్యానికి అర్థం సరిగా వస్తుంది. Body ని, mind ని, ఇంద్రియాల్ని తీసుకుంటే అర్థం సరిగా రాదు. ఏ అర్థం తీసుకున్నా అతకదు.

సర్వవ్యాపక చైతన్యము అనుకుంటేనే - I am God కు అర్థం సరిగ్గా వస్తుంది. మహావాక్యము మంచిగా అర్థమవుతుంది. శుద్ధచైతన్యము మాత్రమే ఈ సందర్భంగా only the consciousness part ని తీసుకోవాలి. Filtered consciousness, implied meaning, indirect meaning.

శుద్ధం అంటే - unmixed consciousness.
త్వం పదలక్ష్యార్థం సమాధి దశాసంపన్నం.

సమాధిః అనగా వివేకము. వివేకము ఏమిటి? చైతన్యమును ఉపాధి నుండి విడదీసి అర్థం చేసుకోవాలి. physical గా విడదీయటం కాదు, బుద్ధితో విడదీయటం అని అర్థం.

**సమాధి = వివేకం; దశ = time; సందర్భాన్నిబట్టి అర్థం చేసుకోవాలి.**

నేను లావుగా ఉన్నాను అన్నపుడు - స్థూలశరీరం అని వెంటనే అర్థం చేసుకుంటున్నావు గదా! మరి చైతన్యమును కూడా అలాగే అర్థం చేసుకోవాలి.

విదురుడులాగా చేయగూడదు - శ్రీకృష్ణుడి చూసి, విదురుడు తన్మయత్వంతో అరటిపండు వలిచి, తొక్కను శ్రీకృష్ణుడికి పెట్టి, పండును చెత్తబుట్టలో వేస్తాడు.

ఇక్కడ వివేకంతో చైతన్యమును, ఉపాధిని separate చేస్తావు. మరి దేనిని లక్ష్యార్థంగా తీసుకుంటావు? దేనిని తోసిపుచ్చుతావు?

చైతన్యాన్ని లక్ష్యార్థంగా తీసుకుని శరీరమును విస్మరించాలి. విదురుడులాగా గందరగోళంగా గజిబిజిగా చేయవద్దు.

ఉపాధి వినిర్ముక్తం – ఉపాధి అంటే the reflecting matter medium. Body the matter, mind is matter, intellect is matter – set aside.

శరీరము, మనస్సు, ఇంద్రియాలు – త్రోసిపుచ్చాలి. అవి జడం, అచేతనం. అందుకని ఉపాధి వినిర్ముక్తం – సమాధి దశాసంపన్నం, శుద్ధచైతన్యం.

త్వం లేక అహం అనే పదానికి లక్ష్యార్థం – చైతన్యం – consciousness.

I am God అని గురువు బోధించినపుడు I అంటే only the consciousness part తీసుకోవాలి. చైతన్యమును మాత్రమే తీసుకోవాలి. body, mind, DOB, DOD - ఏదీ గుర్తుకు రాగూడదు. DOB = Date of Birth; DOD = Date of death

ఇది **త్వం పదలక్ష్యార్థం.**

అదే విధంగా పరమాత్మ అనే మాటకు ఏమి అర్థం తీసుకోవాలి?

ఏవం – అంటే applying the same principle. ఇదే సూత్రాన్ని అన్వయిస్తే, ఈశ్వరః, భగవంతుడు, సర్వజ్ఞాది విశిష్టతః.

4 అంశాలు చూడాలి – (1) స్థూలప్రపంచం, (2) సూక్ష్మప్రపంచం, (3) కారణప్రపంచం, (4) చైతన్యము.

LORD = total gross universe, total subtle universe, total causal universion.

GOD = total body + total mind + total intellect = Total knowledge.

సర్వజ్ఞత్వాది విశిష్టతః, omniscient. ఇది వాచ్యార్థం – direct meaning.

మహావాక్యంలో మనం total ఈశ్వర – సర్వజ్ఞత్వంను తీసుకోకూడదు. **ఏం చెయ్యాలి?**

మానసికంగా విడదీయాలి, వడపోయాలి, ప్రపంచత్రయాన్ని పక్కన పెట్టాలి.

ఉపాధి శూన్యం. శుద్ధచైతన్యం; the pure filtered consciousness. Separated from the ఉపాధి is తత్ పదలక్ష్యార్థం. అప్పుడు చైతన్యమును మాత్రమే తత్ పదలక్ష్యార్థంగా తీసుకోవాలి.

**పరమాత్మ లేక తత్‌కు – implied meaning లేక లక్ష్యార్థం చైతన్యము.**

ఉపాధి ఉన్నపుడు చైతన్యము R.C.(Reflected Consciuosness) ప్రతిబింబచైతన్యము అయ్యింది. వక్రీకరణ చెందింది. ఉపాధిలో distorted consciousness ఉంటుంది. ఉపాధి లేకపోతే – శుద్ధచైతన్యము ఉంటుంది. Undistorted O.C. (Original Consciousness) బింబచైతన్యము

Convex mirror తీసెయ్యి – flat face పోయింది.
Concave mirror తీసెయ్యి – long face పోయింది.

ఏం మిగిలింది? Nothing అని అనవద్దు. Original face మిగిలింది. Original face ని నీవు చూడలేవు. అది విషాదాంశం. ఒక ఆబ్జెక్ట్‌లాగా నీవు చూడటం కుదరదు.

Original face ఎవరు? Subject – Myself. నేను చూడలేకపోతున్నాను కాబట్టి నాకు original face లేదని అనటం మూర్ఖత్వం. Original face ని 'నేను'గా అంగీకరించు.

నీ original face ని చూడాలంటే, ప్రతిబింబమును మాత్రమే చూడగలవు. ప్రతిబింబమునకు కొంత వక్రీకరణ తప్పకుండా ఉంటుంది. అందమైన ముఖం – అందవిహీనంగా కనబడవచ్చు లేదా అందంగా లేని ముఖం – అందంగా కనబడవచ్చు.

జీవాత్మ – negative distortion; పరమాత్మ – positive distortion; **ఆత్మ – no distortion.**

ఏవం చ – ఈ విధంగా, చైతన్యరూపేణ; జీవేశ్వరయోః అభేదే.

జీవాత్మ–పరమాత్మ రెండూ ఒకటే, ఏకమే, భిన్నత్వం లేదు. ఒకే ఒక చైతన్యము. ప్రతిబింబాల మధ్యమాలను చూస్తే, భిన్నంగా ఉంటాయి – concave, convex ముఖాలు లాగ. నీవు గనుక O.C. చూసినట్లయితే – భాధకాభావః అభేదే. తేడా ఏమీలేదు.

ప్రతిబింబాలు తాత్కాలికం. Real distortion కాదు. నీ ముఖం అద్దంలో ప్రతిబింబంగా కనబడితే, real face అది కాదు. ప్రతిబింబంలోని వంకరలు నిజమైతే – నీవు ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుని ముఖాన్ని సరిచేసుకోవలసి వస్తుంది. నీవు distortion చూసినా ఏమీ చలించవు. ఎందుకు? అది నిజం కాదుగనుక.

అసలైన అందమైన ముఖము మెడ మీద భద్రంగా ఉందని నీకు స్పష్టంగా తెలుసు. ప్రతిబింబము తాత్కాలికంగా అవాస్తవం. నిజంకాదు.

అలాగే జీవాత్మ ప్రతిబింబము, పరమాత్మ ప్రతిబింబము – రెండూ కూడా incidental & temporary & apparent, the O.C. & real consciousness is ever the same. **That consciousness, I am.**

ఇది తత్త్వబోధ అంటే. దీనినే తత్త్వబోధ అని అంటారు.

అభేదే భాధకా భావః. భాధకా అంటే – there is no contradiction in saying I am God.

నాకు–దైవానికి మధ్య వైరుధ్యం లేదు. నేను–ఈశ్వర భిన్నం గాదు. నాకు–పరమాత్మకు మధ్య భేదం లేదు.

ప్రతి జ్ఞాని – నేను పరమాత్మని అనే అంటాడు. ఇది మహావాక్యజన్య ఐక్యజ్ఞానం. **Knowledge of oneness, born out of the study of మహావాక్యం.**

ఇంతటితో నాలుగవ అంశం పూర్తి అయింది. ఇది central topic. ఈ అంశాన్ని మనం భగవద్గీతలో చూస్తాం. ఇక్కడ తత్త్వబోధలో మహావాక్యము యొక్క సారము చూశాము.

## 5వ అంశం – జ్ఞానఫలం

ఇపుడు మనం అయిదవది, చివరది అయిన అంశం – తత్త్వబోధలో చూడబోతున్నాం. ఆ అంశం పేరు **జ్ఞానఫలం.**

What will I get out of this knowledge? ఈ తత్త్వబోధ – ఆత్మజ్ఞానము వలన నాకేమి ప్రయోజనం వస్తుంది?

**ఏవంచ వేదాంత వాక్యైః సద్గురు ఉపదేశేన చ సర్వేష్వపి భూతేషు ఏషాం బ్రహ్మబుద్ధిః ఉత్పన్నా తే జీవన్ముక్తా ఇత్యర్థః**

తత్త్వబోధ – జ్ఞానమువలన ఎంతో ప్రయోజనం ఉందని రచయిత చెబుతున్నాడు. ఇది ఆచరణ యోగ్యమైనది. ఇది అనుష్ఠాన వేదాంతం; వాచా వేదాంతం కాదు. మీలో ఒకరకమైన అనుకోని విప్లవాత్మకమైన మార్పు వస్తుంది. **జీవితం పట్ల మీ అవగాహన మారిపోతుంది.** ఆధ్యాత్మిక ప్రయాణం ముగిసినట్లు, ఆనందంగా, ఆత్మజ్ఞానాన్ని నిశ్శబ్దంగా ఆస్వాదిస్తారు. మీ దైనందిన జీవితంలో చాలా మార్పులు చోటుచేసుకుంటాయి. మీ దృష్టికోణము మారుతుంది.

తత్త్వజ్ఞానము లేక ఆత్మజ్ఞానము పొందటంవలన ఫలితం – మోక్షము లేక ముక్తి. మహావాక్యం అధ్యయనం ద్వారా నాకు, ఆత్మజ్ఞానం ఎలావస్తుంది అంటే –

రచయిత ఏమి చెబుతాడు అంటే (**very very imp.**) – **Never make a self study.**

వేదాంత అధ్యయనం ఎప్పుడూ స్వంతంగా గురువు లేకుండా చేయకు. Self study వేదాంతంలో పనిచేయదు. వ్యతిరేక పరిణామాలు వస్తాయి కూడా. ప్రతికూల పరిణామాలు, ఫలితాలు కూడా వస్తాయి. వేదాంతం అర్థం కాకపోగా, నీవు నాస్తికుడివి అయ్యే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి,

శాస్త్రం గురుబోధ ద్వారానే మీరు ఆత్మజ్ఞానం పొందాలని తత్త్వబోధ ఆచార్యులు సూచిస్తున్నారు, హెచ్చరిస్తున్నారు. Scriptures & a scriptural master to guide you.

**వేదాంతవాక్యైః** – వేదాంత మహావాక్యైః; **తత్త్వమసి** – ఒక ఉదాహరణ; **అహం బ్రహ్మ అస్మి** మరొక మహావాక్యం. ప్రజ్ఞానం బ్రహ్మ – ఒక మహావాక్యం; అయమాత్మా బ్రహ్మ అనేది మరొక మహావాక్యం. సయచ్చాయం పురుషే యశ్చాసావాదితే స ఏకః – ఇది ఒక మహావాక్యం. ఇలా ఎన్నో వేనవేల మహావాక్యాలు ఉన్నాయి శాస్త్రంలో.

సద్గురు ఉపదేశేన చ – సద్గురు, సద్గురువు ఒక క్రమపద్ధతిలో వేదాంతబోధ చేస్తాడు. సద్గురువు అంటే శ్రోత్రియ బ్రహనిష్టుడు. గురుపరంపరను ఎరిగినవాడు. సనాతనధర్మంయొక్క లోతులను తన వద్దవున్న తాళంచెవితో తీసి, ఆ నిధిని మనకు అందించేవాడు.

తత్త్వబోధలో మనకు గురువు ఎంత క్రమపద్ధతిలో బోధించాడో మీరు పరిశీలించారు కదా. సాధన చతుష్టయ సంపత్తి; స్థూలశరీరం; సూక్ష్మశరీరం; కారణశరీరం; ఆత్మ, సృష్టి.

క్రమబద్ధమైన, వేదాంత అధ్యాయనమును **ఉపదేశః** అంటారు. ఇది ఒక మంత్రదీక్ష కాదు. ఒక మంత్రం చెవిలో చెప్పి, మననం చేసుకో అని గురువు వెళ్ళిపోతాడు. మంత్రదీక్షను కూడా ఉపదేశము అంటారు. ఇది మంత్రోపదేశము. Onetime job, 2 minutes job.

నీవు ఒక గురువు వద్దకు వెళతావు - కొన్నిపూలు, పండ్లు దక్షిణ ఇస్తావు. మంత్రం చెవిలో చెబుతాడు - ఓం నమో భగవతే వాసుదేవాయ, ఓం నమో నారాయణాయ, ఓం నమశ్శివాయ. ఏదో ఒక మంత్రం - ద్వాదశ అక్షరి, అష్టాక్షరి, పంచాక్షరి - మంత్రోపదేశము.

నీవు మంత్రాన్ని పదేపదే ఉచ్ఛరించటం, మంత్రజపం చేయటంవలన నీకు చిత్తశుద్ధి కలుగుతుంది. Purification of Mind. ఇక్కడ వేదాంత ఉపదేశం - 2 నిముషాల జపం కాదు. ఒక క్రమపద్ధతిలో శాస్త్ర అధ్యయనం చేయటం.

కొన్ని సంవత్సరాలు క్రమంగా గురుబోధ వింటావు. సద్గురుః. ఇంగ్లీషులో SADGURU అని వస్తుంది. కొన్ని రోజుల తర్వాత ఇంగ్లీషు సద్గురుని విడదీసి 'శాడ్ గురు' అని నీవు నీ నోట్స్‌లో చదువుతావు.

గురువు SAD - విచారసముద్రంలో మునిగి, long face పెడితే, శిష్యులకు ఏమి బోధిస్తాడు? - SAD నే, దిగులు, దుఃఖం, కష్టాలు - అవే బోధిస్తాడు. అతని దగ్గర అవే ఉన్నాయి గనుక.

సద్గురువు అంటే method of communication తెల్సినవాడు. Master in communicating in the appropriate way. మన సంప్రదాయంలో కూడ గురుబోధ ఎలా చేయాలో స్పష్టంగా చెప్పారు.

తల్లి బిడ్డకు ఆహారం ఇచ్చినట్లు - like feeding a baby. How to feed a baby - mother కు బాగా తెలుసు. మొదట్లో liquid food, తర్వాత semisolid food, ఆ తర్వాత solid food ఇస్తుంది.

శాస్త్రంలో గురువు శిష్యునికి బోధించే పద్ధతిని సంప్రదాయః అంటారు.

సద్గురుకు నిర్వచనం - 'సంప్రదాయవిత్'. అనగా who has the skill of communication. నేర్పుగా శాస్త్రం బోధించేవాడు. This methodology of transfering this difficult knowledge.

గురుశాస్త్ర ఉపదేశంతో - **సర్వేషు అపి భూతేషు, బ్రహ్మాబుద్ధిః ఉత్పన్నా**

బుద్ధిః అనగా జ్ఞానం. ఉత్పన్నా అనగా వస్తుంది. knowledge comes through గురుశాస్త్ర ఉపదేశ.

ఏమి జ్ఞానం? - బ్రహ్మాబుద్ధిః.

బుద్ధిః అనగా జ్ఞానం. ఇక్కడ intellect అని అర్థంగాదు.

ఎవరి జ్ఞానం? - బ్రహ్మా.
బ్రహ్మా అనగా ఆత్మా.
ఆత్మా అనగా O.C. O.C. అనగా Original Consciousness (Not ప్రతిబింబచైతన్యం) బింబచైతన్యం.

ఈ బింబచైతన్యం ఎక్కడ ఉంది?
సర్వేషు అపి భూతేషు - అన్ని ఉపాధులలోనూ ఉంది. in my body; in your body; in ant's body. Ofcourse, distorted versions will be different in every body.

చిదాభాస వేరుగా ఉంటుంది. ఉపాధినిబట్టి చిదాభాస ఉంటుంది. అద్దం నాణ్యతనుబట్టి ప్రతిబింబం నాణ్యత ఉంటుంది.

The distortions are only incidental caused by the medium. తాత్కాలికప్రతిబింబాలు ఉపాధులు ఉన్నంతవరకే ఉంటాయి. ఉపాధులను తొలగిస్తే O.C. ఒకేలా ఉంటుంది.

**సర్వేషు అపి భూతేషు, బ్రహ్మా బుద్ధిః ఉత్పన్నా.**

బ్రహ్మజ్ఞానం ఉద్భవించింది through గురు శాస్త్ర ఉపదేశం.

ఎవరికైతే ఈ ఆత్మజ్ఞానం వచ్చిందో, వారిని **జీవన్ముక్తులు** అంటారు. They are liberated people. మోక్షము లేక ముక్తిని పొందారు వాళ్ళు. Even living in this very world.

జీవించి ఉండగానే ముక్తిని లేక మోక్షాన్ని పొందారని అర్థం. **జీవన్ముక్తులు - liberated they are.**

Liberated from what? దేన్నుండి మోక్షము పొందారు, ముక్తి పొందారు?

Liberated from husband / wife / children? ఏమిటి అర్థం? - No, No.

నాకు, నేను O.C. అని తెలుసు. నేను చైతన్యస్వరూపం అని నాకు తెలుసు. తాత్కాలికంగా ఈ ఉపాధిలో reflecting mediumలో వ్యక్తమవుతున్నాను. in a distorted form. చిదాభాసగా ఉన్నాను.

కొన్ని సంవత్సరాల తర్వాత, the R.M. will perish, చనిపోతుంది, నాశనం అవుతుంది, నశిస్తుంది. Date of death ఉపాధికి తెలియదు.

Distorted reflection will perish; R.C. & R.M. perish. I, the O.C. (బింబచైతన్యం) will be eternally there. నేను నిత్యం, నేను సత్యం. సుషుప్తిలో నేను అవ్యవహారిగా ఉన్నాను. No transactions.

నా body medium తో, ఉపాధితో నేను వ్యవహారం చేయను సుషుప్తిలో. కాని నేను O.C. గా ఉన్నానా, లేదా sleep లో, deep sleep లో. Sleep death అయితే ఎవరూ నిద్రపోరు. మనం చాలా ఆనందంగా నిద్రపోతాము.

Sleep death కాదు - వ్యవహారాలు ఉండవు. నేను ఉపాధిని ఉపయోగించను. స్థూలశరీరం వాడను. Medium వాడకపోయినా, వ్యవహారం లేకపోయినా, నేను ఉంటాను. చైతన్యంగా.

అలాగే మరణంలో కూడా ఉపాధి పోతుంది. R.C – may end. Transactions may end; I am immortal. నాకు చావులేదు. నేను నిత్యం.

కాబట్టి గొప్ప స్వేచ్ఛ greatest freedom ఏమిటో చెప్పనా? - Freedom from the fear of mortality; **మరణభయంనుండి విముక్తి.** Freedom from the sense of insecurity; **అభద్రతనుండి విముక్తి. అభద్రతాభావం పోతుంది.**

మనిషికి పెద్ద సమస్య ఏమిటి? సహజసిద్ధంగా ఉన్న అభద్రతాభావము. నేను ఏమైపోతానో అనే భయం. Greatest problem of insecurity. చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు మనం భయంతో అమ్మకొంగు పట్టుకుని తిరిగేవారం. నిద్రలో అమ్మ పక్కన లేకపోతే ఏడ్చేవారం.

వృద్ధాప్యం వచ్చింది - భయంతో వృద్ధులు పిల్లల చేతులను పట్టుకుంటారు. పిల్లలు మనల్ని వదిలి, ఒక్కరోజు బయటకు వెళ్ళారంటే, వృద్ధులు ఒంటరిగా ఉండలేరు. భయపడతారు. ఇంట్లోనే ఉండు, నేను ఎప్పుడు చనిపోతానో తెలియదు అని పిల్లలతో అంటారు.

అభద్రతాభావంనుండి భావోద్వేగాల సమస్యలు అన్నీ వస్తాయి. All emotional problems – one fundamental problem is insecurity.

అభద్రత రాగమునకు అంటే attachment కి ఒక బీజం లాంటిది. ద్వేష, కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్య - వీటన్నింటికీ అభద్రత మాత్రమే కారణం.

అసూయ, ఈర్ష్య, మనం ధనం సంపాదన చేసేది ఎందుకు?

ధనము అనగా money. Money రక్షణ ఇస్తుంది అనుకుంటాం. మనల్ని అభద్రతనుండి రక్షిస్తుంది అని. కాని ధనమే మన అభద్రతకు కారణమై కూర్చుంటుంది.

నేను power ని, possession house, relationship ని పట్టుకుని ఎందుకు వేళ్ళాడతాను. అభద్రత పోవాలనే ఉద్దేశ్యంతోనే. భయం మనుషుల్ని వెంటాడుతుంది.

భీషాస్మాత్ వాతః పవతే.

దేనినుండి స్వేచ్ఛ అంటే మరణభయంనుండి, అభద్రతాభావంనుండి స్వేచ్ఛ. అభద్రతకు సంబంధించిన అన్ని సమస్యలనుండి రక్షణ లభిస్తుంది. అనగా భయం పోతుంది. ఈ భయాలన్నీ కలిపి సంసారః అంటారు.

మోక్షము లేక ముక్తి అంటే సంసారమునుండి స్వేచ్ఛ, సంసారంనుండి విముక్తి. సంసారంనుండి మోక్షము. **మోక్షం అనగా సంసార నివృత్తిః. నేను బతకాలి, నేను చావకూడదు.**

Nobody wants to die; nobody wants to be erased from the earth. Survival instinct - **బతకాలనే కోరిక.**

I want to quit the world అని పైకి అంటారు కాని, యముడు వస్తే, ఎవరూ రెడీగా ఉండరు. కొన్ని రోజులు బతకాలని అడుగుతారు. వాయిదాలు కోరతారు.

జీవన్ముక్తి is the **result**.

తర్వాత క్లాసులో నిర్వచనం చూద్దాం.

ఓ కాళీ మాతా నన్ను నీలో కలుపుకో తల్లీ అనే భక్తుని మాటలు విని విని విసుగు పుట్టి, ఒక రోజు పూజారి కాళీ మాత విగ్రహం వెనుక దాక్కుని ఇలా చెబుతాడు – 'రేపు వస్తే, నేను నాలో నిన్ను కలుపుకుంటాను,రా!' అంతే మరుసటి రోజునుంచి అతను మాయం.

# తత్త్వబోధ - లెక్చరు 19

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽభిధీయతే॥**

**తాత్పర్యం** – జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

ఇపుడు మనం తత్త్వబోధలో ఆఖరిది, అయిదవది అయిన జ్ఞానఫలం, ఆత్మజ్ఞానఫలం అనే అంశాన్ని చూస్తున్నాం. జ్ఞానం అంటే జీవాత్మ–పరమాత్మ ఐక్యజ్ఞానం. జ్ఞానఫలం అంటే ఈ ఐక్యజ్ఞానం వలన కలిగే ప్రయోజనం అని అర్థం. ఈ ప్రయోజనమును మోక్షః లేక ముక్తి అంటారు. ఇంగ్లీషులో లిబరేషన్ అని అంటారు. మోక్ష, ముక్తి, లిబరేషన్ – ఇప్పుడు, ఇక్కడే, మనము బ్రతికివుండగానే, ఈ మనుష్యజన్మలోనే, ఈ హైదరాబాద్‌లోనే పొందగలమని శాస్త్రం చెబుతుంది.

మోక్షము అంటే మనిషి మరణించిన తర్వాత పొందబడేది కాదు. ఈ మోక్షమును ఇప్పుడే – బ్రతికి ఉండగానే అనుభవిస్తున్నాం కాబట్టి, జీవన్ముక్తి అంటారు. జీవన్ అంటే బ్రతికి ఉండగానే; ముక్తి అంటే లిబరేషన్, స్వేచ్ఛ. జీవన్ముక్తి అనుభవించేవాడిని జీవన్ముక్తుడు అంటారు.

జీవన్ముక్తిః అంటే మోక్షం; జీవన్ముక్తః అంటే స్వేచ్ఛ పొందిన మనిషి. ఈ మోక్షఫలం గురించి ఆచార్య చెబుతున్నారు. **వేదాంతవాక్యైః, సద్గురూపదేశేన చ, బ్రహ్మబుద్ధిః ఉత్పన్న.** బ్రహ్మబుద్ధిః అనగా ఐక్యజ్ఞానం.

ఒక మనిషికి ఈ జ్ఞానము గురుశాస్త్ర ఉపదేశము ద్వారానే లభిస్తుంది. ఒక క్రమపద్ధతిలో గురువు శాస్త్రమును శిష్యునికి బోధించటాన్ని గురుశాస్త్ర ఉపదేశము అంటారు. దీనివలన జ్ఞానము వస్తుంది. ఎవరికి? గురువుకా! శిష్యుడికా! శిష్యుడికి వస్తుంది. గురువుకు అప్పటికే ఆత్మజ్ఞానము వచ్చేసింది. అందుకే శిష్యుడికి బోధింపగలుగుతున్నాడు.

ఏ శిష్యునికైతే (ఎవరికైతే) ఈ జ్ఞానము వస్తుందో, అతనిని జ్ఞాని లేక జీవన్ముక్తః అంటారు. శిష్యుడికి – జీవన్ముక్తుడి గురించి కొన్ని విషయాలు తెలుసుకోవాలనే ఉత్సాహంగా ఉంది. వారు జీవితము ఎలా కొనసాగిస్తారు? వారు జీవన్ముక్తులు అవునా! కాదా! అని మనం ఎలా కనుక్కోగలం?

**దైనందిన జీవితంలో అలౌకికమైన విషయాలు వదిలేస్తేనే, స్పిరిట్యువాలిటీని పట్టుకోగలవు – రమణమహర్షి తమ ఆశ్రమం కోర్టులో ఉన్నా చలించలేదు; ఆత్మ స్థితినుండి పక్కకు జరగలేదు.**

అపుడు అది విలువైన ప్రతిపాదన అయితే, మేం కూడా జీవన్ముక్తులం అవటానికి ప్రయత్నిస్తాము.

**నను జీవన్ముక్తః కః; యథాదేహోఽహం; పురుషోఽహం; బ్రాహ్మణోఽహం; శూద్రోఽహం అస్మి ఇతి; దృఢనిశ్చయః; తథాన అహం బ్రాహ్మణః; న శూద్రః, న పురుషః, కిం తు అసంగః; సచ్చిదానంద స్వరూపః; ప్రకాశరూపః, సర్వాంతర్యామి, చిదాకాశ రూపోఽస్మి ఇతి; దృఢనిశ్చయరూపః; అపరోక్ష జ్ఞానవాన్; జీవన్ముక్తః**

**శిష్య ఉవాచ:** జీవన్ముక్తః కః?

**గురు ఉవాచ:** అపరోక్ష జ్ఞానవాన్ జీవన్ముక్తః; Liberated person has got self knowledge. జీవన్ముక్తుడు అంటే ఆత్మజ్ఞానం ఉన్నవాడు. ఇక్కడ ఆత్మజ్ఞానాన్ని అపరోక్షజ్ఞానం అంటారు. అపరోక్షజ్ఞానం అనేమాట ఒక సాంకేతిక పదం. ఆత్మజ్ఞానానికి మాత్రమే ఈ పదం వాడతారు.

శాస్త్రంలో జ్ఞానమును 3 విధాలుగా చెబుతారు.

1) నాకు దూరంగా ఉన్న ఒక వస్తువు గురించిన జ్ఞానము నాకు ప్రత్యక్షంగా కనబడదు. ఆ జ్ఞానమును Indirect knowledge అంటారు. పరోక్షజ్ఞానం అంటారు సంస్కృతంలో.

2) నాముందే ఉన్న ఒక వస్తువు గురించిన జ్ఞానం. ఆ జ్ఞానమును ప్రత్యక్షజ్ఞానం అంటారు.

ప్రత్యక్షజ్ఞానం, పరోక్షజ్ఞానం రెండూ కూడా ఒక వస్తువు గురించిన జ్ఞానములే – objective knowledge
ప్రత్యక్షజ్ఞానం – proximate object; దగ్గర వస్తువు.
పరోక్షజ్ఞానం – remote object; దూరపు వస్తువు.

3) ఆత్మజ్ఞానము దేని క్రిందకు వస్తుంది అనేది ప్రశ్న. ప్రత్యక్ష జ్ఞానమా లేక పరోక్ష జ్ఞానమా?

జవాబు: రెండూ కాదు. ఎందుకంటే ప్రత్యక్షం, పరోక్షం – రెండూ వస్తువులే. ఆత్మజ్ఞానము వస్తుజ్ఞానం కాదు. నా జ్ఞానం subjective knowledge. నేను ఆబ్జెక్ట్‌ని కాదు; సబ్జెక్ట్‌ని. సబ్జెక్ట్ ఆబ్జెక్ట్ కాదుకదా! remote కాదు, proximate కాదు.

ఆత్మజ్ఞానం ప్రత్యక్షజ్ఞానం కాదు. పరోక్షజ్ఞానం కాదు. మరి ఏమంటారు? **అపరోక్షజ్ఞానం** అంటారు. అపరోక్ష జ్ఞానవాన్ అని ఎప్పుడూ అనగూడదు. ప్రత్యక్ష ఆత్మజ్ఞానము అనగూడదు. అది ఆబ్జెక్టుకు ఉంటుంది.

జీవన్ముక్తః అనగా ఆత్మజ్ఞానము లేక అపరోక్షజ్ఞానం ఉన్నవాడు అని అర్థం.

అపరోక్షజ్ఞానం ఎలాంటిది? – దృఢనిశ్చయరూపః doubtless knowledge; నిశ్చయజ్ఞానం; దృఢవిశ్వాసము ఉన్న జ్ఞానం. ఏమిటి ఆ దృఢవిశ్వాసము? అహం సః, సచ్చిదానంద స్వరూపః. I am of the nature of సత్, చిత్, ఆనందః; నేను సచ్చిదానంద స్వరూపుడిని.

ఈ మాట ఎక్కడో విన్నట్లుంది కదా! ఇంతకుముందు ఆత్మ నిర్వచనంలో చూశాం. స్థూల సూక్ష్మ కారణ శరీరాత్ వ్యతిరిక్తః, పంచకోశ విలక్షణః, అవస్థాత్రయ సాక్షీ, సచ్చిదానంద స్వరూపః సన్ యత్‌తిష్ఠతి సః ఆత్మా.

అక్కడ ఈ మాటకు అర్థం చూశాం. సత్ చిత్ ఆనంద స్వరూపః.
అనంతం (Limitless), చైతన్యం, ఉనికి (Existence), చైతన్యం, ఎరుక (consciousness)

సచ్చిదానంద, the consciousness ఎటువంటిది? – అసంగః.

సచ్చిదానంద, శరీరం, మేధస్సు, ఇంద్రియాలు – అంతటా వ్యాపించి ఉంటుంది. కాని body-mind sense complex కి connect అవ్వకుండా, అసంగంగా ఉంటుంది. అది వ్యాపిస్తుంది కాని connect అవ్వదు. **ఈ nature ని అసంగ స్వరూపః అంటారు.**

దీని అర్థం ఏమిటి? ఒకవేళ అది శరీరంతో కలిస్తే, అప్పుడు శరీరం నశించినపుడు (చనిపోయినపుడు), అది కూడ నశిస్తుంది. అది అనగా చైతన్యము. స్వతంత్రంగా ఉంటుంది కాబట్టి శరీరం నశించిన తర్వాత, కొనసాగుతుంది.

నేను సచ్చిదానంద ఆత్మను, అంతర్యామిగా, అసంగ స్వరూపంగా, అన్ని శరీరాలలోనూ ఉన్నాను. ఒకే విద్యుచ్ఛక్తి అన్ని విద్యుత్ పరికరాలలోనూ అసంగంగా ఉండి, ఆ పరికరాలు పనిచేసేట్లు చేస్తుంది.

శరీరాలు అనేకం; ఆత్మచైతన్యం ఒకటే. కాబట్టి ఆత్మచైతన్యాన్ని **సర్వాంతర్యామి** అంటారు. అంతర్యామి అంటే inherent, అనగా స్వాభావికమైనది.

దండలో అన్ని పూసలను ఒకే దారంతో గుచ్చినట్లు, ఈ సృష్టిలోని అన్ని జీవులలోనూ నేను ఆత్మచైతన్యంగా, సచ్చిదానంద స్వరూపంగా, అంతర్యామిగా ఉన్నాను. పూసలు కనబడతాయి, దారం కనబడదు. ఆత్మ కూడ, కనిపించని దారంలాగా, అన్ని జీవులలోనూ సర్వాంతర్యామిగా ఉన్నా కనబడదు.

ఈ సృష్టిలోని ప్రతి శరీరం దండలోని ఒక రత్నంలాంటిది. రత్నాలు అనేకం, దారం ఒకటే. దారం కనబడదు. అలాగే ఆత్మచైతన్యం కనబడకుండా, సర్వాంతర్యామిగా అన్ని జీవులలోనూ ఉన్నది.

ఆత్మను సాధారణంగా రెండు అంశాలతో పోలుస్తారు శాస్త్రంలో.

1) ఆకాశః space – చిదంబరం గుడి, చిదంబర రహస్యం. ఆకాశాన్నే చిదంబర నటరాజుగా చూపిస్తారు ఆ గుడివారు.
2) ప్రకాశః the light principle – సూర్యప్రకాశః. the spreading sunlight గురించి మాట్లాడదాము.

9 కోట్ల మైళ్ళ దూరంగా పైన ఉన్న సూర్యగోళం గురించి మాట్లాడటంలేదు. సూర్యకాంతి గురించే మాట్లాడుతున్నాము. భూమి అంతటా వ్యాపించిన సూర్యకాంతి గురించి చెప్పుకుంటున్నాం. ఇప్పుడు ఇక్కడ ఈ హాలులో కూడ, సూర్యకాంతి వల్లనే వస్తువులను స్పష్టంగా చూడగలుగుతున్నాం. **ఋజువు ఏమిటి? ఆధారం ఏమిటి?**

నీవు నన్ను చూస్తున్నావు; నేను నిన్ను చూస్తున్నాను. ఈ గదిలో ఉన్న సూర్యకాంతివలననే కదా! అదే ప్రూఫ్.

ఆత్మాను ఆకాశంతోనూ, ప్రకాశంతోనూ పోలుస్తారు శాస్త్రంలో. ఏ విషయంలో వీటికి ఆత్మతో పోలికలు ఉన్నాయి?

ఆయన సింహంలాంటివాడు అంటే ఆయన సింహంలాగా ధైర్యం గలవాడు; ఘనకీర్తి గలవాడు అని అర్థం. ఆయన ధైర్యాన్ని, కీర్తిని సింహంతో పోల్చారు.

అలాగే ఆత్మకు ఆకాశ-ప్రకాశ కు ఏ గుణాలలో పోలికలున్నాయి?

1) ఆ రెండూ ఆకాశ & ప్రకాశ – అరూపం; రూపం లేనివి, formless. ఆత్మ కూడ రూపంలేని consciousness.

2) ఆకాశ, ప్రకాశ – రెండూ విభజించలేము, divisionless. ముక్కలు ముక్కలుగా కోయలేం కత్తితో. ఆత్మను కూడ విభజించలేము.

3) ఆకాశ, ప్రకాశ – రెండింటికీ కాలుష్యం, మురికి అంటదు. unpolluted. అలాగే ఆత్మకు కూడా కలుషితం అంటదు, మురికి అంటదు.

4) ఆకాశ, ప్రకాశ – రెండింటికీ సరిహద్దులుండవు. అలాగే ఆత్మకు కూడ సరిహద్దులు ఉండవు. ఆత్మ శరీర సరిహద్దులకు పరిమితమవలేదు. సర్వవ్యాపి. భూమి సరిహద్దులను దాటి కూడ ఉంది.

5) లైట్, కాంతి – వస్తువుకు అతుక్కుని ఉండేటట్లయితే – వస్తువు గదిలోనుండి బయటకు వెళితే కాంతి వెళుతుంది. అపుడు గది చీకటి అయిపోతుంది.

నిరాకారః; నిర్వికల్పః; నిర్మలః; నిస్సీమః (boundless); నిస్సంగః connectionless. అటువంటి ఆత్మను నేను అంటాడు జ్ఞాని. జ్ఞాని నేను శరీరం అనడు.

జ్ఞాని ఏమంటాడు? నేను ఆత్మను; తాత్కాలికంగా ఈ శరీరాన్ని వాడుకుంటున్నాను అంటాడు. I am only the user of the body, I am not the body. నేను శరీరాన్ని ఒక పరికరంలాగా వాడుకుంటాను. నేను చైతన్యాన్ని.

అందుకే జ్ఞాని అంటాడు – **నాహం బ్రాహ్మణః.**

నేను ఈ శరీరం కాదు. కాబట్టి నేను బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య లేక శూద్ర కాను. ఆ గుణాలు, ఆ ధర్మాలు body mind complexకి ఉంటాయి. ఆత్మనైన నాకు ఉండవు.

చైతన్యం వర్ణ అతీతః. No superiority complex, no inferiority complex. తక్కువలు, ఎక్కువలు ఉండవు.

న శూద్రః. – ఇదే లాజిక్‌ను ఉపయోగించి అర్థం చేసుకోవాలి. నేను శూద్రుడను కాను. Body based complexes నాకు ఉండవు. Caste based complexes ఏమీ ఉండవు నాకు.

Next, gender based complex. న పురుషః. నేను పురుషుడిని కాదు; స్త్రీని కాదు. No superiority, no inferiority. స్త్రీ, పురుషులు కాకపోవటంవల్ల gender identity పోయింది. న పురుషః, న స్త్రీ. I am the eternal consciousness. నేను నిత్యం. ఈ జ్ఞానము నాకు దృఢంగా ఉంది.

అలాగే అజ్ఞానికి కూడ దృఢమైన, నిశ్చయమైన జ్ఞానం ఉంది? ఏమిటి? – నేను బ్రాహ్మణః, క్షత్రియః, పురుషః, స్త్రీ.

అజ్ఞానికి తెలివితక్కువ జ్ఞానం నిశ్చయంగా ఉంది – wrong knowledge, misconception. జ్ఞానికి తెలివైన జ్ఞానం నిశ్చయంగా ఉంది. సరైన జ్ఞానం, right knowledge.

ఆత్మజ్ఞానం జ్ఞాని ఎన్నడూ మర్చిపోడు; ముఖ్యంగా వృద్ధాప్యంలో. శరీరం జర్జరీ భూతమైంది. పిల్లలమీద మక్కువ ఎక్కువవుతుంది. అటువంటి పరిస్థితులలో జ్ఞానికి ఈ శరీరం నేను కాదు; అది పుట్టింది, కొన్నాళ్ళు పెరిగి, నాశనమవుతుంది. ఇలా నిష్పాక్షికత ఉండటంవల్ల, నిజం తెలియటంవల్ల జ్ఞానికి శరీర రుగ్మతలు, శరీర వృద్ధాప్య సమస్యలు అంతగా బాధించవు.

అతనికి తన శరీరం గురించి గాని, బంధువుల శరీరాల గురించి గాని ఆందోళనలు ఉండవు. జ్ఞాని, శరీరధర్మాల్ని మర్చిపోడు. భావోద్వేగాలకు లోనుకాడు. వృద్ధాప్యం, మరణం – ఒక విషాదంగా చూడడు. అవి శరీరానికి సహజం అనుకుంటాడు. ఉన్నది ఉన్నట్లుగా అర్థం చేసుకుంటాడు.

యథా అజ్ఞానినాం దృఢనిశ్చయః, తథా జ్ఞానినా దృఢనిశ్చయః.

ఇటువంటి నిశ్చయజ్ఞానంవలన జ్ఞానికి ఏమి కలుగుతుంది? – **ఆ ప్రయోజనాన్నే మోక్షం లేక స్వేచ్ఛ అని అంటారు.**

ఇంతకుముందు మనం మోక్షంకు నిర్వచనం చూశాము. మొదటి లెక్చరులో అయిదు లాభాలు చూశాం. Five fold benefit.

1) జిజ్ఞాసా నివృత్తి.

జీవిత రహస్యం తెలిసిపోయింది. పరిష్కరించబడింది. నేను ఎవర్ని? ఎక్కడ నుండి వచ్చాను? నేను ఎక్కడికి వెళతాను? అసలు నేను ఎందుకు పుట్టాను? ఇటువంటి క్లిష్టమైన ప్రశ్నలకు నాకు సరైన జవాబులు లభించాయి. బుద్ధి రహస్యమును భరించలేదు. అది తెలుసుకోవాలనే కుతూహలం ఎక్కువై, జీవితం నరకప్రాయం అవుతుంది. ఈ జగత్ ఏమిటి? దైవం ఎవరు? దైవానికి పక్షపాతం ఎందుకు? ఈ ప్రశ్నలకు జవాబులు వెదకటంలోనే జీవితం వెళ్ళిపోతుంది. ఈ ప్రశ్నలకు తెలుసుకోవాలనే ఆకాంక్ష, ఆసక్తి చల్లారింది.

2) విద్యానంద ప్రాప్తిః. నేను నిత్యము, eternal అనే జ్ఞానము వలన నాకు మరణం లేదు. నేను శాశ్వతంగా ఉంటాను అనేది నాకు దృఢంగా తెలియటంవల్ల ఎంతో తృప్తి లభించింది.

అభద్రతాభావం పోయింది. ఈ జ్ఞానమును నేను జీర్ణించుకున్న కొద్దీ భయాలు, ఆందోళనలు, ఒత్తిడులు పోయి శాశ్వతమైన ఆనందం కలిగింది.

3) కార్పణ్య నివృత్తిః లేక దైన్యనివృత్తిః లేక పరతంత్ర నివృత్తి.

ఒకసారి ఈ జ్ఞానమువలన నాకు ఆనందం లభిస్తే, నేను ఆనందం కోసం జగత్తుమీద ఆధారపడను. ఎవరో ఏదో ఇస్తారని ఎదురుచూడను. External pleasures నాకు బోనస్, అంటే అదనంగా వచ్చే లాభం. నేను బయటి ఆనందాల కోసం ఎంతో ఆశతో ఎదురుచూసి నిరాశకు గురికాను.

Borewell water పుష్కలంగా ఉంటే, municipal water వస్తే ఆనందిస్తాడు. Municipal water రాకపోతే దిగులు చెందడు. నిరాశకు లోనుకాడు. Municipal connection ఉంటుంది. Municipal water వస్తుంది, వాడుకుంటాడు. కాని పూర్తిగా ఆధారపడి, రాకపోతే దిగులు చెందడు.

నాకు కరెంట్ పోయినా ఫరవాలేదు, జనరేటర్ ఉంది; UPS- Uninterepted Power Supply ఉంది. నాకు నిరాశ లేదు, టెన్షన్ లేదు. బయటి ఆనందాల కోసం తృష్ణ, తీవ్రమైన కోరికలు – నాకు లేవు. ఇదే కార్పణ్య నివృత్తిః.

4) అఘాత నివృత్తిః.

ఆత్మజ్ఞానము నా భావోద్వేగాలను అణిచివేసింది. Emotional cushion; emotional shock absorbed, emotional insulation – జీవితంలో నాకు ఎటువంటి విపత్కర సమస్య ఎదురయినా, ఎటువంటి దుఃఖకారణమైన సంఘటన జరిగినా, నేను ఒక్కసారిగా షాక్‌కు గురికాను. నాకు షాక్అబ్జార్బర్ అనే జ్ఞానకవచం ఉంది. జ్ఞానం అనే రెయిన్‌కోట్ ఉంది. వాన నన్నేమీ చేయలేదు.

జ్ఞానం అనే షాక్ కోట్ ఉంది నా వద్ద. ఎంత పెద్ద విషాద సంఘటన జరిగినా, నా మనస్సును గాయం చేయలేదు. విషాద సంఘటనను ఎదుర్కొంటాను, మర్చిపోతాను. త్వరలోనే మామూలు స్థితికి వచ్చేస్తాను. ఎంత విపత్కర పరిస్థితులనైనా నేర్పుగా ఎదుర్కొనే శక్తి ఉంది.

5) దక్షతా ప్రాప్తిః. బయటి ఆనందాల కోసం నేను ఎదురుచూసి నిరాశ చెందను. కాబట్టి, నా మనసు సాధారణంగా ప్రశాంతంగా, కలవరం లేకుండా, నిర్మలంగా ఉంటుంది. ఎటువంటి భయాలూ, ఒత్తిడి, ఆందోళనలు ఉండవు. ఈ ప్రశాంతమైన నా మనస్సే నేను సమర్థవంతంగా, ప్రయోజనకరంగా, నా దైనందిన జీవితంలో పనులు చేయటానికి కారణం. ఉదయం ఏదయినా అనుకోని ఒక విషాదసంఘటన జరిగితే, అదే తల్చుకుంటూ, బాధపడుతూ కూర్చోను.

ఆందోళనవలన ఏమి ఉపయోగం? నా మనస్సు ఆ సంఘటన జీర్ణించుకునే స్థితిలో ఉంది. కాబట్టి పెద్దగా మనసుకు గాయం అవదు. నేను నా దైనందిన జీవితంలో చేయవలసిన పనులను సమర్థవంతంగా చేసుకుంటూ పోతాను. ఇదే దక్షతాప్రాప్తిః.

ఈ అయిదు ప్రయోజనాలను కలిపి **మోక్షం** అంటారు లేక **జీవన్ముక్తిః** అంటారు. బ్రతికి ఉండగానే ఈ మోక్షస్థితి వచ్చింది గనుక.

మరణ సమయంలో జీవన్ముక్తుడికి ఏం జరుగుతుంది?

**బ్రహ్మై వాహమస్మి ఇతి అపరోక్ష జ్ఞానేన నిఖిలకర్మబంధ వినిర్ముక్తస్యాత్ అపరోక్ష జ్ఞానేన;**

ఆత్మజ్ఞానము తనలో ఉండటం వలన, ఆ శక్తివలన, అపరోక్షజ్ఞానం అంటే self knowledge. What type of self knowledge?

బ్రహ్మైవ అహం. బ్రహ్మ ఏవ అహం.

అహం బ్రహ్మ అస్మి. చనిపోయే శరీరం నేనుకాదు. తాత్కాలికంగా కొంతకాలం ఉండే డోలాయమానమైన మనస్సును కాదు. అయోమయానికి గురి అయ్యే బుద్ధి నేనుగాదు.

అహం బ్రహ్మ అస్మి – the limitless consciousness. అనంతమైన చైతన్య స్వరూపాన్ని. కేవల ఆత్మజ్ఞానంవలన 'నిఖిల కర్మబంధ వినిర్ముక్త స్యాత్', 'మరణకాలే' అనే మాటను కలుపుకోవాలి.

మరణ సమయానికి జీవన్ముక్తుడు అన్ని కర్మలనుండి స్వేచ్ఛ పొందుతాడు. కర్మబంధములనుండి బయటపడతాడు. బంధః అంటే గొలుసులు. జ్ఞాని will become free from all the shackles called కర్మ, లేక పుణ్యపాపం. పుణ్యపాప కర్మల మూటలనుండి స్వేచ్ఛ పొందుతాడు.

అజ్ఞాని మరణ సమయం ఎలా ఉంటుంది? – అజ్ఞాని పుణ్యపాప కర్మల నుంచి స్వేచ్ఛ పొందదు. So what?

పుణ్యపాప మూటలు మాత్రమే పునర్జన్మకు కారణమవుతాయి. పునర్జన్మ ఉండదు జ్ఞానికి. జ్ఞాని లేక జీవన్ముక్తకు పునర్జన్మ ఉండదు. అనగా అతను మరొక శరీరమును స్వీకరించదు. కొత్త శరీరమును పొందటంనుండి జీవన్ముక్తుడికి స్వేచ్ఛ లభించింది. ఈ స్వేచ్ఛను వి–దేహముక్తి అంటారు.

'వి' అంటే free from, స్వేచ్ఛ పొందాడు. దేహః అంటే తదుపరి శరీరంనుండి లేక కొత్త శరీరమునుండి. విదేహః లేక పునర్జన్మ నుండి స్వేచ్ఛ. దీనినే విదేహముక్తిః అంటారు.

జీవించి ఉండగా – జీవన్ముక్తిః
మరణం తర్వాత – విదేహముక్తిః

**ఇది ఆత్మజ్ఞానమువలన ప్రయోజనం.** దీనినే సకల లేక సర్వకర్మ నాశః. నిఖిల కర్మబంధ వినిర్ముక్తః స్యాత్.

ఇక్కడ రచయిత ఒక కొత్తమాటను ప్రయోగించాడు. ఏమిటి ఆ మాట? కర్మ. కర్మకు ఒక సాంకేతిక అర్థం ఉంది.

Not the dictionary meaning. Dictionary means, any action is కర్మ. అందుకే కాళ్ళు, చేతులు, కర్మేంద్రియాలు అంటారు. Organs meant for కర్మ the action.

కాని ఇక్కడ కర్మ అంటే పని కాదు. ఇక్కడ కర్మ అంటే అర్థం – పుణ్యపాపం.

రచయిత ఇక్కడ law of కర్మ వివరించాలనుకున్నాడు. అందుకని కర్మసిద్ధాంతము గుట్టు విప్పుతాడు ముందుముందు.

The principle of కర్మ explain చేస్తాడు.
కర్మసిద్ధాంతమును మనం తర్వాతి క్లాసులో చూద్దాము.

# తత్త్వబోధ - లెక్చరు 20

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽభిధీయతే॥**

**తాత్పర్యం** - జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

మనం తత్త్వబోధలో ఆఖరి అంశం చూస్తున్నాం. జ్ఞానఫలం - జీవాత్మ-పరమాత్మ ఐక్యజ్ఞానంవలన ప్రయోజనం ఏమిటి? అదే చూస్తున్నాము. ప్రయోజనము రెండు విధములు.

1) జీవన్ముక్తి - ఈ ప్రపంచంలో జీవించివుండగానే పొందే ముక్తి.
2) విదేహముక్తి - మరణం తర్వాత జ్ఞానం పొందే ప్రయోజనము.

జీవన్ముక్తి మనం చూశాము. 5 రకాల ప్రయోజనాలు. 1) జిజ్ఞాసానివృత్తి, 2) విద్యానందప్రాప్తి, 3) కార్పణ్యనివృత్తి, 4) ఆఘాతనివృత్తి, 5) దక్షతాప్రాప్తి. ఇపుడు మనం విదేహముక్తి అనే అంశం చూస్తున్నాం.

మరణ సమయంలో జ్ఞానికి కర్మలన్నీ నాశనమవుతాయి. గత కోట్ల కోట్ల జన్మలలో ప్రోగుచేసి ఉంచుకున్న కర్మల రాశులు, కర్మల మూటలు - టన్నులు, టన్నులు, లారీలకు లారీలు - ఎన్ని ఉన్నాకూడా అవన్నీ accumulated కర్మలు. నాశనమవుతాయి పూర్తిగా.

కాబట్టి జ్ఞానికి పునర్జన్మ ఉండదు. మరొక మనిషిగా పుట్టడు. ఈ పునర్జన్మ మనిషి జన్మ నుండి, భవిష్యత్తులో మనిషి జన్మ నుండి, విముక్తి లభించటాన్ని విదేహముక్తి అంటారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే వ్యష్టి, సమష్టిలో ఐక్యమయిపోవటం.

వ్యష్టినుండి సమష్టిలో కలిసిపోవటాన్ని విలీనం అంటారు; విదేహముక్తి అంటారు. గంగానది సముద్రంలో కలిసిపోవటం అన్నమాట. ఒకసారి సముద్రంలో కలిసిపోయిన తర్వాత ఇంక గంగకు, గంగగా గుర్తింపు ఉండదు. సముద్రంలో ఒకటిగా ఏకమైపోతుంది. గంగనీటిని విడిగా గంగనీరుగా గుర్తించలేము.

వ్యష్టినుండి పూర్తిగా విరమించటం, తన ఉనికిని పూర్తిగా కోల్పోవటం, విదేహముక్తి అంటారు. పూర్ణత్వాన్ని, సంపూర్ణత్వాన్ని పొందటం ఈశ్వరప్రాప్తి అంటారు (merger into the Lord, the totality).

**వ్యష్టి ఉనికిని కోల్పోవటం - విదేహముక్తి. సమష్టిలో కలవటం ఈశ్వరప్రాప్తి.**

**బ్రహ్మైవాహమితి అపరోక్ష జ్ఞానేన, నిఖిల కర్మబంధ వినిర్ముక్తి స్యాత్.**

జ్ఞాని కర్మలనుండి స్వేచ్ఛ పొందుతాడు. ఇక్కడ మనకు వెంటనే ఒక అనుమానం బలంగా వస్తుంది. ఏమిటది?

'కర్మ' అంటే ఏమిటి? ఇక్కడ కర్మ అంటే మనం మామూలుగా చెప్పుకునే అర్థంకాదు. ఒక పని, ఒక action. కర్మేంద్రియాలు అయిన చేతులు, కాళ్ళతో చేసే ఏదైనా ఒక పనిని 'కర్మ' అంటారు. ఇక్కడ మనం ఆ అర్థాన్ని తీసుకోవటం లేదు. ఇక్కడ సాంకేతికంగా 'law of కర్మ', కర్మ సిద్ధాంతమును చూస్తున్నాము.

ఇది చాలా ముఖ్యమైన అంశం. వేదాంతంలోనే చాలా విశిష్టమైన అంశం ఈ కర్మసిద్ధాంతము. మన హిందూమతానికి, మన సనాతన ధర్మానికి - ఇది ఏకైక, అపూర్వమైన, విశిష్టమైన, ఒక విచిత్రమైన అంశం.

**కర్మ సిద్ధాంతం ఏమి చెబుతుంది?**

మనం చేసే ఏ పని అయినా - రెండు రకాల ఫలితాలను ఇస్తుంది. దీనినే మనం 'కర్మఫలం' అంటాం. ఒకరకం కర్మఫలం - మన కళ్ళకు కనిపించే కర్మఫలం. మనం డైరక్టుగా అనుభవిస్తాం, మనకు తెలుస్తుంది. దీన్ని దృష్టఫలం అంటారు. మనం చేసే ప్రతి పని వెనుక అదృశ్యంగా మన అంతరంగముంటుంది. మనసులో ఒక ప్రేరణ ఉంటుంది. మనసు చెప్పనిదే, మనం ఏపనీ చెయ్యము. మనం చేసే పని కనిపిస్తుంది.

కాని దాని వెనుక వున్న నీ మనసులోని మర్మం ఎవరికీ కనిపించదు. నీకు మాత్రమే తెలుస్తుంది. నీ మనసులోని ఉద్దేశ్యం కూడా, అదృశ్యంగా మరొక కర్మఫలాన్ని ఇస్తుంది. కంటికి కనిపించని ఆ కర్మఫలాన్ని 'అదృష్టఫలం' అంటారు.

1) దృష్టఫలం, 2) అదృష్టఫలం.

నీ ఆలోచన సక్రమంగా ఉంటే సక్రమ అదృష్టఫలం. నీ ఆలోచన వక్రంగా, అక్రమంగా ఉంటే అక్రమ అదృష్టఫలం నీకు వస్తుంది. మంచి ఆలోచనతో చేస్తే, వచ్చే అదృష్ట కర్మఫలాన్ని 'పుణ్యం' అంటారు. చెడ్డ ఆలోచనతో చేస్తే, వచ్చే అదృష్ట కర్మఫలాన్ని 'పాపం' అంటారు.

నీ కర్మల వెనుక ఉన్న నీ ఉద్దేశ్యమునుబట్టి సదుద్దేశ్యము, దురుద్దేశ్యమునుబట్టి నీకు పాపపుణ్యాలు వస్తాయి.

ఉదాహరణకు నేను ఒక రోడ్డుమీద నడుస్తున్నాను. ఫుట్‌పాత్ లేదు. నేను రోడ్డు చివరిభాగాన జాగ్రత్తగా నడుస్తున్నాను. వెనుకనుండి ఒకవ్యక్తి నన్ను వీపుమీద చేయివేసి ముందుకు గట్టిగా తోశాడు. నేను ముందుకు పడిపోయాను. క్రింద కంకరరాళ్ళు, దేహమంతా గాయాలయ్యాయి.

నన్ను తోసిన వ్యక్తిని చంపివేయాలన్నంత కోపం వస్తుంది. ఇంతలో చాలా పెద్ద వాటర్ ట్యాంకర్ పెద్దగా శబ్దం చేస్తూ, ఇంచుమించు నన్ను తాకుతూ, చాలా వేగంగా వెళ్ళింది. నాకు అప్పుడు అర్థమైంది. నన్ను వాటర్‌ట్యాంకర్ కింద పడకుండా, ఆ వ్యక్తి రక్షించాడు. నాకు ప్రాణభిక్ష పెట్టాడు.

ఫలితం: ఇపుడు ఆ వ్యక్తిమీద నాకు కోపం పోయి, ఒక ఆరాధనాభావం వచ్చింది. రెండు చేతులూ ఎత్తి ఒక నమస్కారం చేశాను.

ఇపుడు చెప్పండి – అతనికి నన్ను తోసినందుకు పుణ్యం వచ్చిందా! పాపం వచ్చిందా? పుణ్యమే వస్తుంది.

ప్రతి కర్మ వెనుక ఉండే నీ అంతర్యంవలన పాపపుణ్యాలు అదృష్టంగా వచ్చి నీ ఖాతాలో చేరతాయి. అలాగే ప్రతి పని వెనుక పుణ్యపాప ఫలాలు వచ్చి నీ ఖాతాలో చేరతాయి.

జీవుడు పుణ్యపాప అదృష్టఫలం మూటలను పోగుచేసుకుని పెట్టుకుంటాడు. ఈ అదృష్ట పుణ్యపాపాలే ముందుముందు జీవుడికి సుఖదుఃఖాలుగా జీవితంలో తారసపడతాయి.

పుణ్యము సుఖ అనుభవాలను, పాపము దుఃఖ అనుభవాలను ఇస్తుంది. ప్రతి పుణ్యము, పాపము ఒక విత్తనం, బీజము లాంటిది. భవిష్యత్తులో రాబోయే సుఖదుఃఖాలకు కనిపించని విత్తనం.

అదృష్ట పుణ్యం – సుఖం దదాతి. అదృష్ట పాపం – దుఃఖం దదాతి.

**తర్వాతి ప్రశ్న.** పుణ్యపాపాలు, సుఖదుఃఖాలుగా మారటానికి ఎంత సమయం పడుతుంది? విత్తనం, ఫలసాయం ఇవ్వటానికి ఎంత సమయం పడుతుంది?

దీనికి సమాధానం స్పష్టంగా చెప్పలేం. అందరికీ ఒకే రీతిగా ఉండదు. మనిషి మనిషికీ తేడా ఉంటుంది. అన్ని విత్తనాలూ ఒకేసారి మొక్కలుగా మారలేవు. విత్తనం స్వభావాన్ని బట్టి మొక్క రావటానికి సమయం పడుతుంది.

బొప్పాయి చాలా తక్కువ సమయంలో మొలకెత్తుతుంది. మామిడికాయ లేక కొబ్బరికాయ చెట్టుగా రావటానికి అనేక సంవత్సరాలు పడుతుంది.

ఒక్కొక్క విత్తనం ఒకలాగా ఉంటుంది. ఒక్కరోజులోనే కొన్ని విత్తనాలు మొలకలు వస్తాయి. కొన్ని – వారాలు, కొన్ని – నెలలు, మరికొన్ని విత్తనాలు – సంవత్సరాలు పడుతుంది.

అలాగే మన పుణ్యపాపాలు ఫలించి, సుఖదుఃఖాలుగా మారటానికి కొన్ని రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, దశకాలు, శతకాలు, కొన్ని జన్మలు కూడ పట్టవచ్చు.

విత్తనం మొక్క అవ్వాలంటే – వాతావరణం అనుకూలంగా ఉండాలి. నేలలో పడునుండాలి, ఎరువులు వేయాలి. ఎన్నో పరిస్థితులు అనుకూలించాలి.

అలాగే కొన్ని పుణ్యపాపాలు ఈ జన్మలో ఫలించవు. అవి అదృశ్యంగా విత్తనం రూపంలో ఉండిపోతాయి. కాబట్టి ఆ పుణ్యపాపాలు ఫలించటానికి మరొక జన్మ కావాలి. కొన్నింటికి కొన్ని జన్మలు పడుతుంది. ఇలా కొన్ని జన్మలుగా సంపాదించిన పుణ్యపాప కర్మల మూటను ఫలించకుండా మిగిలివున్న పుణ్యపాపాల మూటను **సంచితకర్మ** అంటారు.

మన బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉన్నట్లే – మనకు సంచితకర్మల ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉంటుంది జీవుడికి. సంచితం అంటే కూడబెట్టిన, పోగుపడిన అని అర్థం.

ఈ సంచితకర్మ మూటనుండి ఒకభాగము వికసించటానికి సిద్ధంగా ఉంది; ఫలించటానికి సిద్ధంగా ఉంది. దాని maturity period అయిపోయింది. Fixed deposits అన్నీ ఒకేసారి mature అవ్వవు. Different fixed deposits of పుణ్యాపాప, mature at different times. ఫలించటానికి సిద్ధంగా ఉన్న ఒక వాటా, ఒక భాగాన్ని **ప్రారబ్ధకర్మ** అంటారు. Matured సంచితకర్మను ప్రారబ్ధకర్మ అంటారు.

ప్రారబ్ధకర్మనుబట్టి మనకు శరీరము వస్తుంది. 84 లక్షల జీవరాశులలో ఏదైనా ఒక జీవి శరీరం రావచ్చు. పుణ్య ప్రారబ్ధం ఎక్కువ ఉంటే – మనిషిజన్మ రావచ్చు. చెట్టు, జంతువు, మనిషి శరీరం – ప్రారబ్ధకర్మనే నిర్ణయిస్తుంది. సంచితం కాదు. మనుష్యజన్మలో కూడా మగ లేక ఆడ శరీరాన్ని నిర్ణయించేది ప్రారబ్ధం.

Male, female లో కూడ ఆరోగ్యకరమైన శరీరం, రోగభూయిష్టమైన శరీరం, Genetic deficiency, తల్లిదండ్రులు ఎవరుండాలి, place of birth; family - rich or poor family; duration of life – వీటిలో ఏది అనేది ప్రారబ్ధమే నిర్ణయిస్తుంది.

ఇవి అన్నీ ప్రారబ్ధమే నిర్ణయిస్తుంది. నీకు అకస్మాత్తుగా అనుకోని మంచి లేక అనుకోని చెడు – నీవు expect చేయకుండా జరుగుతుంది. Good luck; Bad luck. దీనికి ప్రారబ్ధమే కారణం.

మనం ప్రారబ్ధకర్మను ఈ జన్మలో అనుభవిస్తున్నప్పుడు, సుఖదుఃఖాలు అనుభవిస్తున్నప్పుడు, మనం వూరికే కూర్చోము. కొన్ని కర్మలు చేస్తూనే ఉంటాము. వాటికి మరల కొత్తగా పుణ్యపాపాలు వచ్చి చేరతాయి. వాటిని **ఆగామికర్మలు** అంటారు.

ప్రారబ్ధకర్మలను అనుభవిస్తూ, సంచితకర్మల సంచిలో కొత్తగా పుణ్యపాపాలు నింపుతాము. ఈ కొత్తగా పుణ్యపాపాలను చేకూర్చే కర్మలను **ఆగామికర్మలు** అంటారు. అంటే ఈ జన్మలో వచ్చి చేరే పుణ్యపాపాలు.

అయితే ఈ జన్మలో వచ్చి చేరే కొత్త పుణ్యపాపాలలో కూడా – మనం కొన్నింటిని ఇక్కడే అనుభవిస్తాము, ఈ జన్మలోనే. కొన్ని ఆగామికర్మలు fructify అవ్వకుండా వుండి, మరల సంచితకర్మల మూటలో చేరిపోతాయి. అంటే ఈ జన్మలో అనుభవించటానికి పరిస్థితులు అనుకూలించకపోతే, అటువంటి ఆగామికర్మలు సంచితకర్మల మూటలో fresh గా చేరిపోతాయి.

**పునర్జన్మ.** ఈ జీవి మరణించి, మరల కొత్త ప్రారబ్ధకర్మలతో మరల కొత్తగా జన్మ ఎత్తుతాడు. **గుర్తు పెట్టుకోండి – 84 లక్షల జీవరాశులు** – ఎవ్వరూ కావాలని, కోరుకుని పందిజన్మను ఎత్తరు. పాముగా పుట్టరు. ప్రారబ్ధకర్మలే type of శరీరాన్ని నిశ్చయిస్తాయి.

అలా ప్రారబ్ధకర్మను అనుభవించిన పిదప, fructify అయిన ఆగామికర్మలను అనుభవించిన పిదప, తన syllabus అయిపోయింది కనుక – ఇంక శరీరం పడిపోతుంది. చనిపోతుంది.

ఇప్పుడు ఏమి జరుగుతుంది? Other part of ఆగామి, fructify అవ్వకుండా మిగిలివున్నది, మరణసమయంలో సంచిత సంచిలో చేరిపోతుంది. ఆగామిలో ఒక భాగం – ఈ జన్మలోనే ఖర్చు అయిపోయింది. ఒక భాగం సంచిత మూటలో చేరిపోయింది.

ఇపుడు కొత్తగా చేరిన ఆగామి, పాత సంచిత మూట, ఈ కొత్త మూటలో నుండి – కొత్తగా ఒక భాగం ప్రారబ్ధకర్మగా వచ్చి, మరొక శరీరాన్ని ధరిస్తుంది. Next fixed deposit ఒకటి mature అయిందని అర్థం.

Next ప్రారబ్ధం fructify అయి కొత్తగా జన్మ రావటానికి ఎంత సమయం పడుతుంది? చెప్పలేం. Unpredictable.

కొత్త ప్రారబ్ధంనుండి కొత్త శరీరం వస్తుంది. ప్రారబ్ధం అనుభవిస్తూ మరల, కొత్తగా ఆగామికర్మలను చేస్తూ, ఆ పుణ్యపాపాలు సుఖదుఃఖాలుగా కొన్ని అనుభవిస్తూ, మరల కొంతభాగం ఆగామి, సంచితంలో కలుస్తూ, ఇలా **జన్మ-కర్మ, జన్మ-కర్మ – పునరపి జననం, పునరపి మరణం** – ఇలా కర్మ సంచి నిండటం – జన్మల ద్వారా ఖర్చు చేయటం, సంచి నింపటం – కొంత వాడుకుని, జన్మల ద్వారా exhaust చేయటం, ఇలా repeat అవుతూనే ఉంటుంది. పునరపి జననం, పునరపి మరణం.

**పునరపి జననీ జఠరేశయనం, ఇహ సంసారే బహుదుస్తారే, కృపయా పారే పాహి మురారే** – భజగోవిందం.

ఈ పునర్జన్మ చక్రం వేగంగా తిరుగుతూనే ఉంటుంది. ఇది అజ్ఞాని – సంసారియొక్క చరిత్ర. ఇదే law of కర్మ, కర్మ సిద్ధాంతము అంటారు.

**జ్ఞాని పరిస్థితి ఏమిటి? జ్ఞాని విషయంలో సంచిత కర్మలు, ప్రారబ్ధ కర్మలు, ఆగామి కర్మలు – ఈ కర్మత్రయం ఏమవుతుంది?**

| | | |
|---|---|---|
| Accumulate | Fructify & | arriving. |
| ప్రోగు చేసుకోవటం | ఫలించటం | కొత్తగా వచ్చి చేరటం. |

సారాంశం ఏమిటంటే – కర్మత్రయం పూర్తిగా ధ్వంసం అయిపోతాయి జ్ఞానికి మరణ సమయంలో. ఇంక ఏమీ మిగిలివుండవు. Account లో nil balance ఉంటుంది. The file is closed. ఇంక వ్యష్టి అనగా individuality ఉండదు. Only totality. సమష్టి మాత్రమే ఉంటుంది. ఈశ్వరప్రాప్తి జరిగింది.

**కర్మాణి కతివిధాని సంతి ఇతి చేత్ ఆగామి సంచిత ప్రారబ్ధ భేదేన త్రివిధాని సంతి;**

కర్మాణి కతివిధాని. కర్మ meaning. అదృష్ట పుణ్యాపాప ఫలాలను కర్మ అంటారు. మనిషి సంపాదించుకున్న అదృష్ట పుణ్యాపాపఫలం.

కతి విధాని? How many are there? ఇతి చేత్ – అలాంటి ప్రశ్న అడిగితే – ఆగామి; సంచిత; ప్రారబ్ధ; భేదేన; ఆగామి పుణ్యాపాపం; సంచిత పుణ్యాపాపం; & ప్రారబ్ధ పుణ్యాపాపం;

ఈ రకంగా త్రివిధములయిన కర్మలు ఉన్నాయి. త్రివిధాన్ సంతి. 3 రకముల పుణ్యాపాపములున్నాయి **జ్ఞానికి.**

**జ్ఞానోత్పత్తి అనంతరం జ్ఞానిదేహ కృతం; పుణ్యాపాప రూపం కర్మ. యదస్తి తత్ ఆగామి ఇతి అభిధీయతే;**

ఆగామి నిర్వచనం ఇచ్చారు – జ్ఞానికి, అజ్ఞానికి ఆగామి తేడా ఉంటుంది. అజ్ఞాని విషయంలో ఆగామికర్మ అనగా – పుట్టినది మొదలు, సంపాదించుకున్న పుణ్యాపాప కర్మలు. ఈ వ్యక్తి స్వతంత్రంగా ఆలోచించే శక్తి వచ్చినప్పటినుంచి ఆగామి ప్రారంభం అవుతుంది. గతజన్మలో సంపాదించుకున్న కర్మల్ని సంచిత కర్మలు అంటాము.

జ్ఞాని విషయంలో కొద్దిగా తేడా ఉంది. జ్ఞానియొక్క ఆగామికర్మలు తనకు జ్ఞానం వచ్చిన తర్వాత, అంటే జ్ఞానం వచ్చిన సమయంనుండి మొదలవుతాయి. అంటే జ్ఞానం పొందిన తర్వాత ఆగామి ప్రారంభం అయితే – జ్ఞానం పొందకముందు ఆగామికర్మలు అన్నీ ఏమవుతాయి? సంచితకర్మలలో చేరిపోతాయి.

జ్ఞాని విషయంలో cut off line – జ్ఞానం; అజ్ఞాని విషయంలో cut off line – జన్మ.

జ్ఞానోత్పత్తి అనంతరం; after gaining జ్ఞానం – పుణ్యాపాపరూపం కర్మ. All the good & bad actions. జ్ఞాని దేహకృతం – జ్ఞాని దేహం చేసింది. జ్ఞాని చేశాడు అనలేము. జ్ఞాని దేహం చేసింది అంటున్నాడు. అర్థం ఏమిటంటే, జ్ఞాని తన శరీరము తనది అని అనుకోడు.

యదస్తి – Whatever కర్మ is there. ఏ కర్మ అయినా కూడా; తత్ ఆగామి ఇతి అభిధీయతే; ఆగామికర్మ అనుకుంటాడు.

**జ్ఞాని ఆగామి చూశాము. జ్ఞాని సంచితం చూద్దాం.**

**సంచితం కర్మ కిమ్? అనంతకోటి జన్మనాం బీజభూతం సత్ యత్కర్మజాతం పూర్వార్జితం తిష్ఠతి తత్ సంచితం జ్ఞేయమ్;**

సంచితం కర్మ కిమ్? What is సంచితకర్మ of a జ్ఞాని?

యత్కర్మ జాతమ్ – పూర్వ ఆర్జితం తిష్ఠతి;

ఏ పుణ్యాపాప కర్మలయితే పోగుచేసుకున్నాడో, కూడబెట్టుకున్నాడో – గత జన్మలలో.

జ్ఞానికి కూడ గత జన్మలుంటాయి. గత జన్మల్లో ఆర్జించుకున్న పుణ్యాపాప కర్మలే కాదు; ఈ జన్మలో కూడా జ్ఞానం రాకముందువరకు ఆర్జించుకున్న పుణ్యాపాప కర్మలు. (ఇది అజ్ఞానికి ఉండదు). మనలాంటి జ్ఞానులకు మాత్రమే ఇది వర్తిస్తుంది.

భవిష్యత్ జన్మలకు కారణమైన విత్తనాలు అన్నీ సంచితకర్మలలో ఉన్నాయని అర్థం. బీజభూతం – for what. అనంతకోటి జన్మనాం; for countless, crores of future జన్మ. పూర్వ ఆర్జితం – Accumulated in the past. Both immediate past & remote past. యత్ తిష్ఠతి, తత్ సంచితం కర్మ;

నిర్వచనం – ఆ గతం అంతా సంచితం అంటారు. **Then what is ప్రారబ్ధం?**

**ప్రారబ్ధం కర్మ కిమ్ ఇతి చేత్ ఇదం శరీరం ఉత్పాద్య ఇహలోకే ఏవ సుఖదుఃఖాదిప్రదం యత్ కర్మ తత్ ప్రారబ్ధం భోగేన నష్టం భవతి; ప్రారబ్ధ కర్మణాం భోగాదేవ క్షయ ఇతి;**

**ప్రారబ్ధం నిర్వచనం చూస్తున్నాం** – ఇది జ్ఞానికి, అజ్ఞానికి ఒకటే. సంచితం మరియు ఆగామి – నిర్వచనములు జ్ఞానికి, అజ్ఞానికి వేరువేరుగా ఉంటాయి. ప్రారబ్ధం నిర్వచనం ఒకటే.

ఇదం శరీరం ఉత్పాద్య – ప్రారబ్ధ నిర్వచనం: సంచితకర్మలలో పక్వానికి వచ్చిన ఒక భాగము, నీ స్థూలశరీరమును – D.O.B, D.O.Dను నిర్ణయిస్తుంది, రాహుదశ, శనిదశ అన్నీ నిర్ణయిస్తుంది, ప్రతిదీ భగవంతుడు నిర్ణయిస్తాడు అనుకోవటం పొరబాటు.
D.O.B means Date of Birth, D.O.D means Date of Death

Poor God నీ పుట్టుకకు కారణం కాదు. Body ని, దాని journey ని సూచించేది, The D.O.B. నిర్ణయించేది – fructified పుణ్యపాపం అంటే ప్రారబ్ధం. The type of body ని నిర్ణయించేది కూడా type of పుణ్యపాపం.

ఇదం శరీరం ఉత్పాద్య, producing this body. ఇహలోకే – ఈ లోకంలో, ఈ ప్రపంచంలో, on the earth.

మనం స్వర్గంలో లేము. భూమిలో కూడా మనం అమెరికాలో పుట్టలేదు. అమెరికాలో పుట్టడం పుణ్యం – ఎందుకంటే, ఇండియన్స్ అందరూ అమెరికా వైపుకి పరుగులు పెడుతున్నారు. మనం ఇండియాలో పుట్టాము. అదికూడా హైదరాబాద్‌లో పుట్టాము. మూసీనది పక్కన, ఒక స్లమ్ ఏరియాలో. **ఎందుకు?**

కొంతమంది నీళ్ళు ఎక్కువగా ఉండే కేరళలో పుట్టినా, మద్రాసులో నీళ్ళులేని చోట సెటిల్ అవుతారు.

కొంతమంది పల్లెటూరిలో పంటపొలాల మధ్య, చక్కటి వాతావరణంలో పుడతారు. ఆరోగ్యకరమైన శరీరంతో పుడతారు. కాని ప్రారబ్ధవశాత్తు, హైదరాబాదులో నీళ్ళ ఇబ్బందులు ఉన్న ఏరియాలో సెటిల్ అవుతారు. ఇదే ప్రారబ్ధం.

ఇహలోకే – హైదరాబాద్‌లోకే; యమా – సుఖదుఃఖాదిప్రదం; సుఖ, దుఃఖ అనుభవాలను ఇస్తుంది. నీ ఇష్ట, అయిష్టాలతో సంబంధం లేకుండా, నీ ప్రయత్నం లేకుండా, సుఖదుఃఖాలు వచ్చిపోతాయి. **నీవు ప్రయత్నపూర్వకంగా pleasure, pain పొందితే, అది ఆగామి అంటారు.** అప్రయత్నంగా వచ్చిన సుఖదుఃఖాలను **ప్రారబ్ధఫలం** అంటారు.

సుఖదుఃఖాది ప్రదం యత్ కర్మ – తతూ, ప్రారబ్ధం.

ఇంతటితో మూడు నిర్వచనాలూ పూర్తి అయినాయి.

**రచయిత ఇక్కడ ఒక విషయం చెప్పదలుచుకున్నాడు. ఏమిటది?**

ప్రశ్న. What will happen to the కర్మత్రయం of జ్ఞాని?

**మొదట జ్ఞాని ప్రారబ్ధం చూద్దాం. ఎందుకు?**

భోగేన నష్టం భవతి. ప్రారబ్ధం ఖర్చు అయిపోవాలి. జ్ఞాని శరీరం కూడా ప్రారబ్ధకర్మకు లోబడే ఉంటుంది. జ్ఞాని అల్పాయుష్షు, దీర్ఘాయుష్షు – ఏదయినా ఉండవచ్చు.

ఆది శంకరాచార్య– 32 సం., స్వామి వివేకానంద – 39 సం., రమణ మహర్షి – 70 సం., రామకృష్ణ పరమహంస – 50 సం. వయస్సులోనే బ్రహ్మనిర్వాణం చెందారు.

ఆరోగ్యంగా ఉండే దేహం లేక ఏదయినా ఉండవచ్చు జ్ఞానికి. ప్రారబ్ధం.

Rule? – ప్రారబ్ధ కర్మణాం భోగాదేవ క్షయ ఇతి – ప్రారబ్ధకర్మ క్షయం అయితీరవలసిందే **జ్ఞానికి కూడా. No exception for జ్ఞాని.**

కాని, జ్ఞాని శరీరంతో తాదాత్మ్యం చెందడు. నేను శరీరం కాదు. నేను సర్వవ్యాపక చైతన్యం అని జ్ఞానికి తెలుసు. స్థూల, సూక్ష్మ, కారణ శరీరాత్ వ్యతిరిక్తః.

ఒక డ్రగ్‌కి కొంత కాలపరిమితి ఉన్నట్టే, శరీరానికి కూడా. ఒక వస్తువు దాని కర్మ అది అనుభవించాలి. ప్రారబ్ధ అనుభవాలకు, అతను అంతగా స్పందించడు.

ఇంకా రెండు కర్మలు మిగిలి ఉన్నాయి. వాటికి ఏమవుతుంది?

**సంచితం కర్మ బ్రహ్మైవాహమితి నిశ్చయాత్మక జ్ఞానేన నశ్యతి;**

జ్ఞానం వలన ఒక గొప్ప ప్రయోజనం ఏమిటంటే – పరిపక్వం కాకుండా మిగిలివున్న 'సంచిత కర్మల్ని' సమూలంగా నాశనం చేస్తుంది ఈ జ్ఞానం. **నిశ్చయాత్మక జ్ఞానేన** – By the firm knowledge. ఏమి జ్ఞానం? బ్రహ్మైవ అహం ఇతి.

సంచిత కర్మలు అన్నీ నశిస్తాయి – powerful radiation తో cancer cells నశించినట్లు.

ప్రశ్న. రేడియేషన్ కాన్సర్ సెల్స్‌ని ఎలా నాశనం చేస్తుంది?

జవాబు: దానికి ఆ శక్తి ఉంది కనుక, అది ఆ పని చేస్తుంది.

ఒక టార్చ్‌లైటు చేస్తుందా? చేయదు. టార్చ్‌లైటుకు ఆ శక్తి లేదు. Powerful radiation కే ఆ శక్తి ఉంది. **అలాగే పవర్‌ఫుల్ ఆత్మజ్ఞానమునకు సంచితకర్మలను నాశనం చేసే శక్తి ఉంది.**

సంచితం – నశించింది; ప్రారబ్ధం –నశించింది. ఆగామి ఏమవుతుంది?

**ఆగామి కర్మాపి జ్ఞానేన నశ్యతి; కించ ఆగామి కర్మణాం నళినీ దళగత జలవత్ జ్ఞానినా సంబంధో నాస్తి;**

ఆత్మజ్ఞానం ఆగామికర్మలను కూడా నాశనం చేస్తుంది. ఆత్మజ్ఞానం ఆగామికర్మను నాశనం చేయదు, ఆగామికర్మ అసలు రాదు. ఎందుకంటే జ్ఞానికి కర్మలు చేసేటప్పుడు కర్తృత్వభావం ఉండదు.

పుణ్యపాపములకు కారణం – Ego, అహంకారం; నేను body mind sense complex అనే భావన; జ్ఞానికి ego లేదు. Ego అంటే దేహాభిమానం; ప్రపంచం జ్ఞానిని గౌరవించవచ్చు, విమర్శించవచ్చు. అతను లెక్కచేయడు. దేహాభిమానం లేదుకాబట్టి. అతను పొగడ్తలకు, విమర్శలకు చలించడు.

ఆగామి కర్మణాం, జ్ఞానినః సంబంధః నాస్తి.

జ్ఞాని – తనకు ఆత్మజ్ఞానం లభించిన పిదప, తను చేసే కర్మలతో తాను, కర్తృత్వం పెట్టుకోడు. నళినీ దళగత జలవత్.

**తామరాకుమీద నీటిబొట్టు వలె.** తామరాకు, నీటి వలన తడవదు. మన శరీరం చేసే కర్మలతో జ్ఞానికి సంబంధం ఉండదు. తనకు దేహాభిమానం లేదుకనుక. జ్ఞానినః సంబంధః నాస్తి.

**కించ; ఏ జ్ఞానినం, స్తువంతి; భజంతి, అర్చయంతి;**
**తాన్ ప్రతి; జ్ఞానికృతం ఆగామి పుణ్యం గచ్ఛతి;**
**యే జ్ఞానినం నిందంతి; ద్విషంతి; దుఃఖప్రదానం కుర్వంతి;**
**తాన్ ప్రతి; జ్ఞానికృతం; సర్వమాగామి క్రియమాణం;**
**యదవాచ్యం కర్మ; పాపాత్మకం తత్ గచ్ఛతి;**
**సుహృదః పుణ్యకృత్యం; దుర్హృదః పాపకృత్యం గృహ్ణంతి.**

ఆత్మజ్ఞానికి ego ఉండదు. నీవు జ్ఞానిని ఎలా treat చేసినా, అంటే – మానావమానాలకు జ్ఞాని చలించడు.

అందుచేత జ్ఞానితో వ్యవహారం జరిపేటపుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ ఎవరైనా జ్ఞానిని అవమానిస్తే – జ్ఞాని ప్రతీకారం తీర్చుకోడు. అవమానంగా భావించడు. ఇది అదనుగా తీసుకుని జ్ఞానితో ఆటలు ఆడుకుంటే, అతని పాపకర్మలు నీకు వచ్చేస్తాయి.

**ఆచార్య హెచ్చరిక చేస్తున్నాడు** – ఇది literal గా తీసుకోకూడదు. జ్ఞానిని అవమానిస్తే, అది పాపం అంటుంది శాస్త్రం. మరోవైపు జ్ఞానిని గౌరవిస్తే – పుణ్యం.

జ్ఞాని నీకు ఏమీ బహుమతులు ఇవ్వడు. భగవంతుడు నీకు బహుమతి ఇస్తాడు. ఎలా? భగవంతుడు జ్ఞానియొక్క కొన్ని పుణ్యకర్మలను నీకు ఇస్తాడు.

ఇక్కడ విషయం ఏమిటంటే – జ్ఞాని ఆరాధన మంచికర్మ. జ్ఞానిని అవమానించటం చెడ్డకర్మ.

ఏ జ్ఞానినం, స్తువంతి, భజంతి అర్చయంతి. జ్ఞానిని గౌరవించండి, పూజించండి.
జ్ఞానికృతం – ఆగామి పుణ్యం గచ్ఛతి. జ్ఞానియొక్క పుణ్యకర్మలు నీకు వస్తాయి.

నిజానికి జ్ఞానికి ఆగామి పుణ్యకర్మలు, ఆగామి పాపకర్మలు అంటూ ఏమీ ఉండవు. ఆయనకు ఏమీ పుణ్యపాపాలు ఉండవు. అంతరార్థం ఏమిటంటే – జ్ఞానిని గౌరవించటం – పుణ్యం. జ్ఞానిని నిందించటం – పాపం. ఇది సారాంశం.

ఇతి literal గా transfer అవుతాయి పుణ్యపాప కర్మలు అనికాదు, యే జ్ఞానినం నిందంతి, ద్విషంతి, దుఃఖప్రదానం కుర్వంతి.

జ్ఞానిని నిందిస్తే, అవహేళన చేస్తే, గాయపరిస్తే, జ్ఞాని పాపకర్మలు నీకు transfer అవుతాయి.

ఈ రెండు వాక్యాలు జ్ఞాని పుణ్యపాపాల విషయం – literal గా తీసుకోకూడదు. **ఇతి అర్ధవాద వాక్యం** అంటారు. **పుణ్యం, పాపం** అని అర్థం.

జ్ఞాని కృతం సర్వం ఆగామి, క్రియమాణం, యదవాచ్యం పాపాత్మకం కర్మ, తత్ గచ్ఛతి.

(జ్ఞాని) ఆయన పేరుతో ఉన్న పాపకర్మలు, అవి నీకు transfer అవుతాయి. Transfer అంటే, అవమానిస్తే పాపం అని అర్థం తీసుకోవాలి.

Next sentence – Repetition of same thing only. (mistreatment)

**సుహృదః పుణ్యకృత్యం, దుర్హృదః పాపకృత్యం, గృణ్ణంతి.**

Worshippers will get పుణ్యం, Tormentors will get పాపం.

**Conclusion:**

**తథా చ ఆత్మవిత్, సంసారం తీర్త్వా,**
**బ్రహ్మానంద మిహైవ ప్రాప్నోతి**
**తరతి శోకమాత్మ విదితి శ్రుతే**

జ్ఞానికి స్వేచ్ఛ లభించింది – సంచితం, ఆగామి & ప్రారబ్ధం.

Since all the కర్మలు are gone, there is no reason for పునర్జన్మ. సమష్టిలో కలుస్తుంది.

ఇది సారాంశం. Details తర్వాతి క్లాసులో చూద్దాం.

# తత్త్వబోధ – లెక్చరు 21

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽభిధీయతే॥**

**తాత్పర్యం** – జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

క్రిందటి క్లాసులో కర్మ సిద్ధాంతమును, విదేహముక్తి చూస్తున్నాం. కర్మసిద్ధాంతము అనే అంశం శాస్త్రంలో ఒక మహనీయమైన అంశం. మన సనాతన ధర్మమునకు, సనాతన ధర్మవైభవమునకు ఇది ఒక మచ్చుతునక అని చెప్పవచ్చు. కర్మసిద్ధాంతమును, దానియొక్క సహజ ఫలితములను సరిగ్గా అర్థం చేసుకోగలిగితే, మనసుకి ఎంతో ప్రశాంతత చేకూరుతుంది.

లాభాలు: 1) జీవితంలోని ప్రతి అనుభవమూ ప్రారబ్ధకర్మ లేక ఆగామికర్మలయొక్క ఫలితమే అని చెప్పవచ్చు. ప్రారబ్ధకర్మ అనగా నేను స్వయంగా గతజన్మలలో చేసుకున్న కర్మల ఫలితం. ఆగామికర్మ అనగా ఈ జన్మలో నేను చేసిన కర్మల ఫలితం అని చెప్పవచ్చు.

నాకు దైనందిన జీవితంలో జరిగే దుఃఖ లేక సుఖ అనుభవాలకు మూలకారణం – నా కర్మలే. నేను స్వయంగా చేసుకున్న, చేసిన కర్మలే. స్వయంకృత అపరాధమే. కాబట్టి, నా ప్రస్తుత జీవితానికి, కారణం నేనే. నా ప్రస్తుత జీవితం – నికృష్ట జీవితం

కావచ్చు; అద్భుతమైన, ఆనందమయమైన జీవితం కావచ్చు. ఎటువంటి జీవితమైనా, నా కష్టనష్టాలకు నేనే మూలకారణం. జగత్తు కారణం కాదు, దైవం కారణం కాదు. నేను ఎవరినీ నిందించకూడదు; శాపనార్థాలు పెట్టగూడదు.

ముఖ్యంగా దైవాన్ని అసలు నిందించగూడదు. ప్రతి చిన్న విషయానికి, దేవునికి నామీద కనికరం లేదు; ఎన్ని పూజలు, వ్రతాలు, నోములు, హోమాలు, ప్రదక్షిణలు చేశాను. ఎన్ని తీర్థయాత్రలు చేశాను. అయినా ఎందుకనో భగవంతుడు నా మొర ఆలకించటంలేదని సహజంగా అందరూ దైవాన్ని ఆడిపోసుకుంటారు.

"యః కర్తా భవతి, సః ఏవ, కర్మఫలభోక్తా భవతి" – ఇది సిద్ధాంతం. వేదాంత సిద్ధాంతం. గతంలో చేసిన కర్తా మాత్రమే వర్తమానంలో భోక్తా అవుతాడు. కర్తా అంటే doer; భోక్తా అంటే experiencer అని అర్థం. Reaper of the result అని అర్థం. కర్మఫలం అనుభవించేవాడు అని అర్థం.

భోక్తా అనగా నేను, ఎవరినయినా నిందించాలి అంటే, ఎవరినైనా తప్పు పట్టాలంటే, గత కర్తను మాత్రమే నిందించాలి. Past కర్తా అనగా నేనే. ప్రస్తుతం కర్మఫలాన్ని అనుభవిస్తున్న వ్యక్తిని అని అర్థం. The past Me is responsible for the present Me. The past I am responsible for the present I.

**కర్మ సిద్ధాంతంయొక్క మొట్టమొదటి సూత్రము ఏమిటంటే, ఇతరుల నెత్తిమీద అక్షింతలు వేయటం ఆపండి. అంటే ఇతరులను ఎప్పుడూ నిందించవద్దు.**

రెండవసూత్రం ఏమిటంటే – గత నేను, ప్రస్తుత నేను సుఖదుఃఖాలకు కారణం అయితే, ప్రస్తుత నేను, భవిష్యత్తు నేను సుఖ దుఃఖాలకు కారణం అవుతుంది. గత నేనును ఇపుడు సరిచేసుకోవటం కుదరదు. Past is dead. no use crying over spilt milk. గతం గతః.

నేలలో కలిసిపోయిన పాలు, నీవు గుక్కపట్టి ఏడిస్తే తిరిగిరావు. విరిగిన పాలు గురించి చింతించి ఏమి లాభం? మన గత అప్రయోజనకత్వము, గత మూర్ఖత్వము, గడచిన కాలము గురించి చింతించి ఏమి ప్రయోజనం?

అయితే ఇపుడు మనం ఏమిచేయాలి? Present I మీద concentrate చేయాలి. ప్రస్తుత నేనును మనం improve చేసుకోవటానికి full chance ఉంది. ప్రయత్నపూర్వకంగా ప్రస్తుత నేనును మెరుగు దిద్దుకోవాలి. మన ఆధ్యాత్మికతకు, ఆధ్యాత్మిక ప్రయాణానికి ఇది ఒక చక్కని సూచన. శాస్త్రం మానవజాతికి మాత్రమే ఇచ్చే ఒక గొప్ప బహుమతి.

**కర్మ సిద్ధాంతము ఏమంటుంది?** నీ జీవితానికి కర్త, కర్మ, క్రియ అంతా నీవే. నీ జీవితానికి నీవు 100% బాధ్యత వహించు. అయితే fatalism కాదు. Fatalism అంటే అదృష్టమును నమ్ముకుని బ్రతకటం.

అంతా బ్రహ్మరాత. ప్రతి మనిషి నుదుటి మీద బ్రహ్మ రాస్తాడని ఆలోచనలతో, మూర్ఖంగా, బద్ధకంగా, ఏపనీ చేయకుండా, ఖాళీగా కూర్చోవటం. శివుని ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు అనే సిద్ధాంతమును నమ్మి, భగవంతుని మీద భారంవేసి, బద్ధకంగా, పడక్కుర్చీలో కాళ్ళు జాపుకుని కూర్చోవటం. ఇది fatalism అంటారు.

కర్మ సిద్ధాంతము ఏమి చెబుతుందంటే, ప్రస్తుత నీవు, వర్తమానంలోని నీవు. ప్రస్తుత నీవు మాత్రమే భవిష్యత్తు నీవు బాగోగులకు కారణం. కర్మసిద్ధాంతం మాత్రమే fatalistic approach ని ఖండిస్తుంది.

కర్మ సిద్ధాంతము అనేది మనిషి అదృష్టం మీద ఆధారపడి నడిచే ఒక సిద్ధాంతము అని చాలామంది అనుకుంటారు. అది నిజంకాదు. కర్మసిద్ధాంతము – నీ లైఫ్ నీ చేతుల్లోనే ఉంది అంటుంది. Fatalism. నీ జీవితం, నీ అదృష్టం చేతిలో ఉంది. భగవంతుడిని నమ్ముకుంటే, అన్నీ సవ్యంగా జరిగిపోతాయి అంటుంది.

కర్మ సిద్ధాంతం గురించి శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీతలో చెబుతాడు –

> **ఉద్ధరేదాత్మనాత్మానం నాత్మానమవసాదయేత్ ।**
> **ఆత్మైవ హ్యాత్మనో బంధుః ఆత్మైవ రిపురాత్మనః ॥** – 6.5

అర్జునా, నేను నిన్ను ఉద్ధరిస్తానని అనుకోవద్దు. నేను కేవలం నీకు ధైర్యాన్ని ఇస్తాను, ప్రోత్సహిస్తాను. అంతే. నిన్ను నీవే ఉద్ధరించుకోవాలి.

Like the cheer leaders. Sports లో పరుగుపందెంలో పిల్లలను, వారి తల్లిదండ్రులు, కోచ్ – వెనకనుండి చప్పట్లు చరిచి ప్రోత్సహిస్తారు. కాని పరుగు పెట్టవలసింది ఆటగాడే. ట్రాక్‌లో ఎవరి పరుగు వారిదే.

అలాగే, భగవంతుడు నీవు చేసే పనులకు వెనకవుండి ప్రోత్సహిస్తాడు. కాని, నీ పని భగవంతుడు ఎన్నటికీ చేయడు. నీ పనిని నీవే చేసుకోవాలి. జీవుని ప్రయత్నం జీవుడే చేయాలి.

Conclusion: You have to take charge of your life. ఇది రెండవ సూత్రం.

1) మొదటి సూత్రం – ఇతరులను నిందించకు.

2) నీ సుఖదుఃఖాలకు నీవే కారణం. నీ బంగారు భవిష్యత్తు నీ చేతిలో ఉంది. Take charge of your future. From which day? Today is not a good day అని postpone చేయకు. Right from this moment onwards, take charge. ఈ క్షణం నుండే, నీవు నీ జీవితానికి charge, responsibility తీసుకో.

ఇక మూడవ సిద్ధాంతం చూద్దాం.

3) ప్రతి మనిషి తన జీవిత అనుభవాలకు, సుఖదుఃఖాలకు ప్రారబ్ధ లేక ఆగామి కర్మలే కారణం అని శాస్త్రం అంటుంది. ఆగామి కర్మఫలం – ఈ మనుష్యజన్మలో, ప్రస్తుత జన్మలో చేసిన కర్మఫలాల అనుభవం. ఈ దేహంతో చేసిన కర్మఫల అనుభవాలు ఆగామి కర్మలు. ప్రారబ్ధం – గత జన్మలలో కర్త చేసిన, remote కర్త, గతజన్మల కర్మలయొక్క కర్మఫలం అని అర్థం.

గత కర్త , వర్తమానం కర్త రెండూ ఒకరే. అదే నేను. గత కర్త ద్వారా వచ్చింది – ప్రారబ్ధం. వర్తమానపు కర్త ద్వారా వచ్చింది – ఆగామి. రెండు కర్మఫలాలూ ప్రతిక్షణమూ నాకు అనుభవంలోనికి వస్తున్నాయి.

ఆగామి ఫలం విషయంలో మనకు సమీకరణం కుదురుతుంది. మంచిమనిషికి మంచి జరుగుతుంది. చెడ్డమనిషికి చెడు జరుగుతుంది. ఆగామి పుణ్యకర్మలకు సుఖాలు, ఆగామి పాపకర్మలకు దుఃఖాలు – మనకు స్పష్టంగా తెలుస్తాయి.

కాని ప్రారబ్ధ పుణ్యపాప కర్మలవలన వచ్చే ఫలితాలు మనకు అంతుబట్టవు. సమీకరణం కుదరదు. ఎందుకని? ప్రారబ్ధ అనుభవం అనగా పూర్వజన్మ కర్తయొక్క వర్తమానపు అనుభవాలు సమంగా ఉండవు. ప్రారబ్ధ అనుభవాలు మన కర్తయొక్క స్వభావం– లంకె కుదరదు.

అందుకే చీమకు కూడ అపకారం చేయని పవిత్ర జీవితం గడిపేవారికి ఎన్నో కష్టాలు రావటం మనం చూస్తాము. నిరంతరం అధర్మప్రవర్తనతో మెలిగేవారికి జీవితం వడ్డించిన విస్తరిలాగా సుఖమయంగా ఉంటుంది. ఎందుకని అని మనం భగవంతునిమీద ఆరోపణలు గుప్పిస్తాం.

అవినీతిపరులు అందలం ఎక్కుతారు; నీతిగా బతికేవారికి బతుకు దుర్భరంగా గడుస్తుంది. నీకు జగత్తుమీద కోపం వస్తుంది. కలియుగంలో న్యాయానికి, ధర్మానికి చోటులేదు అని అయోమయధోరణిలో ఉంటాడు ప్రతిమనిషి.

ప్రపంచాన్ని, దేవుణ్ణి నిందిస్తూ కాలక్షేపం చేస్తారు మనుషులు. దేవుడు పక్షపాతి. దుర్మార్గులకు సహాయం చేస్తాడు; సన్మార్గులను శిక్షిస్తాడు. దేవుడే ఇలా అన్యాయం చేస్తే ఇంక మనం ఎవరితో చెప్పుకుంటాం అని ఆందోళనతో అయోమయంగా జీవితం గడిపేస్తారు.

సమస్య – భగవంతుడు కాదు, సంసారం కాదు, జగత్తు కాదు. సమస్య మన తప్పు సమీకరణం. మన అవగాహనా లోపం. మన అవివేకము. ఏమిటి మన అవివేకం?

ప్రారబ్ధ కర్తను, ప్రస్తుత కర్తకు ముడిపేస్తున్నాను. ప్రారబ్ధ కర్తను మనం చూడలేదు. ప్రారబ్ధకర్త ఎటువంటివాడో నాకు తెలియదు. నాకు మంచే చేస్తాడని నేను విశ్వసిస్తున్నాను. నీ విశ్వాసం ముఖ్యంగాదు; శాస్త్రం ముఖ్యం, కర్మసిద్ధాంతం ముఖ్యం.

భగవంతుడు ఎప్పుడూ అన్యాయం చేయడు. నాకు, నా జీవితం 40, 50 సం॥లుగా తెలుసు. భగవంతుడికి నా జీవితం అనాదికాలంగా తెలుసు. అనాదిగా నడుస్తున్న నా జీవితాన్ని 40, 50 సం॥లకే పరిమితం చేసి ఆలోచించడం భావ్యంగాదు; సమంజసం కాదు.

**మూడవ సిద్ధాంతం ఏమిటి?**

Never make wrong conclusion. భగవంతుడు ఎవరికీ అన్యాయం చేయడు.

ధర్మరాజు అడవుల పాలయ్యాడు. దుర్యోధనుడు హాయిగా రాజ్యపాలన చేశాడు. ఇదెక్కడి విచిత్రం అని judgement లు pass చేయకు. నా ప్రస్తుత జీవితం, నా పూర్వజీవితంయొక్క ఫలితమే. మధ్యలో భగవంతుడి ప్రమేయం లేదు.

4) నాల్గవ సూత్రం చూద్దాం.

నా సుఖదుఃఖాలకు కారణం, గతజన్మల ప్రారబ్ధం; ప్రస్తుతజన్మ ఆగామి అనుకున్నాంగదా! సాధారణంగా ప్రారబ్ధ పుణ్య, పాప కర్మలు మనకు బొత్తిగా తెలియవు. ఎందుకు – అవి అదృష్టం. అంటే – మన కంటికి కనిపించని, మనం ఊహించని ఫలితాలను ఇస్తాయి.

మనకు ప్రారబ్ధం తెలియదు. మనకు సుఖాలు వస్తే, సుఖప్రారబ్ధం; కష్టాలు వస్తే కష్టప్రారబ్ధం అనుకుంటాం. అంతేగాని, రేపు ఎలా ఉంటుందో నాకు తెలియదు. సుఖంగా ఉంటుందా! దుఃఖంగా ఉంటుందా? నేను ఊహించలేను. అంటే – రేపటి నా ప్రారబ్ధ ఫలాన్ని నేను ఈరోజే ఊహించలేను. కాబట్టి నేను నా భవిష్యతును సరిగా డీల్ చేయలేను. తెలిసిన విషయాలనే సరిగ్గా పరిష్కరించుకోలేక పోతున్నాం. తెలియని ప్రారబ్ధఫలాన్ని ఎలా డీల్ చేయగలం?

**శాస్త్రం ఏమి చెబుతుందంటే – ప్రారబ్ధకర్మ ఫలాల్ని తెలుసుకోవటానికి కొన్ని ఉపాయాలున్నాయి.** మనకు ప్రారబ్ధం తెలియకపోతేనే మంచిది. తెలిసిన ప్రపంచంతోనే కిందామీదా పడుతున్నాం. ఇంక తెలియని ప్రపంచం గురించి తెలిస్తే, జీవితమంతా ఇంకా గందరగోళం అవుతుంది. Thank God. భగవంతుడు నీ ప్రారబ్ధం నీకు తెలియకుండా ఏర్పాట్లు చేశాడు.

Horoscope లేక జాతకం ద్వారా ప్రారబ్ధాన్ని తెలుసుకోవటం ఒక పద్ధతి. జాతకం లేక Horoscope. రాహు, కేతువు మొదలైన గ్రహకదలికల ద్వారా, నీ ప్రారబ్ధ జాతకాన్ని సూచిస్తుంది. అది సూచన మాత్రమే. నీ ప్రారబ్ధాన్ని మార్చదు. కొంతవరకే నీకు తెలుపగలదు.

**గ్రహాలు – నీకు సుఖదుఃఖాలు కలిగించవు. నీకు సుఖదుఃఖ కారణం – నీ ప్రారబ్ధమే. గ్రహాలు కాదు.** గ్రహాలు కేవలం indicators – అనగా నీ భవిష్యత్తు సుఖదుఃఖాల్ని సూచించగలవు. గ్రహాలు నీ జీవితాన్ని ప్రభావితం చేయలేవు. గ్రహాలకు నీ జీవితాన్ని ప్రభావితం చేసే శక్తి లేదు.

ఒక గడియారం సూర్యాస్తమయం, సూర్యోదయం సూచిస్తుంది అంతే. సూర్యోదయ, అస్తమయాలకు గడియారానికి సంబంధ లేదు. కారణం కాదు.

సంస్కృతంలో – కారకం లేక లక్షకం; జ్ఞాపకం.

కారకం అంటే cause; జ్ఞాపకం అంటే indicator సూచిస్తుంది. గడియారం సూర్యోదయానికి కారణంకాదు. సూర్యోదయాన్ని తెలియజేస్తుంది.

గడియారమే సూర్యోదయానికి కారణమైతే ఏమవుతుంది? ఒక్కసారి ఆలోచించండి. గడియారం ఆగిపోతే – సూర్యోదయం అవ్వదు; సూర్యాస్తమయం అసలు అవ్వదు.

Planetory positions – గ్రహాల కదలికలు; శని, రాహువు, కేతువు, వగైరా – మన సుఖదుఃఖాలకు కారణం కాదు. అవి కేవలం నా పుణ్య, పాప ప్రారబ్ధములను మాత్రమే సూచిస్తాయి. నీకు నీ ప్రారబ్ధం తెలిస్తే, నీవు సంబాళించుకోవచ్చు. నీవు మార్చుకోవచ్చు అంటుంది శాస్త్రం. నీ భవిష్యత్తు, నీ ప్రారబ్ధఫలమే కాదు; నీ ఆగామి కర్మఫలం కూడా.

ప్రాయశ్చిత్త లేక పరిహార కర్మల ద్వారా, ఆగామి కర్మల ద్వారా – ప్రాయశ్చిత్త కర్మలను ఎదుర్కోవచ్చు; అంటే జరగకుండా చూడవచ్చు. ముఖ్యంగా దుష్టప్రారబ్ధాన్ని ఎదుర్కోవచ్చు.

**తరువాతి ప్రశ్న ఏమిటి?** ప్రాయశ్చిత్త కర్మలు ప్రారబ్ధకర్మలను నాశనం చేస్తాయా? ఇంకా స్పష్టంగా చెప్పాలంటే – పరిహార కర్మలకు, ప్రారబ్ధకర్మలను పూర్తిగా తుడిచివేసే శక్తి ఉందా! దీనికి శాస్త్రం ఇచ్చే సమాధానం చూద్దాం. **ఇక్కడ ఒక్కక్షణం ఆగండి.**

**నేను మరొక ప్రశ్న వేస్తాను, చెప్పండి.** మందులు, జబ్బులను తగ్గిస్తాయా అని ఒకసూటి ప్రశ్న వేస్తే ఏం చెబుతారు. **మీరు – జవాబు చెప్పరు. ఎదురు ప్రశ్న వేస్తారు – ఏ జబ్బులను?** కొన్ని రోగాలకు మందులుంటాయి. తలనొప్పి తగ్గుతుంది. జ్వరం తగ్గుతుంది. బి.పి., షుగర్ లాంటి జబ్బులు తగ్గవు. మందులు వేసుకుంటూనే ఉండాలి. వాటికి cure లేదు.

కాని మందులతో తాత్కాలికంగా వాటి తీవ్రతను ఆపవచ్చు. క్యాన్సర్ లాంటి జబ్బులకు డాక్టర్ చెబుతాడు – 6 నెలలు, 1 సం॥, 2 సం॥లు కంటే ఎక్కువ బతకడు అని నొప్పి తెలియకుండా రేడియేషన్స్ ఇస్తారు డాక్టర్లు.

పూర్వం రోజుల్లో కలరా జబ్బు, టి.బి. జబ్బు మరణాంతకం. కాని ఇప్పుడు వాటికి మంచి మందులు వచ్చాయి. ఇపుడు మనకు యాంటిబయోటిక్స్ మెడిసన్స్ వచ్చాయి. Bacterial diseases ను తగ్గిస్తాయి. కొన్ని జబ్బులు మందులకు పూర్తిగా

తగ్గుతాయి. కొన్ని జబ్బులను మందులు పూర్తిగా తగ్గించకుండా ఆపగలుగుతాయి. Sugar, B.P. , thyroid, asthma వల్ల మరణం రాకుండా చూస్తాయి. Cancer terminal case – మందులు ఇస్తారు; నొప్పి తెలియకుండా ఇస్తారు. కాని రోగి మరణిస్తాడు.

మెడిసిన్స్ కొన్ని జబ్బులను తగ్గిస్తాయి. కొన్ని జబ్బులను తగ్గించవు – ఉధృతం కాకుండా చూస్తాయి. కొన్ని జబ్బులను కేవలం ఉపశమనంను కలిగిస్తాయి. మరణం గ్యారంటీ – క్యాన్సర్ ముదిరితే.

In some cases medicines – cure, manage, alleviate the pain. Alleviation అంటే రేడియేషన్ ద్వారా ఉపశమనం కలిగించటం. నొప్పి లేకుండా చేస్తుంది అంతే. కొన్ని జబ్బులు మూడు రకాల ఫలితాలు. జబ్బులను బట్టి ఫలితాలుంటాయి.

అలాగే ప్రారబ్ధం బలహీనంగా ఉంటే పరిహరించవచ్చు. మధ్యరకం ప్రారబ్ధం ఉంటే sugar, B.P., లాగా మేనేజ్ చేయవచ్చు. Powerful ప్రారబ్ధను రాకుండా ఆపలేం. పరిహార కర్మలు ఉండవు.

1) మామూలు ప్రార్థనల ద్వారా కొన్ని ప్రారబ్ధ కర్మలు నాశనం అవుతాయి.

2) Special prayers ప్రాయశ్చిత్త కర్మలు ద్వారా కొన్ని ప్రారబ్ధ కర్మలు నశిస్తాయి.

3) ఎంత పరిహారం చేసినా – కొన్ని ప్రారబ్ధాలు మేనేజ్ చేయలేము.
ప్రాయశ్చిత్త కర్మలు cure, manage, alleviate మూడు రకాలుగా ప్రారబ్ధాన్ని deal చేస్తాయి.

a) General prayers cure, b) special prayers give పరిహారము. రెండూ ఒకటే – prayers సామాన్యం; పరిహారం అయితే special prayers. Specific & well directed prayers.

4వ సూత్రం – ప్రాయశ్చిత్త కర్మల ద్వారా ప్రారబ్ధమును ఎదుర్కోవటం.

**అయిదవది, ఆఖరుది అయిన సూత్రము చూద్దాము.**

5) నీవు కొంత ప్రారబ్ధాన్ని లేదా మొత్తం ప్రారబ్ధాన్ని పరిహార కర్మల ద్వారా ఎదుర్కోవచ్చు కాని సంచిత కర్మల మూట ఉంది. ఈ జన్మలో కొత్తగా కలిగిన ఆగామి కర్మల ద్వారా వచ్చిన మూట మరల సంచితంలో కలుస్తుంది.

కాబట్టి పునర్జన్మను నీవు తప్పించుకోలేవు. అది ఆవశ్యం జరిగితీరుతుంది.

5వ సూత్రం ఏమిటి? పునర్జన్మ కొన్ని మతాలు అంగీకరిస్తాయి. కొన్ని మతాలు అంగీకరించవు. మన సనాతన ధర్మంలో పునరపి జననం, పునరపి మరణం ఒక సహజ ప్రక్రియ. కర్మ సిద్ధాంతం చెప్పే ఒక నగ్నసత్యం. **ఇవి 5 సూత్రాలు – 5 ముఖ్యమైన అంశాలు, ప్రారబ్ధకర్మ వివరణ.**

**జంతుజన్మలో కూడా ప్రారబ్ధం ఖర్చు అయిపోతుంది. ఎట్లా? సుఖ, దుఃఖాల అనుభవాల వలన.** ఒక కుక్కను ఉదాహరణగా చూద్దాం.

కుక్కకు పుణ్యం ఉంటే, అది సినిమా నటీమణి ఇంట్లో ఉంటుంది. మంచి luxurious life; comfortable life; AC room; imported biscuits. మనుష్యులకు సరైన ఆహారం లేదు. మెర్సిడెస్ బెంజ్ కారులో తల బయటపెట్టి, నాలుక బయటపెట్టి నీవైపు చూస్తుంది. నీవు సిటీబస్‌లో ఆఫీసుకు వెళుతుంటావు. నిన్ను చూసి వెక్కిరింతగా ఇకిలిస్తున్నట్లు నీకు అనిపిస్తుంది. ఆ కుక్క జన్మే మంచిదని నీకు అనిపిస్తుంది. కుక్కకి పుణ్యంవలన ఈ జీవితం లభించింది.

పాపం ఉంటే అది మామూలు వీధికుక్కగా ఉండేది. కుక్క తన ప్రారబ్ధాన్ని పుణ్యప్రారబ్ధం లేక పాపప్రారబ్ధం – ఏదైనా ఖర్చు చేస్తుంది అంతే. కుక్కకి ఆగామికర్మలు, ఆగామికర్మల వలన కొత్తగా సంచితకర్మలో పాపపుణ్యఫలాలు కలపటం. ఇవి ఏమీ ఉండవు. ప్రయత్నపూర్వకంగా కుక్క ఏ పనీ చేయలేదు.

అందుకే కుక్క traffic signal jump చేస్తే, దానికి ఏమీ శిక్ష ఉండదు. పోలీస్ దానికి చలాన్ రాసి చేతిలో పెట్టదు. కుక్కకు will ఉండదు, కర్తృత్వం, భోక్తృత్వం ఉండవు. కుక్కకు జ్ఞానిలాగా ఆగామికర్మఫలాలు ఉండవు.

కుక్క జ్ఞానివంటిది – ప్రారబ్ధం ఖర్చు పెడుతుంది. **ఆగామి అంటదు. జ్ఞానికి వచ్చినట్లు, కుక్కకు కూడ మోక్షము వస్తుందని మీరు అనుకుంటే అది పొరబాటు.** కుక్క విషయంలో, అది జ్ఞానం పొందలేదు. కుక్క జ్ఞానం పొందలేదు, కాబట్టి దానికి సంచిత కర్మనాశనము జరగదు. అందువలన కుక్కకు పునర్జన్మ తప్పదు.

**పునరపి జననం, పునరపి మరణం సైకిలు ఉంటుంది అనేది అయిదవ సూత్రం.**

మరణ సమయంలో ప్రారబ్ధం నశిస్తుంది, ఆగామి కొంతభాగం అనుభవించేశాం. మిగిలిన ఆగామి అనుభవించకుండా ఉన్నది సంచితంలో కలుస్తుంది. ప్రారబ్ధ పూర్తి అయిపోగానే ప్రారబ్ధ based స్థూలశరీరం పడిపోతుంది. సూక్ష్మశరీరం మరణానంతరం కొనసాగుతుంది; కారణ శరీరం కొనసాగుతుంది; $R.C_2$ – reflected consciousness, చిదాభాస; మరణం తర్వాత కొనసాగుతుంది. చిదాభాసతో కూడిన సూక్ష్మ, కారణ శరీరాలు ప్రయాణిస్తాయి.

O.C – original consciousness కి ఏమవుతుంది. O.C కి ఏమీ అవదు. **జీవ continue అవుతాడు. O.C. continue to survive.** కాని నీకు సూక్ష్మ, కారణ శరీరాలు కనబడవు. చిదాభాస కనబడదు. R.C., R.M., O.C. – ఇవి ఏవీ నీకు కనబడవు.

సూక్ష్మశరీరం finite, కారణశరీరం finite, R.C. finite కాబట్టి సూక్ష్మ, కారణ శరీరాలు ప్రయాణిస్తాయి. అద్దం జరిగితే, అద్దంతోపాటు ప్రతిబింబం కూడా జరుగుతుంది.

R.C., R.M. travel చేస్తాయి. కాని O.C. travel చేయదు. అది సర్వవ్యాపి కాబట్టి. జీవాత్మ ప్రయాణం చేస్తుంది అంటే దాని అర్థం – R.C., R.M. travel చేస్తుంది అని. మరొక శరీరం తీసుకుంటుంది.

ప్రారబ్ధం మొత్తం ఖర్చు పెట్టుకుని, కొంత ఆగామి అనుభవించి, కొంత ఆగామి-సంచితంలో కలుపుకుని మరొక జన్మ. ఇలా జన్మ పరంపర కొనసాగుతుంది.

జ్ఞాని విషయంలో ఈ పునరపి జననం కథ ఏమవుతుందో చూద్దాం.

1) **ప్రారబ్ధ ఖర్చు అయిపోతుంది.** ప్రారబ్ధ సుఖ, దుఃఖ అనుభవాలు జ్ఞాని కూడ పూర్తిగా అనుభవిస్తాడు.

అందుకే జ్ఞానులు – రమణ మహర్షి, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానందలాంటి వారికి కూడ దేహబాధలు తప్పలేదు అంటారు.

ప్రారబ్ధ సుఖ, దుఃఖాలు జ్ఞానికి, అజ్ఞానికి ఇద్దరికీ సమానమే. ఆత్మజ్ఞాన ఆనందంవలన దేహబాధలు జ్ఞానికి అంతగా తెలియవు.

ఉదాహరణకు మన ఇంట్లో చాలా పెద్ద ఫంక్షన్ జరుగుతుంది. ఆ సమయంలో చిన్నచిన్న సమస్యలు మనల్ని అంతగా బాధించవు. **ఇది అభిభవః అంటారు.** ప్రారబ్ధ దుఃఖం is overshadowed by విద్యానంద.

Cricket example చెబితే మీకు బాగా అర్థమవుతుంది. వరల్డ్ కప్ గెలిచారు. కాని ఒక batsman century miss అయింది. 99-not out batsman. Worldcup గెలిచిన ఆనందం ముందు, తను సెంచరీ కొట్టలేదనే దుఃఖం తేలిపోతుంది. అంతగా బాధించదు.

అలాగే విద్యానంద – అంటే ఆత్మానంద ముందు ప్రారబ్ధ దుఃఖము జ్ఞానిని అంతగా బాధించదు. ఎలా అయితే, సూర్యుని వెలుగు ముందు ఒక కొవ్వొత్తి వెలుగు తేలిపోతుందో, అలా అని అర్థం.

సూర్యుని వెలుగులో – పగలు మనకు నక్షత్రాలు కనిపించవు. ఆకాశంలో నక్షత్రాలున్నాయా, లేదా! చెప్పండి? ఉన్నాయి. నీకు కనబడవు. నక్షత్రాల వెలుగు, సూర్యుని కాంతి ముందు వెలవెలబోయింది; తేలిపోయింది.

అలాగే జ్ఞానికి ప్రారబ్ధం. నక్షత్రాలు ఉంటాయి కాని సూర్య అనే విద్యానంద ముందు – ప్రారబ్ధ దుఃఖాలు వెలవెలబోతాయి. **సంచితం కర్మ జ్ఞానేన నశ్యతి** – నిద్ర మెలకువ రాగానే, స్వప్నంలోని పాపపుణ్యాలు మనల్ని బాధించవు. స్వప్నం వెంటనే పూర్తిగా కరిగిపోతుంది. అలా జ్ఞానం కలుగగానే, సంచితకర్మలు అన్నీ వెంటనే నశిస్తాయి. ఆత్మజ్ఞానం is very powerful.

**జ్ఞానికి ఆగామి అంటదు.** జ్ఞానికి ego లేక దేహ అభిమానం ఉండవు. అందువలన ఆగామికర్మల వలన వచ్చే పాపపుణ్యాలు ఉండవు. జ్ఞాని ఆగామికర్మలు ఒక జంతువు ఆగామితో పోల్చవచ్చు. జంతువుకు ego ఉండదు కాబట్టి, ఆగామికర్మలు చేయటంవల్ల పాపపుణ్యాలు రావు. జ్ఞాని విషయంలోనూ అంతే.

నళినీ దళగత జలవత్, జ్ఞానినాం, సంబంధో నాస్తి. తామరాకుమీద నీటిబొట్టువలన తామరాకు తడవదు. అలా జ్ఞానిని ఆగామికర్మలు అంటవు.

**శాస్త్రంలో కొన్నిచోట్ల జ్ఞాని ఆగామికర్మల గురించి చెప్పారు. ఏమని?**

జ్ఞాని వైభవమును కీర్తించేవారికి, జ్ఞానికి ఉన్న ప్రారబ్ధ పుణ్యకర్మలు వచ్చి చేరుతాయి. జ్ఞానిని కష్టపెట్టేవారికి, తనకున్న ఆగామి పాపప్రారబ్ధ కర్మలు వచ్చి చేరుతాయి.

ఇది literal గా తీసుకోకూడదు. జ్ఞానికి పాప ఆగామి కర్మలు, పుణ్య ఆగామి కర్మలు ఉండవు. మరి ఈ portion ఇలా చెప్పటంవలన purpose ఏమిటి?

ఏమిటంటే – జ్ఞానిని ఎప్పుడూ, ఎవరూ, ఎట్టి పరిస్థితులలోనూ criticize చేయగూడదు. అది మహాపాపం అని చెప్పటమే ఉద్దేశ్యం.

ఇది అర్థవాద portion అంటారు.

క్రియమాన పదవాచ్యం అనగా ఆగామి.

జ్ఞానిని గౌరవించండి.

తథా చ ఆత్మవిత్, సంసారం తీర్త్వా అని చెప్పారు.

ఆత్మవిత్ అంటే a wise person; సంసారాన్ని దాటుతాడు. అనగా 3 కర్మలనూ దాటుతాడు. సంచిత, ఆగామి & ప్రారబ్ధ. అనగా జ్ఞాని చనిపోతే, 3 శరీరాలు dissolve అయిపోతాయి. అజ్ఞాని చనిపోతే స్థూలశరీరం ఒక్కటే చనిపోతుంది. సూక్ష్మ, కారణ శరీరాలు travel చేస్తాయి.

జ్ఞాని విషయంలో స్థూలశరీరం dissolved; సూక్ష్మశరీరం dissolved; కారణ శరీరం dissolved. $RM_1$, $RM_2$ & $RM_3$ & $RC_1$; $RC_2$; $RC_3$ the reflections చిదాభాసలు కూడా dissolve అవుతాయి.

**Q. What about OC, the original consciousness?** Not dissolved.

where does OC travel? OC does not travel. So, we say – జ్ఞాని has merged into all pervading ఈశ్వర.

సంసారం తీర్త్వా – బ్రహ్మానందం ఇహైవ ప్రాప్నోతి,

He enjoys బ్రహ్మానంద – even while living, which is called జీవన్ముక్తిః & he attains ఈశ్వర ఐక్యం after death. Which is called, విదేహముక్తి.

తరతి శోకం, ఆత్మవిత్ ఇతిశ్రుతే – ఇది ఛాందోగ్య ఉపనిషత్ statement. అంటే ఇది ఉపనిషత్ వాక్యం.

ఆత్మవిత్ అనగా knower of ఆత్మా. జ్ఞాని, తరతి = crosses over, దాటుతాడు; శోకం = sorrow.

ప్రారబ్ధకర్మలనుండి సుఖదుఃఖాలు వచ్చినా కూడా, అతను వాటికి చలించడు. జ్ఞాని వాటిని లెక్కచేయడు. జీవన్ముక్తికి ఉపనిషత్ వాక్యం supporting గా చెప్పాడు రచయిత. **ఛాందోగ్య ఉపనిషత్.**

**కాశ్యాం తనుం త్యజతు జ్ఞాని** – కాశిలో మరణించవచ్చు. అంటే sacred place. ఒక అతి పవిత్రమైన ప్రదేశంలో దేహత్యాగం చేయవచ్చు జ్ఞాని.

**స్వపచ స్వగృహే అథవా** – లేక కుక్కమాంసము తినేవాని ఇంటిలో మరణించవచ్చు. ఒక అతి అపవిత్రమైన ప్రదేశంలో బ్రహ్మనిర్వాణం చెందవచ్చు జ్ఞాని.

స్వపచః అంటే dog eater. dog eater ని uncultured person గా భావించేవారు.

The time of death, the place of death – జ్ఞానికి వర్తించదు. The mode of death కూడ జ్ఞానికి వర్తించదు. Whatever be the time, whatever by the place, whatever be the condition. ఉత్తరాయణం, దక్షిణాయనం, ఏకాదశి, ద్వాదశి – ఇటువంటి పట్టింపులు జ్ఞానికి వర్తించదు.

ఆత్మజ్ఞానశక్తితో జ్ఞాని ముక్తి పొందాడు. ఈశ్వరునిలో ఐక్యం చెందాడు.

**జ్ఞాన సంప్రాప్త సమయే, అసౌముక్తః** – ఈ జ్ఞాని ఇప్పటికే మోక్షం పొందాడు. జ్ఞానం పొందిన క్షణములోనే, బ్రతికి ఉండగానే.

**విగత ఆశయః** – ఆశయః అంటే సూక్ష్మశరీరంలోని కర్మలు. కర్మలు పోయాయి, సూక్ష్మశరీరం పోయింది.

విగతకర్మ – He is free from the cycle of birth & death. పునర్జన్మ వృత్తంనుండి స్వేచ్ఛ లభించింది.

ఇతి స్మృతేచ్ఛ. ఇది **స్మృతి వాక్యం, Veda based**. Secondary literature is called స్మృతి. Veda is called శ్రుతి. Thus శ్రుతి & స్మృతి point out that జ్ఞానం gives both జీవన్ముక్తి & విదేహముక్తి.

Interested people are welcome to vote for జ్ఞానం. Thus with this జ్ఞానఫలం.

The fifth & final topic of తత్త్వబోధ is over.

The first is also a verse వాసుదేవేంద్ర ..... the last portion is also a verse. తనుం త్యజతివాకాశ్యాం.

తనుం త్యజతివాకాశ్యాం, స్వపచస్య గృహేతవా

జ్ఞానసంప్రాప్తి సమయే, ముక్తోసౌ విగతాశయః

First & last పద్యాలు, మధ్యలో గద్యం. ఇది తత్త్వబోధ రూపకల్పన.

# తత్త్వబోధ - లెక్చరు 22

**వాసుదేవేంద్ర యోగీంద్రం నత్వా జ్ఞానప్రదం గురుమ్।**
**ముముక్షూణాం హితార్థాయ తత్త్వబోధోఽభిధీయతే॥**

**తాత్పర్యం** - జ్ఞానబోధ చేసే గురువుచేత, యోగీంద్రుడైన శ్రీకృష్ణపరమాత్మకి నమస్కరించి ముముక్షువుల హితంకోరి, తత్త్వబోధ చెప్పబడుతున్నది.

ఈరోజు మనం తత్త్వబోధయొక్క సారాంశమును చూడబోతున్నాం. తత్త్వబోధ ఉపనిషత్తుల సారం. తత్త్వబోధను ముఖ్యంగా 5 భాగాలుగా మనం చూడవచ్చు.

1) సాధన చతుష్టయం - నాలుగు రకాల ప్రాథమిక అర్హత. ఆధ్యాత్మిక అన్వేషకుడికి ఉండవలసినది. Basic qualification.

2) వ్యష్టి విచారః the analysis of the individual. వ్యష్టి అనగా the individual, the microcosm; విచారః means analysis, విశ్లేషణ.

3) సమష్టి విచారః. సమష్టి అనగా the total; the universal, the macrocosm; విచారః అనగా analysis, విశ్లేషణ. The analysis of the total.

4) ఐక్య విచారః. ఐక్యం అనగా the essential oneness of the individual & the total; వ్యష్టి, సమష్టి, ఐక్య విచారః.

5) జ్ఞానఫలం – the benefit of gaining this knowledge. This knowledge అంటే which knowledge – ఐక్యజ్ఞానం.

ఇవి తత్త్వబోధలోని ముఖ్యమైన 5 అంశాలు. మనం ఒక్కొక్క అంశాన్ని క్లుప్తంగా చూద్దాము.

1) **సాధన చతుష్టయం** - ఆధ్యాత్మిక విద్యార్థికి, ఆధ్యాత్మికతలోనికి ప్రవేశించేముందు నాలుగు అర్హతలు ఉండితీరాలి. ఈ అర్హత ఉంటేనే సాధకుడికి ఆధ్యాత్మికత వలన ప్రయోజనం కలుగుతుంది. లేకపోతే ప్రయోజనం శూన్యము.

a) Discrimination; b) Dispassion; c) Discipline; d) Desire.

a) **Discrimination వివేకము** – నిత్య, అనిత్య వివేకము. జీవితానికి నిజమైన భద్రత ఇచ్చేది ఏది, నకిలీ భద్రత ఇచ్చేది ఏది అనేది తెలుసుకునే తెలివి. చాలా వస్తువులు జీవితానికి భద్రతను కలిగిస్తాయి అనిపిస్తుంది. వాటివెంట పడితే, వాటికే భద్రత లేదు, ఇంకా నీకు అవి ఎలా భద్రతను కల్పిస్తాయి అని వాటి డొల్లతనం బయటపడిపోతుంది.

కాబట్టి అనిత్యవస్తువు, నకిలీభద్రతను మాత్రమే ఇవ్వగలవు. Pseudo security; నిజమైన భద్రను ఇవ్వలేదు. నిత్యవస్తువు మాత్రమే నిజమైన, నిత్యభద్రతను ఇవ్వగలదు.

నిత్య, అనిత్య వస్తువివేకము – 500 రూ. నోటు నకిలీది, నిజమైనది తెలుసుకోగలగటం. నకిలీనోటు తళతళా మెరుస్తుంది. అసలు నోటులాగా భ్రమ కలిగిస్తుంది. కాని ఆ నకిలీ 500 నోటుతో మనం ఏమీ కొనుక్కోలేము.

2) **Dispassion వైరాగ్యము** – అభద్రతా భావమునుండి స్వేచ్ఛ.

నకిలీ 500 నోటు నాకు భద్రతను ఇవ్వలేదని తెలిసిన మరుక్షణమే వదిలివేయాలి. దానినే పట్టుకుని ప్రేలాడగూడదు. దానితో మోసపోకూడదు. అసహనానికి గురి కాకూడదు. TV ప్రకటనలకు మోసపోయి జీవితాన్ని నరకం చేసుకోగూడదు. TV anchor అందచందాలకు ఆకర్షితుడై జీవితాన్ని సర్వనాశనం చేసుకోగూడదు. సినిమా నటీమణికి దాసోహం అని ఆత్మహత్యలు చేసుకోగూడదు.

అంతా నాటకం, బూటకం. వాణిజ్య ప్రకటనలు చెవిలో పదేపదే రొద చేస్తుంటాయి. మక్కువ కలిగిస్తాయి. **నిశ్శబ్దంగా నిన్ను బుట్టలో వేస్తాయి. వాసన నూనెలు ఎన్ని వాడినా, తెల్లజుట్టు నల్లబడదు.** నేను వాడతాను కాని భద్రతను ఆశించను. తప్పుడు అంచనాలు, false expectations నాకులేవు.

ప్రతి తప్పుడు అంచనా, నీకు–నీ జీవితంలో కుదుపులు, చికాకులు ఇస్తాయి. మనం నా భార్య/ నా భర్త ఇలా ప్రవర్తిస్తాడని, ఇలాంటి మాట అంటాడని నేను అనుకోలేదు. నా కడుపున పుట్టిన నా కొడుకు, నాతో ఇలా అవమానకరంగా మాట్లాడి, నన్ను వృద్ధాశ్రమానికి పంపిస్తాడని నేను కలలో కూడ అనుకోలేదు అని బాధపడతాము.

వైరాగ్యం అనగా తప్పుడు అంచనాల నుండి విముక్తి.

3) **Desire ముముక్షుత్వము** – అసలైన, శాశ్వతమైన, నిత్యమైన భద్రతవైపుకి తిరగటం. అశాశ్వతమైన, అనిత్యమైన వస్తువును పూర్తిగా వదిలివేయటం. శాశ్వతమైన నిత్యవస్తువు నుండి మాత్రమే నిత్యమైన, శాశ్వతమైన భద్రతను ఆశించటం, కోరుకోవటం. ఆరోగ్యకరమైన అంచనాలు వేసుకోవటం.

Possible expectations, నెరవేరే కోరికలు కోరుకోవటం; గొంతెమ్మ కోరికలను వదిలిపెట్టడం.

4) **Discipline షట్కసంపత్తి** – Preparing the personality to discover the real security, which is called మోక్షః.

ఇది ఆరు విధములుగా ఉంటుంది ఈ క్రమశిక్షణ. నా శరీర అంగములు అన్నీ నా అధీనంలో ఉండాలి. నా నియంత్రణలో ఉండాలి. నేను చెప్పినట్లు నా మనస్సు, ఇంద్రియములు వినాలి. నా దేహము, మనస్సు, ఇంద్రియములు, నా బుద్ధి, నా భావోద్వేగాలు – అన్నీ ఆరోగ్యంగా ఉండాలి. బలంగా ఉండాలి.

దేహముయొక్క శక్తి, ఇంద్రియనిగ్రహ శక్తి, మనోబలం, మనోదృఢత్వము, భావోద్రేగాలు లేకుండా ఉండటం – అరిషడ్ వర్గాలను జయించటం. అంటే కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలవలన పదేపదే భంగపడకుండా ఉండటం. దైనందిన జీవితంలో అరిషడ్ వర్గాలు ఆటంకాలుగా ఉండకూడదు.

అటువంటి క్రమశిక్షణతో మొత్తం దేహమును, దేహ అంగములను అధీనంలో ఉంచుకోగలగటం. అంటే మానసిక రోగనిరోధక శక్తి – mental immunity. (1) Health, (2) strength, (3) Focussing capacity to know. What are the short term goals of life; What are the long term goals of life.

ఆధ్యాత్మిక గమ్యములు అయిన ధర్మ, అర్థ, కామ, మోక్షముల వైపు దృష్టిపెట్టటం. అలక్ష్యములకు తగినట్లు ప్రాధాన్యతలను సవరించుకోగలగటం. Properties of life ని సరిచేసుకునే శక్తి కలిగివుండటం. శాస్త్రం మీద శ్రద్ధ కలిగివుండటం. శాస్త్రం నా religious life and spiritual life ని శాసించి, నన్ను జీవన్ముక్తునిగా చేస్తుంది అనే దృఢమైన నమ్మకం కలిగివుండటం.

శాస్త్రం మనను educate చేస్తుంది, promise చేస్తుంది. మనకు నిజమైన శాంతి, భద్రత, ఆనందాలను ఇస్తానని. వాటిని tap చేసుకుని, వినియోగించుకునే సామర్థ్యం కలిగివుండటం. శాస్త్రంమీద, గురువుమీద దృఢమైన నమ్మకం కలిగివుండాలి.

1) Health, 2) strength, 3) focus, 4) faith, 5) hormony of the personality. నా శరీర అంగాలు అన్నీ ఒకేమాటమీద ఉండాలి. సామరస్యంగా ఉండాలి. Split personality ఉండగూడదు. నోటితో ఒకమాట అని, దానికి కట్టుబడి ఉండక పోవటాన్ని split personality అంటారు. అన్ని అంగములు గమ్యమునకు అనుగుణంగా నడుచుకోవాలి.

ఒక సంగీత కచేరిలో గాయకుడు పాట పాడతాడు. ఒకరు హార్మోని వాయిస్తాడు. ఒకరు తబలా కొడతాడు – ఇలా ఎన్నో వాయిద్యాలుంటాయి. కాని, అన్నీ ఒకే శ్రుతిలో ఉండాలి. అప్పుడే సంగీత కచేరీ రక్తికడుతుంది. ఎవరికి వారు వాయిద్యాలతో తన ఘనతను చూపిస్తూ బిగ్గరగా వాయిస్తే, సంగీతకచేరి రసాభాస అవుతుంది.

మన క్లాసులో భగవద్గీత, ధ్యానశ్లోకాలు, 50 మంది శిష్యులు పారాయణ చేస్తారు. ఒకే శ్రుతిలో గానం చేస్తారు. 50 మంది కాదు ఒక్కరే పాడుతున్నారా అన్నట్లు అనిపిస్తుంది.

మన ఆధ్యాత్మిక సాధనలు ఇలాగే సామరస్య వాతావరణంలో సాగిపోవాలి. A concerted effort అంటారు ఇంగ్లీషులో. Concert అంటే అది ఒక ప్రోగ్రామ్. చాలామంది అందులో పాల్గొంటారు. అందరూ ఒకే ఒక శ్రుతిలో పాటపాడి, లేదా వాయిద్యాలను ప్రయోగించి రక్తి కట్టిస్తారు.

ఇక్కడ concerted effort అంటే నా దేహము, నా జ్ఞానేంద్రియములు, నా కర్మేంద్రియములు, నా బుద్ధి, నా మనస్సు, సామరస్యంగా, ఒకే ఒక లక్ష్యంవైపు నడవాలి.

ఈ అయిదు క్రమశిక్షణలు ముఖ్యం – 1) Health, 2) strength, 3) focus, 4) faith, 5) hormony. దీనిని శమాది షట్కసంపత్తి అంటారు.

ఈ నాలుగు అనగా వివేకము, వైరాగ్యము, ముముక్షుత్వము, షట్కసంపత్తి సాధకుడికి ఉంటే, సాధన చతుష్టయ సంపత్తి వున్న సాధకుడు అంటారు. సంపత్తి అంటే ధనము. ఇక్కడ ధనము – ఆధ్యాత్మిక ధనము. ఈ నాలుగు ఉంటే ఆ సాధకుడిని అధికారి అంటారు. అధికారి అనగా an eligible student. అర్హత లేక యోగ్యత ఉన్న సాధకుడు.

దేనికి అర్హత? దేనికి యోగ్యత? Spiritual ప్రయాణానికి, ఆధ్యాత్మికతకు అర్హత అని అర్థం.

కాని **ఇక్కడ మనకు తత్త్వబోధలో ఆచార్యులు సాధన చతుష్టయ సంపత్తిని ఎలా పొందాలో చెప్పలేదు.** ఎంట్రన్స్ ఎగ్జామ్ – 4 పేపర్లు అని చెప్పారు అంతే. నీవు పరీక్షలో ఫెయిల్ అయితే మరల శాస్త్రం చదవాలి. నీవు శాస్త్రమంతా అధ్యయనం చేయలేవు. ఒక గైడ్ – భగవద్గీత. భగవద్గీతను అధ్యయనం చెయ్యి చాలు. **భగవద్గీత అధ్యయనంవలన నీకు ఈ నాలుగు అర్హతలు లభిస్తాయి. మరియు తత్త్వబోధలోని విషయాలు కూడ బాగా అవగతమవుతాయి.**

**ఇంతటిలో మొదటి అంశం ముగిసింది. ఆధ్యాత్మిక జీవితానికి అర్హత చూశాము.** ఇపుడు మనం తత్త్వబోధలోని రెండవ అంశం– వ్యష్టి విచారః చూద్దాము.

2) **వ్యష్టి విచారః లేక జీవస్వరూపము the analysis of the individual** – ప్రతి మనిషి రెండు అంశాల మిశ్రమము. A mixture of two parts or two units. (1) Visible దేహము, (2) Invisible దేహి. వ్యక్తశరీరము మరియు అవ్యక్త చైతన్యము.

మనం ఒక ఫ్యాన్‌ను చూశాము. (1) వ్యక్తమైన fan part and (2) అవ్యక్తమైన విద్యుచ్ఛక్తి part. ఈ రెండూ ఫ్యాన్‌లో మిళితమై ఉన్నాయని బుద్ధితో మనం ఆలోచించాలి. ప్రతి మనిషి ఆత్మ–అనాత్మల మేలుకలయిక.

అనాత్మ అంటే material part పదార్థ భాగము; ఆత్మ అనగా non-material or spiritual part అవ్యక్త చైతన్యము. చేతన part. ఆత్మ & అనాత్మ అంశాలు.

పదార్థభాగం – అనాత్మ అంశను 2 భాగాలుగా చూస్తాము. (1) శరీరత్రయము, (2) కోశపంచకము – 3 fold body & 5 fold కోశ. శరీరత్రయం ఒక దృష్టి, ఒక కోణము. కోశపంచకము మరొక దృష్టి, మరొక కోణము. రెండూ దేహమును గురించే వర్ణిస్తాయి. శరీరత్రయం స్థూలశరీరం gross body, సూక్ష్మశరీరం subtle body, కారణశరీరం the subtlest body – సూక్ష్మాతి సూక్ష్మమైన శరీరం. gross bdoy; subtle body & causal body. ఇది శరీర భౌతికస్థితి సూచిస్తుంది.

2) కోశపంచకము – శరీరముయొక్క ధర్మము, పని సూచిస్తుంది. 3 fold textural division & 5 fold functional division. 1) the anatomy part లేక the anatomical part **అన్నమయ.** 2) The physiological part like digestion etc. Anatomical part – వ్యక్తము. The physiological part – అవ్యక్తము. చూడలేము. Tests వలన, master check-up వలన బయటపడుతుంది. అన్ని విషయాలూ తెలుస్తాయి.

3) Emotional personality, lab test ల వలన తెలియదు. భావోద్వేగాలు.

4) Rational personality మనోమయ – విజ్ఞానమయకోశం. Intellectual personality.

5) Hidden personality ఆనందమయ కోశము – నీకు అర్థం కాదు. నీకే ఆశ్చర్యం వేస్తుంది నీ బిహేవియర్ చూసి.

Unconscious or subconscious personality అంటారు psychologists. కోమాలో కొంతమంది ఏదేదో మాట్లాడుతుంటారు.

ఒకామె చెబుతుంది – మా అత్తగారు కోమాలో మాట్లాడే కొన్ని మాటలు మనం పైకి చెప్పుకోలేము. అటువంటి పరమ అసహ్యమైన, జుగుప్సాకరమైన మాటలు మాట్లాడుతుంది. మహాభక్తురాలు, అలా ఎలా మాట్లాడుతుందో మనకు అర్థంగాదు. బ్రయిన్ డిమెన్సియా అంటారు – అదొక మానసిక జబ్బు.

అటువంటి చెడ్డమాటలు ఎక్కడనుండి వస్తున్నాయి? లోతైన, వ్యక్తిగతమైన deeper, hidden personality నుండి వస్తాయి. Process of regression చేస్తారు ఒక్కొక్కసారి. అంటే hypnotic sleep వచ్చేట్లు చేస్తారు. నీలో దాగివున్న మాటలు బయటకు తెప్పిస్తారు. దొంగలచేత నిజం చెప్పించటానికి ఈ method ఉపయోగిస్తారు. This is the innermost layer of your personality. ఇవి పంచకోశములు.

ఈ రెండూ అనాత్మ అంశములు. ఈ రెండూ – శరీరత్రయం, కోశపంచకము – నిరంతరం మార్పునకు గురి అవుతాయి. Subject to change. ఏది మార్పునకు గురి అవుతుందో, అది పదార్థము అని గుర్తు. దేహము మారుతుంది. Physiological systems – digestion, circulation etc. మార్పునకు గురి అవుతాయి.

మనసు మారుతుంది, బుద్ధి మారుతుంది. ఆనందమయ కోశము కూడా మార్పునకు గురి అవుతుంది. Hidden anger. రెండూ అనాత్మ అంశాలు – పదార్థ అంశాలు.

నేను ఆత్మ–అనాత్మల మిశ్రమాన్ని అని చెప్పుకున్నాం గదా! ఇప్పుడు అనాత్మను చూశాము. ఇప్పుడు నాలోని ఆత్మ అంశాన్ని చూడాలి.

The consciousness part – చేతన భాగము. The spirit; non-material part. శరీరత్రయ–పంచకోశ విలక్షణము ఆత్మ. నిత్యమైనది, సత్యమైనది, మార్పునకు గురికానిది, నిర్వికారమైనది.

ఆత్మ అనేది నాలోని రెండవ భాగము. ఈ ఆత్మయొక్క స్వభావము ఏమిటి?

1) చైతన్యము, శరీరము యొక్క లక్షణం కాదు, శరీరములోని ఒక భాగం కాదు. శరీరము నుండి ఉత్పత్తి చెందినది కాదు.

2) చైతన్యము, స్వతంత్రమైనది. అది శరీరము అంతటా వ్యాపించి, శరీరమునకు ప్రకాశమునిస్తుంది. జీవాన్నిస్తుంది. విద్యుచ్ఛక్తి ఫ్యాన్ వెనుక ఉండి తిరిగేటట్లు చేస్తుంది.

3) చైతన్యము, శరీరముయొక్క సరిహద్దులకే పరిమితం అవలేదు. అంతటా వ్యాప్తమైవుంది. Beyond space సర్వవ్యాపకము. విద్యుచ్ఛక్తి అంతటా ఉంది. ఫ్యాన్ దాటివుంది.

4) చైతన్యము, శరీరము పతనానంతరము కూడ ఉంటుంది. Beyond time. నిత్యము. మరణం తర్వాత ఉంటుంది. ఫ్యాన్‌ను తీసేసినా కూడ విద్యుచ్ఛక్తి ఉంటుంది. అనుమానం ఉంటే వేలు పెట్టు. మోక్షం వస్తుంది.

5) చైతన్యము, మనకు కనిపించదు. మన అనుభవానికి అందదు. చైతన్యమును ప్రతిబింబింపజేసే శరీర మాధ్యమం లేదు కాబట్టి అది కనిపించదు. అంతమాత్రాన చైతన్యం లేనట్లు కాదు.

ఇది ఆత్మ అంశము. ఆత్మ అన్ని శరీరములలోనూ ఉంటుంది. శరీరాలు భిన్నం; మనస్సులు భిన్నం; బుద్ధి వేరు; కాని ఆత్మ ఏకం. TV, bulb, fan, mike, AC, fridge – అన్నీ భిన్నం. పరికరములు వేరుగా ఉన్నాయి కాని అన్నింటి వెనుకవున్న విద్యుచ్ఛక్తి ఒకటే.

పరికరాలు ప్రకటించే శక్తులు వేరు. ఫ్యాన్ గాలినిస్తే, బల్బ్ కాంతినిస్తే, టి.వి. రూపాల్నిస్తే, మైక్ శబ్దాన్నిస్తే, ఎసి చల్లదనాన్నిస్తే, రిఫ్రిజరేటర్ తక్కువ టెంపరేచర్‌ను ఇస్తాయి; కాని వీటన్నింటి వెనుకవున్న, వీటిని ఇలా పని చేయించగల ఒకే ఒక అంశము – విద్యుచ్ఛక్తి. అలాగే ఆత్మ ఒక్కటే; అది ప్రకటితమయ్యే శరీరాలు అనేకం.

ఈ స్వభావాన్నిబట్టి ఆత్మను – **సత్, చిత్, ఆనంద** అంటారు.

**చిత్ అనగా non-material consciousness.**
**సత్ అనగా eternal consciousness.**
**ఆనంద అనగా immortal consciousness**

సచ్చిదానందస్వరూపం, స్వాత్మానాం విజానీయాత్;

వృష్టియొక్క లక్ష్యం ఏమిటి? అంటే – అనాత్మ నుండి ఆత్మవైపుకి దృష్టిని మళ్ళించడం.

అనాత్మయొక్క ప్రాముఖ్యతను తగ్గించాలి. ఆత్మయొక్క ప్రాధాన్యతను పెంచాలి. నేను సర్వవ్యాపకమైన చైతన్యాన్ని. నేను ఈ తాత్కాలికమైన, అనిత్యమైన, నిరంతరం మార్పునకు లోనయ్యే శరీరం కాదు అని గుర్తించాలి.

అనాత్మ అభిమానత్యాగః, ఆత్మ అభిమాన నిష్ఠ – జరగాలి. ఆధ్యాత్మికతలో ఈ మార్పు జరగాలి. ఆత్మ-అనాత్మ వివేకం జరిగి, నేను ఆత్మను, నేను అనాత్మను కాదు అనుకోవాలి.

దేహాన్ని వాడుకో, అంతేగాని, నేను దేహాన్ని అని అనకు. దేహాన్ని ఒక పరికరంలాగా వాడుకో. నేనే దేహాన్ని అని అనవద్దు. ఒకవేళ **నేనే ఈ దేహము అని నీవు అంటే చాలా నష్టాలున్నాయి.** 1) వృద్ధాప్యభయం, 2) మరణభయం – నిన్ను నిరంతరం వెంటాడుతూనే ఉంటాయి.

ఇంతవరకు వ్యష్టి విచారః చూశాము. ఇపుడు మనం మూడవ అంశము – సమష్టి విచారః చూద్దాము.

**సమష్టి విచారః** – The analysis of cosmos; the analysis of the macrocosm. ఈశ్వర స్వరూపము, సృష్టి ప్రకరణము చూస్తాము. ప్రపంచము ఎవరిచేత సృష్టించబడలేదు.

నిజానికి సృష్టి జరగలేదు. It is a misnomer. ఎవరూ సృష్టిని చేయలేరు. Matter can't be created; matter can't be destroyed. Simple scientific law ప్రకారం సృష్టి అనగా పదార్థమును సృష్టించలేము. ఉన్న పదార్థాన్ని నాశనము చేయలేము. సైన్స్‌లో ఇదొక కీలకమైన పరిణామము. Law of conservation of energy and matter.

కాబట్టి సృష్టి అనే పదం అసలు లేనేలేదు. సృష్టి అనే మాటకు అర్థంలేదు. సృష్టి అనేమాట ఒక అశాస్త్రీయమైనది. ఎందుకంటే మనం ఏ ఒక్కటీ సృష్టించలేము. అంటే ఏమిటి అర్థం? **సృష్టి ఎప్పుడూ ఉంటుంది. కొత్తగా వచ్చేది లేదు; కొత్తగా పోయేది లేదు.**

కాని ఒక్కటే తేడా మనం గమనించాలి. ఇపుడు మనం చూస్తున్న ఈ చెట్టు ఇంతకుముందు ఇలా లేదు. మరి ఎలా ఉంది? ఒక విత్తనరూపంలో ఉన్నది. అలాగే ఈ ప్రపంచం ఒక విత్తనరూపంలో ఇంతకుముందు ఉన్నది. ఆ అవ్యక్తరూపంలో ఉన్న ప్రపంచాన్ని మాయ అంటారు.

ప్రస్తుతం ఉన్న సృష్టి పూర్వము అవ్యక్తంగా ఉన్న మాయ; ఇప్పుడు వ్యక్తంగా ఉన్నది అని అర్థం. సృష్టి అనేది సరైన మాటకాదు. Manifestation, వ్యక్తము అనేది సరైన మాట. వెన్న, పాలలో అవ్యక్తరూపంలో ఉన్నట్లు అన్నమాట.

ఏ స్త్రీ, వెన్నను స్వయంగా సృష్టించలేదు. అవ్యక్తంగా ఉన్న వెన్నను ఒక ప్రోసెస్ ద్వారా వ్యక్తం అయ్యేట్లుగా చేసింది అంతే. స్త్రీ – వెన్నను సృష్టించగలిగితే, కొంతనీరు ఇచ్చి, ఆ నీటినుండి వెన్నను సృష్టించమని అడగండి. అసాధ్యం. ఎందుకని? నీటిలో వెన్న లేదు. పాలలో వెన్న ఉన్నది కాబట్టే, ఆమె వ్యక్తదశలోకి తీసుకురాగలిగింది.

మాయ అనేది అవ్యక్త ప్రపంచం. మాయ వ్యక్తప్రపంచంగా రావటానికి 4 దశలుగా రావాలి.

**మొదటిదశ: సూక్ష్మభూత అభివ్యక్తిః** – అభివ్యక్తిః అనగా వ్యక్తమవ్వటం. అయిదు సూక్ష్మభూతాల సృష్టి మొదటగా వస్తుంది.

**రెండవదశ: సూక్ష్మభౌతిక సృష్టి జరుగుతుంది** – The creation of all subtle bodies. సూక్ష్మశరీరాల సృష్టి జరుగుతుంది. సూక్ష్మభూతముల కలయికతో, సూక్ష్మభౌతిక సృష్టి – అనగా సూక్ష్మశరీరములు వస్తాయి. సూక్ష్మభూతాలు భిన్నమైన నిష్పత్తిలో సంయోగం చెంది, సూక్ష్మశరీరాలు, మనస్సు, ప్రాణం, ఇంద్రియాలు వస్తాయి. ఒకటి భూతసృష్టి, రెండు భౌతిక సృష్టి లేక శరీరసృష్టి జరిగింది.

**మూడవదశ: స్థూలభూత సృష్టి** – Evolution of the gross elements. స్థూలపంచ భూతముల సృష్టి.

**నాలుగవ దశ: స్థూలభౌతిక సృష్టి** – అనగా స్థూలశరీర సృష్టి. The creation of the physical body, gross body. Subtle elements – subtle elementals ; gross elements – gross elementals.

ఈ నాలుగు దశల్లో పూర్తి సృష్టి జరుగుతుంది. వ్యష్టి లెవల్లో మరియు సమష్టి లెవల్లో కూడ. స్థూల, సూక్ష్మ, కారణ శరీరములు – వ్యష్టిసృష్టి; స్థూల, సూక్ష్మ, కారణ ప్రపంచములు సమష్టి సృష్టి.

ఈ సృష్టి స్వభావము (material) పదార్థము. ఇది సృష్టి చరిత్ర – The study of cosmos.

సృష్టి అనే మూడవ అంశము పూర్తి అయ్యింది. ఇపుడు నాలుగవ అంశం, అతి ముఖ్యమైనది చూద్దాం.

**4. ఐక్యము – జీవ–ఈశ్వర ఐక్యము.**

ఒకే చైతన్యము నిత్యమైనది, సర్వవ్యాపి. రెండింటిలోనూ అనగా వ్యష్టిలోనూ, సమష్టిలోనూ వ్యక్తమవుతుంది. ఇది ఐక్యవిచారః అంటారు.

ఆత్మా ఏకం. అది చైతన్యస్వరూపము, నిర్గుణము. Attributeless. శబ్ద స్పర్శ రూప రస గంధ ధర్మములుండవు. ఇవన్నీ matter గుణములు. ఆత్మ పదార్థము కాదు. Non material in nature.

ఇపుడు మనకు రెండు అంశములున్నాయి –

1) వ్యష్టి అంశం – శరీరత్రయము. స్థూలసూక్ష్మకారణశరీరములు

2) సమష్టి అంశం – ప్రపంచత్రయము. స్థూలసూక్ష్మకారణప్రపంచములు.

ఒకే face రెండు అద్దాలలో రెండు రకాల ప్రతిబింబాలను ఇస్తుంది. 1) Concave mirror (long ప్రతిబింబము). 2) Convex mirror (short ప్రతిబింబము).

నా అసలు ముఖము పొడవు కాదు, పొట్టి కాదు – అందమైనది. వాస్తవాన్ని వక్రీకరించటం జరిగింది – convex లోనూ, concave లోనూ. Convex లో ఒక రకమైన వక్రీకరణ, Concave లో మరొక రకమైన వక్రీకరణ. ఇది మంచి ఉదాహరణ. ఇప్పుడు అసలు విషయానికి వద్దాము.

ఒకే చైతన్యము – వ్యష్టి, ఉపాధిలోనూ, సమష్టి ఉపాధిలోనూ వ్యక్తమవుతుంది. వాస్తవ చైతన్యము – అసలు చైతన్యం రెండింటిలోనూ వక్రీకరణం చెందింది. వ్యష్టిలో తక్కువరకంగా వక్రీకరణం చెందుతుంది. సమష్టిలో ఉన్నతంగా వక్రీకరణం చెందుతుంది.

తక్కువరకం వక్రీకరణం – అల్పజ్ఞః, అల్పేశ్వరః, Inferior attributes.

ఉన్నత వక్రీకరణం – సర్వజ్ఞ, సర్వవ్యాపి, సర్వశక్తిమాన్ superior attributes.

వ్యష్టిలో వక్రీకరణం చెందిన ఆత్మను **జీవాత్మ** అంటారు. సమష్టిలో వక్రీకరణం చెందిన ఆత్మను **పరమాత్మ** అంటారు.

అసలు ముఖము మన మెడమీద భద్రంగా ఉన్నట్లు, అసలు ఆత్మ O.C. కి ఏమీ కాలేదు. వక్రీకరణం జరగలేదు. అది సర్వవ్యాపి.

సర్వవ్యాపి, నిత్యము అయిన ఆత్మకు కదలికలు, మార్పులు ఎలా ఉంటాయి. Orderliness of the universe; ప్రకృతి సూత్రాలు – ఈశ్వర, పరమాత్మ. గ్రహాల కదలిక the planetary motion; gravitational force. భూమి తన చుట్టూ తాను గంటకు 1000 మైల్స్ – సూర్యుని చుట్టూ పరిభ్రమించటంవల్ల గంటకు 67000 మైల్స్ – పగలు, రాత్రి ఏర్పడుతున్నాయి.

సృష్టిలో జీవులు బ్రతకటానికి, మనుగడ సాగించటానికి సూర్యుడే కారణం. సమష్టిలోని ప్రకృతి సూత్రాలు అన్నీ పరమాత్మవలననే అమలు అవుతున్నాయి. ఈ వక్రీకరణ superior attributes తో ఉంది.

జీవాత్మలో తక్కువరకం వక్రీకరణ; పరమాత్మలో ఉన్నతరకం వక్రీకరణ. ఆత్మలో అసలు వక్రీకరణ లేదు – శుద్ధ ఆత్మ (no inferior, no superior). Inferior attributes – జీవాత్మ – Distortion **One**; Superior attributes – పరమాత్మ – Distortion **Two**.

ఆత్మకు పుణ్యపాపాలు లేవు. ఆత్మ మంచి కాదు, ఆత్మ చెడు కాదు. నేను శుద్ధ చైతన్యాన్ని free from all the limitations. **పరిమితులు అన్నీ వక్రీకరణ ఆత్మకు సంబంధించినవి. అసలు ఆత్మకు పరిమితులు ఉండవు.**

మొదట కాన్వెక్స్ అద్దాన్ని తీసెయ్యి. తర్వాత కాన్‌కేవ్ అద్దాన్ని తీసెయ్యి. ఇపుడు రెండు అద్దాలు తీసేస్తే, నీ ముఖం – అసలు ముఖం. నీ ముఖాన్ని నీవు చూసుకోలేవు. Original face ని objectify చేయలేవు. నీ original కళ్ళని నీవు చూడలేవు. అటువంటి undistorted ఆత్మ. I am. **అహం బ్రహ్మ అస్మి.**

**ఇది ఐక్యవిచారః లేక మహావాక్య విచారః.**

"తత్ త్వం అసి" అనే మహావాక్యం ద్వారా మనకు 'అహం బ్రహ్మ అస్మి' జ్ఞానం వచ్చింది. జీవాత్మ–పరమాత్మ – రెండూ ఒకే ఆత్మకు చెందిన రెండు అంశాలు. జీవాత్మ నుండి జీవను తీసెయ్యి. పరమాత్మనుండి పరమను తీసెయ్యి. మిగిలేది – ఆత్మ. without distorting medium.

ఇది తత్త్వబోధలోని నాలుగవ అంశం – ఐక్యజ్ఞానం. తత్త్వమసి, అహం బ్రహ్మ అస్మి. ఆఖరిది, అయిదవది అయిన అంశం ఐక్యజ్ఞానఫలము చూద్దాము.

5) **ఐక్యజ్ఞానఫలము** – ఇది రెండు విధాలుగా చెప్పారు. (1) జీవన్ముక్తిః, 2) విదేహముక్తిః. ఇవి రెండూ ప్రయోజనములు.

జీవన్ముక్తివలన 5 లాభాలున్నాయి. 1) జిజ్ఞాసానివృత్తి, 2) విద్యానందప్రాప్తి, 3) కార్పణ్య నివృత్తి, 4) ఆఘాతనివృత్తి, 5) దక్షతాప్రాప్తి. ప్రత్యక్ష ప్రయోజనం – మరణభయం ఉండదు.

దేహము నేను ఉపయోగించే ఒక పరికరము. నేను చైతన్యము. దేహమరణము నా మరణము కాదు. నాకు చైతన్యంగా మరణం లేదు. నేను నిత్యం, సర్వవ్యాపకం.

Phone is dead అంటే speaker is dead అనికాదు అర్థం. Phone No. పోయింది, మరొక ఫోన్‌తో మాట్లాడు. సబ్జెక్ట్‌కి ఏమీ కాలేదు. ఆబ్జెక్ట్ అయిన దేహం పోయింది అంతే.

Phone no. gone అంటే కోమా లేక sleep లేక మరణం. Permanently gone. He has applied for another phone no. ఏమిటి అది? – **పునర్జన్మ.** Speaker immotal. ఫోన్స్ మారతాయి. స్పీకర్ మారదు. ఇలా మరణంనుండి ముక్తి, స్వేచ్ఛను పొందటాన్ని జీవన్ముక్తి అంటారు.

మరొక ప్రయోజనం విదేహముక్తి. అది ఏమిటి? ఆత్మజ్ఞానంవలన – సర్వకర్మనాశనము జరుగుతుంది.

1) సంచిత కర్మనాశనము – గత జన్మజన్మల పాపపుణ్య కర్మలు normal course లో నాశనం అవ్వవు. Countless జన్మలనుండి సంక్రమించినవి. అది నాశనం అవ్వాలంటే నీకు లెక్కలేనన్ని జన్మలు కావాలి. అంతేకాదు, నీవు ఒకపక్క నాశనం చేస్తుంటే, మరొకపక్క ఆగామికర్మలవల్ల కొత్తగా సంచితకర్మల సంచి నిండుతూనే ఉంటుంది.

స్వప్న సమస్యలు అన్నీ సమసిపోవాలంటే ఒకే ఒక మార్గం. అది ఏమిటి? Wakeup. నిద్రలేస్తే, నీవు స్వప్నసమస్యలను పరిష్కరించుకోవు. వాటంతట అవే సమసిపోతాయి అప్రయత్నంగా. the dream problems are not solved. They are dissolved.

కర్మలు are not solved. కర్మలు are dissolved. నేను, నా higher nature కి ఎదిగితే, పారమార్థిక సత్యానికి ఎదిగితే సమసిపోతాయి.

కాబట్టి జ్ఞానికి మరణసమయంలో శరీరత్రయం – మూడు శరీరాలు – ప్రపంచత్రయంలో కలిసిపోతాయి. శరీరత్రయం, ప్రపంచత్రయంలో విలీనం అవుతాయి. I don't disappear. I will continue as ఈశ్వర. Expressing through the whole cosmos. సముద్రం అలాగే ఉంటుంది, గంగానది కలిసిపోయింది. ఇది విదేహముక్తి.

అతను అమావాస్యరోజు, ఏకాదశిరోజు – ఏరోజు చనిపోయినా, ఏ ప్రదేశంలో – కాశీలో లేక కుక్కమాంసం తినేవాడి ఇంట్లో, ఎక్కడ మరణించినా, ఏమీ తేడా ఉండదు. ఎందుకని? అతనికి ఆత్మజ్ఞానంవలన already మోక్షం వచ్చేసింది. విదేహముక్తి లభించింది.

ముఖ్యమైన ప్రయోజనములు రెండు – 1) జీవన్ముక్తి, 2) విదేహముక్తి.














ఇంతటితో తత్త్వబోధ ప్రకరణ గ్రంథము పూర్తి అయ్యింది.

శాస్త్రంలో, వేదాంతంలో, భగవద్గీతలో మీరు ఏ అంశాన్ని తీసుకున్నా, తత్త్వబోధలోని ఈ అయిదు అంశాలే ఉంటాయి. 1) సాధన చతుష్టయ సంపత్తి, 2) వ్యష్టి స్వరూపం, 3) సమష్టి స్వరూపం, 4) ఐక్యజ్ఞానం, 5) జ్ఞానఫలం.

మన వేదాంతంలో ఈ అయిదు అంశాలను మించి ఏ అంశమూ ఉండదు. మన సనాతన ధర్మమే కాదు, మన హిందూ మతమే కాదు, ఏ మతానికి సంబంధించిన ఏ గ్రంథమైనా కూడా దానిలో ఈ అయిదు అంశాలే ముఖ్యంగా ఉంటాయి.

**సర్వేజనాః సుఖినోభవంతు. ఓం శాంతి శాంతి శాంతిః.**

# PANCHEEKARANA

| Stages | ఆకాశం | వాయు | అగ్ని | జలం | భూమి | Description |
|---|---|---|---|---|---|---|
| | Space | Air | Fire | Water | Earth | |
| | 1 | 2 | 3 | 4 | 5 | |
| I |  |  |  |  |  | Tanmatras: each in itself. |
| II |  |  |  |  |  | Tendency to divide into two equal parts. |
| III |  |  |  |  |  | The split complete. |
| IV |  |  |  |  |  | One half remaining intact. The others split into 4. |
| V |  |  |  |  |  | Each half married with 4-bits borrowed from all others. |

# దుర్గా సూక్తం

ఓమ్ ॥ జాతవేదసే సునవామ సోమ మరాతీయతో నిదహాతి వేదః ।
స నః పర్-షదతి దుర్గాణి విశ్వా నావేవ సింధుం దురితాఽత్యగ్నిః ॥

తామగ్నివర్ణాం తపసా జ్వలంతీం-వైఀ రోచనీం కర్మఫలేషు జుష్టామ్ ।
దుర్గాం దేవీగ్ం శరణమహం ప్రపద్యే సుతరసి తరసే నమః ॥

అగ్నే త్వం పారయా నవ్యో అస్మాంథ్స్వస్తిభిరతి దుర్గాణి విశ్వా ।
పూశ్చ పృథ్వీ బహులా న ఉర్వీ భవా తోకాయ తనయాయ శంయోః ॥

విశ్వాని నో దుర్గహా జాతవేదః సింధున్న నావా దురితాఽతిపర్-షి ।
అగ్నే అత్రివన్మనసా గృణానోఽస్మాకం బోధ్యవితా తనూనామ్ ॥

పృతనా జితగ్ం సహమానముగ్రమగ్నిగ్ం హువేమ పరమాథ్సధస్థాత్ ।
స నః పర్-షదతి దుర్గాణి విశ్వా క్షామద్దేవో అతి దురితాఽత్యగ్నిః ॥

ప్రత్నోషి కమీడ్యో అధ్వరేషు సనాచ్చ హోతా నవ్యశ్చ సత్సి ।
స్వాంచాఽగ్నే తనువం పిప్రయస్వాస్మభ్యం చ సౌభగమాయజస్వ ॥

గోభిర్జుష్టమయుజో నిషిక్తం తవేంద్ర విష్ణోరనుసంచరేమ ।
నాకస్య పృష్ఠమభి సంవసానో వైష్ణవీం-లోఀక ఇహ మాదయంతామ్ ॥

ఓం కాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహి । తన్నో దుర్గిః ప్రచోదయాత్ ॥












ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

## శాంతి మంత్రము

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణ ముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవాచ శిష్యతే ॥
ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

(శుక్ల యజుర్వేదము - ఈశ - బృహదారణ్యకమ్ములు)

# PANCHEEKARANA

| Stages | ఆకాశం<br>Space<br>1 | వాయు<br>Air<br>2 | అగ్ని<br>Fire<br>3 | జలం<br>Water<br>4 | భూమి<br>Earth<br>5 | Description |
|---|---|---|---|---|---|---|
| I |  |  |  |  |  | Tanmatras: each in itself. |
| II |  |  |  |  |  | Tendency to divide into two equal parts. |
| III |  |  |  |  |  | The split complete. |
| IV |  |  |  |  |  | One half remaining intact. The others split into 4. |
| V |  |  |  |  |  | Each half married with 4-bits borrowed from all others. |

రత్నగర్భ గ్రాఫిక్స్ 9908889169